XI

3

21st November, 1981.

(Saturday)

20 Kartik, 1903 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT
CONTENTS

PAGES.

Under Rule 329 :

1) Location of Supreme Court Bench at Hyderabad. .. 371
2) Placing orders for Supply of Drill Bits to M/s Sajanam Enterprises by Singareni Collieries. .. 399
3) Unlawful custody and inhuman treatment meted out to C. P. I. workers in Ramannapet by the S. I. Police Madhira. .. 373
(4) Alleged rape of Smt. Kanakamma, School Teacher Gilakalagudur Kurnool District. .. 375
(5) Sale of land by Gurukul Institution, Madhavpur Ranga Reddy District. .. 378
(6) Delay in execution of second phase of Sree Ram Sagar Project. .. 380
(7) Extension of lease for the Ritz Hotel Building. .. 383
(8) Lease of Mahboob Mansion. .. 391
(9) Irregularities in alloting Houses at Kukatpally, by the Andhra Pradesh Housing Board. .. 407
(10) Settlement of Dem nds of the State Rajakas. .. 413
(11) Purchase of books by B.D.O. Madhira from private publishers at abnormal rates. .. 415
(12) Shifting of Primary School from Yellareddiguda to Ameerpet High School Building. .. 416
(13) Lathi charge and refusal of admission to Legislators, at Ravindra Bharathi on 19-11-1981. .. 417
(14) Altering of Village documents by the Patwari of Nerudugomma Village, Devarakonda. .. 431

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD

1995

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Deputy Speaker . .. Sri A. Eswara Reddy.

Panel of Chairmen : .. 1. Smt D. Indira.
2. Sri B. Gnanaprakasam.
3 Sri C. Narayana Reddy.
4. Sri G. Mallikarjuna Rao.
5. Sri Poola Subbaiah.
6. Sri P. Janardhan Reddy.

Secretary ; .. Sri E Sadasiva Reddy

Joint Secretary : .. Sri D. L. Narasimham.

Deputy Secretary : .. Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries : .. 1. Sri S. Purnananda Sastry.
2. Sri Md. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5 Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A.V.G. Krishna Murthy.
8. Sri M.V. Hanumantha Rao.
9. Sri K. Seshaiah.

Chief Reporter ; Sri Habeeb Abdur Rahman.

CONTENTS—Contd.

Announcement:

re: Joining of Sri K. Appadu Dora M.L.A. in Congress (I) Party.

Business of the House

Calling Attention to Matters of Urgent Public Importance:

re: (1) Proposal to close down the Drainage Division at Ponnur, Guntur District.

re: (2) Piecemeal sanction of Irrigation Division at Cuddapah.

re: (3) Detention of Congress(I) workers at Alwala and Nidamannur Police Stations of Nalgonda.

Papers Laid on the Table.

Papers Placed on the Table:

Motion Under Rule 187 for leave of absence.

Presentation of the Reports of the Committee on petitions

Presentation of the Reports of the Committee of Privileges.

Adoption of the Reports of the Committee of Privileges.

Government Bill :

The Andhra Pradesh Godavari Barrage Cess Bill, 1980.

Message from the Hon. Chairman Legislative Council.

Announcement:

re: Statistics for the Meeting of the Assembly.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fourteenth Day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday The 21st November 1981.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Deputy Speaker in The Chair)

MATTERS UNDER RULE 329

Mr. Deputy Speaker:—We will take up matters under Rule 329.

Sri G. Sundararamaiah:—Before taking up the business, with your permission I would like to bring an important subject, viz., Krishna waters-for which notice was given under Rule 329 but it was not admitted.

Mr. Deputy Speaker:—I am not allowing that.

Sri G. Sundararamaiah:—I am not going to say that the decision is wrong. But some more correct decisions should have been mentioned.

Mr. Deputy Speaker:—No, I am not allowing that.

Re: (1) Location of Supreme Court Bench at Hyderabad.

Sri E. Ayyapu Reddy:—I may be permitted to read the statement in English. The proposal relating to the location of the Bench of Supreme Court has been engaging the attention of the Government for sometime past. It has been discussed in the Andhra Pradesh Legislative Assembly on 22-9-1978 when it came up as a non-official resolution and the Legislative Assembly has adopted the following resolution:— "This House recommends to the State Government to move the Central Government for the location of a Bench of the Supreme Court in the South, preferably at Hyderabad for serving the needs of the litigant public of the Southern States."

The above resolution has been communicated to the Government of India for necessary action. The resolution has been sent to the Central Government as Article 130 of the Constitution of India empowers the Chief Justice of India to appoint any place other than Delhi for sitting of the Supreme Court with the approval of the President of India. Subsequently our Chief Minister himself took up the matter with the Minister for Law, Justice and Company affairs, Government of India requesting for the location of a Bench of the Supreme Court at Hyderabad to serve the interests of the public. Organisations like the Bar Council of the State of Andhra Pradesh and the All India Association of Democratic Lawyers, Andhra Pradesh had adopted resolutions demanding the location of a Bench of the Supreme Court at Hyderabad The resolutions were also forwarded to the Government of India. Later, having understood that an opportunity arose and that the question of location of a Bench of the Supreme Court of India in the southern region of our country was under consideration, the Chief Minister and I brought to the notice of the Chief Justice of the Supreme Court as well as the Union Law Minister the suitability of Hyderabad for the location of a Bench of the Supreme Court. We have emphasised the geographical importance and the infrastructure available here and stressed how eminently Hyderabad is suited for this purpose. We offered to make available suitable buildings also for the location of the Bench and also to ex end all required facilities. Our views will certainly be taken into account. It will thus be seen that the Goverment of Andhra Pradesh are quite prompt and have taken all possible action in this matter and will continue to pursue this

8-40 a. m. శ్రీ డి కె. సమరసింహారెడ్డి:—మంత్రిగారు వివరంగా చెప్పడం జరిగింది. కాని వాస్తవ పరిస్థితి కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టు బెంచి దక్షిణాదిన అల్ మోస్ట్ మద్రాసులో పెట్టటానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ అన్నీ తమిళనాడు సిద్ధం చేసి పెట్టిందని, ఇక ఏర్పాటు చేయటమే ఆలస్యమని తెలుస్తున్నది. మన దగ్గర నుండి దానికి సంబంధించిన భవనాలు మొదలైనవి ఏవీ ఇవ్వలేదనే వాదం కేంద్రంనుండి వస్తున్నది. గౌరవనీయ మంత్రులు ఈ విషయంలో తక్షణ చర్య తీసుకుని దానికి కావలసిన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేసి వీలైనంత తొందరగా ఇక్కడ ఏర్పాటు చేయటానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ లేవనే వాదం మన ప్రభుత్వం తరపున ఖండించాము. ఒక సుప్రీంకోర్టు జడ్జికి ఇక్కడ వున్న భవనాలను చూపించాము. వారు సంతృప్తి చెందారు. మద్రాసు వారు ఆఫర్ చేసిన మాట వాస్తవమే కాని హైదరాబాదు కేంద్రంగా వుంటుందనే విషయం ఢిల్లీలో వున్న చాలా మంది పెద్దలు గ్రహించారు, ఒరిస్సా స్టేటు

re : (2) Unlawful custody and inhuman treatment meted out to C P. I. Workers in Ramannapet by the S. I. Police, Madhira.

వారు కూడా సదరన్ రీచ్‌లో స్థానం కల్పిస్తే హైదరాబాదు కేంద్రంగా వుంటుందనే అభిప్రాయంలో వున్నారు. సుప్రీంకోర్టు బెంచి ఏర్పాటు అయితే హైదరాబాదుకు మంచి ఛాన్స్ వుందని నేను చెప్పగలను.

(2) Placing of large scale orders for the supply of drill bits to M/s. Sajanam Enterprises by the Singareni Collieries.

Sri E. Ayyapu Reddy:—Sri Baga Reddy is just on his way to come here. This may be passed over for a little while.

Sri M. Venkaiah Naidu:—Why has the Minister not come in time.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—ఒక్కొక్కసారి విజిటర్సు వస్తూ ఉంటారు. వారికి డిస్‌పోజ్ ఆఫ్ చేసి రావడానికి 5.10 నిముషాలు ఎక్కువ కావచ్చు. వారు రాకపోతే వశాసు బిజినెస్ ఆగిపోదు కదా మేము చెబుతాము.

Sri M. Venkaiah Naidu:—The Speaker should take notice of the Minister's absence.

re: (2) Unlawful custody and inhuman treatment meted out to C. P. I. workers in Ramannapet, by the S. I. Police, Madhira.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—రూలు 74 క్రింద కూడా ఇదే సబ్జక్టు ఉంది. ఇప్పుడు రెండూ కలిపి కంబైన్డుగా తీసుకుందాము.

శ్రీ పూల సుబ్బయ్య:—అలాగే రెండూ కలిపి ఇప్పుడు తీసుకుందాము. అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో ఇటీవల పోలీసుల దౌర్జన్యాలు పెచ్చు పెరుగుతున్నాయి. వాటికి హద్దు పద్దు లేకుండా ఉన్నాయి. ఈ పోలీసులు అచ్చట జూద గృహాలు నడిపేవారితో, వ్యభిచార గృహాలు నడిపేవారితో, బ్లాక్‌మార్కెటీర్సుతో వత్తాసు అయి ప్రజా జీవితాన్ని కలుషితం చేస్తున్నారు. వారి దౌర్జన్యాలు ఏ విధంగా ఉన్నాయో తెలియజేసే 2, 3 ఘటనలు చెబుతాను. ఖమ్మం జిల్లా మధిర తాలూకా రామన్నపేట సర్పంచిని చితకబాదడం జరిగింది. ఆ గ్రామంలో తగాదాలు ఉండవచ్చు, లేవని నేను చెప్పడం లేదు. ఆ తగాదాను పురస్కరించుకొని ప్రకాశరావు, జనార్ధనరావు, ఇంకా 16 మంది సిపిఐ కార్యకర్తలను అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరచకుండా ఆ గ్రామంలోను చుట్టుప్రక్కల గ్రామాలలోను ఊరేగించి తరువాత పోసకల్లు పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళి చితకబాదారు. ఇంతకన్నా దౌర్జన్యం మరెక్కడైనా ఉంటుందా? వారికి సంకెళ్ళు వేసి చుట్టుప్రక్కల గ్రామాలలో త్రిప్పారు. వారిని కోర్టుకు అరెస్టు

చేసిన 24 గంటలలో హాజరు పెట్టకుండా దురాగతం చేసారని మనవి చేస్తున్నాను. అట్లాగే ఖమ్మంపాడు స్టేషనులో దౌర్జన్యం. అక్కడి ఎస్. ఐ ఒక స్త్రీని చెరిచాడు. ఖమ్మం జిల్లా మధిర తాలూకాలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. మంత్రిగారు అధికారులు ఇచ్చిన స్టేట్ మెంటును చదవడం కాదు, వెంటనే ఆ అధికారులపైన చర్య తీసుకోవాలి. వారిని ఇక్కడనుంచి ట్రాన్స్ఫర్ చేసి నేను చెప్పిన సంఘటనలు సరైనవా, కాదా అని ఒక సీనియర్ ఆఫీసరు చేత ఎంక్వయిరీ చేయించండి. వారిచేత ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకోకపోతే ఖమ్మం జిల్లాలో రాజకీయ జీవితం తారుమారు అయ్యే ప్రమాదం కూడా ఉందని మనవి చేస్తున్నాను. అక్కడున్నటువంటి పోలీసు అధికారులకు ప్రజలకు తప్పకుండా అంతర్యుద్ధం జరిగేపరిస్థితి కలుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఒక విద్యార్థి, విద్యార్థిని ప్రేమించుకొని పెళ్ళిచేసుకుంటే బోనకల్లు పోలీసు స్టేషను సబ్ ఇన్స్పెక్టరు ఆ తాళిబొట్టును తెంపివేశారు. వారు అరాచక పరిస్థితులను సృష్టిస్తున్నారు దానికి కారకులు పోలీసువారు. వారిపైన చర్యలు తీసుకోకపోతే ప్రజలు పెద్దఎత్తున ఆందోళనకు దిగుతారు లా అండ్ ఆర్డరు ప్రాబ్లం వస్తుందని మనవి చేస్తున్నాను. వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆ తీసుకునే చర్యలను మంత్రిగారు ప్రకటించాలని కూడా కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—నేను స్టేట్ మెంటు చదివినా వారు అది నిజం కాదని అంటారు. అందుచేత ఆ స్టేట్ మెంటు చదవకుండా చెబుతాను, ఈ గ్రామంలో చాలా కాలంనుంచి పార్టీలు ఉన్నాయి. రాయలసీమలో పార్టీలు ఉంటే పార్టీ గ్రూపు తగాదాలతో పోతారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలలో రాజకీయ పార్టీల తగాదాలుగా దానిని మార్చుకుంటారు. అవి గ్రామంలోని పార్టీ తగాదాలు. వారు కోఆపరేటివ్ ఎలక్షన్సులో కొట్టుకొనడం జరిగింది. రెండు పార్టీలపైన సెక్యూరిటీ కేసులు పెట్టారు. అది ఇంకా ఇన్వెస్టిగేషనులో ఉంది. గౌరవ సభ్యులు సుబ్బయ్యగారు చెప్పినట్లు పోలీసువారు ఎక్స్సెస్‌గా బిహేవ్ చేస్తే వాటిని నివారించడానికి చర్యలు తీసుకుంటాను. పోలీసు ఎక్స్సెస్ లేదని, ఎటువంటి అక్రమం జరగలేదని స్టేట్ మెంటులో చెప్పారు.

శ్రీ పూల సుబ్బయ్య:—మంత్రిగారికి వచ్చే రిపోర్టులో ఎప్పుడూ అలాగే ఉంటుంది. ఈ న్యూస్ ఆంధ్ర ప్రభలో కూడా వచ్చింది

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—రెండు పార్టీలపైన సెక్యూరిటీ కేసులు పెట్టారు. ఈ పార్టీపైన కేసు పెట్టారు, ఆ పార్టీపైన కేసు పెట్టారు. కోర్టులలో కేసులు నడవాలి. ఇన్వెస్టిగేషను ఇంపార్షియల్‌గా ఉందని గౌరవసభ్యులు అంటే స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ ఇస్తే వాటిని ఇన్వెస్టిగేషను కోసం పంపిస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య:— ఆ సర్పంచిని, అక్కడున్నటువంటి తాలూకా నాయకుడిని, సిపిఐ కార్యకర్తలను చితకబాదారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—అటువంటిది ఏమీ చేయలేదని చెబుతున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య — అధ్యక్షా, మంత్రిగారు క్రిమినల్ లాయరు కూడా. ఇక అధికారులు వారిని పంపించినది కరెక్టు అంటే ఎలాగ?

మిస్టరు డెప్యూటీ స్పీకరు:—స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ చెబితే వారు ఎంక్వయిరీ చేయిస్తామని అంటున్నారు కదా?

శ్రీ పూల సుబ్బయ్య:—ఇప్పుడు ఫలానాచోట, ఫలానా వారిని ఈ విధంగా చేసారని చెబుతూ ఉంటే ఇంకా స్పెసిఫిక్‌గా చెప్పడం ఏమిటి? మంత్రిగారు కావాలంటే ఇస్తాము. సివిల్ కార్యకర్తలను, ప్రజా సేవకులను సంకెళ్లు వేసి చుట్టుప్రక్కల గ్రామాలలో తిప్పి వారికి బెయిల్ ఇవ్వకుండా చితకబాదారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—వారిని 18వ తేదీన కోర్టులో హాజరుపరిచారు. బెయిలు ఇచ్చారు.

శ్రీ పూల సుబ్బయ్య:—18వ తేదీన ఇది జరిగితే 8 రోజుల తరువాత ప్రవేశపెట్టారు. వారిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేసి ఒక సీనియర్ ఆఫీసరుచేత ఎంక్వయిరీ చేయించండి. ట్రాన్స్‌ఫర్ అనేది పెద్ద పనిష్‌మెంటు కాదు. వారి పైన ఆ విధంగా జరిగిందా లేదా అనే విషయంలో విచారణ చేయించండి. మంత్రిగారు అది అంగీకరించాలి.

Sri E. Ayyapu Reddy:—We will take note of Mr. Subbayya's remark.

Mr. Deputy Speaker:—Regarding matter on No, 4 on the list the members are not pressing, It is with drawn.

(3) Alleged rape of Smt. Kanakamma, School Teacher, Gilakalagudur, Kurnool Dist.

Sri E. Ayyapu Reddy:—Sir, the main cause for the offence is that the complainant Smt.K. Kanakamma, a Harijan Christain has, not agreed to the compromise mooted by Sri Narayana Reddy with her brother. Sri K. Samuel was beaten and injured on head by Madiga Hanumanthu and Madiga Samuel on 8-9-1981 and this assault was registered in Cr. No. 16/81 under Section 324 IPC of Gudivendla Police Station. In relation Madiga Hanumanthu, Madiga Samuel and eight others looted the House of Smt. Kanakamma on 10-9-1981 at 11-00 P. M. and beat her and her kith and kin. Gold jewels utencils, cash and grain worth about Rs. 10,000/- is alleged to have been stolen by the accused. In this connection, a case in Cr. No. 15/81 under Sections 395, 376 and 342 IPC was registered at Gudivendla Police Station on 20-9-1981 against 10 accused of whom Madiga Samuel and Madiga Hanumanthu and Harijans. Accused Madiga Samuel was

arrested on 11-11-1981 and sent for remand and he is still in judicial custody. Property worth Rs. 100/- was recovered from him. Accused Narayan Reddy, Nageshwar Reddy and Kurva Yellaiah were granted anticipatory bail by the Second Additional Dist. Magistrate, Kurnool on 4-11-1981. In spite of making all out efforts to trace the absconding accused, the remaining six accused are still at large and efforts are being made to apprehend the accused and recover the stolen property. Smt. Kanakamma was got examined by the Medical officer. The clothes of Smt. Kanakamma worn by her at the time of offence were sent for Chemical Examination through the court and the report is awaited. The investigation disclosed that the offence was committed not with any intention to harass the weaker sections, viz., Harijans but only due to personal feud. The chargesheet in this case will be filed after receipt of the Chemical Examiner's report and apprehension of the six more accused. The complainant is staying at Kurnool along with her husband and adequate police bandobast has been made at her residence.

8-50 a. m. శ్రీ బి. సమ్మయ్య:—అధ్యక్షా, ఇప్పుడు ఈ కేసు జరిగిన తరువాత అక్కడ చాల తీవ్రమైన పరిస్థితి ఉంది. అక్కడ వారిని బెదిరించడం అదీ జరుగుతూ ఉంది. మంత్రిగారు బందోబస్తు ఏర్పాట్లు చేశాము అన్నారు. అది పరసనల్‌గా ఉన్నటువంటి గ్రడ్జస్ మూలంగా జరిగింది అని మంత్రిగారు అంటున్నారు. ఏమైనప్పటికీ కేవలం ఆమెకు దిక్కు ఎవరూ ఉండరు ఆమె హరిజన స్త్రీ కదా అని అది జరిగింది. ఇటువంటి సంఘటనలు పోలీసువారు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ కేసు పూర్తి అయ్యేవరకు అక్కడ ఏర్పాటు చేసిన బందోబస్తు ఉంచవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. జ్ఞానప్రకాశం:—అధ్యక్షా, కర్నూలులో రెండు మూడు సంఘటనలు ఇటువంటివి జరిగాయి. ఇద్దరు కాలేజి అమ్మాయిలపైన అత్యాచారం జరిగింది. తరువాత ఒక ఆమెకు చేతులు నరికి మానభంగం చేశారు. ఈ కనకమ్మ నే ఆమె రేప్ చేయబడింది. ఈ రోజులలో ఈ వీకర్ సెక్షన్ టీచర్సుకి ఎవరికి నివాసస్థలం లేదు. ఇళ్ళు అద్దెకు ఇచ్చేవారు కూడా ఎవరూ లేరు. ఆమె విలేజికి కిలోమీటరు దూరములో పొలములో నివశిస్తున్నది. ఒక చిన్న గుడిశ వేసుకున్నది. ఆమె తమ్ముని 7వ తేదీన రాళ్ళతో కొట్టినందుకు రిపోర్టు చేసినందుకు పోలీసులు తమ్ముడిని అరెస్టు చేశారు. తరువాత 9వ తేదీన 20 మంది దుండగులు వచ్చి ఆమెను ఆమె భర్త ఎదుట మానభంగము చేయడానికి ప్రయత్నం చేశారు. ఆమె ప్రక్కన ఉన్నటువంటి పల్లెకు వెళ్ళి రిపోర్టు చేసింది. తరువాత కర్నూలుకి పిలుపు చేయించారు. అక్కడ డాక్టరు రెండురోజులవరకు పరీక్షచేయలేదు. వెంటనే అక్కడకు వెళ్ళిన అమృతరావు కమిటీ కలెక్టరుకి చెబితే 28వ తారీకున మరల ఆమెను హాస్పిటల్‌లో చేర్చారు. నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి అనే వారు ఈ దౌర్జన్యంలో ఉన్నారు. మా పార్టీలో ఉండి ఏమీ చెప్పకూడదని ఏమీ లేదు.

అన్యాయం జరిగినప్పుడు మేము తప్పక చెబుతాము. ఈ నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డిలను వెంటనే అరెస్టు చేయకపోతే మేము కూడా ఆత్మసమర్పణ చేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:-వారు చెప్పిన భావాలు రికార్డు చేసుకుంటున్నాము గుర్తుపెట్టుకుంటాము. యాక్షను తీసుకుంటాము. కలెక్టరు, జాయింటు కలెక్టరు, ఎస్ పి.,డి.ఎస్.పి. అంతా వెళ్ళారు. దానిలో డి.ఎస్.పి. వీకర్ సెక్షనువారు.

శ్రీమతి జి. ధనసూర్యావతి:-ఇంతవరకు ఎవరిని అరెస్టు చేశారు?

శ్రీ ఎన్. గజపతిరావు:-ఇంత గొడవ జరిగితే అక్కడకు స్థానికంగా ఉన్న మిష్టరుగారు వెళ్ళారా?

Mr. Deputy Speaker:—You are making an issue out of it. He also comes from that district.

Sri N. Ganapathi Rao:—But, he is depending upon the reports of the Police people. Mr. B.G. Prakasam is the Chairman of Civil Liberties Committee. He himself is reporting the matter before you. He is giving the report on police version only. I request the hon. Minister to go there and investigate the matter.

(ఇంటరప్షన్)

ఇంత దారుణంగా జరిగినపుడు, స్థానిక మంత్రిగారు అక్కడకు వెళ్ళి విచారణ జరిపారా?

(ఇంటరప్షన్)

శ్రీ పి. ప్రకాశరావు :—వాళ్ళు ఛాలెంజి చేశారు మమ్మెవరూ ఏమి చేయ లేరని. ఒక చెంచువాణ్ణి మీరు అరెస్ట్ చేశారు గాని, అసలైన వారిని అరెస్ట్ చేయలేదు. 9-00 a. m.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ముగ్గురిని అరెస్ట్ చేశాము. రిపోర్టుచేసిన మరు నటిరోజే అరెస్ట్ చేశారు. డి. ఎస్. పి. వెళ్ళి కేసు పరిశీలన చేశారు. అది జరిగిన 8 రోజులకు రిపోర్టు చేశారు. కెమికల్ ఎగ్జామినర్ నుండి రిపోర్టు రావాలి. ఇవన్నీ సిరియస్‌గానే చూస్తున్నాము. మీరెంత ఆదుర్దా వెలిబుచ్చారో ప్రభుత్వానికి కూడా తగినంత ఆదుర్దా వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ప్రకాశరావు :—8వ తేదీ రేప్ జరిగింది. 10 వ తేదీ ఆంధ్ర పత్రికలో అడ్మిట్ చేశారు. అదే రోజున కర్నూలుకు షిఫ్ట్ చేశారు. ఇప్పుడు 2 నెలలయింది. తమరు ఏమి చర్య తీసుకొన్నారు ? ఒక ఉపాధ్యాయురాలికి ఘోరం కళంకం అన్యాయం జరిగితే మీరేమి చేస్తున్నారు ? సి. బి. ఐ. కి ఎంక్వయిరీకి గాని క్రియం బ్రాంచి ఎంక్వయిరీకి గాని ఈ కేసును అందజేస్తారా ? లేక అదే పోలీసు వారి చేతనే ఎంక్వయిరీ చేయిస్తారా ?

(జవాబు లేదు)

(4) Sale of 400 acres of land by the Gurukul Institution.

Sri E. Ayyapu Reddy :—Sir, the Gurukul Institution....

Sri M. Venkaiah Naidu : —Sir, what happened to the Revenue Minister ?

Mr. Deputy Speaker : —He has taken the permission.

Sri M. Venkaiah Naidu :—Permission to go out during the Assembly session ? What is this ? The other day we have accepted because you said one day, Every day..

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మీ పర్మిషన్ తీసుకొని వెళ్లాలంటారా ?

Sri M. Venkaiah Naidu :— He must take the permission of the House.

Sri E. Ayyapu Reddy :—Permission of the Speaker is there.

Sri M. Venkaiah Naidu :—Even if the permission of the Speaker is there, I take the liberty to say that this is not a good practice to go out of the House every day. Yesterday Seven Ministers were absent. What is this ?

Mr. Deputy Speaker:-The discretionary power of the Speaker...

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—ఒక సబ్‌మిషన్. నేను నిన్న మాట్లాడుతూ కాలింగ్ అటెన్షన్స్‌కు, క్వశ్చన్స్‌కు ఆన్సర్ చేసిన తరువాత వెంకయ్యనాయుడు గారు నన్ను బయటికి తీసుకొని పోయారు. ఆయన పని మీద నేను ఆయన పని చేశాను. అంతలో నేనవరితోనో మాట్లాడుతున్నాను. అంతలో వారు లోపలకు వచ్చి, పేపర్స్ టు బిలెయిడు ప్రక్కన వున్న ఫ్రిండ్సు పెట్టపోతూవుంటే దాన్ని ఆపి అబ్జెక్షన్ పెట్టారు ఏమి న్యాయమిది ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఏదో తప్పు పట్టాలనే ఉద్దేశంతో తప్పు పట్టడం తప్పా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ప్రతిపక్షములో వున్నాను కాబట్టి ప్రభుత్వము చేసే తప్పులను చెప్పడం మా పని.

శ్రీ ఇ అయ్యపురెడ్డి :—వాస్తవానికి ఎలాటి తప్పు లేదూ, ఇదీ లేదు.

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—ఆయనకు పని వుండి నేను నిన్న ఆయన పని మీద బయటకు వెళ్లాను. మరల లోపలకు వస్తే ఎవరో ఆపితే.....

Sri M. Venkaiah Naidu :—When I am inside, how can the Minister say that I have taken him outside ? He is not such a light weight to be taken away.

శ్రీ పూల సుబ్బయ్య :—అసెంబ్లీ జరుగుచున్న సమయంలో మంత్రులు లేకుండా వుండడం, ఇతరులచే సమాధానాలు చెప్పించడం మంచిది కాదు. ఇది

వరకు ఎన్నోసారులు స్పీకరు గారు ఈ విషయం మీద రూలింగ్ ఇచ్చారు. పదే పదే నేను అసెంబ్లీలో చెబుతున్నాను. ఇది అసెంబ్లీని న్యూనత పరచడం, ప్రజా సమస్యల ఎడల మంత్రులకు ఎంత చులకన, నిర్లక్ష్య వైఖరి వుందో కనబడు తున్నది. అసెంబ్లీ జరుగుచున్న రోజులలో మంత్రులు ఎక్కడకు పోకూడదని వుంది, దీన్ని ఎవరూ ఖాతరు చేయడం లేదు. దాన్ని ధిక్కరిస్తూ వున్నారు. సంబంధించిన మంత్రి జవాబు ఇవ్వడానికి, మరొక మంత్రిచే సమాధానము చెప్పించడానికి భేదము ది ప్రజా సమస్యలకు బాగా అర్థము .....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—శాసనసభ జరిగేటప్పుడు మంత్రులు ఇక్కడకు రాకుండా ఏదో ఫంక్షన్‌కు వెళ్లడం, పొరపాటైన విషయం. శాసనసభకు తప్పకుండా దాని హుందాతనానికి గౌరవమివ్వాలి.

గౌరవ సభ్యులు:—వారు పెండ్లికి వెళ్లారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—పెండ్లి అయిపోయి చాలా రోజులయింది ప్రోగ్రాములో ఏముందంటే "To attend the programmes as arraaged by the Dist. Collector, Nellore. అని అన్నారు. అసెంబ్లీ జరుగుతూ వుంటే జిల్లా కలెక్టరు నెల్లూరులో ఏర్పాటు చేసిన ప్రోగ్రాములు అర్జెంటు అయిందా? Why should they embarass the Speaker?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:—ఈ విధంగా పంక్షన్ వుంది, నేను అటెండ్ కావలసివుందని వారు పర్మిషన్‌కు పెట్టుకున్నారు. 17న పర్మిషన్ తీసుకొన్నారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—ఈరోజు 21వ తేది ఎన్ని రోజులు తీసుకొంటారు.

Sri E. Ayyapu Redy;—You have already given permission.

Sri M. Venkaiah Naidu—Permission for how many days?

Mr. Deputy Speaker—I have given upto 21st.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఈ మిమాంసతో కాలం చేయడం ఎందుకు.

Sri Poola Subbaiah—This practice should not recur.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—45 మంత్రులున్నారు. అందులో ఏడుగురు హాజరు కాలేదు.

श्री शिवलाल : अध्यक्ष महोदय यह ३२६ मोशन जो यहा लाया गया उसका कारण यह है कि ४०० एकर जमीन हकूमत ने इस लिए हासिल की कि गरीबो में तकसीमा की जा सके लेकिन वहा लोग इस जमीन को बेच रहे है । यहा बड़ा सीरीयस मसला है पब्लिक काज के लिए यह जमीन दी गई थी लेकिन लोगों को वह जमीन बेची जारही है । इसके पीछे एक बडा स्केंडल है । वह जिम्मेदार लोग इसका मिसयूज कररहे है और पैसा कमा रहे है ।

Sri E. Ayyapu Reddy:- Sir, we congratulate the Member for bringing this to our notice. Anyhow, there appears to be some mistake. The Gurukul institute was not allotted any land by the Government either at Madarpur or Guttala Begumpet village of Rajendranagar taluq. There is also no such proposal under consideration. However, an enquiry made by the Tahsildar revealed that the Gurukul institution Ghatkesar is holding patta lands in Ijjatnagar and Khammammet villages of Rajendranagar taluq and that the President of the Institution has sold away those lands. If these assigned lands have been sold away unauthorisedly against the Condi ions of the assignment, the Government will certainly take serious and severe action and prosecute them for violating the conditions of the assignment. We are thankful to Mr. Shivlal for bringing this to the notice of the Government.

(Matter under Rule 329, on No. 7 of the list was not pressed)

9-10 a. m. re:-(5) Delay in the execution of II Phase of Sreeramasagar Project.

శ్రీ జి. వి. సుధాకర్ రావు :— శ్రీరామసాగర్ ప్రాజెక్టు విషయం రూలు 329 క్రింద సభ్యులు తొందరగా సమాధానం అడగడంవల్ల దీనికి తెలుగు అనువాదము కాలేదు. అందువల్ల మీరు నా సమాధానం ఇంగ్లీషులో చదవడానికి అనుమతిస్తారని ఆశిస్తున్నాను.

"A scheme report for Sriramsagar Project Stage II at an estimated cost of Rs.202.97 crores was sent to the Central Water Commission, Government of India in February, 1980 by the Government of Andhra Pradesh. The Sriramasagar Project Stage II envisages extension of the Kakatiya canal from Km. 235 to 349 giving an additional irrigation potential of 7.90 lakh acres in the districts of Warangal, Khammam and Nalgonda. The Project report is presently under examination of the Central Water Commission. The Central Water Commission has communicated comments on hyrdrological aspects and also on other aspects such as financial, irrigation, canals, cropping pattern etc. during July-September, 1980. The Central Water Commission has commented that the yield of 200 Tmc. worked out by the State is on the high side and consequently the utilisation plan of the project is also on the high side.

Replies to the comments on hyrdrology, reestablishing the net yield at Sriram sagar project at 200 Tmc. were sent to the Central Water Commission in February, 1981. Replies to the comments on other aspects are being attended to. Replies to other aspects other than hydrology can be finalised and submitted to the Central Water Commission on receipt of clearance of the

hydrological aspect. The Central Water Commission has sent further comments while seeking clarifications with their letter dated 9-11-1981 which are being attended to. The question of providing funds for the Sriramasagar Project Stage II can be considered after the scheme is cleared by the Government of India. The State Government are keen for taking up the works of the Sriramasagar Project Stage II as quickly as possible and they will make every effort to obtain the clearance of the Government of India expeditiously.

శ్రీ బి. ప్రసాదరావు :—ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు మంత్రిగారు శ్రీరామపాదసాగర్ నీరు వస్తుంది అన్నారు. ఆ నీరు ఆ జిల్లాలలో ఎన్ని వేల ఎకరాలకు వస్తుంది? ఆ నీరు ఎన్ని మైళ్లు ఆ జిల్లాలలో ప్రవహిస్తుంది?

శ్రీ జి.వి. సుధాకరరావు :—పర్టిక్యులర్స్ వాదగ్గర యిప్పుడు లేవు. తరువాత గౌరవ సభ్యులకు అందజేస్తాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—మంత్రిగారు పోచంపాడు ప్రాజెక్టుకు క్లియరన్స్ సెంట్రల్ గవర్నమెంటునుంచి రావాలన్నారు. అసలు ఆ ప్రాజెక్టుకు క్లియరన్స్ ఎన్నడు వస్తుంది? మీరు క్లియరన్స్ రానిదే మొదటి దశ ప్రాజెక్టుకు పని ఎట్లాగ మొదలు పెట్టారు. అందువల్ల రెండవదశ క్లియరెన్సు కూడా సెంట్రల్ గవర్నమెంటునుంచి వచ్చి ఉంటుంది.

శ్రీ జి.వి. సుధాకరరావు :—సెకెండు స్టేజికి శాంక్షన్ అయితే నాకూ సంతోషమే. కాని అది శాంక్షన్ కాలేదు. ఈ శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు చాలా చరిత్ర ఉంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఆ చరిత్ర అంతా ఇప్పుడు మంత్రిగారు చెబితే ఈ రోజు టైము పోతుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—శ్రీరామసాగర్ సెకండు స్టేజ్ ఏ స్టేజ్‌లో ఉంది? అది శాంక్షన్ కావడానికి ఏమి చర్యలు మంత్రిగారు తీసుకుంటున్నారు?

(సమాధానం లేదు)

శ్రీమతి ఎం. స్వరాజ్యం :—మంత్రిగారు సంతోషిస్తామని చెబుతున్నారు. మొదటి దశ ఎప్పుడు పూర్తి అవుతుంది? రెండవ దశ ఎప్పుడు ప్రారంభం చేస్తారు?, సెంట్రలు గవర్నమెంటునుంచి ఎప్పుడు క్లియరెన్సు వస్తుంది అనేది మంత్రిగారు చెప్పడంలేదు.

శ్రీ జి. వి. సుధాకరరావు:—నేను ఇంగ్లీషులో చదివాను కాబట్టి, ఆమెకు అర్థం కాలేదు. 'సెకెండు స్టేజ్ కొరకు సెంట్రల్ గవర్నమెంటులోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ క్లియరెన్సు కావాలి. పోచంపాడులో, 200 టి. ఎం. సి. నీరు లభ్యం అవుతుందో కాదో చూసుకొని వారు క్లియరెన్సు యిస్తారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు మొదలు ఆ

విషయంలో తృప్తిపడాలి. ఇపుడు పోచంపాడు ప్రాజెక్టు కట్టడానికి రెండవ దశ శాంక్షన్ కావడానికి గోదావరి నదిలో నీరు లభ్యం అవుతుందో కాదో అనేది వారు ముందు చూసుకోవాలి. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు యీ విషయంలో కొన్ని సందేహాలు వ్యక్తము చేస్తే వారికి సమాధానం యివ్వడానికి లెటర్స్ వ్రాయడం జరిగింది. ఇంకా ఇతర సమస్యలు కూడా చాలా ఉంటాయి కాబట్టి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు మనలను అడిగి సందేహాలు తెలుసుకుంటున్నారు. తరువాత యీ రెండవ దశ శాంక్షన్ అయితే 8 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. రెండవదశ పూర్తి కావడానికి 200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:—ఆ పనిని ఎప్పుడు మొదలు పెడతారు. సెకెండు స్టేజి పని మొదలు పెట్టడానికి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌నుంచి ఎప్పుడు క్లియరెన్స్ వస్తుంది? ఫస్టు స్టేజి ఎప్పుడు పూర్తి అవుతుంది?

శ్రీ జి. వి. సుధాకరరావు:—రెండవ దశకు ఎపుడు క్లియరెన్స్ వస్తుందో చెప్పలేను కాని మొదటి దశ పని మాత్రం వచ్చే సంవత్సరం ఉగాది నాటికి పూర్తి అవుతుందని చెబుతున్నాను. రెండవ దశ విషయంలో కూడా సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారిని తొందర చేస్తున్నాము. దాని విషయంలో తొందరగానే పని ప్రారంభం చేస్తామని అనుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—మీకు 200 టి.ఎం.సి. వాటర్ గోదావరిలో ఉందో లేదో అనుమానం అంటున్నారు. మీరు అటువంటి పరిస్థితులలో గోదావరి వాటర్‌ను కృష్ణానదిలో కలుపుతామని ఎట్లాగు అంటున్నారు. ఇది అంతాకూడా విచిత్రంగా ఉంది.

శ్రీ జి. వి. సుధాకరరావు:—ఇందులో విచిత్రము ఏమీలేదు. ఇక్కడ శాసనసభ్యులు తగిన శ్రద్ధ తీసుకొని దీనిమీద ఆలోచన చేయలేదు. గోదావరి నది ఎక్కడ పుట్టింది? ఏ ప్రాంతంలో ప్రవహిస్తున్నదీ, అది ఎక్కడకు చేరుతున్నదీ యివన్నీ తెలుసుకుంటే నీరు ఏ ప్రాంతంలో ఎక్కువ ఉంటుంది అనేది తెలుస్తుంది. ఇవన్నీ మీకు యిక్కడ తెలియజెస్తే చరిత్ర చెబుతున్నానని అంటారు.

శ్రీమతి ఎం. స్వరాజ్యం:—మంత్రిగారు మనకు యీ గోదావరి, కృష్ణా నదులలో ఎన్ని టి. ఎం సి. వాటర్ ఉంది. ఎంత మనకు వాడుకునేందుకు యిస్తున్నారు అనేది చెప్పడం లేదు

శ్రీ జి. వి. సుధాకరరావు:—ఈ సభలో అమ్మగారు ప్రశ్న వేసినది ఏమిటంటే యీ గోదావరి నీరును మా మూసీనది రిజర్వాయరులోకి ఎప్పుడు తీసుకువస్తారనేది యిదివరకు ఆమె అడిగారు. దీనికి సంబంధించిన వాటర్ ట్రిబ్యునల్ ఎలాటు చేసిన ప్రకారం గోదావరి బేసిన్ నుండి కృష్ణా లోనికి నీరు తరలించాలంటే యితర స్టేట్స్ కర్నాటక మొదలైన వాటితో సంబంధం ఉంది. ఇపుడు ఆమె అడిగినది మూసీ రివర్‌లోకి నీరు రావడం విషయంలో యీ పోచంపాడు ప్రాజెక్టు పూర్తి అయితే ఆ రిజర్వాయరులోనికి నీరు వస్తుంది.

re : (6) Extension of Lease for the Ritz Hotel Buildings

శ్రీ డి. కొండయ్య చౌదరి :—నిన్న షార్ట్‌నోటీస్ క్వశ్చన్‌కు జవాబు 9-20 a.m.
చెప్పడం జరిగింది. దానిలో ఏదైనా అసంపూర్తి ఉంటే, అసక్రమంగా ఉంటే, యాంబిగ్యుయటి ఉంటే-this should have been raised under rule 70 for half an hour-discussion. That is the procedure. Instead of doing that, in your inherent power, you were pleased to permit this under rule 329 which is not warranted. అటువంటప్పుడు షార్ట్ నోటీస్ క్వశ్చన్‌కు అర్జంట్ పబ్లిక్ యింపార్టెన్స్ ఉంటేనే మీరు ఎడ్మిట్ చేసి ఉంటారు.

(యింటరప్షన్)

329 మరల అడ్మిట్ చేశారు. నాకు నిన్న సాయంకాలం 5 గంటలకు నోటీసు అందినది. ఎడిషనల్‌గా యిన్‌ఫర్మేషన్ తేవడానికి కూడ అవకాశం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. రెండవది, ఈ మాటర్ సబ్‌జుడిస్‌లో వున్నది. కాబట్టి నేను బేర్ ఫాక్ట్స్ యివ్వడానికి వీలు ఉంటుంది. కాని యితర విధంగా యివ్వడానికి వీలు లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. నేను స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేశాను. ఏమైనప్పటికి ఈ సాంప్రదాయం సరిగాదేమోనని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—పాయింట్ ఆఫ్ ఆర్డర్. 329 క్రింద మిమ్మల్ని క్వశ్చన్ చేసి మీ చాంబర్‌లో సబ్‌మిట్ చేయవచ్చు. మన బిజినెస్ అడ్వయిజరి కమిటి తీసుకొన్న నిర్ణయం బట్టి మీరు కరెక్టుగా అడ్మిట్ చేశారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—అర్ధ గంట డిస్‌కషన్ పెట్టుకొనే దానికి అనుమతించి ఉండవచ్చు నన్నారు. మన సెషన్ ఎడ్జర్న్ అవుతోంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అర్ధగంట డిస్‌కషన్ అంటే మూడు రోజులు పడుతుంది. రూల్ 70 క్రింద మూడు రోజుల ముందు నోటీసు యివ్వాలి. That is why in his wisdom, the Speaker agreed to admit it under rule 329.

Mr. Deputy Speaker :— Using my discretionary power and as the Hon. Members also specified that the answer was not complete yesterday, I thought I could bring it under rule 329 and I have allowed it.

శ్రీ పి. సుందరయ్య :— మీరు చేసినది తప్పు ఏమి కాదు. నిన్న అనుకొన్నాము. షార్టు నోటీసు క్వశ్చన్ వచ్చిన దానిమీద డిస్‌కషన్స్ వచ్చినాయి. ఈ రోజు క్వశ్చన్స్ లేకుండా మిగిలిన బిజినెస్ తీసుకుందాము అనుకొన్నాము. క్వశ్చన్ అవర్ సస్‌పెండ్ చేశాము. ఆ పరిస్థితులలో రూల్ 329 క్రింద రావలసి వస్తున్నది. మిమ్మల్ని అడిగాము. ఇప్పుడు అది కాకుండా సబ్‌జుడిస్. యింకా ఏవేవో ఎక్స్‌ప్లనేషన్ యిచ్చారు. ఆయన దృష్టిలో సబ్‌జుడిస్ అయితే మా దృష్టిలో కాకపోవచ్చు. మీ దృష్టిలో కాకపోవచ్చు. ప్రొసీజర్‌లో ఏమైనా అబ్జక్షన్స్ ఉంటే చాంబర్‌లో మీ దగ్గరకు వచ్చి చెప్పాలి తప్ప మీ రూలింగ్‌ను క్వశ్చన్ చేస్తూ విన్న సభలో అంగీకరించిన దానిని క్వశ్చన్ చేస్తూ యిది చేయండి అని ఆయనకు ఎవరు ఎడ్వయిజ్ చేశారో, వారి డిపార్టుమెంటు ఎడ్వయిజ్ చేసినదో,

యింకెవరు చేశారో అది మాత్రం సవ్యంగా లేదు. వారు ఏదో స్టేట్ మెంటు చదువుతాము అన్నారు. 329 ప్రొసీజర్ ఏమంటే-ముందు మేము చెప్పడం, తరువాత ఆయన చెప్పడం దానిమీద కొన్ని క్వశ్చన్స్ క్లారిఫై చేయడం. మేము దానిని కూడ యిన్ సిస్టు చేయడం లేదు ఆయన స్టేటుమెంటు చదివేసి యింత కన్న ఏమి చెప్పలేను అంటే మాకు మీ ప్రొటెక్షన్ కావలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. వారిని స్టేట్ మెంటు చేయనివ్వండి. క్రొత్త సంగతులు ఏమి చెపుతారో చూద్దాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— వారి స్టేట్ మెంటులో నిన్న చాలా వరకు చెప్పారు. ఏ కారణాల మీద సిటి సివిల్ కోర్టు యింజక్షన్ ఉత్తరువు జారీ చేసినది? కేసు మెరిట్సులోకి పోవడం లేదు. ఫాక్ట్స్ ఏమిటి? ఏమి ప్రెజెంట్ చేశారు ఆయన దేనిమీద వారు మంజూరు చేశారు? కేవియట్ ఎందుకు ఫైల్ చేయలేదు? విషయం ముందు తెలిసినది కాబట్టి అది సబ్ జుడిస్ ఎందుకు అవుతుంది?

శ్రీ డి కొండయ్య చౌదరి :—సబ్ జుడిస్ అని చెప్పలేదు. సబ్ జుడిస్ కాబట్టి ఫాక్ట్సు జాగ్రత్తగా యివ్వవలసి వస్తుందని చెపుతున్నాను. I am not taking shelter under the principle of sub-judice.

శ్రీ ఎమ్. శ్రీనివాసరావు :—ప్రభుత్వం వైపు నుంచి లీజ్ యివ్వవద్దని నిర్ణయించడం చాల సంతోషకరమైన విషయం. రిట్జు హోటల్ లీజ్ హోల్డర్ 10 వేల రూపాయలు లీజ్ ఎమౌంట్ కొరకు అతను సాధించకోడానికి ఎంతో కృషి చేస్తారని తెలుసు. కోర్టుకు కూడ వెడతారని తెలుసు. ఈ విధంగా తీవ్రమైనటువంటిది జరుగుతున్నప్పుడు ప్రభుత్వంవైపు నుంచి మన గవర్నమెంట్ ప్లీడర్స్‌ను ఎలర్టు చేసి కేవియట్ వేయించాల్సింది. ఇంజక్షన్ ఆర్డర్ వచ్చి రెండు మాసాలు అయింది. రెండు మాసాలు అయినప్పటికి యింజక్షన్ ఆర్డర్ వెకేట్ చేయించడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు అంటే సమాధానం చెప్పలేక పోయారు అందుకే క్వశ్చన్ అవర్ లేదు కాబట్టి రూల్ 329 క్రింద తీసుకు వచ్చారు. దానికి కరెక్టు సమాధానం యివ్వాలి. గవర్నమెంట్ ప్లీడర్ తక్షణమే మీ దృష్టికి తెచ్చినాడా లేదా? ఆయన విద్యుక్త ధర్మాన్ని సరిగా నెర వేర్చినాడా లేదా? ఆ గవర్నమెంట్ ప్లీడర్ సరిగా చేయలేకపోతే యింకొకరిని వేసి అతని పెటిషన్ తీసుకొని కౌంటర్ వేసి ఇంజక్షన్ ఆర్డర్ వెకేషన్ కొరకు పెటిషన్ వేసి, అది కాలేని పరిస్థితిలో అప్పీలుకు పోయేటటువంటి అవకాశం ఉండి, ఇవన్నీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఎంతో నష్టం జరుగుతోందనే అందరి బాధ గమనించండి. కేవియట్ ఎందుకు వేయలేదు. వేయమని ఎందుకు యిన్ స్ట్రక్షన్స్ పంపలేదు? ఎవరు దీనికి బాధ్యులు? వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? ఇవన్నీ ఆలోచించడం లేదు. రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి నష్టం జరుగుతూ ఉంటే సరైన సమాధానం చెప్పకపోతే ఎలా? వీటన్నిటికి మాకు సమాధానం రావాలి. ఎందుకు ఇలా జరుగుతున్నది,

కోర్టులో పెటిషన్ వేశారా లేదా? స్పష్టంగా అడుగుతున్నాము. స్టే వెకేషన్‌కు ఎందుకు వేయలేదు? వేయకపోతే కారకులు ఎవరు? వారిమీద ఏమి చర్యలు తీసుకుంటారు అనేది స్పష్టంగా చెప్పాలి. ఈ రకంగా చేయడం బాగా ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ జయరాములు -చిన్న సమస్యకాదు. రెండు కోట్ల రూపాయల విలువచేసే సమస్య రిట్జు హోటల్ లీజ్ మీద యిచ్చారు. 20 సంవత్సరాలు అయిపోయింది. లీజ్ మీద యివ్వకూడదని గవర్నమెంట్ నిర్ణయం తీసుకొన్న మీదట యింత గందరగోళం ఎందుకు జరగాలి? ప్రభుత్వం యొక్క ఆస్థిని అన్యాయంగా అన్యాక్రాంతంగా చేస్తున్నామనే భావన ప్రభుత్వానికి కలగడం లేదా? దీని విషయంలో సత్వరం చర్యలు తీసుకోవాలి. న్యూ ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్స్ దగ్గర వున్నది. లీజ్‌కు ఎట్లా అయినా పాత వారికి యివ్వాలనే భావన వున్నది. దాని కొరకు ఇంత ఢిలే చేస్తున్నారు అనే భావమున్నది. సత్వరంగా చర్య తీసుకొని లీజ్ యివ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

శ్రీ డి కొండయ్య చౌదరి —అధ్యక్షా, వారికి మనస్సులో ఏమి వున్నదో నాకు తెలియదు గాని నిన్ననే కాటగారికల్‌గా చెప్పాను. వారికి లీజ్‌కు యిచ్చే ప్రశ్న లేదు. రూ. 10 వేలు కాదు, 14 వేల రూపాయలు నెలకు చెల్లిస్తున్నారు ప్రతి నెల. 30 వ తేదీ దానిని స్వాధీనం చేసుకోవడానికి మనం స్టెప్స్ తీసుకొన్నాము. కాబట్టి నష్టం వచ్చే ప్రశ్న లేదు. సుందరయ్యగారు, వెంకయ్య నాయుడుగారు రెయిజ్ చేశారు. నేను స్టేట్‌మెంట్ చదువుతాను. తరువాత వారు ఏదైనా క్లారిఫికేషన్ అడగవచ్చు: ఇదివరకటి హైదరాబాద్ ప్రభుత్వం— హైదరాబాద్‌లోని హిల్‌ఫోర్టు పాలెస్‌ను రిట్జ్ హోటల్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి..

(శ్రీ) పి. సుందరయ్య :—లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో రిట్జు హోటల్ 12 వేల రూపాయలకు అద్దెకు యిచ్చినట్లు వ్రాశారు.

శ్రీ డి. కొండయ్య చౌదరి .—మొదట రూ. 12 వేలు ఉండినది. అయితే మరల సవరించి 14 వేలకు యిచ్చారు. యింక్రీజ్ చేసినారు. అప్పటి నుంచి యిప్పటివరకు ప్రభుత్వం లీజ్ గడువు కాలాన్ని ఎప్పటికప్పుడు పొడిగిస్తూ వచ్చినది. ప్రస్తుతం లీజ్ గడువును 30—9—1981 నాటికి ముగిసిపోతుంది. ఈ గడువు ముగిసే ముందు పై హోటల్ యజమాని మరో 15 ఏండ్ల పాటు లీజ్ కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరు కోరినట్లుగా లీజు కాలాన్ని పొడిగించాలా, లేక ఆ భవనాన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగి వుపయోగించుకోవాలా? అనే విషయం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించింది. ఆ భవనాన్ని ప్రభుత్వం తిరిగి తీసేసుకోవాలని, విశ్రాంతి భవనాల శాఖ దానిని నిర్వహించాలనే నిర్ణయం తీసుకుని, ఆ నిర్ణయానుసారం రోడ్లు భవనాల శాఖ ఎం. ఎస్. 224 జి. ఒ. లో వుత్తర్వులు జారి అయ్యాయి. ఈ వుత్తర్వుల మీద హోటల్ యాజమాన్యం మరల అపీలు పెట్టుకున్నది. ప్రభుత్వం దానిని తిరస్కరించి భవనాన్ని

9-30 a.m.

స్వాధీనపరచుకోవాలని భవనాల శాఖ చీఫ్ ఇంజనీరుకు ఉత్తర్వులు జారీ చేసినది. ఆయన 30-9-81 సాయంత్రం-అంటే ఆ రోజున ఎండ్ అవుతున్నది కాబట్టి-ఆ సాయంత్రం భవనాన్ని స్వాధీనం చేసుకునే నిమిత్తం కేంద్ర భవనాల డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిని పంపించారు. ఈ ఉత్తర్వుల వలన ఇబ్బంది పడిన హోటల్ యాజమాన్యం హైదరాబాద్ సిటీ సివిల్ జడ్జి కోర్టులో, అదనపు న్యాయమూర్తి సమక్షములో సివిల్ దావా దాఖలు చేశారు. 30-9-81 నాటికి లీజు గడువు పూర్తి అవుతూ వుండగా ఒక రోజు ముందుగా-అనగా, 29-9-81వ తేదీన ఇంటిరమ్ ఇంజెక్షన్ ఎక్స్‌పార్టీగా తీసుకొచ్చారు. 30-9-81 వతేదీన రిట్జు హోటల్ యాజమాన్యం వారు ఎడ్వకేట్ ద్వారా యీ ఉత్తర్వులు ప్రభుత్వానికి, భవనాన్ని స్వాధీనం చేసుకునే నిమిత్తం అక్కడ వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారికి అందజేయడం జరిగింది. అందువలన, భవనాన్ని స్వాధీనపరచుకోవడానికి వీలు పడలేదు. అఫిడవిట్, ప్లెయింట్ ఫ్ పత్రాలు, ఇంటిరమ్ ఇంజక్షన్ గవర్నమెంటు వారికి 17-10-81వ తేదీన అందాయి. 20వ తేదీన వాటిని చీఫ్ ఇంజినీరుకు పంపించారు. ఆయన 2-11-81 నాటికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుకు పంపించారు. ఈ విషయం జరుగుతున్న దృష్ట్యా, స్వల్పకాలిక వాయిదా కొరకు ప్రభుత్వ న్యాయవాది కోరారు. 3-11-81న కేసు విచారణ చేయవలసినదిగా కోర్టు నిర్ణయించినందువల్ల ఆ తేదీలోగా కౌంటర్ దాఖలు చెయ్యడానికి సమయం అతితక్కువ అయినందువల్ల-కోర్టు 8-11-81 నాటికి, విచారణ వాయిదా వేసింది-భవనాన్ని స్వాధీనపరచుకోవడానికి వీలుగా తదుపరి చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. కేసును త్వరగా విచారణకు తెప్పించి, స్టే ఉత్తర్వులను ఖాళీ చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. హోటల్ యాజమాన్యం నుంచి భవనాన్ని తిరిగి తీసుకుని ప్రభుత్వ కార్యకలాపాకు దానిని వుపయోగించుకోవాలని ప్రభుత్వం యిదివరకే నిర్ణయించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసినందువల్ల యిందులో ప్రభుత్వానికి నష్టం వచ్చే ప్రసక్తి లేదు. భవనాన్ని స్వాధీనం చేసుకునే విషయంలో కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎట్టి జాప్యం జరగలేదు. స్టే ఉత్తర్వులను ఖాళీ చేయించనందువల్ల ఇంటిరమ్ ఉత్తర్వుపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అపీలు చేయలేకపోయింది. మన ఇంజినీరు 30న అక్కడకు వెళ్ళారు, స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఈ ఎక్స్‌పార్టీ ఇంటిరమ్ ఇంజక్షన్ మనకు నోటీసు లేకుండా ఇచ్చారు. 2 నుండి 4 వరకు సెలవులు వున్నాయి. మళ్ళీ 8 నుండి 11 వరకు సెలవులు వున్నాయి. 17న మనకు అందాయి. అందిన వెంటనే, 20వ తేదీన చర్యలు తీసుకోమని ఇంజినీర్లకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. వారు పోయి ప్లీడరుకు చెప్పడం జరిగింది. వారు పోయి-మాకు ఇంత వ్యవధి అవసరం లేదు; తక్కువ వ్యవధిలోనే వాయిదా వెయ్యండి, 3.12 వరకు వెయ్యవలసిన పని లేదు-అని చెప్పారు. ఐనప్పటికి, కోర్టువారు 8-12వ తేదీకి వాయిదా ఆర్గ్యుమెంట్సుకు కూడా, వేశారు. అందువల్ల ఎట్టి జాప్యం ప్రభుత్వం వైపు నుంచి జరగలేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతోనే జి. ఓ. పాస్ చెయ్యడం జరిగింది. స్వాధీన పరుచు

కోవడానికి ఇంజినీర్లను పంపించడం జరిగింది కాబట్టి, ఎటువంటి జాప్యం మా వద్ద జరగలేదని మనవిచేస్తున్నాను 8-12వ తేదీకి ఫైనల్ ఎఫిడవిట్ యాజ్ వెల్ యాజ్ అగ్రిమెంట్సు అని చెప్పారు. అందువల్ల, శీఘ్రమైన చర్యలు తీసుకుని ఇంజంక్షన్ వెకేట్ చేయించడానికి ప్రయత్నిస్తున్నాము. రెండవది-సుందరయ్యగారు హైకోర్టుకు పోగలడా? అన్నారు లీగల్ ఒపినియన్ ఏమంటే-జడ్జి కోర్టులో వున్న ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ వెట్ ఎసైడ్ చేయడం, లేక పర్మనెంటుగా చేసిన తరువాతనే దానిపై హైకోర్టుకు పోవడానికి అవకాశం వున్నదని, లేకపోతే లేదని లా వారి అభిప్రాయం. అందుచేత, ఒకవేళ అట్లా జరిగితే, వెంటనే మేము హైకోర్టుకు పోయి దానిని వెకేట్ చేయించడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఏ కారణాలు చూపించి సిటీ సివిల్ కోర్టు వారికి తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది' అని అడిగాము దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు

శ్రీ దివి కొండయ్యచౌదరి :— వారు చాలా కారణాలు చెప్పారు-అవి చాలా స్వల్పమైనవి, అసలు కారణమేమంటే-వారు ఎంటర్ అయిన ఎగ్రిమెంటులో ఒక క్లాజు వుంది - 10 (b)That on 1-10-1981 it shall be put open both to the Government and the lessee to enter into fresh agreement to have extension of lease to enable them so desire. ఈ క్లాజు క్రింద వారు ఇంటరిమ్ ఇంజక్షన్ కోరారు.

Sri M. Venkaiah Naidu :—If both of them agree the party may approach the Government and it may turn down the request.

శ్రీ దివి కొండయ్య చౌదరి :— వారు ఈ క్లాజు క్రింద ఫైల్ చేశారు. వారిచ్చే ఇంటర్‌ప్రెటేషన్ ఏమంటే - 'షుడ్ ఐదర్ ఆఫ్ దెమ్ డిజైర్' - కాబట్టి మాకు ఎగ్రిమెంటు చేసుకోవడానికి అవకాశం వున్నదని వారు చెబుతున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇది చాలావిచిత్రమైన ఎగ్రిమెంటులాగా వుంది. అవతల యిష్టపడితే రెండు వేలసంవత్సరాల వరకూ పొడిగిస్తారా? కోర్టు ఇంజంక్షన్ యిస్తూ-ఫలానా కారణం చేత యిస్తున్నాము-అని ఏమి కారణం చెప్పారో అది చెప్పండి.

శ్రీ దివి కొండయ్యచౌదరి :— వారు కారణాలు చెప్పలేదు. ఇంజక్షన్ ఆర్డరు చదువుతాను — Sri K G Kanna Biran, Advocate for petitioner/plaintiff and upon reading the petition of the said petitioner/plaintiff in his matter filed this the 29th day of September 1981 and upon hearing the argument perusal of material papers, affidavit in support ther of the court doth order interim injunction is awarded, against you the respondent/defendant preventing you from dispossessing the suit premises etc. ఈవిధంగా ఇచ్చారు. ఇందులో వారు కారణాలేమీ చెప్పలేదు.

శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా, ఈ ఇంటరిమ్ ఇంజంక్షన్-మాట్ పైన్ చేసేటప్పుడు వెంటనే గవర్నమెంటుకు నోటీసు యిచ్చారా, లేదా? ఇంటరిమ్ ఇంజంక్షన్‌కు దాఖలు చేసినప్పుడు కోర్టు వారు గవర్నమెంటుకు ఏమైనా నోటీసు యిచ్చారా? ఇస్తే, దానిపై గవర్నమెంటు ఏమి చేసిందీ? ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ అంటున్నారు కాబట్టి నోటీసు యివ్వలేదనే అర్థమవుతున్నది. నేను లాయరును కాను, మంత్రిగారు బాగా అనుభవం వున్న క్రిమినల్ లాయరు ఒకటవ తేదీన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి ఆ ఆర్డరుసర్వ్ చేసి, బిల్డింగు స్వాధీనం చేసుకోవడానికి వీలులేకుండా చేశారు అన్నారు. వెంటనే దానిపై ప్రభుత్వం హైకోర్టుకు అపీలు చేసుకోవడానికి అవకాశం లేదా? ప్రభుత్వానికి ఒక చర్య తీసుకోవడానికి అడ్డంకి వచ్చింది, ఆ అడ్డంకిపై - ఇంటరిమ్ ఆర్డరును వెకేట్ చెయ్యాలని గవర్నమెంటు ఎందుకని అపీలు చెయ్యలేదు?

శ్రీ డి. కొండయ్య చౌదరి :—మనకు కోర్టు ఆర్డరు 17-10-81న సర్వ్ చేసారు. మధ్యలో 11 వ తేదీ వరకు సెలవులు వచ్చాయి. మనకు తరువాత మూడు నాలుగు రోజులు సెలవు వచ్చింది. అందువల్ల వెంటనే చేయడానికి వీలులేకపోయింది. ఎక్స్ పార్టీ ఆర్డరు సెట్ ఎ సైడ్ చేయడమో లేదా ఇంజంక్షన్ ఇవ్వడమో జరిగితే తప్ప హైకోర్టుకు వెళ్ళడానికి లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :- లీగల్ పొజిషను అడుగుతున్నాను. నాకు తెలియదు. ప్రభుత్వ ఉద్యోగికి బిల్డింగు స్వాధీనం చేసుకోవాలని ఆర్డరు ఇచ్చారు. మంత్రిగారు చదివిన ఎగ్రిమెంటులోని క్లాజు ఎఫెక్టు ఉండదని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వం కూడా ఇష్టపడినప్పుడే అది వర్తిస్తుంది. రెండు సార్లు పొడిగించడానికి వీలులేదని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. దానికి ఎఫెక్టు ఉండదని అనుకుంటున్నాను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హాండోవర్ చేసుకోడానికి వెళ్లినప్పుడు కోర్టు ఇచ్చిన ఇంటరిం ఇంజంక్షను ఆర్డరు చూపించి ఉంటారు. దానిపై అప్పీలుకు వెళ్లడానికి అవకాశం ఉందా లేదా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :—కోర్టు ఆర్డరు చూపించి మనకు పొజిషను ఇవ్వలేదు. ఇంటరిం ఆర్డరును సెట్ ఎసైడ్ చేయవైవా చేయాలి లేదా దానిని అట్లాగే ఉంచవైనా ఉంచాలి. అప్పుడు కాని హైకోర్టుకు అప్పీలుకు వెళ్ళడానికి వీలు లేదు. 17 వ తేదీ వరకు మనకు రాలేదు. 20 వ ఇంజనీరుకు తెలిపారు. మన వైపున జాప్యం లేదు.

శ్రీ పి. సుందరయ్య :—కోర్టు ఆర్డరు కాపీ 17 న కాని రాలేదు, అంతవరకు ఏమీ చేయడానికి లేకపోయింది అన్నారు. ఈ లోపల ఎవరి స్వాధీనంలో ఉన్నట్లు? లీజ్ తీసుకున్న పెద్ద మనిషి క్రింద ఉన్నట్లేకదా కోర్టు ఎక్స్‌పార్టి ఇంజంక్షన్ ఇచ్చింది. ఫంక్షనింగ్ ఆఫ్ ది కోర్టు గురించి కూడా మనం కామెంట్ చేయవలసి ఉంటుంది గవర్నమెంటు ప్రాపర్టీని లీజ్‌కు ఇచ్చినప్పుడు లీజ్‌ను ఎక్స్‌టెండ్ చేయకు అని పదేపదే చెబుతున్నప్పటికి గవర్నమెంటుకు నోటీసుకూడా లేకుండానే ఇంటరిం ఇంజంక్షన్ ఇచ్చారంటే

న్యాయ పరిపాలన కాదు. దుర్వినియోగం చేయడం అని చెప్పక తప్పదు. వారికి అధికారం ఉంది, ఇచ్చారు అనుకోండి. మీకు ఆర్డరు చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగికి చూపించి పొజిషను ఇవ్వనప్పుడు కాపీని మీరు కావాలని అడగవచ్చు, టెరాక్స్ కాపీనైనా తీసుకుని ఇవ్వమని అడగ వచ్చు. నేను ప్రభుత్వ ఉద్యోగిని, నాకువచ్చిన ఉత్తరువు ప్రకారం నేను స్వాధీనం చేసుకోవలసి ఉంది, మీరు చూపించే ఆర్డరు తేన్యూన్ అవునో కాదో, మాకు ఇంకా రాలేదు, టెరాక్స్ కాపీ అయినా ఇవ్వండి అని అడిగి ఎందుకు తీసుకోలేదు? తరువాత ఎందుకు తక్షణం స్టే వెకేట్ చేయాలని కోర్టులో దాఖలు చేయలేదు? నేనే ప్రవేటు సిటిజన్‌ను అయితే నా ఆస్థిని మరొకరు ఆక్రమించుకుంటే కోర్టు నేను పొజిషన్ తీసుకోడానికి లేదని ఆర్డరు వేస్తే దానిని క్వాష్ చేయమని పై కోర్టుకు అప్పీలుకు వెళ్ళకుండా ఎట్లా ఉంటాను? ఆ విధంగా ప్రభుత్వం ఎందుకు వ్యవహరించ లేదు? వెన్వెంటనే అర్గ్యూ చేయకుండా మరొక నెల రోజులు ఎందుకు వాయిదా అడగవలసి వచ్చింది? ఆ రకంగా వాయిదా వేయడం కూడా మాలాఫైడీగా చేసారని అనవలసి వస్తుంది సూమోటోగా హైకోర్టు తీసుకోవాలని ప్రభుత్వం తరపున ఎందుకు ఫైలు చేయలేదు? వాకు తెలిసిన సమాచారం ఏమిటంటే ఈ పెద్ద మనిషి నేను వెకేట్ చేస్తాను, నేను హోటలు వ్యాపారంలో ఉన్న వాణ్ణి, ప్రభుత్వం నాకు కన్సెషనల్ రేటుతో వేరే స్థలం చూపిస్తే నేను వెకేట్ చేసి పెడతాను అన్నాడట. ప్రభుత్వం ఆ విధంగా ఇవ్వడానికి అంగీకరించిందట. మంత్రిగారు కాదని తల ఆడించవచ్చు. వారి కంటె పెద్ద అథార్టీయే నాకు చెప్పారు. ఆ విధంగా వెకేట్ చేస్తానని చెప్పి కూడా కోర్టుకు పోయి ఇంజంక్షన్ ఆర్డరు తెచ్చుకున్నాడు. దీనికి అద్దె రు. 12,000 అని చెప్పి మరల రు. 14,000 అని చెప్పారు. వారి నుంచి నష్ట పరిహారం కూడా క్లెయిం చేయవచ్చు. ఈ హిల్‌ఫోర్టు పాలెసు భవనం కాక 23914 చదరపు గజాలు స్థలం పట్టణంలో మంచి సెంటర్‌లో ఉంది. దీనికి 14 వేల రూపాయిల అద్దె అంటే ఏమనుకోవాలి? హార్టు ఆఫ్ ది సిటీ లో ఉన్న ఇంత భవనం, స్థలం ఈ అద్దెకు దొరుకుందా? ఈ రకంగా ప్రభుత్వం నిద్ర పోతుంటే ఎట్లా? ఆ మనిషిపై తీసుకున్న చర్య ఏమైనా ఉందా? ప్రభుత్వం వెన్వెంటనే చర్య తీసుకుని అతనిని వెకేట్ చేయించి నష్ట పరిహారం కూడా క్లెయిం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. కొండయ్యచౌదరి :—ఇది 1967 లో ఎంటరైన ఎగ్రిమెంటు. అప్పట్లో ఫిక్స్ చేసిన రెంటు. ఆ ఎగ్రిమెంటు ప్రకారం మనం వ్యవహరించవలసిందే కాని మధ్యలో వయలేట్ చేయడానికి అవకాశం లేదు, 80 వ క్లాసుఖాన స్వాధీన పరచుకోడానికి ప్రయత్నం చేసాం. తరువాత ఇల్లీగల్ పొజిషన్‌లో ఉంటే పొజిషన్ వచ్చిన తరువాత వారి నుంచి నష్ట పరిహారం రాబట్టుకోవచ్చు. ఒకవేళ మన ఎడ్వకేటు దూరంగా వాయిదా వేయవద్దు, కొద్ది రోజుల వాయిదా చాలును అంటే డిసెంబరు 8 వరకు వాయిదా వేసి ఉండవచ్చు. కోర్టులో ఒక ఆర్డరు పాస్ చేసినప్పుడు మాలాఫైడ్స్ ఎట్రిబ్యూట్ చేయడం ధర్మం కాదు.

మనకు 17 న అందచేసారు. మనం ఎక్కడా ఆలస్యం చేయలేదు. 8వ తేదీన ఆర్గ్యుమెంట్స్ పూర్తి చేస్తారు. తరువాత కోర్టు వారు నిర్ణయం చేస్తారు. దానిని అనుసరించి మనం చేయవలసింది చేస్తాం. కోర్టుకు మాలాఫైడ్స్ ఎట్రిబ్యూట్ చేయడం సబబు కాదు.

శ్రీ ఎం. శ్రీనివాసరావు :—ప్రతి సివిల్ కోర్టులో గవర్నమెంటు ప్లీడర్ వుంటారని మనకు తెలుసు. ఇంజంక్షన్ ఆర్డరు రాగానే దానిని సర్వ్ చేసే లోగా ఇట్లా ఇంజంక్షన్ ఆర్డరు వచ్చింది అని ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవాలి. వారు అయినా యివ్వాలి లేకపోతే తెప్పించుకోవాలి. కౌంటర్ వారం రోజుల్లో వేస్తాను అంటే ఏ జడ్జి వద్దు అనరు. గవర్నమెంటు ప్లీడరు చెప్పినా అంత దూరము వేశారనేది నిజము కాదు. వారం రోజులలో కౌంటర్ వేస్తాను అంటే ఏ జడ్జి వద్దు అంటారు ? గవర్నమెంటు ప్లీడర్, ప్రభుత్వ ప్రతినిధులు వెంటనే కదిలి కౌంటర్ వేయడానికి తగిన చర్యలు తీసుకోకపోవడమే ఆలస్యానికి కారణము. 2 నెలలు జరిగినా ఇంకా కౌంటర్ వేయలేని దుస్థితిలో వున్నాము అనేది గమనించక సమర్థించడానికి ప్రయత్నం చేస్తే సరియైన విధానం కాదనేది గమనించాలి.

శ్రీ డి. కొండయ్య చౌదరి :— గవర్నమెంటు ప్లీడర్ అక్కడున్న సమాచారం చెప్పారు. అడ్వకేట్ స్టేట్ మెంటును నేను డౌట్ చేయలేను. ఆలస్యము ఏమీ చేయలేదు. 11 వ తేదీ వరకు శలవులు. 17 వ తేదీన అందినది. ఈ ఆర్డరు 5 లోపల తీసుకురావాలని అంతకుముందు డి.ఎస్. ప్రయత్నం చేశారు. శలవులవల్ల రాలేదు. 17 న అందినది. తరువాత చర్య తీసుకున్నాము ఎలాంటి ఆలస్యము లేదు ఎలాంటి దురుద్దేశ్యముతో చూడవలసిన అవసరం లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— రిట్జ్ హోటల్ వారు గవర్నమెంటుకు నోటీసు ఇచ్చారు. మనకు తెలియకుండా ఇంజంక్షన్ ఆర్డరు యివ్వకూడదని ఎందుకు చేయలేదు ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— ప్రభుత్వం జి. ఓ. పాస్ చేసిన తరువాత మరల వారు అప్పీలుకు పెట్టుకొనడం జరిగింది. ఆ అప్పీలు రిజెక్టు చేసిన తరువాతనే . . .

Sri M. Omkar :— Why did not intervene at that stage ? That was the point we put forth yesterday.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— సివిల్ వ్యవహారములో ప్రైవేటు వ్యక్తి అయితే నెగోషియేషన్స్ జరుగుతున్నప్పటికి అడ్వకేట్ ని ఎలర్ట్ చేసుకొని పిటిషను వేసేవారు ఇక్కడ మన అడ్వకేట్ నిద్రపోతున్నారా ? గవర్నమెంట్ సిన్సియారిటీ పైన క్వశ్చన్ కాదు. There is some collusion at some stage Otherwise, this would not have happened. 10,000 రెంట్ వచ్చేది విడిచిపెడతారా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— ఇందులో రిలీజ్యూజన్ ఏమీ లేదని కేటగారికల్‌గా చెప్పగలరు. We have taken a firm stand that we shall take over the premises and we have sent our Executive Engineer there to take possession also.

శ్రీ గౌతు లచ్చన్న :— 11 వ తేదీవరకు శలవులని మంత్రిగారు చెప్పారు. వదే వదే స్ట్రైక్ చేస్తున్నారు. 29 వ తేదీన ఇంజెంక్షన్ సూట్ ఫైల్ చేశారు. 30 వ తేదీన మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కాపీ యిచ్చి ప్రివెంట్ చేశారు. 1 వ తేదీన శలవు కాదని నా నమ్మకము. అసలు 29 న కోర్టులో దాఖలు అయినప్పుడే దానిని గురించి చర్య తీసుకొనే బాధ్యత ప్రభుత్వం పైన వుంది అని నా నమ్మకము. జాగ్రత్త పడ్డామని వారు చెబుతున్నారు. పడలేదని మేము చెప్పకతప్పదు. ప్రభుత్వ చర్యను మంత్రిగా వున్నవారు సమర్థించకపోతే మంత్రిగా వుండడానికి అవకాశాలు ఈ రోజున అసెంబ్లీ చాయిదా పడుతున్నది. ఆ అగ్రిమెంటు కాపీని మాకు యివ్వాలి. ఏ పరిస్థితులలో ఈ బిల్డింగ్‌ను ప్రభుత్వం తీసుకొంటుందనే విషయంలో ఈ సభలో మంత్రిగారు హామీ యివ్వగలరా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— ఈ రోజుకు మేము పాస్ చేసిన జి. ఓ. ప్రకారము....

శ్రీ గౌతు లచ్చన్న :— ఈ ప్రభుత్వం వున్నంత కాలములో అది తీసుకొంటుందనే హామీ యివ్వగలరా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— జి. ఓ. పాస్ చేశాము స్వాధీనము చేసుకోవాలని చెప్పాము. ఇంజనీరును పంపించాము. ఇంటెరిమ్ ఇంజంక్షన్ లేకపోతే ఈపాటికే స్వాధీనం చేసుకొనేవారము. అగ్రిమెంటు కాపీని సప్లయి చేస్తాన

re: (7) Lease of Mahboob Mansion

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— మలకపేటలోని మహబూబ్ మేన్షన్‌ని మరంట్స్‌కి ఎందుకు లీజ్‌కి యిచ్చారు ?

శ్రీ సి హెచ్. హనుమయ్య:— హైదరాబాదులోని మలకపేటవద్దగల 42 ఎకరాల 25 కుంటల విస్తీర్ణముగల మహబూబ్ మేన్షన్ స్థలాన్ని 1980 లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ నివాస, వాణిజ్య భవన సముదాయానికోసము సేకరించినది. రద్దీగా వున్నందువల్ల మార్కెట్‌ను ఉస్మాన్ గంజి నుంచి బదిలీ చేయడానికి వాణిజ్య సముదాయాన్ని నిర్మించడానికి వీలుగా ఈ స్థలాన్ని తమకు యివ్వించాలని 1978 నుంచి హైదరాబాదు మార్కెటింగ్ కమిటీ, మార్కెటింగ్ శాఖ ప్రభుత్వాన్ని అడుగుతున్నది. గృహ నిర్మాణ సంస్థను సంప్రదించి ప్రభుత్వం ఈ అభ్యర్థనను పరిశీలించింది. నివాస సముదాయనిర్మాణానికి 2 ఎకరాలకంటె ఎక్కువ తమకు అవసరం లేదని మిగతా విస్తీర్ణాన్ని వాణిజ్య సముదాయము నిర్మించవచ్చునని గృహ నిర్మాణ సంస్థ తెలియచేసినది. 1980 మార్చి 29న అప్పటి ముఖ్యమంత్రి ఏర్పాటుచేసినసమావేశములో ఈవిషయం చర్చించారు

ఈ సమావేశములో అప్పటి మార్కెటింగ్ శాఖ మంత్రి, మునిసిపల్ వ్యవహారాల మంత్రి, గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రధాన కార్యదర్శి, ఆయాశాఖల కార్యదర్శులు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. గృహ నిర్మాణ సంస్థ యివ్వ చూపిన స్థలాన్ని కార్పొరేషన్ స్వాధీనం చేసుకొని వాణిజ్య సముదాయాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఈ సమావేశములో నిర్ణయించారు. ఆ నిర్ణయం మేరకు మార్కెటింగ్ కమిటీకి దీనిని బదిలీ చేయ డానికి ప్రభుత్వం మార్చి 1980లో అనుమతి ఇచ్చింది. 99 సంవత్సరాల దీర్ఘ కాల లీజు ప్రాతిపదిక మీద ఈ బదిలీ జరగాలని నిర్ణయించారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా మార్కెటింగ్ కమిటీ 41 ఎకరాల 22 కుంటల స్థలాన్ని 99 సంవత్స రాల దీర్ఘ కాల ప్రాతిపదికమీద స్వాధీనము చేసుకొన్నది గృహ నిర్మాణ సంస్థ ఈ స్థలాన్ని చ.గ. 1 కి 21 రూపాయలు చెల్లించి సేకరించినది. హైదరా బాదు మార్కెటింగ్ కమిటీ గృహ నిర్మాణ సంస్థకు 41.22 గుంటలకుగాను 42, 80,250 రూపాయలు లీజు మొత్తముగా చెల్లించింది. మార్కెటింగ్ కమిటీ ఈ స్థలములో 442 షాప్స్ కమ్ గోడౌన్స్కి, వాటర్, లైట్ డ్రెయి నేజి, తదితర సౌకర్యాలతో మార్కెట్ సముదాయాన్ని నిర్మించడానికి ఒక పథ కాన్ని రూపొందించారు. మార్కెట్ సముదాయ నిర్మాణానికి తయారు చేసిన లే ఔట్ మున్సిపల్ కార్పొరేషన్ 1980 మే నెలలో ఆమోదించినది. షాప్స్ కమ్ గోడౌన్స్కి ఉద్దేశించిన 442 ప్లాట్స్ మార్కెటింగ్ కమిటీ వర్తకులకు 99 సంవత్సరాల సబ్ లీజ్ ప్రాతిపదికమీద కేటాయించినది ఈ వర్తకులనుంచి మార్కెటింగ్ కమిటీ చ.గ. 1 కి రూ.42.50 పైసల చొప్పున లీజు మొత్తాన్ని చ.గ. 1 కి రూ. 12 లు అభివృద్ధి ఛార్జి క్రింద వసూలు చేసినది. షాప్స్ కమ్ గోడౌన్స్ మూడు అంతస్థుల భవనాలుగా నిర్మించి, క్రింది అంతస్థులను షాప్స్ కమ్ గోడౌన్స్, మధ్య అంతస్థు కార్యాలయాలకు, పై అంతస్థు నివాసయోగ్యానికి ఉపయోగిస్తారు. మొదటి దశలో క్రింది అంతస్థు మాత్రమే నిర్మిస్తారు. ఆమోదించ బడిన లే అవుట్ ప్రకారం 41 ఎకరాల 22 కుంటల విస్తీర్ణంలో భవనాలు, ఇతర కట్టడాలు పోనూ రోడ్లు, ఆరుబయలు స్థలం కూడా వుంటాయి. వ్యాపారులకు అప్పట్లో నామమాత్రం ధరకు కేటాయించాము, ఈ సముదాయ నిర్మాణం పూర్తి అయితే వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన మార్కెటు మాత్రమే గాక నివాస ప్రాంతంగా కూడా రూపొందగలదని విదితం అవుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇది ఒక స్కాండల్ అఫ్ ప్రీవియస్ ఇయర్. అదే ప్రభుత్వం అయినా పాత్రలు మారాయి. అందుచేత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా దాని చిత్తశుద్ధిని శంకించవలసివస్తున్నది. గృహ నిర్మాణానికి ఎక్వైర్ చేసిన రేటు చదరపు గజం 21 రూపాయలు లీజ్కు 42లక్షల 80 వేల 250 రూపాయలు ఇచ్చారు మార్కెట్ కమిటి వారు 41 రూపాయలకు సబ్లీజ్కు ఇచ్చారు. హైదరాబాదు నగరంలో ఈ ప్రముఖమైన ప్రాంతంలో ఈస్థలాన్ని మార్కెటింగ్ కమిటికి దురుద్దేశ్యంతో తక్కువకు ఇవ్వటానికి చేసిన

కుట్రి ఇది. బయట మార్కెటు రేటుకి అమ్మినా, పబ్లిక్ అక్షన్‌లో అమ్మినా కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వచ్చి వుండేది. ఆనాడు అధికారంలో వున్నత స్థాయిలో వున్న వ్యక్తులు డబ్బుకు ఆశ పడి ఈ విధంగా చేశారని నేను ఆరోపిస్తున్నాను ఈ విషయము మొత్తం బయటకు రావాలంటే సభా కమిటీని వేయాలి అందుకు మంత్రిగారు ఒప్పుకుంటారా లేక తమ తప్పును సమర్థించే దానిలో భాగస్వాములు అవుతారా?

శ్రీ సి హెచ్. హనుమయ్య:—ఎప్పటి ప్రభుత్వమో చేసిన దానిని మేము సపోర్ట్ చేయడం లేదు నేను వచ్చిన తరువాత స్టే ఇచ్చాను. స్టే ఇచ్చిన తరువాత అప్లికేషన్ వారు, కౌన్సిల్ లో ప్రశ్నలు వేశారు. ఇదిచాలా అన్యాయం, ఎందుకు అలస్యం చేస్తున్నారు, ఇచ్చినవారికి త్వరగా అప్పగించండి అని ప్రశ్నలు వేయడం, పత్తిడి తీసుకురావడం జరిగింది. ఈ స్థలాన్ని 78 నుండి మార్కెటింగ్ కమిటి వారు అడగడం, ఈమధ్యహౌసింగ్ బోర్డువారు తీసుకోవడం జరిగింది. అదేరేటుకు వారికి లీజ్‌కుఇస్తూ దానిని మార్కెటింగ్ డిపార్టుమెంటుకు అప్పగించడం జరిగింది. రోడ్లు—పార్కులు మొదలైన వాటికి స్థలం వదలటం వల్ల 21 రూపాయలది 42 రూపాయలు అయింది. నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీదనే వారికి ఇవ్వడం జరిగింది. పబ్లిక్ పర్పస్ కోసం, వ్యాపారస్థులకు, ప్రజలకు సౌకర్యంగా వుంటుందనే ఉద్దేశ్యంతో చేసింది.

శ్రీ ఎ వెంకయ్యనాయుడు:—బీద వ్యాపారస్థులకు సాయం చేయటానికి నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీద ఇచ్చారా?

శ్రీ సి హెచ్ హనుమయ్య:—లీజ్‌కు మాత్రమే ఇవ్వడం జరిగింది. హోల్ సేల్ బిజినెస్ చేస్తున్నవారు వున్నారు. లక్షల మంది రైతులు వస్తూ వుంటారు, 20 వేల మంది కూలీలు పని చేయడం, 10 వేల మంది గుమాస్తాలు వుండే విధంగా ఈ పట్టణంలో వుండే అయిదు గంజ్‌లలో ఎ. క్లాస్ లైసెన్స్ వున్నవారికి ఆ స్థలం ఇవ్వడం జరిగింది. అలా లైసెన్స్ వున్న 442 మంది అడుగగా వారికి ఇవ్వడం జరిగింది. వ్యాపారస్తులు ఒక సొసైటిగా ఫారమ్ అయి రిజిష్టరు చేసుకున్నారు. ఆ సొసైటి 442 మందికి డీడ్ వ్రాసుకొని రిజిష్టరు చేసింది. ఇందులో ఇప్పుడు మేము చేయి పెడితే స్పాయిల్ కావడం తప్ప వేరే ఏమీ లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:—వడ్డించే వాడు మన వాడైతే కడను కూర్చున్నా ఫరవాలేదన్న సామెత మాదిరి వుంది. నైజాం కాలంలో వున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్నా 90 సంవత్సరాలు కాని, 99 సంవత్సరాలు కాని లీజ్ అంటే ఇక గవర్నమెంటు తిరిగి స్వాధీనం చేసుకున్న ఉదాహరణ ఒక్కటి కూడా లేదు. ఇక్కడ వ్యాపారస్థులు ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయన్స్ చేయగలిగారు. ఏమైనా ఇందులో అంచం తీసుకున్నారనే ఆరోపణలు వున్న దృష్ట్యా ఒ హౌస్ కమిటిని వేసి విచారణ జరపడం భావ్యం కనుక దానికి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఈ సమస్యపై చాలా కాలం నుండి ఈ పట్టణంలో చర్చ జరుగుతున్నది. బహుశా ఒక మంత్రి అనుకుంటా బొంబాయి ముఖ్యమంత్రి గ్రగర ట్రోయిని గో అయి వస్తున్నారు. ఈ భూమిని గజానికి అయిదు వందల రూపాయలు ఇచ్చేటట్లు వున్నారు. ఈ షావుకార్లకు తక్కువకు అమ్ముతారు. రైతులకు లోన్ ఇవ్వటానికి డబ్బు లేదంటారు. దీంలో పది కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరిగి దని ఆరోపణ చేస్తున్నారు. దీనిని రద్దు చేయాలంటే హౌస్ కమిటి వేయండి. గజానికి 500 రూపాయలకు మేము అమ్మిస్తాము, 10 కోటు తెప్పించకపోతే రాజీనామా చేస్తాము. అధ్యక్షా, మీ అధ్యక్షత క్రింద హౌస్ కమిటి వేయండి, మేము రుజు చేస్తాము.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర్ రావు:— వారు కొంగ్రెస్‌లో చేరినందుకు అయి రావాలని అంటున్నారు. ఇది యాక్షన్ సారీ, వారు చాలా ఎక్కువ ఎస్టిమేటు చేశారు. హైదరాబాదులో అంతకంటే ఎక్కువ చేరినవారు అయిన వారు వున్నారు.

శ్రీ సి. జంగారెడ్డి :—గుంటూరులో వోట్లు ముద్రిస్తున్నారు

శ్రీ సి. హెచ్. విద్యాసాగర్ రావు:— అధ్యక్షా, ఇది మగ్గితప్ప రెండవది చేతనైనట్లుగా లేదు. విమర్శ ఒక్కటే మంచిది అనుకున్నప్పుడు రీజనబుల్‌గా వుంటే బాగుండేది. అయినా సంతోషం ఇప్పటికి అన్ని అగిపోయాయి. రిజిస్టరు అయి సొసైటీలు అగిపోయాయి కొంత మంది దానికి వ్యతిరేకంగా తక్కువ రేటుకు యిచ్చారని హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టులో దానిని డిస్మిస్ చేశారు. పెద్ద కోటీశ్వరులు కాని చిన్నవారికి యిచ్చారంటే, ఇతరుల మంచి పోయి పర్చేజ్ చేసినటువంటి స్థలం ఎక్కువ యిబ్బంది లేకుండా వుండాలనే వుద్దేశముతో, ఉస్మాన్‌గంజ్ ముత్యాయర్ గంజ్, కిషన్‌గంజ్, మహబూబ్‌గంజ్ యివి అన్ని చాలా యిరుకుగా వుండి ప్రతి రోజు యాక్సిడెంటు జరిగే పరిస్థితులు వున్నాయని వాటి అన్నింటిని తీసుకువెళ్ళి ఒక చోట పెట్టాలనే వుద్దేశముతో పెట్టారు. బొంబాయి పోయి కొంగ్రెస్‌కు పొందవలసిన అవసరం లేదు. అది మంచి ప్రదేశం, మంచి కాంప్లెక్స్. దక్షిణదేశములోనే అంతకంటే మంచి కాంప్లెక్స్ లేదు. వ్యాపారం చేసేవారందరికి—హోల్‌సేల్ బిజినెస్ వారికి—యివ్వడం తప్ప యింకొక వుద్దేశం లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— వారు కొనుక్కొని కట్టుకోలేరా? He is not convincing about the findings of the case of which he says "Everything was over prior to my becoming the Minister why should he want to defend the corrupt fellows? Why should they dupe the Government like this? Why they want to support the previous Government like this for all bad actions? సౌత్ యిండియాలో ఇంతకంటే మంచి కాంప్లెక్స్ లేదట 400 రూపాయలకు చదరగజ గజం చొప్పున మేము అమ్మిస్తామని సభా ముఖంగా హామీ యిస్తున్నాము. 600ల కంటే ఎక్కువ మార్కెటు రేటు వుంది. మంత్రిగారు ఆలోచించాలి.

We bring to your notice that some of the Hon'ble Ministers of the previous Government represented to Smt. Indira Gandhi about this plot and about this scandle.

శ్రీ సి హెచ్. హనుమయ్య:—ప్రీవియస్ ప్రభుత్వాన్ని గాని యింకొకరిని గాని సమర్థించడం లేదు.

Sri M. Venkaiah Naidu:—Sir, now they are Cabinet Ministers. Let them explain Sir, హనుమయ్యగారికి ఏమి తెలుస్తుంది?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—చెన్నారెడ్డిగారి మీద పెట్టినటువంటి చార్జెస్‌లో యిదొకటి అని మనవి చేస్తున్నాను.

Sri. M. Venkaiah Naidu:— Sir, our anxiety is that they are now the Ministers.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:—పోయిన చీఫ్ మినిస్టరుగారి మీద పెట్టిన చార్జ్‌స్‌లో యిదొకటి, దానిని ఢిఫెండు చేసే అధికారం మీకు వుందా? How can they defend this?

Sri P. Subbaiah:— As a matter of fact, the land was acquired by the Government for housing purposes మొట్టమొదట పేదలకు యిండ్లు కట్టాలని తీసుకొని అందునిమిత్తం నోటిఫికేషన్ జారి చేయబడినది. అది వారికి హౌసింగు కాంప్లెక్స్ కట్టడానికి. అలాంటి దానిని డీనోటిఫై చేయడం జరిగిందా? రెండవది, హౌసింగు బోర్డుకు సబ్‌లీజ్ చేసే అధికారం ఏమి ఉంది? ప్రభుత్వానికి వుంది. మార్కెటింగు కమిటీకి అధికారం లేదు. మార్కెటు కమిటీవారు యివ్వడం లీజెస్ చేయడం అనేది యిల్లీగల్. కాబట్టి యీ టాన్సాక్షనును అంతా రద్దు చేయాలి. ఇది పెద్ద ఫ్రాడ్‌తో కూడుకున్నది. అందుకని దీని కొరకు హౌస్ కమిటీని వేయాలి. మంత్రిగారు కూడ ఒప్పుకుంటారు, చెన్నారెడ్డిగారిని దించడానికి దీనిని ఉపయోగించారని, అందుకని హౌస్ కమిటీని వేయడం అనేది ధర్మం, లేకపోతే యిలాంటి స్కాండల్స్ బయటకు రావు.

شری سلطان صلاح الدین اویسی — اسپیکر صاحب یہ ایک بڑا اسکینڈل ہے جسکی مثال نہیں ہے - اپوزیشن ہی نہیں بلکہ رولنگ پارٹی کے ممبر بھی کہہ رہے ہیں - یہ زمین نظام صاحب کے پوترے مخفم جاہ کو ملی تھی - اسکو سیلنگ سے نکالنے کے لئے (۱۰) لاکھ کا آفر کیا گیا اور اسکو سیلنگ سے مستثنی کردیا گیا - بے ایمان کی قبر کی طرح اس پر بھی آپ کا پیٹ نہیں بھرا - یہ زمین غریبوں کو دینے کے لئے لی گئی مگر بڑے بڑے سیٹھوں کو بیچ دی گئی - سابق چیف منسٹر کانگریس کے ہی لوگوں نے جو الزاما

کی فہرست بنائی تھی اس میں یہ بھی مسلہ تھا - اب خود آپ کہہ رہے ہیں کہ یہ غلط الزامات ہیں اور آپ اسکا دفاع کررہے ہیں - حالانکہ جب ہم پہلی مرتبہ اسمبلی میں منتخب ہوکر آئے ہیں تو حلف لیتے ہیں کہ ہم ہمیشہ حق بات کہینگے - میں مطالبہ کرتا ہوں کہ اس کی تحقیقات کے لئے ایک ہاوز کمیٹی بنائی جائے - اس مطالبہ کو آپ قبول کرلیجئے -

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, హౌస్ కమిటీని వేస్తే యీ సమస్య శాంతియుతంగా పరిష్కారం అవుతుంది.

శ్రీ సిహెచ్. హనుమయ్య :—సుబ్బయ్యగారు, ఒవాసీగారు దీనిని పేద వారి కొరకు హౌసింగు బోర్డు తీసుకున్నదన్నారు. హౌసింగుబోర్డు తీసుకొని దానిని మార్కెటు కమిటీకి యివ్వడం—దానికి రెజుల్యూషన్సు వున్నవి—ఇప్పుడు దానిలో హౌసింగ్ బోర్డు వుంటుంది....

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—సేట్లకు హౌసింగా? హౌసింగు అంశా వీకరు పెడుతున్నతు వుంటాలి, యిదేదో మోసంలాగా వుంది.

శ్రీ సిహెచ్. హనుమయ్య :—ఇది మార్కెటు సముదాయం క్రింద వుంటుంది. దానిలో థర్డ్ ఫ్లోర్ నివాస స్థలం వస్తుంది. ఇవి అన్ని వుండగా ఎవరినో సపోర్టు చేయడం కాదు. నేను స్టే యిచ్చి మూడు నెలలు పెట్టి యింతకు ముందు యిచ్చిన రిపోర్ట్సు తీసుకొని—ఎవరు రిప్రజంటు చేయలేదు—చేస్తుంటే కౌన్సిల్‌లో అపోజిషను నుండి స్నేహితులు క్వశ్చన్ వేసి అన్యాయంగా ఆలస్యం చేస్తున్నారు, వెంటనే స్థలం హ్యాండోవరు చేయాలని అడిగారు. అవి అన్ని అయిపోయినవి పర్సనల్‌గా వెళ్ళి చూశాను, ఫ్రంటు, బ్యాక్‌రోడ్సు....

శ్రీ యం. వెంకయ్యనాయుడు : ..మళ్ళీ పేరం మొదలవుతుందని. అసలు గవర్నమెంట్ ల్యాండు యిచ్చే పవరు ఎక్కడ వుంది—మార్కెటు కమిటీకి— It is not fair for him. Why should he come to the rescue of the people who have misused the power? People are worried. హనుమయ్యగారు యిలాంటి దరిద్రపు పనులను సపోర్టు చేయకూడదని మనవి చేస్తున్నాను. What about the House Committee? హౌస్ కమిటీని వేయుమనండి. వారి పార్టీవారే ఎక్కువమంది వుంటారు.

శ్రీ సిహెచ్. హనుమయ్య :— దానికి సంబంధించిన విషయాలు అన్ని అయిపోయిన తరువాత స్టే వెకేట్ చేసిన తరువాత కనస్ట్రక్షను స్టార్టు అయి రెండు న్నర కోట్లదాకా ఖర్చు పెట్టడం జరిగింది, ఇంకా నాలుగు కోట్లు కనస్ట్రక్షను కొరకు పెడుతున్నారు. ఇప్పుడు ఏమైనా చేస్తే కనస్ట్రక్షను ఆగిపోతుంది. ఈ స్టేజిలో మేము చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మేము బిల్డింగు పగలగొట్టాలని చెడ గొట్టాలని చెప్పడం లేదు. జరిగిన స్కాండల్ మీద చర్య తీసుకోవాలని చెబు తున్నాము.

శ్రీ పి. జనార్దన రెడ్డి :-అధ్యక్షా, నిన్న భాగ్యనగరు సొసైటి స్కాండల్, యివాళ యీ స్కాండల్.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ప్రభుత్వం నైతికంగా ఈ విషయంలో న్యాయ విచారణకు అంగీకరించాలని మనవిచేస్తున్నాను ఈ గవర్నమెంటులో ఉన్నటువంటి వ్యక్తులే ఇది ఒక పెద్ద స్కాండల్ అని ఇదివరకు చెప్పారు. 9-20 a.m

శ్రీ పి. జనార్దన రెడ్డి :—శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మంత్రులైన వారే అంతకు ముందు ఇది ఒక పెద్ద స్కాండల్ అని చెప్పారు.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—పాయింటు ఆఫ్ ఆర్డరు. 329 క్రింద మంత్రి గారు స్టేట్‌మెంటు చేయడం తరువాత సభ్యులు క్లారిఫికేషన్సు అడగడం తప్ప దీనిమీద డిస్కషనుకు అంగీకరించకూడదు.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—రూల్సును అడ్డం పెట్టుకొని ఇటువంటి స్కాండల్సును ప్రక్కకు నెట్టాలని గౌరవ సభ్యుని అభిప్రాయమా ? ఆ ఫ్రాడ్ పేరుతో అధికారంలోకి వచ్చిన తరువాత అధికారం వచ్చిందని వారు మరచి పోవడం శోచనీయం. ఇప్పుడు కొంతమంది సభ్యులు లేచి దానిని సమర్థిస్తున్నారు.

(ఇంటరప్షన్సు)

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు హౌసు కమిటీ వేయాలి. దానిని వారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

Sri M. Venkaiah Naidu :—Sir, the Chair can also take a decision and give a direction-

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—మీరు అడిగారు. వారు ఒప్పుకోకపోతే నేను ఏమి చేయగలను ?

శ్రీ పి. జనార్దన రెడ్డి :—ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారికి ఒక పిటిషనును ఇందిరా కాంగ్రెస్ సభ్యులు ఇచ్చారు. దానిలో ఇప్పుడు మంత్రులుగా ఉన్నవారు కూడా సంతకాలు పెట్టారు. అందులో శ్రీ హనుమయ్య గారు లేరనుకోండి. అటువంటప్పుడు మీరు దానిపైన ఏమి చర్యలు తీసుకున్నారు ? అందుచేత ఒక హౌసు కమిటీని వేసి విచారణ చేయించండి.

శ్రీ నిహెచ్. హనుమయ్య:—గౌరవసభ్యులు సెంట్రల్ గవర్నమెంటుకు రిపోర్టు ఇచ్చారని అంటున్నారు. అందులో నేను సంతకం పెట్టలేదు. అది నాకు ఏమీ సంబంధం లేదు. అసలు అది ఉందో లేదో నాకు తెలియదు. ఇప్పుడు అక్కడ కనస్ట్రక్షను జరుగుతూ ఉన్నది. దానిని స్పాయిల్ చేయడం మంచిది కాదు.

(ఇంటర్ప్షన్సు)

Mr. Deputy Speaker:—You have given us enough information and sought clarifications also. Thank you very much.

Sri M. Venkaiah Naidu:— Sir, what about the House Committee. We want a House Committee.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—అధ్యక్షా, మీ ఛాంబరుకు మీరు రికార్డ్సు తెప్పించుకొని చూడండి. మీరు సాటిస్ ఫై అయి దీనిలో స్కాండల్ లేదనే నిర్ణయానికి వస్తే హౌసు కమిటీ అవసరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు: మీరు వ్రాసి ఇవ్వండి. I will try to get the information.

శ్రీ గౌతులచ్చన్న:—మంత్రిగారు అంగీకరించకపోతే కమిటీ వేసే అధికారం నాకు లేదని అధ్యక్షులవారు అన్నారు. అది రూలు పొజిషను కాదని నేను అనుకొంటున్నాను. స్పీకరుగారికి ఇష్టమైతే కమిటీ వేయవచ్చునని అభిప్రాయపడుతున్నాను.

Mr. Deputy Speaker:—The direction from the Chair will not solve the position.

శ్రీ గౌతులచ్చన్న:— మొత్తం హౌసు అంతా ఒప్పుకోవాలా? అంతర్జాతీయ సమితిలాగ ఏ ఒక్క సభ్యుడు వీటో చేసినా ఆగిపోతుందా? ప్రతి ఒక్కరికీ వీటో పవరు ఉందా?

Sri M. Venkaiah Naidu:—Sir, there are some precedences where all the records of particular cases were brought before the Committee. Here, crores of rupees are involved.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:—మనం మెజారిటీ ఒపీనియన్ నుబట్టి పోవాలి. The direction from the Chair will not solve this. Unless the concerned Minister agreed I can not solve this. You give me in writing for the same దానిమీద చర్య తీసుకుంటానని చెబుతున్నాను.

శ్రీ ఏ. సుందరయ్య :—ఆ రికార్డును స్పీకరుగారికి మంత్రిగారు ఇస్తారో లేదో తెలుసుకున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— మంత్రిగారూ, మీరు ఆ రికార్డ్సు చైర్‌కు ఇస్తారో, లేదోననే అనుమానాన్ని శ్రీ సుందరయ్యగారు వెలిబుచ్చుతున్నారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డిగారు, బి. టి. ఎల్. ఎన్ చౌదరిగారు, తదితరులు శ్రీమతి ఇందిరాగాంధీగారికి పిటిషను ఇచ్చారు. ఆ భోగట్టాను తెప్పించి చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :—ఆ పిటిషనులోని భోగట్టా తెప్పించి చైర్ చూడాలని సభ్యులు చెబుతున్నారు. చైర్ అడిగితే మంత్రిగారు ఆ రికార్డ్సు ఇవ్వరేమోననే అనుమానం వారు వెలిబుచ్చుతున్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ప్రధానమంత్రిగారికి ఇచ్చిన పిటిషనుకు ఈ హౌసుకు సంబంధం ఏమిటి ?

(Interruptions)

Sri M. Venkaiah Naidu :—Sir, the letter was sent to the previous C. M., for his comments. The Chair can pursue this and can pursue certain records. The files relating to the Acquisition proceedings, Govt decision taken at the High level meeting etc., can be sent for, for scrutiny.

శ్రీ సి హెచ్. హనుమయ్య :—ప్రధానమంత్రికి పిటిషను ఇచ్చారని చెప్పారు కాని మా మార్కెటింగు డిపార్టుమెంటుకు ఆదేమీ పంపించలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—హౌసింగు కార్పొరేషను యొక్క ఎక్విజిషను ప్రపోజల్సు, మీరు మార్కెటింగు యార్డుకు ఇచ్చినటువంటి జి. ఒ. ఫైల్సు చూస్తే వాటిలో జెన్యుయిన్ ఉందో, లేదో తెలుస్తుంది.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—చైర్ ఏమి రికార్డు తీసుకోవాలో వ్రాసి పంపించండి. అప్పుడు వారు, ఇస్తారో లేదో చూద్దాము.

(8) Placing orders for supply of Drill Bits to M/s. Sajanam Enterprises, by the Singareni Colleries.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇంతవరకు మనం మాట్లాడింది 10-30 a.m.
ప్రీవియస్ ఇయర్ యొక్క ఫ్రీడు అయితే ఈ సంవత్సరంలో జరిగిన ఒక పెద్ద ఫ్రీడుసింగరేణి కోలరీస్‌కి సంబంధించింది. ఇది సింగరేణి కోలరీస్ వారికి డ్రిల్ బిట్స్ అనేటటువంటివి చాల అవసరం ఉంది. వాటికి మామూలుగా అవలంభించవలసిన పద్ధతి అవలంభించకుండా అక్కడ ఉన్నటువంటి ఉన్నతాధికారులు మరి రాజకీయ ఒత్తిడులు కారణంగా కానివ్వండి వారి వ్యక్తిగత ఇష్టాఇష్టాలు కారణంగా కానివ్వండి డ్రిల్ బిట్సు సప్లయి కోసము టెండర్లు పిలవకుండా మామూలుగా ఒక రెండు పర్యాయాలు ఈ డ్రిల్లు బిట్సు కాంట్రాక్టుని మెసర్సు సజనా ఎంటర్‌ప్రయిజెస్ అనే సంస్థకి ఇచ్చారు. దీంట్లో మొదట 25 లక్షలకు ఆ తరువాత మరల కోటి 20 లక్షలకు రెండు సార్లు ఆర్డర్సు వారి దగ్గర ప్లేసు చేయడం జరిగింది. మొత్తము 1 కోటి 45 లక్షల వర్తు అయిన డ్రిల్ బిట్సు వారికి సప్లయి చేయడం కోసం వారికి ఏన్సిల్లరీ యూనిట్ యొక్క స్టేటస్ ఇచ్చి వారికి ఆర్డర్సు బాఖలు చేయడం జరిగింది, అది డ్రిల్ బిట్సుని మామ్యఫేక్చరు చేసే సంస్థ కాదు. నా దగ్గర ఆధారపూర్వకమైన ఉత్తరువులు ఉన్నాయి. దీంట్లో గౌరవనీయులు గౌతు లచ్చన్నగారు లేటరు వ్రాసి మాకు కొన్ని వివరాలు కావాలి అంటే రీజినల్ డెవలప్‌మెంటు ఆఫీసరు, హైదరాబాదు అర్బన్ శ్రీ దేసికన్‌గారు వ్రాసిన ఉత్తరములో కూడా అది ప్రొవిజినల్

రిజిస్ట్రేషన్ మాత్రము చేసుకుని ఉంది, ప్రొడక్షనుకి ఇంకా వెళ్ళలేదు, ప్రొడక్షనుకి వెళ్ళడానికి మూడు సంవత్సరాలు పడుతుంది అని చెప్పి వారు వ్రాసిన లెటరు డి. ఓ. నం. 1128 పి. 81 డేటెడ్ 3-11-1981 వ్రాశారు. గత మేనేజింగు డైరెక్టరు శ్రీ సి.ఎన్. శాస్త్రిగారు ఈ విధంగా చేశారు. 25 లక్షల రూపాయలకు ఆర్డర్సు టెండర్సు లేకుండా స్మాల్ స్కేలు సెక్టారులో రిజిష్టరు అయి ప్రొడక్షను చేసేవారి దగ్గర నుంచి తీసుకోకుండా ప్రొడక్షను చేయకుండా కమిషను ఏజంట్లుగా వ్యవహరిస్తున్నటువంటి సజనా ఎంటర్ ప్రయిజెస్ దగ్గర తీసుకున్నారని ఫిర్యాదు వచ్చినప్పుడు కూడా దాని మీద ఎంక్వయిరీ జరపకుండా మరల ఇపుడు కొత్తగా వచ్చినటువంటి మేనేజింగు డైరెక్టరు తమకు ఉన్న అధికారాన్ని ఉపయోగించి మొన్న ఇటీవల కోటి రూపాయలకు పైబడి మరల సజనా ఎంటర్ ప్రైజస్‌కు ఆర్డరు ఇవ్వడం జరిగింది. వారికి ఆ వాటికి మెడ్‌గాని వారి ఫ్యాక్టరీ మాన్యుఫేక్చరింగుకి కావలసిన సామానులుగాని లేవు. సెంట్రల్ ఎక్సయిజు యొక్క లైసెన్సు ప్రకారం ప్రొడ్యూసు చేసే వాళ్లే దీనిని అమ్మవలసిన అవసరం ఉంది. వారు ప్రొడ్యూస్ చేయకుండా బయటవారి దగ్గరనుంచి తీసుకుని వాళ్లు సింగరేణి కోలరీస్‌కి సప్లయి చేసే పద్ధతి మంచి పద్ధతి కాదు. ఇది అంతా చూస్తే ఈ కోటి 40 లక్షల వ్యవహారంలో కొంత లోపాయికారీగా డబ్బు మార్చిడి జరిగిన విషయం కూడా మా దృష్టికి వచ్చింది. ఈ విషయం మొత్తం అంతా ఎంక్వయిరీ జరిపించడానికి ప్రభుత్వము సిద్ధముగా ఉందా? ఈ ఆర్డర్సుని తక్షణమే నిలుపుదల చేస్తారా? 81 అక్టోబరు నుంచి మే 88 వరకు మొత్తం 50 వేల వరకు ఆ రేటు ప్రకారం ఇవ్వాలని ఎగ్రిమెంటు ఉంది. మిగతావారితో కాంపిటీషన్‌కి వెళ్లి ఉంటే రేటు తగ్గి ఉండేది. సింగరేణి కోలరీసు ఇప్పటికే నష్టములో జరుగుతూ ఉంది. ఇవి సక్రమంగా కొని ఉంటే సింగరేణి కోలరీసుకి డబ్బు చాల మిగిలి ఉండేది. అన్ని రూల్సు ప్రక్కకు పెట్టి ప్రొసీజరుని ప్రక్కన పెట్టి నారమ్స్‌కి ప్రక్కన పెట్టి ఈ విధంగా ఎందుకు ఆ మేనేజిమెంటు చేసిందో మంత్రిగారు చెప్పాలి. బాగారెడ్డిగారు ఈ శాఖకు వచ్చిన తరువాత కూడా మరి రెండవసారి ఈ ఆర్డరు ఇవ్వడం జరిగింది. వారి దృష్టికి ఈ విషయం వచ్చిందో రాలేదో వారు తెలియదు. కాని మొత్తం మీద దీని వెనుక కొన్ని శక్తులయొక్క హస్తం ఉన్నట్లుగా ఇన్‌ఫర్మేషను వచ్చింది. దీని వ్యవహారం అంతా హౌసుకమిటీ ద్వారా గాని సి. బి. ఐ. ద్వారా గాని ఎంక్వయిరీ చేసి విచారణ జరపడానికి మంత్రిగారు సిద్ధముగా ఉన్నారా?

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, నేను ప్రధానంగా మీ ద్వారా మంత్రి గారి దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. మంత్రిగారు విశాల దృష్టితో చాల బేలెన్సుడుగా ఆలోచించి చేసేటటువంటి వ్యక్తి. మొదటి సంగతి ఏమిటంటే అసలు 1977 లో ఈ కోల్కస్ వారే డ్రిల్లు బిట్సును ఉత్పత్తి చేసేటటువంటి ఒక వర్క్‌షాపుని పెట్టుకున్నారు. కాని దానిని వారు మూసి వేసుకున్నారు

మూసివేసుకోడానికి వారు చెబుతున్న కారణం ఏమిటంటే గిట్టుబాటు కాదు అని. కాని నాకు ఉన్న సమాచారం, నా ఆరోపణ ఏమిటంటే ఇది కావాలని ఉద్దేశ పూర్వకంగా మూసి వేయించారు, వాస్తవానికి ఇది కనుక ఈ కోలరీసు క్రింద ఉన్నట్లయితే చాల లాభదాయకంగా ఉండేది అది ఒక పెద్ద సంస్థ. రెండవది, ఎప్పుడైనా ఈ విషయాన్ని ఇతరులకు ఇచ్చేటప్పుడు అతను మాన్యు ఫేక్చరరా లేక కమిషన్ ఏజంటా అనేది కూడా పరిశీలించకుండా గ్రుడ్డి తనంగా పోవడం ఎక్కడా జరగలేదు. వాస్తవానికి ఈ సజనా ఎంటర్ ప్రయిజు వారు మాన్యూఫ్యాక్చరర్సు కాదు. వారు కేవలం కమిషన్ ఏజంట్సు మాత్రమే. ఈ సింగరేణి కోలరీస్ వారు తమ స్వంత ఫ్యాక్టరీ పెట్టుకుని అందులో డ్రిల్ బిట్సు చేస్తే మనకు గిట్టుబాటు కాదటగాని కమీషన్ ఏజంట్లు మాత్రం మనకు చౌకగా అందిస్తున్నాడు అనే ఆలోచన ఎట్లా వస్తుంది? దీని వెనకాల ఒక గూడుపురాణి లేకు డా అది జరిగేది కాదు. పైగా ఇప్పుడు 1983 మే దాకా అందులో కూడా ఒక తీరుగా లేవు. రేట్లలో కూడా చాలా తేడాలు ఉన్నాయి. అందులో 50 వేల సంఖ్య కలిగినటువంటి డ్రిల్ బిట్సు రేట్లు వేరుగా ఉంటున్నాయి. అది కూడా గమనించాలి. ఇందులో చాల పెద్ద కుంభకోణము ఉంది. దీనిని మంత్రిగారు ఏంటి కరప్షన్ బ్యూరోకి లేక సి. ఏ. బి. ద్వారా గాని, ఎ. సి. బి. ద్వారా గాని మీరు ఏది ఉచితం అనుకుంటే దాని ద్వారా హౌసు కమిటీ ద్వారా గాని మీరు చాల బేలెన్సుడుగా ఆలోచించే వారు కనుక ఏది ఉచితం అనుకుంటే దాని ద్వారా ఈ కుంభ కోణం అంతా బయటకు తీసి సర్దటం మంచిది. ఇది పెద్ద కోలరీస్. ఇంకా ఎక్స్ పేండు అవుతూ ఉన్నది. దానిలో వస్తున్న నష్టాలకు అందులో ఉన్న మిస్ మేనేజిమెంటు మిస్ ఎప్రోప్రియేషను కారణం దీనికి కావలసినటువంటి ఏన్సిలరీ ఇన్స్ట్రుమెంట్సు తయారు చేసుకోవడం తమ దగ్గర ఉన్నటువంటి సాదన సంపత్తిని ఉపయోగించుకుని చేసుకోవడం మంచిది. 1977లో పెట్టిన మాన్యూ ఫాక్చరింగు కంపెనీని తిరిగి రివైవు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే అక్కడ మైనింగు టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ ఉంది. అనేక రకాల టెక్నికల్ స్టాఫ్ ఎక్స్పర్టు ఉన్నారు. ఇతరుల దగ్గరికి పోవలసిన పని లేకుండా వారికి అవసరమైన మిగిలిన భాగాలు అన్ని కూడా వారు ఉత్పత్తి చేసుకునేటట్లుగా అవసరమైతే ఇతరులకు కూడా సప్లయి చేయగలిగే టట్లుగా ఇది అంత హాయ్యర్ లెవెలులో డెవలప్ కావాలి అనేది నేను తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వములో పబ్లిక్ సెక్టారులో సింగరేణి కోలరీస్ అనేది చిరకాలం నుంచి వస్తున్నటువంటి ఒక సంస్థ. ఆ సంస్థ మానేజిమెంటు అటువంటి ఫ్రాడు చేశారు అంటే ఇక ఏ సంస్థలో ఫ్రాడు జరగదు అని ప్రశ్నించడాని అవకాశం ఉంటుంది అనే సంగతి మనవి చేస్తున్నాను. ఇప్పుడు దీనికి వచ్చినటువంటి జవాబు చూస్తే కంపెనీ

లేదు ఏమీలేదు అని మాకు వచ్చినటువంటి జవాబు చూస్తే ఇది 8-11-81లో ఇవ్వ దలచుకున్నారు. ఇంకా మెషినరీ ఎరెక్టు చేయవలసి ఉన్నది అని ప్రభుత్వం వక్రంగా వచ్చిన జవాబు. మెషినరీ ఇంకా ఎరెక్టు కాలేదు. అట్లాంటి పరిస్థితిలో 10-12-80 వ సంవత్సరంలో అంటే సుమారు ఏడాది క్రిందట క్రిందటి 80వ సంవత్సరం డిసెంబరు 10వ తేదీ నాడు 25 లక్షల రూపాయలకు ఆర్డరు వారిదగ్గర ప్లేసు చేయడానికిఉన్న ఎగ్రిమెంటు కాపీ దయచేసిమంత్రిగారు మాకు అందజేస్తారా? ఏ లేసిస్ మీద వాళ్లకు ఆర్డర్సు పాస్ చేశారు? రెండవది మొన్న 28-8-81వ అంటే మూడు మాసాల క్రిందట కోటి 20 లక్షల ఆర్డరు మరొకటి ప్లేస్ చేశారు, నాకు వచ్చిన జవాబును బట్టి చూస్తే ఇది 8.11-81లో వచ్చింది. మెషినరీ ఇంకనూ ఫిక్స్ చేయలేదు. అంటే ప్రభుత్వము మధ్యలో బ్రోకర్లను పెట్టుకొని తమకు కావలసిన సామాగ్రి ఎక్విప్‌మెంట్ సంపాదించుకొనే పాలసీని ఏ లేసిస్ మీద నడుపుతున్నారో తెలియదు. ఈ డ్రిల్ బిట్స్ తయారుచేసే కంపెనీల వాళ్ల దగ్గర వాళ్లుకొని మీకు యివ్వాలి. మీరే పూరితో కొనే ప్రయత్నము ఎందుకు చేయలేదు? మధ్యవర్తులే ప్రొడ్యూసర్స్ కంటే చౌకగా ఇస్తారనేది సింగరేణి మేనేజిమెంట్ వారు అనుకొన్నారనేది ఇది చాలా సీరియస్ మ్యాటర్. దాన్ని గురించి పరిశీలన చేయడానికి ప్రభుత్వము హామీ ఇస్తుందా? ఈ విధంగా మనము పబ్లిక్ సెక్టారులను ప్రజల ద్రవ్యాన్ని పూరికనే ఫలహారంలాగా పంచుకొని తినే పద్ధతిని మనం అరికట్టకపోతే ప్రజలకు పబ్లిక్ సెక్టార్ల మీద గౌరవము వుండదు.

10-40 a.m.

శ్రీ ఎస్. చంద్రమౌళి:—అధ్యక్షా, ప్రభుత్వ పాలసీ ఒక వైపున స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని డెవలప్ చేస్తామని, సహాయం చేస్తామని, అంటున్నారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అండ్ టెక్నోక్రాట్ అసోసియేషన్, జాలానగరు వారు సింగరేణి కాలరీస్ వారికి ఇలాంటి అన్యాయము జరుగుచున్నదని, టెండర్సు లేకుండా ఆర్డర్సు లేకుండా వారు పేవర్సు మీద వున్న కంపెనీకి ఆర్డర్సు యివ్వడం జరుగుచున్నదని వారు అప్పీలు చేసుకొన్నా, వారికి తగిన సమాధానము రాలేదు. అదేవిధంగా ప్రొవిన్సియల్ రిజిస్ట్రేషన్ 5 మాసాల రిజిస్ట్రేషన్ కూడా లేకుండా డ్రిల్ బిట్స్ సప్లయి చేస్తామని పూనుకొన్నారు. దానిమీద తీవ్రమైన చర్యలు తీసుకోవలెను. ప్రభుత్వ విధానము సరియైనది కాదు. దీనిలో లాలూచి వుందని స్పష్టంగా తెలుస్తున్నది. సింగరేణి కాలరీస్ మీద ఇదివరకు బొగ్గు విషయంలో డీలర్స్‌ను పెట్టినారు ఈ విషయంలో మోసాలు జరుగుచున్నాయి కాబట్టి ఒక హౌస్ కమిటీని వేసి ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి:— అధ్యక్షా, ఈ పబ్లిక్ సెక్టార్లన్నీ లాస్‌లో నడుస్తున్నాయి. కోటాను కోట్ల రూపాయలు అధికంగా దుర్వినియోగం అయి పోతున్నది. ఎట్లా నష్టము ఏర్పడుతున్నదో ఇపుడు దీన్ని బట్టి అర్థము అవుతున్నది

ఈ సజనా ఎంటర్ ప్రైయిజెస్‌కు ఎందుకు ఇవ్వాలి? ఈ దేశములో ఎందరో ఇంజనీర్స్ చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద వాళ్లందరిని పెట్టుకోంటె, వాళ్ళకు యివ్వకుండా చేయడం ఇది రెండవసారి మొదటిసారి 25 లక్షలకు వస్తే అపుడు కూడా ఇదేవిధంగా చేసారు. కోటి 50 లక్షల విలువచేసే పర్చును ఒక్కరికే ఎందుకు ఇచ్చారు ?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— వారు సజ్జనులని ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— సంతోషమే. ఆయనకు ఏదయినా ఫ్యాక్టరీ వుంటే అది కంప్లీటు కాలేదు. ఆయన కమీషన్ ఏజెంట్. ఈ కమీషన్ ఏజెంటుకు ఏమి తెలుసు? ఇది మంచి పద్ధతి కాదు. కంపెనీ రిజిష్టర్ కాలేదు. వారిదగ్గర మెటీరియల్ లేదు. సబ్‌లీజు తెచ్చుకొని చేస్తున్నారని తెలిసింది. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్సు పెట్టి, వాటిని ఎంకరేజి చేస్తామని ప్రభుత్వము ఒకవైపు అంటున్నది. ఈ విధంగా కోట్ల రూపాయలు విలువచేసే పనిని ఒక్కరికే ఎందుకు ఇస్తున్నారు? దీనికి సమాధానము కావాలని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, అసలు ప్రభుత్వము స్మాల్ స్కేల్ యూనిట్స్‌ని ప్రోత్సహించేదానికి బదులుగా ఒకే వ్యక్తికి కోటి 45 లక్షల రూపాయలు విలువచేసే పనిని యిచ్చినారు. కాని ఆ వ్యక్తి కూడా ఇంతవరకు ఆ పరిశ్రమను పెట్టలేదు. పరిశ్రమను పెట్టనటువంటి వ్యక్తికి కోటి 45 లక్షల రూపాయల పనిని యివ్వడం చాలా విచిత్రంగా వుంది. ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వము ఆ వ్యక్తిని బాగు పరచాలనే వుద్దేశముందా? ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ కూడా కంప్లీటుగా లేదు. ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ నాటికే కోటి 45 లక్షల పని యివ్వడం చాలా అన్యాయం. దాదాపు స్మాల్ స్కేల్ యూనిట్స్ బిట్స్ తయారుచేసేవి 5కు పైగా వున్నాయి. రాష్ట్రములో చాలా వున్నాయి. వారిని వదలి, ఇటువంటి వ్యక్తులకు యివ్వడం కాపిటలిస్టు అటిట్యూడ్ ఆఫ్ ది గవర్నమెంట్ అనే దానికి ప్రబల నిదర్శనము. కాబట్టి తప్పనిసరిగా ఇట్లాంటి పద్ధతిని విడనాడి, స్మాల్ స్కేల్ యూనిట్స్‌ని ప్రోత్సహించాలని కోరుతున్నాను.

Sri M. Baga Reddy :— Messrs. Sajanam Enterprises is promoted by a technocrat who was the pioneer in the development of Drill Bits in the State. This company was accorded ancillary status keeping in view the technical background and the promotional work done by the proprietor of the company. Orders were placed with M/s. Sajanam Enterprises in 1980–81 and 1981–82 for 60,000 and 2,00,000 drill bits (valued at Rs.25.8 and Rs.99 lakhs) respectively based on the requirements of the company. The supplies are to be at he phased delivery of 10,000 Nos. per month to last upto 1982-83. Since Sajanam Enterprises was also accorded ancillary status the price was fixed based on actual cost plus 10 per cent as is customary in

the case of ancillary units, M/s. Sajanam Enterprises an industrial shed in Jeedimetla M/s. Sajanam Enterprises is registered as Small Scale Industrial unit and has obtained commercial tax licence. It has also got the central excise licence. The company is also paying Sales Tax and Central Excise Duty. There is no shady deal or any misappropriation in the transaction. The company has been honouring its commitments to Singareni Collieries and the management is satisfied with its product and deliveries.

ఇపుడు నేను చదివినది కాకుండా కొన్ని విషయాలు ఇపుడే గౌరవ సభ్యులు నాదృష్టికి తెచ్చినవి వాటికి సమాధానమిస్తాను రాష్ట్రములో వున్నటువంటి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని ఎంకరేజి చేయాలని, డెవలప్ చేయాలనే వుద్దేశముతో, యాన్సిలరీగా యాక్సెప్టు అయిన తరువాత ఈ అగ్రిమెంట్ చేసి, దీనికి ఎంకరేజి చేసి యివ్వడం జరిగింది. సేల్స్‌టాక్స్ గాని, కమర్షియల్ టాక్స్ గాని వాళ్లు కడుతున్నారు. మేము శాండ్విచ్ నుండి, దానినుండి రు. 48 లకు కొటేషన్ వచ్చింది. అయితే కంపెనీకి యిచ్చింది రు. 49-50 కు యిచ్చాము. యాన్సిలరీ యూనిట్ వుండేదానికి కొంత ఎంకరేజి యిస్తున్నాము. 2 లక్షల బిట్స్ ఎందుకు యిచ్చారంటే ఇవి చాలా ముఖ్యమైన బిట్స్. కోల్ మైన్స్‌కు ఇవి సకాలంలో దొరకకపోతే కావలసినన్ని బిట్స్ కాకపోతే పని నిలబడి పోతుంది. అందుచే ఫేజుడు మాన్సర్‌లో నెలకు ఇన్ని కావాలని ఆర్డర్సు పాస్ చేయడం జరిగింది ఏమైనా సరే. రిప్లయి ఏమి పంపినా సరే. ఒకటి మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు లచ్చన్నగారు, వెంకయ్య నాయుడుగారు, ఇతర సభ్యులు అసలు వాటిని తయారు చేయటానికి మనకు ఇండస్ట్రీ లేదా అని అన్నారు. ఓంకార్ గారు ఒకటి అన్నారు. ఇంత పెద్ద ఇండస్ట్రీ వున్నపుడు సెల్ఫ్‌గా తయారు చేస్తే బాగుంటుందని అన్నారు. అది కనుగొన్నాను. ఏదో డిఫెక్ట్స్ వచ్చాయని వారన్నారు. నేను దీన్ని మరల పరిశీలన చేయిస్తాను. గౌరవ సభ్యులు ఓంకార్ గారు చెప్పినట్లుగా ఇంత పెద్ద పరిశ్రమ వున్నపుడు, ఇంజినీర్స్ వున్నపుడు, ఎంతమటుకు అవకాశముందో దాన్ని రివైవ్ చేసి, మాన్యుఫాక్చర్ చేయకుండా, కమీషన్ మీద సప్లయి చేస్తున్నారని అన్నారు. సీనియరు ఆఫీసరుద్వారా ఈ విషయాలు ఎంక్వయిరీ చేయిస్తానని హామీ యిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, సీనియర్ ఆఫీసర్లు వున్నప్పుడే ఇది జరిగింది. పి.ఎన్. శాస్త్రి మీద ఆరోపణ చేస్తే, సంతానము గారిని వేశారు సంతానం గారు నిజాయితీపరుడని పేరు. మరి వారి హయాంలోనే ఈ విధంగా జరిగింది. దీనిమీద మేము ఆరోపణ చేస్తే ఆ లెటర్ బాగారెడ్డి గారికి చదివి వినిపించాము. మీ రీజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, ఇండస్ట్రీస్ లచ్చన్న గారికి వ్రాసిన దాని మీద ఏమి చెప్పారంటే డి.ఓ. లెటర్ నెం. 821/8లో ఈ విధంగా వుంది—

re : (8) Placing order [illegible] supply of Drill B[illegible]s to M/s Sajjanan[illegible] Engineers by S[illegible]ngarani Colleries.

"On enquiry i[illegible] is learnt that [illegible] arrangements to commission their [illegible] have obtained provisional [illegible] they are supplying drill bits." అని అంటూ "[illegible] in question comes under the Jurisdiction of the G[illegible] Mines, R[illegible] district I may request you to call [illegible]" అని [illegible] డిస్ట్రిక్ట్‌కు [illegible] అదే మాటచెప్పారు. [illegible] మని. మేము "On inspection of the [illegible] D[illegible] the following machinery was found," they have mentioned the [illegible] machinery, etc, and said "the said machinery is yet to be erected and the unit is yet to complete three phase connection and machinery and go into production" అని వ్రాస్తూ వారు స్పష్టంగా డి.ఓ. లెటర్ నెం. 3215 తేదీ 20-11-81 వారికి రిప్లయి వ్రాయడం జరిగింది. ఆ లెటరు కాపీ అధ్యక్షులకు చదివి వినిపిస్తే దానిమీద సీనియర్ ఆఫీసర్ చేత ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పడం జరిగింది. ఇంత పెద్ద మొత్తము 1-45 లక్షలు రూపాయలు డబ్బు యిమిడి ఉన్నప్పుడు మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీకి ఎందుకు ఒప్పుకోలేదు? అందులో ప్రమాదం ఏమిటి. 10-50 a.m.

(ఇంటరప్షన్స్)

శ్రీ గోతు లచ్చన్న :—అధ్యక్షా నేను ఈ ముఖ్య విషయాన్ని సభముందు నీనుకురావడానికి గాను షార్టు నోటీసు క్వశ్చన్ పంపాను. నీ యిప్పుడు 329 క్రింద తీసు వచ్చేరు. ఆ కంపెనీ ఎప్పుడు రిజిస్టరు అయినది? దానికి ఆర్డరు ఎపుడు యిచ్చారు? యీ కంపెనీకి ఉన్న మెషనరీ ఏమిటి? అందులో పనిచేస్తున్న ఎంప్లాయీస్ ఎంతమంది? ఇవన్నీ కూడా నా షార్టు నోటీసు క్వశ్చన్‌లో అడిగాను. దానిమీద తమరు ఎడ్మిట్ చేసారని వ్రాసారు. ఎడ్మిట్ అయిన తరువాత దానిని 329 క్రింద మార్చడంతో నాకు 429 ఫలితం దక్కింది. మంత్రిగారు చెప్పిన స్టేటుమెంటు ప్రకారం సభను వారు మిస్‌లీడింగ్, మరియు మిస్‌గైడ్ చేసినట్లు తెలుస్తున్నది. చాలా చక్కగా మంత్రిగారు తేదీలు లేకుండా స్టేటుమెంటు యిచ్చారు. ఆ కంపెనీవారు ఎప్పటినుంచి సేల్సు టాక్సు కట్టాలి? ఆ కంపెనీ ప్రొడక్షన్ ఎప్పటినుంచి ప్రారంభం అయినది అనే ప్రశ్నకు నాకు సమాధానం రాలేదు. మంత్రిగారు యీ రోజున అన్ని విచారణ చేయిస్తానని అంటున్నారు. ఇది 329 క్రింద రావడం వల్ల ప్రధాన భోగట్టా లేకుండా మంత్రిగారు యిచ్చిన జవాబు ఇన్‌కంప్లీటుగా ఉంది. ఇంక అంతకంటే వారగ్గర భోగట్టా లేదని మంత్రిగారు చెప్పే జవాబు జవాబుగా భావించవలసిన అవసరం లేదు. అందువల్ల సభకు పూర్తి సమాధానం అందజేయవలసిన బాధ్యత మంత్రి

గారి మీద ఉంగని మనవిచేస్తున్నాను. మంత్రిగారు తడీలు లేకుండా యిచ్చిన జవాబును అది నిజం అనుకోవడానికి ప్రభుత్వం ఒక ఎంక్వయిరీ కమిటీని వేయడానికి అంగీకరిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—గౌరవనీయులైన మంత్రిగారు అధికారులు వ్రాసిన స్టేటుమెంటు చదివారు. వారు స్టేటుమెంటు చదవడం కాదు ప్రధానం. మేము చెప్పిన, అడిగిన అన్ని పాయింట్లకు సమాధానం వారు యివ్వలేకపోయినట్లు వారు చెప్పిన సమాధానంలోనే అర్థం అంగీకరించారు. కాబట్టి యీ కంపెనీ వ్యవహారం పరిశీలన చేయడానికి అంగీకరించాలని కోరుతున్నాను. విచారణ ఏ పద్ధతిలో చేయాలి అన్నది సమస్య వచ్చినప్పుడు దీనిని రెండు దృక్కోణాలలో పరిశీలన చేయాలి. మొదటిది ఏమిటంటే దురుద్దేశముతో యీ కోలరీస్ వైపు నుంచి నడపబడుతున్న మాన్యుఫాక్చరింగ్ యూనిట్ మూసివేసారా అనేది ఒకటి. రెండవది యీ కంపెనీ వారిలో ఎవరికైనా అండర్ హాండ్ డీలింగు ఉందా అనేది కూడా పరిశీలన చేయాలి. అందువల్ల అది సూపరింటెండెంటు ఆఫీసర్లతో ఎంక్వయిరీ చేయించడం కుదరదు. యాంటీ కరప్షన్ బ్యూరోవారిచేతనే ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుంది. రెండవది స్మాల్ స్కేల్ ఇండస్ట్రీని మనము ప్రోత్సహించవలసినదే కాని పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్‌కు ముందట ప్రాముఖ్యత యిచ్చిన తరువాతనే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీకి సమస్య వస్తుంది. కనుక యీ అగ్గలరీ యూనిట్స్‌ని రివైవ్ చేసే అవకాశము ఉందా లేదో చూసి వాటికి ప్రాయారిటీస్ యివ్వాలి. మూడవది ఏమిటంటే యీ కోలరీస్ వైపునుంచి యూనిట్స్ రివైవ్ అయ్యే అవకాశము లేకుండా యీ కంపెనీ మాన్యుఫాక్చర్ చేయకుండా యీ సజనా కంపెనీ కేవలం కమిషన్ ఏజెంటుగా ఉంటే అది తీవ్రమైన విషయం. దానిని వెంటనే పరిశీలన చేయాలి.

శ్రీ పి. జనార్దన రెడ్డి :—మంత్రిగారు యిచ్చిన సమాధానంలో యిది అగ్గలరీ ఇండస్ట్రీ అంటున్నారు. అయితే యాగ్గలరీ ఇండస్ట్రీ అంటే మైక్రో ఇండస్ట్రీకి ప్రక్కగానే దానికి సంబంధించినది పెట్టుకోవాలి గాని ఎక్కడో దూరంగా విశాఖపట్నంలోనో మరొక చోటనో ఆ అగ్గలరీ ఇండస్ట్రీ పెట్టుకోవడం సబబు కాదు. ఇక్కడ పేపర్ క్వచ్చన్ ఏమిటంటే యింత పెద్ద ఆర్డర్ యీ సజనా కంపెనీ వారికి ఎందుకు యివ్వాలి. ఇపుడు ఫర్నిచర్ ఫ్యాక్టరీ ఉన్నదంటే దాని ప్రక్కగా గ్లాస్ ఫ్యాక్టరీ పెట్టుకోవడం మంచిది కాదు కదా! అందువల్ల దీనిమీద మంత్రిగారు ఒక కమిటీ వేసి యిక్కడుండు యిటువంటి పొరపాట్లు జరగకుండా ఈ టెండరింగ్‌ని అంతా కూడా ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. జాగా రెడ్డి:—గౌరవనీయులైన ఓంకార్ గారు పబ్లిక్ సెక్టార్ స్మాల్ స్కేలు సెక్టారుకంటే ఇంపార్టెన్సు యివ్వాలన్నారు. అది కరెక్టు. దానిని ఎగామినే చేయిస్తామని చెప్పాను. అక్కడి ఉన్న పరిస్థితుల బట్టి ఏమి

తొందరగా దానిని రివైవ్ చేయగలిగితే అంత తొందరగా దానిని చేయిస్తానని నేను హామీ యిస్తున్నాను. తరువాత ఆ కంపెనీ రిజిష్టరు కాలేదని దానికి పెడ్సు కాని, బిల్డింగులు కాని లేకుండా చేసారని చెప్పారు. దాని మీద ఎంక్వయిరీ చేయించి ఆ కంపెనీని బ్లాక్ లిస్టులో వేయించడం విషయంలోనూ, యీ కేసులో మిస్ గైడ్ ఎవరైనా ఆఫీసర్సు చేసి ఉంటే ఎవరైతే యిందులో ఇన్‌వాల్వు అయి ఉన్నారో వారి మీద ఎంక్వయిరీ చేయించి, యిందులో ప్రైయిమా ఫేసీ కేసు ఉంటే అక్కడ ఆఫీసర్సును సస్పెండు చేయడంగాని, సేఫ్‌గార్డు చేయడం అనే ప్రశ్న లేదని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత దీనిమీద ఎంక్వయిరీ ప్రైయిమా ఫైసీ కేసు ఉంటే ఏ ఆఫీసరుతోనైనా చేయించడానికి రెడీగా ఉన్నాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎంక్వయిరీ ఎవరితో చేయిస్తారు ?

శ్రీ ఎం. జాగారెడ్డి :—ఒక సీనియర్ ఆఫీసరుతో చేయిస్తాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—అక్కడ ఉన్నది సీనియర్ ఆఫీసరు.

శ్రీ ఎం. జాగారెడ్డి :—కమిషనర్ ఫర్ ఇండస్ట్రీస్ సీనియరు ఆఫీసరు. వారితో ఎంక్వయిరీ చేయిస్తాను.

re: (9) Irregularities in alloting Houses at Kukatpally, Hyderabad by the A. P. Housing Board.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇపుడు కూకట్‌పల్లి హౌసెస్ ఎలాటుమెంటు విషయంలో ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని గౌరవ సభ్యులు అంటున్నారు. దాని గురించి నేను చెబుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—దీనికి సంబంధించిన హౌసింగ్ మినిస్టరు లేరేదు వారు ఊరిలో లేరా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారు ఊరిలో లేరు. వారు పర్మిషన్ తీసుకొని వెళ్ళారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు నర్సాపూర్ ఎలక్షన్ కాంపైన్ కోసము వెళ్ళినారా ? ఈ హౌసెస్ కంటే కూడా వారికి నరసాపూర్ కాంపైన్స్ ముఖ్యమా ? ఇక్కడ ఎందుకు మంత్రులు ఉన్నారో నాకు అర్థం కావడంలేదు.

Mr. Deputy Speaker :—I do not know that. In the requisition, he wanted some business to be answered by other members. He wanted my permission and I have given my permission. I do not know whether he has gone for election work or whether he has gone to see his brother who is ailing.

Sri M. Venkaiah Naidu:—You are not concerned with election or collection. కాని ప్రశ్న ఎమంటే అసెంబ్లీ జరుగుతూ ఉంటే మంత్రులు ఎవరూ బయటకు వెళ్ళకూడదని యితకుముందు మీరు చెప్పారు. మేము ఊరికి పోతున్నామని ఒక మంత్రి తరువాత ఒక మంత్రి అడుగుతూ పోతున్నారు. అందువల్ల ఎసెంబ్లీలో మంత్రులు ఎవరూ ఉండరు అని అనడం జరుగుతోంది. అందువల్ల ఎసెంబ్లీకి అటెండు అయ్యే మంత్రులూ ఎటి ప్రచారానికి గాను కొంత మంది మంత్రులూ యీలా విడి విడిగా వెళుతూ మంత్రులను వేసుకుంటే మంచిదని అనుకుంటున్నాను.

Mr. Deputy Speaker: -When once he has taken my permission and when I said it to the House—

11-00 a.m. Sri M. Venkaiah Naidu.—You are kind enough to give permission to seven Ministers.

Sri Poola Subbaiah:—In the notice "Irregular procedure in the allotment of houses to the applicants by the Andhra Pradesh Housing Board at Kukatpally, Hyderabad." అని వున్నది. ఇక్కడ సరస్డ్ మినిస్టర్ ఉన్నట్లయితే అన్నివిషయాలు స్పష్టంగా ప్రజలకి తెలుస్తుంది.

Mr. Deputy Speaker: —Shall I postpone it?

Sri P. Subbaiah:—No Sir, కమిటీ సరస్డ్ మినిస్టర్ లేకుండా యిచ్చే జవాబులకు తలో, తోక లేకుండా పోయే పరిస్థితి వున్నది. అట్లా లేకుండా ఫిలప్ చేయాలి. It is the duty of the Speaker to safeguard the rights of the House by pulling up the Ministers when they go wrong.

Mr. Deputy Speaker.—In my opinion Mr. Ayyapu Reddy will satisfy you all. Whatever clarification you want, you can put it and I hope he will definitely satisfy you.

శ్రీ గొట్టు లచ్చన్న :—అధ్యక్షా, ధర్మారెడ్డిగారు యిదివరకు హౌసింగ్ బోర్డ్ చైర్మన్‌గా ఉండేవారు. కూకట్‌పల్లిలో ఈ యిళ్లకు ఎవరెవరు ధరఖాస్తులు పెట్టుకున్నారో వారికి 8రి వేల రూపాయలు ఒక యింటికి అని ధర నిర్ణయించారు. దానిలో పదవ వంతు డబ్బు డిపాజిట్ చేయమని నోటీసులు యివ్వడం వారు ఆ డబ్బు కట్టడం, ధర పెంచడం వేరే విషయం. మా అందరికి యిళ్ళు యిస్తామని అగ్రిమెంట్ ఒకటి సర్క్యులేట్ చేశారు. ఎవరెవరైతే డబ్బుకట్టారో వారందరికి యిళ్ళు కట్టి యిస్తామని అగ్రిమెంట్ జరిగింది. ఇంకా యిళ్ళుకట్టడం పూర్తి కాకముందే ఫస్టు యిన్‌స్టాల్‌మెంట్ పే చేసిన తరువాతనే ఈ అగ్రిమెంట్ లన్నీ సర్క్యులేట్ చేశారు. సంతకాలు పెట్టించుకోవడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, పవిత్రన్‌గారు వాదోపవాదాలు చేసుకొని, పరస్పర విమర్శలు చేసుకొని విటి కమిషనర్‌గా పనికిరారని, హౌసింగ్ బోర్డు మేనేజిమెంట్‌కు పనికి వస్తారని వారిని ఎమ్.డి.గా నియామకం అయిన తరువాత దీనిని అక్షన్‌లోకి

దింపారు. ఎవరికి ఏ యిల్లు వస్తుందో ఆక్షన్ చేయడానికి బదులు దరఖాస్తుదారులు ఎక్కువ అయినారు కాబట్టి ఎవరికి యిల్లు యివ్వవచ్చునో అనే దానికి ఆక్షన్ చేయాలని ప్రభుత్వము, మేనేజిమెంట్ ఒక నిర్ణయం చేసినది. మొట్టమొదట దరఖాస్తుదారులు అందరికి యిల్లు యిస్తామని ఎవరికి ఏ నంబరు కలిగిన యిల్లు యివ్వడం అనే దాని ఆక్షన్ చేయడమనేది ఒరిజినల్ ఒప్పందం. ఆ ఒప్పందం తరుమారు చేసి డ్రాయింగ్ ఆఫ్ లాట్స్ అని దానియొక్క అబ్జక్టనే మార్చారు. ఏ యిల్లు ఎవరికి అనేవి లాట్ బదులు ఉన్న యిల్లు ఎవరికి కేటాయింపు అవుతుంది అని దరఖాస్తుదారులు ఎక్కువ అయినారు అని డబ్బు కట్టిన వాళ్లలో ఆందోళన కల్గించింది. ఇంత డబ్బు కట్టాము, మాకు అగ్రిమెంట్ అయింది, యిప్పుడు మాకు ఈ విధంగా అన్యాయం జరుగుతున్నది. న్యాయంగా ఎవరికి ఏ యిల్లు కేటాయింపు అనే దానికి లాట్ వేయాలి. ఆ మెంబర్స్ ఎవరికి యిల్లు యివ్వడం జరగలేదు. దరఖాస్తుదారులు ఆక్షన్ రోజున బాయ్‌కాట్ చేస్తాము అన్నారు. ఆ ఫోటోలు సెట్ ఉన్నాయి. అవి తమకు పంపిస్తున్నాను. దయచేసి మీరు విచారణ చేయండి. (ఆ ఫోటోలన్నీ డిప్యూటి స్పీకర్ గారికి యిచ్చారు) వారితో లీగల్‌గా అగ్రిమెంట్ చేసుకొన్న తరువాత వారికి యిల్లు యివ్వకుండా ఏమిటి అన్యాయం అని అడిగిన వారికి పోలీసువారి చేత లైటికి సెట్టింపజేసి పరిస్థితి రావడం ప్రభుత్వ హౌసింగ్ బోర్డు యొక్క సాంప్రదాయం ఏమిటో అర్థం కావడంలేదు. అగ్రిమెంట్ ప్రకారం ఎవరికి ఏ యిల్లు కేటాయింపు అనే పద్ధతిని తిరిగి ప్రభుత్వం అమలు పరచి దరఖాస్తుదారులు ఎవరెవరైతే అగ్రిమెంట్స్ చేసుకొన్నారో, ఆ అగ్రిమెంట్ షరతులు అమలు పరచడానికి ప్రభుత్వం పరిమి యిస్తుందా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అచ్చన్నగారు చాల వివరాలు చెప్పారు. న్యాయ శాఖా మాన్యులు గారు విషయాలన్నీ సమగ్రంగా చూచేవారు కనుక వారు కేవలం స్టేట్‌మెంట్ వరకే ఉండకుండా ఉంటారనే దృష్టితో యిది తీసుకువస్తున్నాను. 1979 లో అనాడు దరఖాస్తులన్నీ తీసుకొని అదే లాస్టు డేట్ అని చెప్పారు. అప్లికేషన్స్ తీసుకొనేటందుకు 18-9-1979 లాస్టు తేదీ అని చెప్పారు. కాని లాటరి వేసిన 14-11-1981 After the expiry of the last date till the draw has taken place, fresh applications were called for and they were taken. లాటరి వేసేటప్పుడు అన్నిటికన్న పెద్ద ఫ్రాడ్. లాస్టు డేట్ అయిన తరువాత అప్లికేషన్స్ తీసుకోవడం అనేది యిక్కడ ఉన్నటువంటి కుంభకోణం. మొట్టమొదట యింటికి కావలసిన డబ్బు—యిన్‌స్టాల్‌మెంట్ చెల్లించేటటువంటి కాకుండా క్రొత్త అప్లికేషన్స్ ఎందుకు తీసుకొన్నది అంటే ఒక్కొక్కరు చాటుగా రు. 8 వేలు, 4 వేలు యిస్తున్నారని, నా దగ్గర ఆధారాలు లేవు గాని రహస్యాలుగా చెప్పారు. కాని డబ్బు తీసుకొని క్రొత్త అప్లికేషన్స్ రూల్స్‌కు విరుద్ధంగా ఆఫర్ చేశారు. 1979లో లాస్టు డేట్ వరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య తక్కువ ఉన్నాయి. యిళ్ల సంఖ్య ఎక్కువ వున్నాయి. అప్పుడే యిచ్చినట్లయితే సరిపోయేది. అప్పుడు పంచలేదు. పంచకపోగా

ఫ్రెష్ అప్లికేషన్స్ తీసుకొన్నారు. అందులో కూడ పెద్ద కుంభకోణం జరిగింది. లాటరి డ్రా చేయకముందే డబ్బు తీసుకొని నంబర్ లతో ఎలాట్ చేసి ఫైనల్ గా ఎగ్రిమెంట్ అయిన వ్యక్తులను కూడ లాటరీ చిట్ లో పడవేశారు. చాల ఆశ్చర్యకరమైనటువంటిది. ఫోటోలు నా దగ్గర కూడ ఉన్నాయి. పంపిస్తున్నాను. కుర్చీలు కాలి పోలీసులు నిండా ఉన్నారు ఒక్క కర్రతో నిలువెత్తు కర్రలతో సంజయ్య అనే వ్యక్తి పేరుతో వచ్చిన ఖాళీ పున్నది దాని వెంబడి జత చేసిన ఫోటోలు గువన్నీ పంపుతున్నాను. (ఫోటోలు డిప్యూటి స్పీకర్ గారికి పంపించారు) ఇక్కడ నేరాలు జరగకూడదు. ఇది రెగ్యులర్ బిజినెస్ క్రింద పోకూడదు. కఠినమైన చర్యలు తీసుకోవాలి, న్యాయంగా వ్యవహరించాలని కోరుతున్నాను.

11-10 a.m శ్రీ పూల సుబ్బయ్య:- అధ్యక్షా, వెంకటేశ్వర్లు అనే ఎం.బి.జి. హౌస్ ఎలాటి వున్నాడు. అతనికి రిజిస్టరు అయింది, ఆ సమయంలో రిజిస్ట్రేషను నెంబరు ఇచ్చారు. వారు చెప్పినట్లుగా, ఆ తరువాత, 79 లో ఆ ప్రాపర్టీ సేలు అంతా కూడా జరిగింది. ఆ తరువాత ఒక ఉత్తరువు కూడా ఇచ్చారు. నీకు హౌస్ వచ్చింది. ఫస్టు ఇన్‌స్టాల్‌మెంట్ రు. 5,500 కట్టమన్నారు ఆ మొత్తం అతను కట్టాడు. ఎగ్రిమెంటులో ఎంటర్ అయినాడు. అప్పుడు హౌసెస్ ఎక్కువ వున్నాయి, అప్లికేషన్లు తక్కువ వున్నాయి. అంగీకరించలేదు. అప్పుడు వారు చెప్పినదేమిటి? డ్రా చేసి మీకు నంబరు యిస్తాము, ఆ నంబరు వచ్చింది తెలియజేస్తాము, అది ఎలాట్ చేస్తాము అన్నారు. ఆ విధంగా నంబర్ ఇల్లీగల్ ఎలాటెడ్ ఆఫ్టర్ డ్రా యిచ్చారు. ఆ తరువాత రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ రు. 6,000 కట్టమన్నారు. తొమ్మిది నెలల తరువాత యింత కట్టమన్నారు, ఆ తరువాత యింత కట్టమని అందులో ఆ విధంగా పొందుపరిచారు. అందువలన, దానిప్రకారం ట్రాన్సాక్షన్ కంప్లీట్ అయింది. ప్రాపర్టీ వారికి సంబంధించినంత వరకూ కంప్లీట్ అయింది పోతే, మిగిలిన హౌసెస్‌కు సంబంధించి అప్లికేషన్స్ పిలిచి, ఫ్రెష్ అప్లికేషన్స్ తెప్పించి ఆ విధంగా వారికి మిగిలినవి యిస్తాడం ధర్మం, అంతేగాని, వారిని వీరిని జతపరచి మళ్ళీ డ్రా చేసి యిస్తామనడం న్యాయం కాదు. మొదట ఎవరికి నంబరు లేకుండా ఎలాట్‌మెంట్ యిచ్చారో, ఏవరైతే ఇన్‌స్టాల్‌మెంటు కూడా కట్టి ఎగ్రిమెంటులోకి ఎంటర్ అయివున్నారో వారికి యిప్పుడు దీనివలన ఇళ్ళు లేకుండా పోయే ప్రమాదమున్నది. ఇది కేవలం అన్యాయం, ఇర్రెగ్యులర్ ప్రాపర్టీ. కాబట్టి, మొదటి డ్రాకు ఆనర్ చెయ్యండి తరువాత వచ్చిన అప్లికేషన్లకు ఫ్రెష్‌గా డ్రా చేసి వారికి ఇవ్వడం న్యాయం. అలా కాకపోతే చాలా అన్యాయం చేసినట్లవుతుంది ఆ తరువాత అంతా ఎగబ్రాకారు, వారిని పోలీసులతో కట్టించడం అమానుషం ఇది అనుసరించవలసిన పద్ధతి కాదు. హౌసింగ్ బోర్డు యీ విషయంలో చాలా తప్పిదం చేసింది. ప్రభుత్వం యిటువంటి కార్యక్రమాలు జరుగకుండా దీనిపై తగు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి. మహేందర్ రావు :—అధ్యక్షా, చాలామంది సభ్యులు యీ విషయంలో చాలా వివరంగా చెప్పారు. 1979వ సంవత్సరం లో హౌసింగ్ బోర్డు వారు కొన్ని కేటగిరీస్ క్రింద అప్లికేషన్సు కాల్ ఫర్ చేశారు. అందులో హైయర్ ఇన్‌కం గ్రూప్, మిడిల్ ఇన్‌కం గ్రూప్-1, మిడిల్ ఇన్‌కం గ్రూప్-2—ఎకనామికల్లీ వీకర్ సెక్షన్—అని తెలియచేశారు వాటికి అనుకూలంగా అప్పట్లో దరఖాస్తులు యివ్వడం జరిగింది. రెండేళ్ల తరువాత, హాయ్యర్ ఇన్‌కం గ్రూప్‌కు హౌడ్కో ఫైనాన్స్ చెయ్యడం లేదు. మేము ప్లాట్స్ ఎలాట్ చేస్తాం, ఇళ్లు కట్టించి యిచ్చే పరిస్థితి లేదు—అని తెలియజేశారు. ఇందులో విచిత్రమైన విషయమేమంటే - హౌడ్కోవారు ఎన్నో చ. గజాలవరకు వుంటే ఫైనాన్స్ చేస్తారో ఆ విషయం తెలియకుండానే హౌసింగ్ బోర్డువారు అప్లికేషన్స్‌ను కాల్ ఫర్ చేశారా? అదేమీ తెలియకుండానే డిపాజిట్స్ తీసుకుని తమవద్ద ఆ డబ్బంతా పెట్టుకున్నారా? అని మీ ద్వారా నేను అడుగుతున్నాను. ఇప్పటివరకూ కూడా యీ హాయ్యర్ ఇన్‌కం గ్రూప్ వారికి ప్లాట్స్ ఎక్కడ ఇస్తారో నిర్ణయం చెయ్యలేదు. అంతేగాక, హాయ్యర్ ఇన్‌కం గ్రూప్ వారికి అనుకున్న ప్లాట్స్ ఇంకా కరీంద యుటిలైజ్ ఐనట్లుగా తెలిసింది. పోతేఎం.ఐ.జి రెండు కేటగిరీస్ విషయంలో ఆరెండు డిజైన్ 1—2 లలో డిజైనో అడిగారుతప్ప అప్పట్లో ఆ అప్లికేషన్సులో ఇంకేమీ అడుగలేదు, దానికి అనుగుణంగానే ఒకటవ నెంబరు డిజైనులో ఇంటరెస్టు వున్నవారు అది కావాలని రెండవ నంబరు డిజైన్ లోయింటరెస్టు వున్నవారు రెండవ నంబరు కావాలని అడిగారు. ఇప్పుడు ఎం. ఐ. జి-1కి ఐతే ఇంత ఇన్‌కం వుండాలని, 2కి ఐతే, ఇంత ఇన్‌కం వుంటేనే ఎలిజిబుల్ అని యీ విధంగా కొత్తగా హౌసింగ్ బోర్డు వారు చెబుతున్నారు. హౌడ్కోకు దీనిలో ఏ విధమైన రెస్ట్రిక్షన్ లేదు. ఎం. ఐ. జి-1? ఎం ఐ. జి-2? అనేది లేదు ఎం ఐ. జి వారు రు. 700 నుంచి 1500 మధ్యలోనో ఒక ఫిగర్ వుంటుంది తప్ప యిందులో యీ ఇన్‌కం, ఆ ఇన్‌కం అని రెండు కేటగిరీస్ లేవు. అదిప్పుడు కొత్తగా క్రియేట్ చేస్తున్నారు. '79 లో వేలరు డిపాజిట్ తీసుకుని ఇప్పుడు యీ విధంగా చెబుతున్నారు. అప్పుడు అప్లికేషన్సు కంటే హౌసెస్ ఎక్కువ వున్నాయి. అప్పుడు అందరికీ ఇవ్వగలిగే పరిస్థితివున్నది. ఇప్పుడు యీ విధంగా చెయ్యడంవలన ప్రభుత్వంపైన యిటువంటి ఇన్‌స్టిట్యూషన్స్‌పైన ప్రజలకు ఏమి నమ్మకం వుంటుంది? అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఈ లాటరీ వేసినప్పుడు 88-79 అనే నంబర్లు రెండుసార్లు వచ్చాయి, అంటే, డబుల్ నం. వచ్చింది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? లాటరీ వేస్తే ఒక నంబరే వుండాలి. ఒక నంబరు రెండుసార్లు వచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అందుచేత, లాటరీ నిర్వహణలో కొంత పొరబాటు జరిగినట్లుగా అర్థమవుతున్నది. ఇప్పుడు నార్మ్స్ మార్చడం, ఎం. ఐ. జి, హెచ్. ఐజి గ్రూప్స్‌కు ఇప్పుడు ఇన్‌కం ఫిక్స్ చెయ్యడం న్యాయమైన పద్ధతి కాదు మిత్రులు చెప్పినట్లుగా, హౌడ్కో ప్రొసీజరులో కూడా అది లేదు. అందుచేత,

ఆ వాడు డబ్బు కట్టినవారికి ఎటువంటి షరతులూ లేకుండా ప్రయారిటితో యిళ్లు యిచ్చే పద్ధతి ప్రవేశపెట్టకపోతే వారికి అన్యాయం చేసినవారవుతారు. మళ్లీ వారు కోర్టుకు వెళ్లడం, ఇక్కడకు తీసుకురావడం ఇదంతా మంచిది కాదు. అసలు యీ పద్ధతి ఎందుకు ప్రవేశపెట్టారో ఆ వివరాలన్నీ చెబితే దానిని బట్టి అడగడానికి వీలుగా ఉంటుంది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:-అధ్యక్షా, దీనికంటికి ప్రభుత్వం ఒకటే సమాధానం చెబుతున్నది. మేము మొన్ననే సర్వే చేశాము, కూకట్ పల్లిలో అంటున్నారు. ఈ హౌసింగ్ బోర్డు ఒక్క కూకట్ పల్లి పరియాలో సర్వే చేస్తే సరిపోతుందా? లేక ఎంప్లాయిస్ హైదరాబాదులో అవసరం లేదా? ఇప్పుడు ఎప్లయ్ చేసినది- కూకట్ పల్లిలో సర్వే చేసిన దానికి సంబంధించేనా, లేక దేశమంతటినుండి అప్లికేషన్లు వచ్చాయా? ఆ విషయం వారు క్లారిఫై చేయాలి.

శ్రీ అయ్యపు రెడ్డి -అధ్యక్షా- దీనికి సంబంధించి కొన్ని ఫాక్ట్సు చెబుతాను దీనిలో ఎల్. ఐ. జి హౌసెస్ 961 తయారవుతూ వున్నాయి. ఇంకా కంప్లిట్ కాలేదు. ఐతే, అప్లికేషన్లు 5,407 వచ్చాయి. ఎం ఐ. జి-1 తయారవుతున్న ఇళ్ళు 472. అప్లికేషన్లు 1771 వచ్చాయి. ఎం. ఐ. జి-కి సంబంధించి తయారైన ఇళ్ళు 342; అప్లికేషన్లు-602 ఐతే. వారు మాక్సిమమ్ లాండు యూజ్ చెయ్యాలనుకున్నారు. అందుకని, సెపరేట్‌గా ఇండివిడ్యువల్ హౌసెస్ కట్టకుండా ఫ్లాట్స్ యిస్తాము-అంటున్నారు. ఇప్పుడు ప్రతి ఒక్క ఎప్లికెంట్‌కూ కూడా, లాట్స్ డ్రా చేసిన వారికి, ఎలాట్ చెయ్యగా, మిగతా వారందరికి కూడా, హౌసింగ్ బోర్డు ఫ్లాట్స్ కట్టించి తప్పక యిస్తుంది. యిస్తామని కూడా చెబుతున్నారు. ఐతే, ఫ్లాట్స్‌కు బదులు ఇండివిడ్యువల్ హౌసెస్ ఐతే బెటర్ అనే దృక్పథం సాధారణంగా వుండవచ్చు. ఐతే, యీ హౌసెస్ ఇంకా కంప్లిట్ కాలేదు. ఎవరికి హౌసెస్ ఎలాట్ కాలేదు. ఇండివిడ్యువల్‌గా వచ్చిన ఎలాటీస్ మిగతా ఎమౌంట్ యిస్తే అవి కంప్లిట్ చేసి, మళ్లీ ఇంకొకసారి డ్రా చేసి, వారికి యిచ్చే పద్ధతి వుంది. సభ్యులు - యీ లాట్స్ డ్రా చెయ్యడంలో యిరెగ్యులారిటీస్ జరిగాయని చెప్పారు. నేమ్ నం. వచ్చిందని వెంకట్రనాయుడుగారు చెప్పారు. ప్రతి వంద ఇళ్లకు పది ఇళ్ళు గవర్నమెంటుకు రిజర్వుచెయ్యాలని, యీ లాట్స్ డ్రా చెయ్యడంలో కొన్ని అప్లికేషన్స్ డేట్ తరువాత వచ్చినవాటిని ఎక్స్‌క్లూడ్ చేశారని యిలాంటి ఇరెగ్యులారిటీస్ జరిగినవని ఆరోపణలతో నలుగురైదుగురు నాన్‌ఎలాటీస్ హైకోర్టులో రిట్స్ వేశారు. వారు మెయిన్‌గా ఎటాక్ - ఇరెగ్యులారిటీస్ ఇన్ ఎలాట్‌మెంట్ - అంతేగాని, మాలాఫైడిస్‌గాని కుంభకోణం జరిగినట్లుగాని ఎవరూ ఎలిజ్ చెయ్యడం లేదు. ఇంతకుముందు నేను చెప్పినట్లుగా కనీసం 1600 మంది ఎలాటీస్ వున్నారు. ఐతే, వెంటనే వారికి ఇళ్ళు స్వాధీనం చెయ్యడం వుండదు. ఈ లాట్స్ డ్రా చెయ్యడంలో, ఇప్పుడు లచ్చన్నగారు చెప్పినట్లుగా, ఎగ్రిమెంటు, కండిషన్సు ఉల్లంఘించడం జరిగిందని

వారు ఎలిజ్ చేశారు రిట్స్‌లో. హౌసింగ్ బోర్డు వారు మేమెలాంటి ఇరెగ్యులారిటీస్ కమిట్ చేయ్యలేదు అంటున్నారు. అది నేనిప్పుడు సమర్థించడంలేదు. ఈ మొత్తం విషయమంతా హైకోర్టు ముందువుంది.

శ్రీ పూల సుబ్బయ్య:—మొదట కాల్ ఫర్ చేశారు. ఆ టైములో వీరు దరఖాస్తులు పెట్టుకున్నారు. పెట్టుకున్నా వారికి ఇంకా రాలేదు. ఫైనలైజ్ చేసి ఎలాట్‌మెంటు ఒకటి పంపించారు. అందులో ఎం. ఐ. జి. అయితే యింత మొదటి ఇన్‌స్టాల్‌మెంటు కట్టాలి అన్నారు. కట్టారు. ఎగ్రిమెంటులో ఎంటర్ అయినారు. డ్రా చేసి నంబరు ఇస్తామన్నారు. అంటే, ట్రాన్సాక్షన్ అంతా కంప్లీట్ అయింది. అది మీరు ఆనర్ చెయ్యాలి గదా.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—తప్పక ఆనర్ చెయ్యాలి. ఆనర్ చెయ్యక పోవడం అనేది లేదు. ఎందుకంటే — the Housing Board will be liable to pay damages also if they are not honouring the rights of the applicants. The Housing Board has to fulfil the conditions and terms of the agreement entered into with the applicants. దీనిని డిస్‌ప్యూట్ చేయడం లేదు. ఎలాట్‌మెంట్‌లో ఇరెగ్యులారిటీస్ జరిగా 11-20 a.m.
యని ఆరోపించారు. ఆ విషయంలో హైకోర్టులో ఛాలెంజి చేసారు. ఎలాట్ చేసిన వారు ఇరెగ్యులారిటీస్ జరుగలేదని పక్రమంగానే జరిగాయని నాచురల్‌గా చెబుతారు. ఈ విషయం హైకోర్టులో పెండింగుగా ఉంది Housing Board is a party and naturally the allottees will also be a party. The Matter will be decided by the High Court. ఇరెగ్యులారిటీస్ ఉంటే సెట్ ఎసైడ్ చేస్తారు. ఈ కాలంలో ఎవరికి ఇండ్లు ఇవ్వడానికి లేదు. The houses have not been allotted and they have not been completed. హైకోర్టు డిసైడ్ చేసిన తరువాత మిగతా ఎలాటీస్, ఎలాటైన వారి డిస్‌ప్యూట్ సెటిల్ అయిన తరువాత నాన్ — ఎలాటీస్‌కు సంబంధించి ఎష్యూరెన్స్ ఇస్తాము— according to the terms and conditions, they will allot flats.

(9) Settlement of demands of the State Rajakas.

శ్రీ ఎం. జగన్నాథం :— గత మార్చిలో రజక సంఘ అధ్యక్షులు అంజయ్య గారు అమరణ దీక్ష వహించిన సందర్భంలో ముఖ్యమంత్రి మొదలైన వారు వెళ్ళి వారి ప్రధానమైన కోరికలు తీరుస్తామని చెప్పి అందుకు ఒక సంహా సంఘాన్ని వేసారు. ఆ కోరికలు ఏ మేరకు తీర్చారో మంత్రి గారు తమ సమాధానంలో చెప్పవచ్చు. వారి ప్రధానమైన కోరిక ఏమిటంటే— మొత్తం ఉత్తర భారత దేశంలో రజకులను షెడ్యూల్డు కులాల్లో చేర్చారు కనుక ఈ రాష్ట్రంలో కూడా ఆ విధంగా సిఫార్సు చేయాలని అడిగారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆ రకంగా సిఫార్సు చేసారని తెలుస్తున్నది. మన విదేశాంగ శాఖామాత్యులు పి.వి. నరసింహా రావు గారు మరొక మంత్రి యోగేంద్ర మక్వానా గారికి ఉత్తరం వ్రాస్తూ మన లెక్కల ప్రకారం 82

లక్షల మంది రజకులున్నారని గత 80 సంవత్సరాలుగా నిమ్న జాతులలో చేర్చ వలసిందిగా వారు డిమాండు చేస్తున్నారని కనుక వారి న్యాయ సమ్మతమైన కోరికను పరిశీలించాలని చెప్పారు. ప్రక్క రాష్ట్రాలలో కూడా ఆ విధంగా కోరుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధంగా అంగీకరించాలని కోరుతున్నాను. వారి కోరికను పరిశీలించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసారు. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు వారు వారి దగ్గర వున్న వివరాలను రిజర్వు చేయాలని 1978 లో నోటీసు ఇచ్చారు. అయినప్పటికీ ఈ పథకం శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నట్టు నిపిస్తుంది. వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి ఏర్పడ్డ డైరెక్టరేటు వారు కూడా ఇంతవరకు వారి కోరికల విషయమై ఏమీ చర్యలు తీసుకున్నట్టు కనపడడం లేదు. కనుక వారి తొమ్మిది కోరికలలో ఏ మేరకు పరిష్కారం జరిగింది, ఏమి చేయవలసిన్నది మంత్రి వర్యులు తెలియ చేసినట్లయితే కొంత తృప్తిగా ఉంటుంది. వారి న్యాయమైన కోరికలను తెలిపే అనేక పత్రాలను రజకి సంఘ నాయకులు ఇచ్చారు. వాటిని సభకు అందచేస్తున్నాను వాటిపై సానుకూలమైన చర్య తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు :—రజక సంఘ అధ్యక్షులు శ్రీ అంజయ్య గారు 10 డిమాండ్లతో కూడిన మెమొరాండమును ముఖ్యమంత్రి గారికి ఇచ్చి అది పరిష్కారం చేయడానికి తీసుకోవలసిన నిర్ణయం చేస్తానని చెప్పినందుకు వాస్తవం. తరువాత మంత్రిగారు డా॥ అంజయ్య గారు ఇతర అధికారులు కూర్చుని ఈ డిమాండ్ల విషయంలో చర్చలు చేసారు, అందుకు అనుగుణంగా డిమాండ్లు పరిశీలన చేయడానికి సలహా సంఘం వేయడం జరిగింది. దాంట్లో 10 డిమాండ్లు ఉన్నాయి. మొదటి డిమాండు జగన్నాథం గారు చెప్పినట్లు రజకులను నిమ్న జాతులలో చేర్చాలనేది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిమ్న జాతులలో చేర్చే కొన్ని కులాల గురించి ఆలోచించాలని వారి అభిప్రాయాన్ని అడగడం జరిగింది. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తమ అభిప్రాయం పంపలేదు. దానిని చర్చించే సందర్భంలో ఈ విషయం కూడా దృష్టిలో పెట్టుకుంటామని మనవిచేస్తున్నాను. రజకులకు ప్రత్యేకంగా దోబీఘాటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలకు పంచాయత్ రాజ్ డిపార్టుమెంటుకు వ్రాయడం జరిగింది. తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వారికి కొన్ని చెరువులు కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. రజకులకు ప్రత్యేకంగా ఫైనాన్సు కార్పొరేషను ఏర్పాటు చేయాలని అడిగారు. బిసి ఫైనాన్సు కార్పొరేషను ఇటువంటి పని చేస్తున్నది. ప్రస్తుతం రజకులు వెనుకబడిన తరగతులలో చేర్చబడి ఉన్నారు. అందువల్ల వారికి ప్రత్యేకం ఫైనాన్సు కార్పొరేషను అవసరంలేదని వెనుకబడిన తరగతులకు చెందిన వారు కావడంవల్ల బిసి ఫైనాన్సు కార్పొరేషన్ నుంచి వారికి సహాయం మిగతా వెనుకబడిన తరగతుల వారితో పాటు అందుతుందని అందువల్ల వారికి ప్రత్యేకంగా అవసరం లేదని నిర్ణ

యానికి వచ్చారు వారి మరొక కోరిక లోకల్ బాడీస్‌లోను ఇతర సంస్థలలోను రజకులకు ప్రత్యేకం రిజర్వేషను కావాలని. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు లోను ఇతర లోకల్ బాడీస్‌లోను వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఏర్పాటు చేసారు, రజకులు కూడా ప్రస్తుతం బిసిలుగా ఉన్నారు కనుక వారి వారి చరిత్రను బట్టి ప్రాధాన్యతను బట్టి రాజకీయ పార్టీలు కాని ఇతరులు కాని రజకులకు కూడా స్థానం దొరికే అవకాశం ఉంటుంది కనుక ప్రత్యేకంగా రజకులకు ఫలానా కులంగా రిజర్వేషను ఇవ్వాలని అనుకోలేదు. ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు ఉన్న రిజర్వేషన్లు రజకులకు కూడా సరిపోతాయని భావించడం జరిగింది. ఈ విధంగా కొన్ని డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం పరిశీలన చేయడం జరిగింది. తగిన చర్యలు తీసుకున్నారు. ఇంకా అవసరమైన చర్యలు తీసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది.

(10) Purchase of books by the B.D.O. Madhira from the Private Publishers at abnormal rates.

శ్రీ ఎం. ఓంకార్ :— 1979 అంతర్జాతీయ బాలల సంవత్సరం. పిల్లలు 11-30 a. m.
విద్య విజ్ఞాన అభివృద్ధికై వెచ్చించవలసిన ధనాన్ని కొంతమంది స్వార్థపరులైన అధికారులు వర్తకులు తమ జేబులు నింపుకోడానికి వినియోగించడం జరిగింది. ఇదివరలో 1980లో శాసన సభలో చెప్పాను. టైటిలు ఒక విధంగా ఉంటుంది. కంటెంటు మరొక విధంగా ఉంటుంది. పైన కారల్ మార్క్స్ అని ఉంటుంది. లోపల డుడుంబు అని ఉంటుంది ధర ఎక్కువ, పేజీలు తక్కువ. పుస్తకాలు. పిల్లలు చదవడానికి ఉపయోగపడేవి కావు.

ఈ ఇర్రెగ్యులారిటీస్ ఒక్క గుంటూరు జిల్లాలోనే కాదు, ఇతర జిల్లాల్లో కూడ జరిగింది. సమగ్రముగా విచారణ చేయాలని చెప్పాను. నా దగ్గర 13 పుస్తకాలు వున్నాయి. ఇవి 1979లో కొన్నవి. 24 పేజీల పుస్తకం రు. 8/లు. ఇది 1979 నాటి ధర. ఇప్పటి ధర కాదు. 40 పేజీల పుస్తకం రు. 4/ లు. 64 పేజీల పుస్తకము రు. 5/ లు. మహతి, ప్రేమమూర్తి, పెద్ద కాపు, అమారాధ, మంజూష. ఇవి పిల్లలకు పనికివచ్చే పుస్తకాలా? ఈ పుస్తకాలు పట్టిక వెంబడి మంత్రిగారికి పంపుతున్నాను గవర్నమెంటు ముద్రణాలయములో ఏ రేటుకు సప్లయి చేస్తున్నారో తెలుసు. నేను 1980లో యిచ్చిన ప్రశ్నకు సమాధానముగా దీనిని చూడాలని మనవిచేస్తున్నాను. అప్పుడు పంచాయతీరాజ్ మంత్రిగా వున్న బాగారెడ్డిగారు పరిశీలించి 1980లో మాకు ఒక నోట్ యిచ్చారు. వారం రోజులలో ఎంక్వయిరీ చేసి యిచ్చారు. ఇది ప్రిలిమినరీ ఎంక్వయిరీ, సమగ్రముగా ఎంక్వయిరీ చేసి తెలుపుతామని ఆయన అన్నారు. ఆ ఎంక్వయిరీలో నేను చేసిన ఆరోపణలన్నీ ఋజువైనాయి. అంతకంటె అదనముగా ఋజువైనాయి. కాని దురదృష్టకరమేమంటే పూర్తి ఎంక్వయిరీ రిపోర్టు యివ్వలేదు. ఏమి చర్య తీసుకొన్నదీ తెలియలేదు. ఇప్పుడిచ్చిన పుస్తకాలు ప్రభు అండ్ కో పబ్లికేషన్వి.

వారు నేను ఆరోపణ చేసిన సంస్థలలో వున్నారు. పూర్తి రిపోర్టు యివ్వకపోగా ప్రధాన నేరస్తులు డబ్బు యిచ్చి కేసు నుంచి బయట పడ్డారు. ఇంతవరకు వారిని ముట్టుకోలేదు. అన్ని రకాల ప్రొటెక్షన్ యిస్తున్నది. నన్ను హత్య చేస్తామని బెదిరింపు ఉత్తరం రావడమే కాకుండా అప్పటి స్పీకర్ కొండయ్యచౌదరి గారికి కూడ బెదిరింపు లెటరు వచ్చింది. ఆ లెటర్స్ స్పీకర్ గారి ఛాంబర్స్‌లో అప్పటి స్పీకర్ కొండయ్యచౌదరిగారు క్రైం బ్రాంచి డి.ఐ.జి.కి యిచ్చాము. ఇది 1980లో జరిగింది. ఈ రోజువరకు దానిపైన చర్య లేదు. పోగా ఒరిజనల్ లెటర్స్ వారికి యివ్వలేదని మాకు లెటర్ వ్రాశారు. స్పీకర్ గారి ఛాంబర్స్‌లో ఒరిజనల్ లెటర్స్ యివ్వడం జరిగింది. ఈ బుక్ సెల్లర్స్ పలుకుబడి గలవారు, డబ్బు వున్నవారు, క్రిమినల్ కేసు నుంచి తప్పించుకొన్నారు. విద్యాశాఖను మోసము చేశారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం పేరుతో మొత్తము డబ్బు పంచాయతీ రాజ్ శాఖాధికారులు మింగారు. ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకోవాలి. దీనికి అనుగుణమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— ఇది మా శాఖకు చెందిన విషయం కాదు. ఎట్లా పొరపాటు పడినారో. నాకు వచ్చిన నోటీలో నోట్ పుస్తకాలకు సంబంధించిన వివరణ యివ్వడం జరిగింది. ఏమైనా కాని ఈ విషయం గురించి ఎంక్వయిరీ చేయాలని పంచాయతీ రాజ్ శాఖవారిని కోరతాము. నోట్ బుక్స్ అనుకొని కలెక్టరుకు టెలిగ్రామ్ యిచ్చాము. మరల కలెక్టరుకు టెలిగ్రాము యిస్తాము. పుస్తకాలను చూస్తున్నాను. బుక్ కంటెంట్స్ బాగానే వున్నాయి. ధర ఎట్లా ఫిక్స్ చేశారో నాకు తెలియదు. దీన్ని గురించి సమగ్రమైన ఎంక్వయిరీ జరపవలసినదని పంచాయతీ రాజ్ వారికి తెలియచేస్తాను. దీనిని తప్పుగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు పోస్టు చేశారు. పంచాయితీ రాజ్ డిపార్టుమెంటుకు కమ్యూనికేట్ చేస్తాము.

(11) Shifting of the Primary School from Yellareddiguda to Ameerpeta High School Building.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇటీవల ఎల్లారెడ్డిగూడెంలో వున్న ప్రైమరీ స్కూలును ఆ బిల్డింగ్ నుంచి తీసివేశారు. ఆ బిల్డింగు యజమాని పెద్ద భూస్వామి, ధనవంతుడు స్థానికంగా వున్న విద్యాశాఖాధికారులతో తాలూచీ పడినారు. ఆ యజమాని కోర్టు ఆర్డరు తీసుకొని ఆ బిల్డింగునుంచి స్కూలును తీసివేశారు. తాళాలు వేశారు. రికార్డు అంతా ఆ బిల్డింగులో వుంది. ఆ స్కూలును తీసుకు వచ్చి అమీర్‌పేటలో ఇంతవరకు నడుస్తున్న స్కూలులో పెట్టారు. అమీర్‌పేటలో వున్న స్కూలు ఇప్పటికే ఓవర్ క్రౌడెడ్. రెండు షిఫ్టులలో నడుపుతున్నారు. వీరు కూడ వస్తే ఇంకా ఎంత ఓవర్ క్రౌడెడ్‌గా వుంటుందో వేరే చెప్పవలసిన పని లేదు. పిల్లల చదువు దెబ్బతింటున్నది. ఈ ప్రైమరీ స్కూలును మూసివేయాలని కాదు నా ఉద్దేశ్యము. ఈ స్కూలు పిల్లలకు మంచి

వసతి కలుగచేయాలని చెబుతున్నాను అదే బిల్డింగును స్వాధీనం చేసుకొనడమో వేరే వసతి చూపించడమో చేయాలి.

శ్రీ బి. వెంకట్రామారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ ప్రైమరీ స్కూలు బిల్డింగు కండిషన్ బాగా లేదు. అంతకుముందు మంత్రి జనార్దనరెడ్డి గారు, నేను వెళ్ళి చూడడం జరిగింది. ఆ ఇంటి ఓనరుకి నోటీసు పంపించడం జరిగింది. ఈ బిల్డింగు రిపేరు చేయించి యివ్వాలని, యిస్తే తగిన అద్దె యివ్వడానికి కూడ ప్రభుత్వం సిద్ధముగా వుంటుందని చెప్పాము. రిపేరు చేస్తామని, ఎండాకాలంలో శలవులలో ఖాళీ చేయాలంటే చేశారు. శలవులు అయ్యేటప్పటికి రిపేర్ చేయించక పోవుటవల్ల 1979లో ఆ బిల్డింగును మరల ఆక్రమించుకోవలసి వచ్చింది. వెంటనే స్కూలు ఏర్పాటు చేసుకొనవలసివుంది కాబట్టి ఆక్రమించుకొంటే ఆ బిల్డింగు ఓనర్ రెంట్ కంట్రోలర్ దగ్గర సూట్ ఫైల్ చేసి స్కూలును ఖాళీ చేయించడానికి ఆదేశము తీసుకొన్నారు. వీలైతే ఆ ఓనర్ రిపేరు చేస్తే ఎక్కువ అద్దె యివ్వాలనుకొన్నాము. లాండ్ అక్విజిషన్ ప్రొసీడింగ్స్‌తో దానిని ఆక్వైర్ చేసి ప్రభుత్వమే రిపేరు చేయాలనే ఉద్దేశ్యముతో అక్విజిషన్ ప్రోసీడింగ్స్‌ని ఇనీషియేట్ చేయడం జరిగింది. కలెక్టరు గూడ ప్రొపోజల్స్ పంపించడం జరిగింది. దీనిని ప్రభుత్వం ఎక్వైర్ చేయబోతున్నదని మనవిచేస్తున్నాను. మధ్యలో 18-10-81న కోర్టు ఈ బిల్డింగును హేండ్ ఓవర్ చేయవలసినదని, ఎవిక్షన్ ఆర్డరు పాస్ చేయడంవల్ల హెడ్‌మాస్టరు లేని సమయంలో ఖాళీ చేయించడం జరిగింది. ఆ రికార్డులు కోర్టులో తీసుకొనడం జరిగింది. ఇప్పుడు సాయంత్రం సెషన్, ఉదయం సెషన్స్ 11-40 a.m. తాత్కాలికంగా ఎమూనివేయకుండా, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వుండటం కోసం ప్రక్కనే వున్న హైస్కూలులో పెట్టడం జరిగింది. ఈ లోగా ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ దృష్టిలో పెట్టుకొని భవనాన్ని ఎక్వైర్ చేసి రిపేర్‌చేసి స్కూల్ పెట్టటం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(12) Lathi Charge and refusal of admission to Legislators, at Ravindra Bharati on 18-11-1981.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ అవతరణ ఉత్సవాల సందర్భంగా మన తెలుగు ప్రజలకు, దానిలో ఈ సభ్యులకు ఇవ్వబడిన బహుమానము, తులాభారం అని పిలిచి రవీంద్రభారతిలో తలలు బ్రద్దలు కొట్టడం. దీని నుండి ముఖ్యమంత్రిగారు కొద్దిలో తప్పుకున్నారు. అవమానంతో, తలవంచుకునే స్థితిలో వారు బయటపడ్డారు. నిజంగా ఈ రజతోత్సవాలు ఎందుకు పెట్టుకొన్నారనుకున్నప్పుడు ఇందిరాగాంధి ఇరవై సూత్రాలు, సంజయ్‌గాంధి అయిదు సూత్రాలూ అని రాజకీయాలు పెట్టుకొని ఇది నడుపుతున్నప్పుడు తెలుగు వాళ్లమనే అభిమానంతో మేము దీనిలో తలదూర్చకపోయినా నోరు మూసుకుని కూర్చున్నాము. ఈ ఉత్సవాలను కాంగ్రేసు వారిలో ఒక

గ్రూపువారు ఊరేగింపునకు ఉపయోగించుకున్నారు. రవీంద్ర భారతిలో సినిమా స్టార్స్‌తో ఒక ప్రదర్శన ఏర్పాటుచేసినప్పుడు దానికి కెపాసిటికి తగ్గ ప్రజలను ఎలా చేయాలి. లేదా వచ్చే వారందరూ పట్టగల్గిన పెద్ద స్థలంలో అయినా ఏర్పాటు చేయాలి. లేక వచ్చే జనాన్ని అదుపులో పెట్టటానికి సక్రమమైన ఏర్పాట్లు అయినా చేయాలి. అవేమీ చేయకుండా లాఠీచార్జి చేసే పరిస్థితి రావడం సిగ్గుచేటైన విషయం. రజతోత్సవాల సందర్భంలో జరిగిన దుర్నీతి, అసమర్థతలలో ఈ లాఠీచార్జి పరాకాష్ఠను చేరుకున్నది. డబ్బు దుబారా, అధికార దుబారా, పని దుబారా, చివరకు కూడా దుబారా అయిన ని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్):—అధ్యక్షా, ప్రభుత్వం ప్రజలపై కక్ష తీర్చుకోవాలంటే రోజూ తీర్చుకుంటున్నారు. తులాభారం పేరుతో రవీంద్ర భారతికి పిలిచి లాఠీచార్జి చేయించడం అన్యాయం. రణరంగాల పేర అధికారమును దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వం ఉత్సవాలను జరుపుతుంటే ఎందుకు కలుగజేసుకోవాలని మేము ఊరుకున్నాం. శాసనసభ్యులను పిలిచి వారికి స్థానం లేకుండా, చివరకు ముఖ్యమంత్రిగారికి కూడా స్థానం లేదంటే ఈ ప్రభుత్వం ఏస్థితిలో వున్నదో అర్థం అవుతున్నది. ఇంత చిన్న ఘంటకేను కంట్రోలు చేయలేకపోవడం సిగ్గుచేటైన విషయం. అక్కడ మాకు జరిగిన అవమానానికి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, మా మిత్రులు శ్రీ కాట్టం శ్రీరామమూర్తిగారు ప్రజ్ఞావంతులు. ప్రతిభావంతులు, చక్కగా, మంచిగా ఉపన్యసించగల పరిపాలనా సమర్థులు, వారు మాకు మిత్రులు, చాలాకాలం మాతో కలిసివున్నారు. ఒక విషయం నాకు బాధ కల్గిస్తే ఆ విషయం ఏమిటంటే వారు ఇటువైపు వున్నంత కాలం బాగానే వున్నారు. అటువైపు వెళ్లినప్పటినుండి వారి కష్టాలు ప్రారంభమైనాయి. కౌలాలంపూర్‌లో ప్రపంచ తెలుగు మహాసభల నుండి మొదలైనాయి. ఈ రజతోత్సవదినాలు జరుపుకోవటానికి మేము పూర్తిగా వ్యతిరేకులం. ఇది శ్రీరామమూర్తిగారికి వచ్చిన స్వంత అభిప్రాయమని మేము అనుకోవడం లేదు. వారికి సలహా ఇవ్వటానికి ఇప్పుడు నిలయ విద్వాంసులు, ఆస్థాన విద్వాంసులు, ఫిడేలు వాయించేవారు, తబలా వాయించేవారు, చాలా మంది వున్నారు. కనుక అంటే నిధులు లేవని చెబుతూ ప్రభుత్వ ధనాన్ని ఈ విధంగా వేస్ట్ చేయడం మంచిది కాదు. కోఆపరేషన్ రోజు అని ఉత్సవం జరిపితే ఆ రోజు కోఆపరేటివ్ మినిష్టరుగారు రాలేదు. దేవాదాయశాఖ మంత్రి గారు వచ్చారు. నిన్న స్వాతంత్ర్య సమర వీరుల రోజు అంటే చాలామంది మంత్రులు దానికి రాలేదు. రవీంద్ర భారతిలో తులాభారానికి పిలిచి తులభారం కలిగించి అవమానపరిచారు. వారు తెలిసినంతవరకూ రవీంద్ర భారతి కెపాసిటి 1500 అనుకుంటాను. నాలుగైదు వేల మందికి ఎలా ఆహ్వానాలు పంపారు

లారిచార్జి జరిపే పరిస్థితి ఎందుకు కలగజేశారు? అంజయ్యగారు జాక్‌పాట్‌లో తప్పుతున్నారు. శాసనసభ్యులను పిలిచారు. నేను వెళ్ళలేదనుకోండి. అక్కడ లారిచార్జి జరుగుతోందన్న వార్తరాగానే వెంటనే వెళ్ళాను. అక్కడ లారిచార్జి జరిగింది. కొందరు ఎమ్.ఎల్.ఎ.లకు కూడా దెబ్బలు తగిలాయి. దీనికి పరాకు లేని క్షమార్పణ చెప్పుకోవాలి. శ్రీరామమూర్తిగారికి ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. చెన్నారెడ్డిగారిని సలహా తీసుకుని జాతకం చూపించుకుని గ్రహ శాంతి చేయించుకుంటే బాగుంటుంది.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :—అధ్యక్షా, రజతోత్సవాలని గత సంవత్సరం కూడా జరిపారు. అప్పుడు మా సమితిలో 700 మంది హరిజనులకు కలెక్టరుగారి సంతకంతో అప్పులు మంజూరు చేసినట్లు కాగితాలు పంచిపెట్టారు. ఆ అప్పులు ఇప్పటివరకూ ఇవ్వబడలేదు. ఈ ప్రభుత్వం తను తలపెట్టిన పనులను చేయగలుగుతున్నదా లేదా అనేది పరిశీలించుకోవలసిందిగా కోరుతున్నాను. హరిజనులు ఆ కాగితాలను టేబులో పెట్టుకుని ఇప్పటికి సమితి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. రజతోత్సవాల పేరుతో సమితి అధ్యక్షులకు, బి.డి.ఓ.లకు 25 రూపాయలు శాంక్షన్ చేశారు. 25 రూపాయలతో ఏమి చేయాలో తెలియక పిల్లలకు పిప్పరమెంట్లు పంచుతున్నారు. జనము ముందుకు దింపితే పైనకు కొరగాని మీ రజతోత్సవాల మీద ఇన్ని వందలు ఖర్చు పెట్టి యిక్కడ పటాటోపంగా చేయుమని ఎవరు చెప్పారు? ఆ సినిమా యాక్టర్లను పిలిపించడానికి ఎన్ని వేల రూపాయలు అయింది, అన్ని వేలు ఎందుకు దుబారా చేశారు? అది వదలిపెట్టి తగుదునమ్మా అని ఎం.ఎల్.ఎ. లకు కూడా పంపిస్తారా ఆహ్వానాలు. పోనీ ఏ జనమో చూడడానికి అందుబాటులో వుండే విధంగా ఎక్కడో బహిరంగ స్థలములో పెట్టి నాటకం ఆడుమని సినిమా యాక్టర్లకు చెబితే కన్నులపండుగగా వుండిపోయేది. ఒక హాల్‌లో పెట్టుకొని ఎం.ఎల్.ఎ. లకు ఆహ్వానం పంపించారు. నేనుకూడా ఆ రోజు సెషనుకు ఎలెండు గాకుండా కొంత మంది లేడీస్ వచ్చి చూద్దామంటే వారిని వెంటబెట్టుకొని ఆ దరిచావుల్లోకి వెళ్ళాను, పోలీసుల లారీలు తాండవం ఆడుతున్నాయి. నేను అనుకున్నాను అక్కడికి పోయి యీ ప్రభుత్వం యొక్క సామర్థ్యాన్ని చూపించడానికి రెండు దెబ్బలు తిని యిక్కడ అసెంబ్లీలోకి వస్తామని, యిక్కడ సెషను జరుగుతున్నది. కాని వారు చేసినట్లుగా మూర్ఖంగా నేను కూడ చేస్తే జనం నవ్వుతారని వూరుకున్నాను. అసలు ఎందుకు పిలిచారు? ఇంకొక విషయం తమరు ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. ఈ మంత్రులందరు వెనక్కు తిరిగి ఆలోచించుకోండి. మీరు పెట్టిన పోలీసు మిమ్ములనే కొట్టేస్థితికి వచ్చింది. ఆ పోలీసులు ఎక్కడ, మీరెక్కడ? వారు ప్రభుత్వ పోలీసులా? లేకపోతే మిమ్ములను కంట్రోలు చేయడానికి వున్నారా? అటువంటి చోట పోలీసులు చేయవలసిన డ్యూటీ ఏమిటంటే, ప్రజలను నర్దుబాటు చేసి ప్రభుత్వ తరపున బాధ్యత వహించి వాలంటీర్లుగా పని చేయాలి. ఆ పోలీసులు కండ్లు మూసుకొని

11-50 a m

లారీలు చేత పట్టుకొని బహుశ; ఎప్పుడు వస్తారు మినిస్టరుగారు అర్జీలు యిస్తి వుంటారు ఎక్కడ జనం గూడితే అక్కడ లాఠీ చార్జి చేయండి అని, అది ఇక్కడ అమలు చేశారు. అందుచేత అటువంటి పోలీసులను పెట్టుకొని యిటువంటి రజతోత్సవాలు చేస్తూ అశాంతిపాలై, బదనాం అయ్యే పరిస్థితికి దిగజారవద్దు. మీరు చేసినటువంటి పని తప్పు. తప్పకుండా తమరు పశ్చాత్తాపపడి వుంటుంది, మాకు కాదు సమా, ప్రజలకు. అంతేగాదు, పోలీసులు కూడా సరిగా యాక్షను తీసుకోవాలి. మీరు యిచ్చిన ఆదేశాలు ఏమిటి, చేసిన సభ ఏమిటి అనే జ్ఞానం లేకుండా యింత దుర్మార్గంగా లాఠీ గార్జి చేయకూడదని పోలీసులకు హెచ్చరిక చేయమని, యిటువంటి సందర్భాలలో జాగ్రత్తగా వుండుమని పోలీసులు ఇంగితజ్ఞానాన్ని వుపయోగించాలని హెచ్చరిక చేయాలని చెబుతున్నాను.

(శ్రీ బి. నారాయణస్వామి:—అధ్యక్షా, ప్రత్యేకంగా యింతవరకు ఎందుకు కాచుకొని కూర్చున్నాంటే నేను కూడా ఆ దెబ్బలు తిన్నవారిలో ఒక్కడిని.

(మేం మేం).

పోలీసులు లాఠీ చార్జి చేయవచ్చు. కాని సందర్భం కూడా అవసరం. కనీస విచక్షణ జ్ఞానం వుండాలి పోలీసులకు. ఇంతమంది యిక్కడ చేరడానికి గల కారణాలు ఏమిటి, యీ జనాలు లోపల ప్రవేశించడానికి ప్రయత్నించడానికి గల కారణాలు ఏమిటి అని. అసలు తప్పు యీ ఏర్పాటు చేసినటువంటి విధినిర్వాహకులదా లేకపోతే వచ్చినటువంటి వ్యక్తులదా అనే విచక్షణజ్ఞానం లేకుండా పోలీసులు లాఠీ చార్జి చేయడం అనే విషయం అందులోను శాసనసభ్యుల మీద లాఠీ చార్జి చేయడమనే విషయం—మంత్రిగారు వచ్చి వెళ్ళిన అయిదు నిమిషాలకు మాత్రం లాఠీ చార్జి జరిగింది. మంత్రిగారు చెప్పిన తరువాత చేసిన లాఠీ చార్జా లేకపోతే పోలీసులు వారంతట వారే పరిస్థితిని అదుపులో పెట్టడానికి చేసిన లాఠీ చార్జా అని అమలోడానికి అక్కడ అదుపులో పెట్టవలసిన పరిస్థితి ఏమీ నాకు కన్పించ లేదు. ఏముంది, హౌస్ ఫుల్ అయిపోయింది. యింకా లోపలకు వెళ్ళడానికి అవకాశం లేదనే పరిస్థితిలో వచ్చినటువంటి లాఠీ చార్జి. ముఖ్యంగా చెబుతున్నాను. అసలు యివి పోటీ రజతోత్సవాలు అని చెప్పాలి. 24 సంవత్సరాలు నిండిందని చెన్నారెడ్డి ప్రభుత్వం ఒకసారి రజతోత్సవాలు జరిపి లక్షలకొలది ఖర్చు పెట్టింది, 25 సంవత్సరాలు నిండాయని మళ్ళీ రజతోత్సవాలు పేరిట లక్షలకొలది ఖర్చు పెట్టి డబ్బును దుర్వినియోగం చేశారు. ముఖ్యంగా యిప్పుడు జరిగినటువంటి లాఠీ చార్జీ గురించి మంత్రిగారు యిదేమీ జరుగలేదని ఖండిస్తారు, అది వారికి బాగా అలవాటు అయిపోయింది. ఆనాడు సత్యయుగములో ఒక్క హరిశ్చంద్రుడు వుండేవాడు. ఈనాడు యీ కలియుగములో ఆంధ్ర దేశానికి 45 మంది హరిశ్చంద్రులు వున్నారు. అడిగింది ప్రతి ఒక్కటి కూడ, శాసనసభలో చేసిన ప్రతి ఒక్క ఆరోపణకూడ ఖండించాలనేది వారి ధ్యేయంగా వుంది అక్కడ లాఠీ చార్జి జరిగింది. శాసనసభ్యుల మీద ప్రయోగాలు జరిగాయి, శాసనసభ్యులు కొద్ది మంది—పేర్లు చెప్పడం అవసరం

చెప్పులు కూడా విడిచిపెట్టి ప్రాణాలు రక్షించుకోడానికి పరుగెత్తవలసిన అవసరం వచ్చింది. మంత్రిగారేమో ప్రత్యేకించి మీకు దెబ్బలు తగిలాయా ఎక్కడ తగిలాయి అని స్పీకరుగారి రూములో అడిగినటువంటి పరిస్థితులు మాకు వచ్చాయి అంటే పండ్లు వూడలేదని వారి తాలూకు వుద్దేశం ఇటువంటి వ్యవహారములో షరతులు లేనటువంటి క్షమాపణ చెప్పుకోవలసిన అవసరముంది. ఇంతకంటే ఎక్కువ జరిగినటువంటి అన్యాయం యింకొకటి వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ జయపాల్ రెడ్డి:- అధ్యక్షా మన అంజయ్యగారి ప్రభుత్వానికి రెండుసార్లు రజతోత్సవాలు జరుపుకునే ఘనత దక్కింది. ప్రపంచములో ఎవరూ కూడా ఏ సంస్థ తరపునగాని ఏ ప్రాంతం తరపునగాని రెండుసార్లు జరుపుకోలేదు. గత సంవత్సరం జరిపినప్పుడు మేము బహిష్కరించాము. ఈ సంవత్సరం లాంఛనంగా బహిష్కరించకపోయినా మేము దేనిలో పాల్గొనలేదు ఎందుకంటే యీ కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు యీ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు మమ్మల్నిఎవరినీసంప్రదించలేదు, సంప్రదించే సాంప్రదాయం వారికి లేదు. ఈ రజతోత్సవాల పేరిట మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా స్థంభించిపోయింది. ఎందుకంటే 25 రోజుల నుండి యీ ఉత్సవాలు తప్పమరో కార్యక్రమం లేకుండాపోయింది ఎన్ని కోట్లు ఖర్చు అయిందో ప్రభుత్వానికే తెలిసి వుండదు, తెలుసుకోవలసిన అవసరముంది. ఏదో కౌలాలంపూర్‌లో ప్రపంచ తెలుగు మహాసభలు ఏర్పాటు చేస్తే అంజయ్య ప్రభుత్వానికి అక్కడ ఎటువంటి కంట్రోలు లేదు గాబట్టి అక్కడ ఉత్సవాలు వైఫల్యం పొందాయంటే అర్థం వుంది గాని ఆంధ్ర దేశ రాజధాని హైదరాబాదులో ఉత్సవాలు వైఫల్యం చెందాయంటే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. రవీంద్రభారతిలో యీ వుత్సవాలను ఏర్పాటు చేశారు. నేనైతే వెళ్ళ లేదు. ఎందుకంటే వారు లారీ చార్జి చేస్తే నేను పరుగెత్తలేనని మొదటే జాగ్రత్త పడి పోనే పోలేదు.

Mr. Deputy Speaker :—So, you anticipated the trouble earlier.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—రెండవ కారణం, అక్కడ జమున గారి నాటక మన్నారు. మరి జయప్రద, జయసుధ, జయమాలిని వచ్చిన తరువాత జమునను చూడవలసిన అవసరం వుండదు. ఏమైనా యిప్పుడు మిత్రులు వెంకయ్య నాయుడు గారు చెప్పినట్లు అక్కడ 1500 సీట్లు వుంటే ఎన్నో వేల మందికి ఆహ్వాన పత్రికలు పంచారు. ఎందుకు పంచారు ? రవీంద్రభారతి కొందరు నిరాహారాయుళ్లకు ఒక క్యాంప్‌గా తయారు అయిపోయింది, మరి భాట్టం శ్రీరామమూర్తిగారు రాజకీయ కార్యకర్త. అందుచేత ఆయనకు యీ సాంస్కృతిక కార్యక్రమాలపట్ల యింత నిరాసక్తి ఎందుకు వుంచుకుంటున్నారో నాకు అర్థము కావడం లేదు. దీని వెనుకాల వున్న రహస్యాలు నాకు అర్థం కావడం లేదు. వారు సమాధానం చెప్పాలి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, గౌరవసభ్యులు, పలువురు పెద్దలు చాలా మంది ప్రముఖులు యీ చర్చలో పాల్గొని ముఖ్యమైనటువంటి సూచనలు చేశారు. అందులో మిత్రులు జయపాల్ రెడ్డి గారు యిక్కడ కూర్చుని దూరదర్శని, దూరశ్రవణం యివి అన్నీ అభ్యసించిన పెద్దలు గాబట్టి వారు అన్నీ చూచినట్లుగా చక్కగా చిత్రీకరించి చెప్పడం జరిగింది. వెంకయ్యనాయుడుగారు చాలా సమర్థవంతంగా ప్రతిభావంతంగా వున్న విషయాలను, బహుశ లేనివి కూడ చాలా వరకు చెప్పడములో దిట్ట గాబట్టి చాలా గడుసుతనంగా కొంచం యిరుకున పెట్టే పరిస్థితిలో చక్కగా చెప్పారు.

శ్రీమతి యం. స్వరాజ్యం :—చక్కగా తప్పించుకుంటున్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—కాదమ్మా. జయపాల్ రెడ్డి గారు ఎందుకు చేశారన్నారు? దానివల్ల ప్రయోజనం ఏమిటి? అన్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—రెండు పార్లు ఎందుకు చేశారు ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—రెండుసార్లు చేస్తాము. 25 వ సంవత్సరం వచ్చిందని, 25 వ సంవత్సరం పూర్తి అయిందని. మొత్తానికి యీ వుత్సవాల సందర్భములో కొన్ని వేలు కాదు రాష్ట్రం మొత్తం మీద కొన్ని కోట్ల రూపాయలు వీకరు సెక్షన్సుకు అనేక రకాల సవరియం చేయడం జరిగింది. ఆ కార్యక్రమాలు అన్నీ వివరించడానికి ప్రయత్నం చేయను. వా లిమిటు కల్చరల్ కార్యకలాపాల వరకే, మొత్తం అంతా చెప్పడం లేదు. ఆ వివరాల్లో పోవడం లేదు. అన్ని అపశకునాలే జరిగాయని వెంకయ్య నాయుడు గారు అన్నారు. నిజమే మరి. శకునం మంచిదో కాదో ఏ గ్రహ శాంతి కావాలో వారు ఏదైనా సూచన చేస్తే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఇందిరా గాంధీ మంత్రివర్గ ఉద్వాసనే దానికి గ్రహ శాంతి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మీరు గృహ శాంతి తెచ్చుకోండి, తరువాత చూద్దాము.

(నవ్వులు)

12-00 noon శకునాల గురించి చెప్పారు. నేను ఆ విషయంలో లోతుకు పోవడంలేదు. ఒక్క మాట మాత్రం మనవిచేస్తాను. ప్రపంచ తెలుగు మహాసభల గురించి అక్కడ ఏదో జరిగిందని చెప్పారు. వారు, మేము - అంతా కలిసి వెళ్లాము. ఎవరికి ఏమి జరిగిందో కాని వారికి మాత్రం వైభవోపేతంగా జరిగింది. సభ్యాచార్యాలు, మర్యాదలలో ఏమీ లోటు లేకుండా జరిగింది. ఈ ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించిన సినీమా 25వ తేదీన ఉండమన్నుంటాను. దానికి వారు రావాలని మనవిచేస్తున్నాను. ఎంత వైభవోపేతంగా జరిగిం

అందులో చూడవచ్చు. వారు ఒక మాట చెప్పారు, మా పని రంధ్రాన్వేషణ అని చెప్పారు. అందులో తప్పేమి ఉంది అది కాదని నేను మాత్రం ఎందుకు అనాలి. ఉన్న రంధ్రాన్ని అన్వేషించడంలో తప్పు లేదు. కాని లేని రంధ్రాన్ని సృష్టించవద్దని మనవి చేస్తున్నాను. ఇందులో రహస్యం ఏమీలేదు. నాకు తెలిసింది ఒకటి—ఏదైనా బాధ్యత మీద వేసుకుంటే శ్రద్ధాశక్తులతో పని చేయడం, ఎంతవరకు చేయగలిగితే అంతవరకు చేయడం. ఎక్కడ చేయలేకపోతే అక్కడ వదలివేసి తప్పుకుంటాము. శ్రీ జైపాల్ రెడ్డిగారు కొంచెము టైం కోసం మాట్లాడారు. జయమాలిని, జమున, జయలలిత—అన్నీ 'జ'లు పెట్టుకొని చెప్పారు. ఆయన జైపాల్ రెడ్డి కనుక అంతా జై గురించి మాట్లాడారు. అంతకన్నా ఏమీ కాదు. ఇంతవరకు జరిగిన కార్యక్రమాలు బాగా జరిగాయి. చాలా ఘనంగా జరిగాయి, చాలా ఆకర్షణీయంగా జరిగాయి. ఆంధ్రుల శాలూకు గతచరిత్రను, సాంస్కృతిని అందరికీ కంటికి కట్టినట్లు కనిపించేందుకు పకడ్ బందిగా జరుగుతున్నాయి. ఇది అంతా గౌరవసభ్యులు ఒకసారి వచ్చి చూస్తే సంతోషిస్తాను. ఈ విషయం వారికి హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను, ఒకటవ తేదీనుంచి 19వ తేదీవరకు జరిగిన కార్యక్రమాలలో ఎక్కడా వ్రేలెత్తి చూపించడానికి వీలులేదు, సక్రమంగా జరిగాయి, అందరూ బాగున్నాయని అన్నారు. 19వ తేదీన ఎక్కువమంది జనం వచ్చారు. శాసన సభ్యులకు ఆహ్వానాలు పంపించారు కదా అని గౌరవసభ్యులు అన్నారు. కొంతమంది ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారని కూడా అన్నారు. వారందరికీ పంపించిన మాట నిజం. అందరూ రావచ్చునని చెప్పాము. ఇది ఎవరికీ ఆక్షేపణ కాదని చెప్పాము. దీనిలో రెండు రకాలుగా చేయవచ్చు. కొంత మందికి మాత్రమే పరిమితం చేయవచ్చు. అలాగ చేయమని గౌరవసభ్యులు చెబుతున్నారా? రెండవది అందరికీ ఓపెన్ చేయడం. అందరికి ఓపెన్ చేయడం మంచిదని నేను అనుకున్నాను. శాసన సభ్యులకు మాత్రమే ఉండాలని అంటే నాకు ఆక్షేపణ లేదు. మీరు ఏమి చెబితే అది చేసుకుందాము. అందరికీ కావాలని అనుకున్నాము, నలుగురూ వస్తారు, అందులో ఎవరు ముందు వస్తే వారు కూర్చుంటారు. అందులో ఎవరిని పొమ్మనడానికి ఎవరికి హక్కు ఉంది? అందరికీ ప్రవేశార్హత కల్పించిడం ధర్మం అని అలాగ చేయడం జరిగింది. ఎన్నో చేల మందికి అచ్చు వేసారంటే చేలే కాదు లక్షలు కావచ్చు. ఎవరైనా రావచ్చని అన్నాము. వారు వచ్చి కూర్చున్నారు. పోలీసు వచ్చి ఏదో చేసారనే మాట కాదు. నేను 6 గంటలకు అక్కడికి వచ్చాను. అక్కడ జనం విపరీతంగా వున్నారు. అక్కడ 15 నిముషాలు బైట ఉండిపోయారు కొంతమంది మిత్రులు. ముఖ్యమంత్రిగారు వచ్చే వరకు అక్కడే వున్నాము. ఇంతమంది జనం బైట ఉండిపోతే మనం లోపలకు వెళ్లడం మంచిది కాదు, మనం వెళ్ళిపోయి కొంతసేపు అయిన తరువాత వీలైతే లోపలకు వెళదాము లేకపోతే లేదు. ఇప్పుడు మాత్రం వద్దు అని ముఖ్యమంత్రిగారు అన్నారు. వచ్చిన జనం ఎదురుగా ఉండగా, వారు

బైట ఉండగా మనం లోపలకు ఎందుకని మేము లోపలకు వెళ్లలేదు. చివరకు అంతా అయిపోయిన తరువాత అక్కడున్నటువంటి కళాకారులకు సన్మానం చేయుటకు 8-15 నిముషములకు నేను అక్కడికి వెళ్లడం జరిగింది. నేను పోగ్రాం చూడలేదు. ఇంత ప్రజాదరణ ఆ నాటకానికి ఉంది. అది చూడడానికి ప్రజలు బాగా వస్తారని ఊహించి పెద్ద వేదిక మీద పెట్టకూడదని ఒక ఆలోచన వచ్చింది. అందరికి అలాగే అనిపించింది. అది చూసిన తరువాత నేను చేసినది పొరపాటేమో నని అనిపించింది. ఈ కార్యక్రమాలు వరుసగా 25 రోజులు జరుగుతాయి. 19వ తేదీన తప్ప మిగిలిన రోజులు అన్నీ సరిపోయింది. ఇది ప్రత్యేకమైన ఆకర్షణ కలిగినటువంటిది కనుక ఆ విధంగా జనం వచ్చారు. ఇటువంటి ఆకర్షణ కలిగి నటువంటివి వచ్చినప్పుడు ఇండోర్ స్టేడియంలో పెడితే బాగుంటుందని నేను తెలుపుకున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు కాలాలం పూరులో ఒక గుణపాఠం, హైదరాబాద్‌లో ఒక గుణపాఠం-ఈ విధంగా జీవిత మంతా నేర్చుకుంటూ ఉంటే ఎలాగ ?

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—మీరు రోజూ పాఠాలు బాగా దొర్లిస్తున్నారు కదా

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—జీవితమంతా విద్యార్థిగా ఉండడంలో తప్పు లేదు. ఆ రకంగా నేను జీవితం ప్రారంభించాను. చివరివరకు ఆ రకంగానే వెళ్లాలని అనుకొంటున్నాను. జీవితంలో సరైన లెనను నేర్చుకోవాలి. గతం మిధ్య ఫలం మిధ్య అన్నట్లు కొట్టేది లేదు, తిట్టేది లేదు. చాలా మంది 4 గంటలకే వచ్చారని శ్రీ నరసింహారెడ్డిగారు చెప్పారు, నిజమే.

Sri S. Jaipal Reddy:—Point of Order. Some Members have gone to the place and confessed to the fact that they have been lathi charged. The Hon'ble Minister who never went to that place at that time denies of the whole thing. That means, he is attributing untruthfulness to the Members.

Mr. Deputy Speaker:—It is not a point of order but you may reply.

శ్రీ ఎమ్. ఓంకార్ :— పాపుకోడికి అర్ధ సేరు గరం మసాల అన్నట్లు లాఠీ ఛార్జి గురించి చెప్పమంటే ఇది అంతా ఎందుకు? జరిగిన దానికి క్షమాపణ చెప్పు కోండి చాలు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—ఓంకారుగారు చెప్పిన దానిలో ఓం ఎంత వరకు ఉందో కాని కారం మాత్రం ఎక్కువగా ఉంది. దానిలో ఓంకారం కలుపుతున్నాను. ఎవరికైతే బాగా లేదో వారు వెళ్ళిపోతూ వచ్చారు. కొంత మంది అవకాశం ఉంటుందని చూసారు. ముఖ్యులు వస్తున్నారు, వారు లోపలికి

వెళితే మనం కూడా వెళ్ళవచ్చు అని చూసారు. కాని ఎవరూ వెళ్ళలేదు. ఎవరికోసమైనా తలుపు తీస్తే వారు కూడా వెళదామని అనుకున్నారు. శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు వచ్చారు. బైట ఉండిపోయిన జనాన్ని చూసి నేను లోపలికి ఎందుకు అని వారు కూడా బైట ఉండిపోవడం జరిగింది.

Sri B. Sriramamurthy :—With a view to control and regulate the crowd who are present at that time at Ravindra Bharathi, the police people have to take necessary precaution. Lathi-charge was never used. 12-10 p m

(Interruptions)

Sri S. Jaipal Reddy ;—Lathi-charge is a precaution which they exercised.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అయితే ఎవరికి దెబ్బ తగిలిందో ఏ శాసన సభ్యునికి దెబ్బ తగిలిందో ఎక్కడ దెబ్బ తగిలిందో చెప్పమనండి. ఎన్ని గంటలకు లాఠీ చార్జి జరిగిందో చెప్పమనండి నేను ఒప్పుకుంటాను. లాఠీ చార్జి లేనేలేదు. నేను 6 1/2 కు అక్కడ ఉన్నాను. పోలీసులు 6 గంటలవరకు రాలేదు. ఆరు తరువాత వచ్చారు. అసలు లాఠీ చార్జి జరిగితే రవీంద్ర భారతిలో తలుపులు ద్వారాలు ఏమీ మిగిలి ఉండేవి కాదు. గాజు ముక్కలు ఉండి ఉండేవి. అటువంటిది ఏమీ జరగలేదు. అందరూ రావాలని మా కోరిక, ప్రజలంతా ఎంతో అభిమానించి విచ్చలవిడిగా వచ్చారు. ఆ ఒక్క రోజు మాత్రం ఈ రకంగా జరిగింది. ఇక నుంచి ఇటువంటి సందర్భాలలో ఇంకా పెద్ద ప్రదేశాలలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేనే అనుకుంటున్నాను, ఇక పైన ఆ రకంగా చేయడానికి ప్రయత్నం చేస్తాను

శ్రీ పి. రామచంద్రయ్య :— లాఠీ చార్జి జరగలేదు. పోలీసులు దాదాపు రెండు ట్రక్కులలో వచ్చారు. వచ్చిన తరువాత జనాన్ని లోపలికి దూరి పోయిన వారిని దాదాపు 50 మందిని బయటికి నెట్టి పారేశారు. అది జరిగిన తరువాత మంత్రిగారు వచ్చారు. మంత్రిగారు లోపలికి వెళ్ళారో లేదో నేను చూడలేదు. ముఖ్యమంత్రిగారు తరువాత వచ్చారు. జనాన్ని చూచి వెనక్కి వెళ్ళిపోయారు.

శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు:— నేను ఆ డ్రామాకి వెళ్ళాను, మంత్రిగారు మేమ్ము అక్కడ ఉండగానే వచ్చారు, జనం రద్దిగా ఉంది. లోపల లెజిస్లేటర్సుకి సీట్లు ఉన్నాయి. మధ్యలో జనం అంతా దూరివేశారు. లోపలికి మమ్మల్ని రమ్మన్నారు. కాని వెళ్ళలేక మేము వెనక్కు వచ్చాము. ముఖ్యమంత్రిగారు శ్రీరామమూర్తిగారు బ్రహ్మానందరెడ్డిగారు వచ్చినప్పుడు మాత్రము కొంతమంది లెజిస్లేటర్సుని ఎలా చేశారు. తరువాత విజయలక్ష్మిగారు, దివి కొండయ్య చౌదరి గారు వచ్చారు లోపల ఏమీ గొడవ లేదు. బయట గూడా ఏమీ లేదు. ఆ మాత్రం రద్దీ లేకుండా ఉండదు. లాఠీ చార్జీ ఏమీ లేదు. ముఖ్యమంత్రి గారు

అంత మంది బయట ఉండగా వెళ్లడం బాగుండదని వెనక్కి వచ్చారు, మేమంతా లోపలికి వెళ్ళాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—రి గంటల 80 ని.ల ప్రాంతంలో నేను ఎసంబ్లీ గేటు నుంచి బయటకు వెళ్ళాను. అక్కడ నుంచి జనం అంతా పరిగెత్తుకుంటూ బయటికి వస్తూ ఉంటే చూశాను. మరి వారు ఎందుకు పరిగెత్తుకు వస్తున్నారు ? ముఖ్యమంత్రిని చూచి పరిగెత్తుకు వస్తున్నారా ? లోపల స్థలం ఉంది అని అంటున్నారు, ముఖ్యమంత్రి బాధ లేక వెనక్కు వెళ్ళిపోయారు. వీరందరు బయట నిలబడితే నేను లోపలికిపోయి కూర్చుంటే బాగుండదని వెనక్కు వచ్చారు. కాని అసలు విషయం ఏమిటంటే అక్కడకు వెళ్ళిన జనాన్ని పోలీసు వారు కర్రలతో కొట్టి నెట్టివేశారు. ఆ విషయం మంత్రిగారు ఎందుకు దాచి పెడుతున్నారో తెలియదు. వారు చూడలేదు. పై పెచ్చు ఒక గౌరవనీయ సభ్యుడు నాకు దెబ్బలు తగిలాయి అని చెబుతున్నాడు. మరి అతడు చొక్కా విప్పి ఎసంబ్లీలో చూపించాలా? వారు లారీలతో కొడితే బాట్టం శ్రీరామమూర్తి గారు మాటలతో కొడుతున్నారు. లారి చార్జి జరిగింది. దానికి మంత్రిగారు బాధ్యులని నేను అనడం లేదు. తప్పు జరిగింది అని వారిని చెప్పమని అంటున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :—మా పిల్లలు వారందరు పోవడం కోసం వచ్చారు. వస్తే ముందు అక్కడ వాతావరణం ఎట్లా ఉందో చూసి రమ్మన్నాను. అప్పటికి లాటీ చార్జి జరగడం జనం పారిపోవడం జరిగింది.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—అప్పుడు మనమంతా హాలులోనే ఉన్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను పోయానని చెప్పడం లేదు. మా పిల్లలు పోవడానికి వచ్చారు, నేను హాలులోనే ఉన్నాను. ఇక్కడనే ఉండి మనం అష్టావధానం చేస్తూ ఉంటాము. మన ఎర్రయ రెడ్డిగారు కూడా పోతానని చెబితే నీ వీపు జాగ్రత్త అని చెప్పాను. అక్కడ దెబ్బలు పడుతుంటే ఉరికి వచ్చాడు. అక్కడ అది జరిగింది. అది పూర్తిగా ప్రభుత్వ అసమర్థత వల్ల జరిగింది. ప్రభుత్వ ఎరేంజిమెంట్లులో పొరబాటు వల్ల అది జరిగింది. నేను మిగతా విషయాలు ఏమీ ఎట్రిబ్యూట్ చేయడం లేదు. ఇక ముందు ఇట్లా జరగనివ్వమని మినిష్టరుగారు జరిగినదానికి క్షమాపణ చెప్పకుంటే మంచిది. ఇది వరకు ఏరోడ్రోమ్ దగ్గర జరిగిన దానికి మంత్రిగారు క్షమాపణ చెప్పకున్నారు. వీరు కూడా అట్లా చెప్పకుంటే అయిపోతుంది. రంగి చెడె, మంగి చెడె, మీ అమ్మ చెడిపోయె నా నోరు చెడిపోయె అన్నట్లు ఉంది.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ఆ రోజు ఉదయం బిజినెస్ కాకపోవడం వల్ల సాయంకాలం సమావేశం జరుగుతూ ఉంది. శాసన సభ జరుగుతున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు సభకు రాపడం మానేసి నాటకాలకు వెళ్ళడం ఎందుకు?

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఓంకార్ గారు అసభ్యమైనటువంటి ఒక సామెత చెప్పారు. చాల చెడ్డ సామెత చెప్పారు, ఫలానా ఆమె చెడె, ఫలానా ఆమె చెడె, నానోరు చెడె వగైరా చెప్పారు. మీరు చిన్నప్పుడు ఆ కథలు ఎక్కడనో బయట విని ఉంటారు గాని శాసనసభలో చెప్పుకునే విషయాలు కాదు. అది వెంటనే ఎక్స్‌పంజి చేయగలిగితే బాగుంటుందని లేకపోతే ఈ కథలు అన్నీ పత్రికలలో చూస్తే మన శాసన సభలో ఎటువంటి విషయాలు మనం చర్చించుకుంటున్నాము అని ప్రజలకు తెలిస్తే చాల అగౌరవమైన విషయం. దారుణంగా ఉంటుంది. దీనిని తొలగించమని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— మీరు పరిశీలించండి అది అసభ్యంగా ఉంటే అది తొలగించండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అది ఉపమానంగా చెప్పారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : — అది అసభ్యంగా ఉంటే పరిశీలించి నేను తొలగిస్తాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఓంకారుగారు రోజుకి రెండు మూడు సామెత లైనా చెబుతూ ఉన్నారు. ఓంకార్ పీరియడ్ అయ్యేప్పటికి తెలంగాణా జానపద సామెతలు అన్నీ కలెక్టుచేసి పుస్తకం తయారు చేయవచ్చు. దానికి వారిని అభినందిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— వారికి ఉన్న సంస్కృతి అంతా బయట పెట్టారు, అదే బాగుంది అనుకుంటే అది వారి దగ్గరనే ఉంచుకోమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— హౌసు హుందా తనంగా నడిపేందుకు మీరందరు సహకరిస్తే బాగుంటుంది. డిగ్నిటీ ఆఫ్ ది హౌసుని మెంటెయిన్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నరసింహారెడ్డి (ముషీరాబాద్):— మంత్రులకు కూడా మీరు అదే సలహా ఇవ్వండి. శాసన సభ్యులు దెబ్బలు తగిలాయి అంటే చూపించమంటు న్నారు. ఏ ప్లేసులో తగిలాయో చూపమంటే చూపలాని ప్లేసులో తగిలితే ఎట్లా చూపుతారు?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అక్కడ స్టేంపీడు జరగకుండా కంట్రోలు చేయటానికి రెగ్యులేట్ చేయడానికి ప్రయత్నం చేశారు. లాటీ చార్జి జరగలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— రవీంద్రభారతి కెపాసిటీ ఎంత? మీరు పంపించిన ఇన్విటేషనులు ఎన్ని ?

శ్రీ బి. శ్రీరామమూర్తి: - నేను చెప్పాను. ప్రతి ఒకరు ఆహ్వానితులే అని వ్రాశాము. ఏమి జరుగుతోందో అందరికి తెలియాలని పత్రికలలో ప్రకటించాము. ఏ ఒక్కరికి ఇది లిమిట్ కాలేదని మాత్రం చెప్పాలి. అది కాదు కేవలము లెజిస్లేటర్లకి మాత్రమే కావాలి అనుకుంటే మీరు సూచన చేస్తే ఏమైనా గైడులైన్సు ఉంటే నాకు అభ్యంతరము లేదు.

12-20 p. m. శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— మేము ఎవరము కూడా ఇటువంటి కార్యక్రమాలపాల్లో శాసనసభ్యులకే పర్మిషన్ కావాలని కోరేవాళ్ళము కాము. ప్రధానంగా 1500 సీట్లుంటే అందరికి ఆహ్వానముందని చెప్పడం తప్పుకాదా ? దీనివల్ల జరిగిన ఇబ్బందికి క్షమాపణ చెప్పవలసిన అవసరముందా లేదా ? క్షమాపణ చెప్పకోవడంలో పర్మిషన్వానికి అనవాయితీ కనుక క్షమాపణ మరొకసారి చెప్పుకోండని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— నాకు సామెతలు చేతకావు. గౌరవ సభ్యులు వారాయణ స్వామిగారు నేను స్వయంగా వెళ్లాము వారు కూడా గెబ్బలు తగిలాయి. చెప్పడానికి సిగ్గుచేటుగా వుంది హౌస్‌లో అని అన్నారు. మిత్రులు రామచంద్రయ్యగారు కూడా చెబుతారు. జరిగింది చెబుతూవుంటే ఏమీ జరగలేదని మంత్రి గారు అంటే ఎట్లా ? అక్కడ జరగని విషయం జరిగిందని అంటే అప్పుడు చేయగలిగింది ఏమీ లేదు. జరిగిన విషయం చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.— వారు కూడా విచారాన్ని వ్యక్తము చేశారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— వారు వ్యక్తము చేయలేదు. మా పాలసీ ఇది, అందరిని పిలిచాము, ఇష్టము వచ్చిన వారుండండి, వినదలచుకున్నవారు వుండండి, పోదలచిన వారు పోండి అని వారంటున్నారు. పొరపాటు జరిగిందని He never mentioned that "he has committed a mistake".

(బెల్)

శ్రీ కాట్టం శ్రీరామమూర్తి:— వారు 329 క్రింద నోటీసు ఇచ్చారు. అందరు సభ్యులు ఒక్కొక్క పార్టీకి 2-3 సభ్యులు మాట్లాడారు. వారు తెలిసినంత వరకు, వారు న్యాయమని అనిపించినంతవరకు చిన్న విషయం తెలిపాము. ఇంతకు మించి ఇందులో ఎంతవరకు వెళ్లాలి, ఏ మేరకు, ఎంత మందివి పరిశీలన చేయాలి, ఎంత మందిని రుజువు పరచాలి, ఈ రకంగా దీన్ని పొడిగించేదానికి, వారికి అభ్యంతరము లేదు. నేను స్పష్టంగా చెబుతున్నాను. ఆ రోజు ఎక్కువగా జనము వచ్చారు. ఎప్పుడూ ఊహించని జనము వచ్చారు. 19వ గాని, 20వ గాని అంతలేదు. ఆ ఒక్కరోజే వచ్చారు. అప్పుడు వారికి ఇబ్బందులున్నాయి. మరి తప్పదు అప్పుడు, ఎక్కువ మంది వచ్చినపుడు ఎంత మంది పడి

తారో అంతే మంది పడతారు. వచ్చిన 5 నేల మంది పట్టాంటే ఎలా సాధ్య మవుతుందో ఆలోచించండి. ఎంత మంది పడతారో అంతమందినే పెడతారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— మంత్రి గారు సమర్థించుకుంటున్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :- రవీంద్రభారతిలో ఎంతమంది పడతారో..

Sri E. Ayyapu Reddy:— Sir, we have got another 3 or 4 pages' Agenda with some more items of 329. There are also so many Calling Attention matters. I request all the members to co-operate, as we got only one or two hours time.

శ్రీ గౌతు లచ్చన్న:— పాయింటాఫ్ ఆర్డరు. ఒక సభ్యుడు మన శాసన సభలో అక్కడ లాటి చార్జి జరిగింది, దెబ్బలు తిన్నారు, చెప్పులు కూడా పదలివేసు కొని పరిగెత్తి పారిపోవలసిన గతి వచ్చింది అని శాసన సభలో గౌరవ సభ్యులు చెప్పారు. జరగలేదని మంత్రి గారు అంటున్నారు. నిజాన్ని తెలుసుకోడానికి హౌస్ కమిటీని వేయండి మీరు లేదని అంటున్నారు. గౌరవ సభ్యులు వుందని అంటున్నారు. నిజాన్ని తెలుసుకోవలసిన బాధ్యత హాక్కు హౌస్‌కు వుంది, ఎంక్వయిరీకి హౌస్ కమిటీని వేయిస్తారా ?

Sri M. Venkaiah Naidu :— Sir, you are the guardian for the rights of the Members. We seek your protection.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అసలు బయట లేనిదాన్ని ఇక్కడ ఇపుడు కల్పించడం లేదు. వున్నటువంటి దాన్ని నిజాన్ని మభ్యపరచడం లేదు. ఇక్కడ మాట్లాడడమే కాదు. నిజాన్ని చెబుతున్నాను. అక్కడున్న రద్దీని రెగ్యులేట్ చేయడానికి లాటీ వుపయోగించి వుంటారు. వేరేమీ దాచి చెప్పడము లేదు. ఒకరికి గురిచూచి కొట్టడం జరగదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వారు పాయింటాఫ్ ఆర్డరును ప్రెస్ చేస్తున్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అదే మనవి చేస్తున్నాను. ఇన్ కన్వీనియెన్స్ కాకుండా వుండాలి. ఎపుడయితే హాల్ నిండిపోయిందో బయటకు వెంటనే రావాలి. మరొక మార్గము లేదు. కాకపోతే మానివేయాలి. అంతకన్నా మేము ఏమి చేయాలి. ఎందుకు పిలిచారు అందరినీ అని అన్నారు. ఎక్కువ పిల్చారు, చోటు వున్నంతవరకు కూర్చొన్నారు. చోటు లేనపుడు బయటకు రావాలి. ఒక కప్పు కాఫీ యిచ్చామని అంటే అర్థమేమిటి ? ఒక గంగాళము కాఫీ కావాలంటే కప్పుల్లో ఎట్లా నిండుతుంది ?

Mr. Deputy Speaker :— You are Incharge of the Cultural Affairs. అక్కడ ఏదో జరిగింది. ఇక జరగకుండా చూస్తామని చెప్పండి. దానిలో తప్పేమి ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— నేను మనవి చేశాను. తమరు లేరు బాగా ప్రజాదరణ పొంది, వేలమంది ప్రజానీకాన్ని ప్రేక్షకులిని ఆకర్షిస్తున్న కార్యక్రమము జరుగుచున్నపుడు, ఇంతకు మించిన పెద్ద స్థలంలో పెట్టడానికి ప్రయత్నము చేయాలి. ఇపుడు జరిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక నిర్ణయం తీసుకొన్నాము, అని మనవి చేస్తున్నాను. అంతకుమించి నేను చెప్పవలసింది ఏమీ లేదు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— ఇపుడు జరిగిన దాని సంగతి ఏమి ? ఇకమీదట ఓపెన్ గ్రవుండులో పెడతారు. అక్కడ లాటీ చార్జీ చేసినా బాగా రోడ్ల వెంబడి పరుగెత్తి బండ్ల క్రిందపడే ప్రమాదం కూడా వుంది. పోలీసు టియర్ గ్యాస్ షేల్స్ వుపయోగించేదానికి బాగా వుంటుంది. ఇపుడు జరిగిన దానిలో ఏమీ తొక్కసలాడకుండా, నెట్టకుండా, పోలీసులు లాటీలు ఉపయోగించకుండానే అందరిని పంపించారని అంటారా ? సభ్యులు శాసన సభలో చెప్పింది అబద్ధం అంటారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అక్కడ అపాయిత్యం జరిగిందని, వారు కూడా దానిని గురించి పోషీగా వున్నారని మీ ఉద్దేశమా ?

Sri M. Venkaiah Naidu.— Why have you sent invitations ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— నేను చెబుతున్నాను వినండి. ఇది ఒకటే కాదు. ఇటువంటి సందర్భాలు అనేకం వస్తాయి. ఇది అయిన తరువాత లేకపోతే ఏదో ఒక టైంలో దయచేసి తమ గదిలో, కొందరి సభ్యులను పిలిపించి, ఇటువంటి కార్యక్రమాలు వచ్చినపుడు ఏమి చేయాలి, ఏ రకంగా వెళ్ళాలి ? రిజర్వేషన్ ఏ రకంగా చేయాలి, ఎటువంటి జాగాలో ఈ కార్యక్రమాలను పెట్టాలి అనే దానిపై సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ఒక నిర్ణయం చేయండి. నేను ఆ నిర్ణయాన్ని ఫాలో అవుతాను. నాకేమీ అభ్యంతరము లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఇపుడు మీరు వున్నా, వారు వున్నా ఎవరున్నా కొన్ని అవాంతరాలు జరుగవచ్చు. దానికి ప్రికాషనరీగా మనము మాట్లాడుకొని ఇంత మంది వస్తే ఇంత కెపాసిటీ వుంటే ... ...

శ్రీ గౌతు లచ్చన్న:— ప్రభుత్వానికి ఆ మాత్రము ముందు చూపు లేదండి ? ఎవ్వరిని ఆహ్వానించాలి, ఏ విధంగా చూడాలి, కెపాసిటీ ఎంత, అని ముందు నిర్ణయించుకోవాలా లేదా ? మీరు ఇపుడు చెప్పండని అంటారేమిటి ? ఎవరినైనా ఆహ్వానిస్తే ఏ విధంగా మర్యాద చేయాలి, చూడాలి అని మీరే నిర్ణయించుకోవాలి.

(Interruptions)

re (13) Altering of village documents by the Patwari of Nerudugomma village, Devarkonda.

Mr. Deputy Speaker :—I am not allowing anybody please. Please resume your seats. You obey the Chair please. All these exchanges etc., will not go into the records.

(Interruptions)

Sri M. Venkaiah Naidu:—It is for the Chair to answer the point of order. 12-30 p.m.

శ్రీ వి. వెంకయ్య :—రవీంద్ర భారతిలో 1500 మంది కూర్చోవడానికి వీలుంటే అంతకంటే ఎక్కువ మందిని ఆహ్వానించడం పొరపాటు. అవలు ఎం. ఎల్. ఏ లకు సీట్లు యివ్వలేకపోతే వారిని ఎందుకు పిలిచారు? రవీంద్ర భారతికి వెళ్లినవారిలో నేను కూడా వెళ్లాను. అక్కడికి వెళ్లినందువల్ల వాళ్లో పాటు టైము వేస్టు, డబ్బు వేస్టు అయినది. కాబట్టి సాంస్కృతిక శాఖా మంత్రిగారు యీ తప్పును ఒప్పుకుంటేనే మంచిదని చెబుతున్నాను.

Sri S. Jaipal Reddy :—Now this Government need not express regret. That is enough.

(13) Altering of village documents by the Patwari of Nerudugomma village of Devarakonda taluk.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—మీరు చెప్పిన అప్లికేషను పైన వెంటనే కలెక్టరు చర్య తీసుకున్నారు. దాని పైన ప్రయిమా ఫేసీ కేసు ఉంది కాబట్టి వెంటనే దానికి సంబంధించిన ఆఫీసర్సును సస్పెండ్‌లో పెట్టారు. తరువాత దానిమీద ఆ ఆఫీసర్సుకు అప్పీలు చేసుకోవడానికి స్టే అడిగితే స్టే కూడా యివ్వలేదు. He is under suspension and enquiry against him is going on.

శ్రీ పి. జనార్దన రెడ్డి :—సస్పెండ్ చేసారని మంత్రిగారు చెబుతున్నారు. కొత్తగా పట్వారీగా ఒక హరిజనుని కలెక్టరు జామినేట్ చేసారు. కాని ఆయనకు చార్జి యివ్వడంలేదు. అందువల్ల సస్పెండు చేసి ఏమి లాభం?

Sri E. Ayyapu Reddy :— We will see that he handsover Charge immediately and that the new incumbent takes charge immediately.

శ్రీ పి. జంగారెడ్డి:—అక్కడ వారిని సస్పెండ్ చేసారని మంత్రిగారు చెప్పారు. కాని పట్వారీని అప్పాయింటు చేసిన తరువాత జాయింటు కలెక్టరు స్టే యిచ్చారు. అక్కడ రికార్డులు పట్వారీకి కొత్తవానికి యివ్వడంలేదు. దీనిమీద మొన్న 17వ తేదీన హియరింగ్ కూడా జరిగింది. ఆ పట్వారీ పేరు నరసింహారావు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—అక్కడ జాయింటు కలెక్టరు స్టే యివ్వలేదని నేను చెబుతున్నాను.

He refused to give him stay. It came to the Commissioner for Land Revenue, he also refused to give stay. He is under

suspension and enquiry is going on and a new incumbent has been appointed and if he has not taken charge, instructions will be given immediately to see that he takes charge.

(శ్రీ) సి. జంగారెడ్డి:— ఈ రెవెన్యూ రికార్డులు అక్కడ తారుమారు చేయడం జరిగింది. ఒకరి పేరుమీద మరొకరి పేరు వ్రాసారు. దీనిమీద మంత్రిగారు ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి: దీనిపై వెంటనే ఎంక్వయిరీ చేయించి నష్టపోయేదు చేయడం జరుగుతుంది.

ANNOUNCEMENT

Mr. Deputy Speaker:—I am to announce to the House that I have received a letter from Sri K. Appadu Dora, M.L.A. informing that he joined the Congress-(I) Legislature Party and I also received a letter from the Leader of the Congress (I) Legislature Party informing that Sri Appadu Dora has been admitted into the Congress-(I) Legislature Party

BUSINESS OF THE HOUSE

(శ్రీ) గౌతు లచ్చన్న:— అధ్యక్షా, గెలిచిన వారానంద నీ మా మిత్రులని చెప్పి అప్పుడు దొరగారిని యివ్వటిక్కి వారు మీ పార్టీలో చేర్చుకొని గా వి దారు. తరువాత నిన్నటి రోజున ఒక నోటీసు ఆఫీసుకు యిచ్చి ఉన్నాము. మీరు ఎడ్మిట్ చేసారు. అది 800 రిగ్గులు 20 కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — దానికి సంబంధించి అస్ఫర్ మేషన్ గురించి దానికి సంబంధించిన మీ విజ్ఞప్తులు నోటీసు పంపించాము. అయన పేరుకు ఇన్ఫర్ మేషన్ యిస్తారు.

(శ్రీ) గౌతు లచ్చన్న :— ఇప్పుడు ఎక్కడ యీ విధంగా మారు తున్నదో మాకు తెలియదు. మీరు మారుస్తున్నారో, లేదో అఫీసు మారుస్తున్నదో తెలియడం లేదు. మీరు ఎడ్మిట్ అని వ్రాసారు. తరువాత డిజిలవ్ అని వ్రాయడం ఎప్పుడు జరిగింది ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ప్లీజ్ ఎడ్మిట్ అనేది ఒక మాట. ప్లీజ్ కన్సిడర్ అనేది ఒకమాట. ఈ రెండింటికి వేరు వేరు అర్థాలు ఉన్నాయి.

(శ్రీ) గౌతు లచ్చన్న :— మీరు ఎడ్మిట్ అని ముందు వ్రాసి తరువాత కన్సిడర్ అనేదానిని కలిపేరా ? నేను 18 వ తేదీన దాని గురించి నోటీసు యిచ్చాను. ఎనంబ్లీ అయిపోతున్నది. ఇక్కడేమో రెవెన్యూ మినిస్టర్ గారు లేరు. నక్సా నాయకులేమో రెవెన్యూ మినిస్టరుగారు తరపున సమాధానం యిస్తున్నారు. అందువల్ల ఇచ్చాపురం నియోజకవర్గంలో 200 ఇళ్లు కాలిపోయిన విషయం నేను నోటీసు యిచ్చాను. దాని విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకొని అక్కడ బీద ప్రజలకు తొందరగా రిలీఫ్ అందేట్లుగా మంత్రిగారు ఏర్పాట్లు చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, చర్చలలో వాదోపవాదాలు రావచ్చును. ఈ వాదోపవాదాలు జరిగేటప్పుడు కొన్ని మాటలు వాడి ఉంటాము. అవి ఉద్రేకంతో పెరగవచ్చును. నేను కాదనడం లేదు. పరిస్థితులు ప్రభావం వల్ల వాడిన మాటలు కొన్ని ఉంటాయి. పరిస్థితులు కల్పించుకొని వాడిన మాటలు కొన్ని ఉంటాయి. నేను కాదనడం లేదు. నేను వివరించడం లేదు. కాని వారు మాట్లాడే మాటల్లో మాత్రం కొంత సంస్కృతి, సభ్యత, హుందాతనం ఉంటే బాగుంటుంది. కాని యిక్కడ శాసన సభ వేదిక మీద మీకు బుద్ధిలేదు, లేదు, లేదు. అంటే మాకు బుద్ధి ఉంది అని ఎట్లాగు చెప్పాలి. అందువలన యిటువంటి మాటలు వాడే విషయంలో యిక్కడ చర్చలలో అటువంటి మాటలు రావడం బాగుండదు, మంచిది కాదనుకుంటాను. మీరు అట్లా అంటే మేము కూడా యిటువంటి మాటలనే ప్రయోగించవలసి ఉంటుంది. అది మంచిది కాదని మనవి చేస్తున్నాను. అరుపులవల్ల ఏమీ లాభం లేదు.

శ్రీ సి. జంగారెడ్డి :— మీరు కూడా ఉపయోగించండి.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నేను సభ్యులకు ఒక మాట చెప్పాల్సి ఉంది. ఇటువంటి భాష వాడడం హుందాతనంగా ఉండదు. సభలో గౌరవనీయమైన రీతిలో తగిన భాషలో చెబితే బాగుంటుంది మనకు ఎందుకు యిక్కడ ఆవేశాలు పెంచుకోవడం ? మొన్న ఒకసారి సభలో సుంద రయ్యగారు సి. ఎస్. రెడ్డిగారు చైర్‌లో కూర్చొని ఉండగా వారిని ఏదో అన్నారు. దానికి ఆయన క్షమాపణ చెప్పారు. సుందరయ్యగారు ఆ క్షమాపణ సభలోనే చెబుతానంటే అట్లా చెప్పవలసిన అవసరం లేదని నేనే చెప్పాను. అట్లా క్షమాపణ చెప్పడం హుందా తనం. ఒక శాసన సభ్యుడిని మరొక శాసన సభ్యుడు అగౌరవంతో యిక్కడ చెప్పదగిన విషయాలు ఏమీలేవు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మేము మీరు చెప్పినట్లు చేయడానికి అభ్యంతరం లేదు కాని మంత్రి శ్రీరామమూర్తిగారు మాకు సంస్కృతిని బోధించే హక్కు లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మనము మాట్లాడే భాషలో తేడా ఉంది. ఇక్కడ యూ ఆర్ ఫూల్ అంటే అది పార్లమెంటరీ, యూ ఆర్ ఫూలిష్ అంటే అది అన్ పార్లమెంటరీ కాదు. అందువల్ల యిక్కడ సరైన భాషలో చెబితే బాగుంటుంది.

శ్రీ గౌతు లచ్చన్న :—తోటి శాసనసభ్యుడు నాకు అక్కడ తాకీ చార్జి జరిగింది, నాకు అవమానం జరిగింది. నేను చెప్పులు వదిలి పారిపోవలసి వచ్చింది అంటే జరగలేదని చెప్పడమా ? జరిగిన దానికి విచారం వ్యక్తపరచడమా? ఆయన జరిగింది అని చెప్తూ ఉంటే తోటి శాసన సభ్యుల మాట నమ్మకంలేదు. ఎవరో అధికారి యిచ్చిన రిపోర్టు మీకు ఆధారం. ఏది సాంప్రదాయం? 12-40 p. m.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఆ విచారం వ్యక్తం చేస్తే నేను యింకా మంచిదని భావిస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—పాలేకర్ అవార్డు అమలుపరచలేదని మోషన్ యిచ్చాను. అడ్మిట్ చేశారు. ఏమి అయిపోయిందో నాకు తెలియదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : —కోర్టులో జరుగుతోంది. సబ్ జుడిస్.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఆ సంగతి మాకు తెలియదా? ఉదయం జరిగింది రిట్జ్ హోటల్ విషయం. అది కూడ కోర్టులో వున్నది. దీనికి ఏ ప్రిజ్ అడ్డం వచ్చిందో నాకు తెలియదు. మీరు అడ్మిట్ చేసిన తరువాత హౌస్‌లో చెప్పవచ్చు. ఇది కోర్టులో వున్నది, డిటెయిల్స్‌లోకి పోవద్దు అంటే మేము ఒప్పుకుంటాము. అంతేగాని యిలా తీసిపారేస్తే ఏమి అవుతుంది? తమ ముందే జరిగింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—చూస్తాము అని చెప్పాను.

Sri M. Venkaiah Naidu:—Office has admitted. We have been informed. నేను పోరాడుతున్న ఆంధ్రభూమి బదులు దక్కన్ క్రానికల్ అనే వచ్చినది.

Mr. Deputy Speaker :—We will examine.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అన్ ఎ పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. ఇంతకు మీకు చెప్పాను. నెల్లూరులో నిన్న సడెన్‌గా శాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డిఅనే పెద్ద రైతును నిర్దాక్షిణ్యంగా అతను యింటిలో ఉన్నప్పుడు పగటి పూట పబ్లిక్‌గా దుండగులు పొడిచి చంపారు. హోమ్ మంత్రిగారులేరు. వారి మదర్ చనిపోయారు, వెళ్ళారు. లీడర్ ఆఫ్ ది హౌస్ వున్నారు. నెల్లూరు జిల్లాలో శాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి అందరికి పరిచయం అయిన వ్యక్తి. రాజకీయాలలో వున్నవ్యక్తి. మీకు కూడ తెలుసు. జీప్ రిపేర్ చేసుకుంటూ యింటిలో ఉంటే దుండగులు సడెన్‌గా ప్రవేశించి అయనను కత్తులతో, గొడ్డళ్ళతో యిష్టం వచ్చినట్లుగా నరికి పొడిచి చంపేశారు. ఇప్పటివరకు ఎవరినీ ఎరెస్టు చేసినట్లుగా తెలియదు. మీరు ప్రభుత్వానికి ఆదేశం యిచ్చి ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకొని నిందితులు ఎవరు ఉన్నారో వారిని పట్టుకొనేటటువంటి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—I have also seen a report in the paper.

Sri E. Ayyapu Reddy —We will take the information from the hon. member.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— రాజకీయంగా జరిగిన హత్య. ఏవో తగాదాలు కాదు. కేవలం పోలీసు రిపోర్టుతో సంతృప్తి పడేదానికి లేదు. పట్టపగలు మద్రాసు బస్ స్టాండ్‌కు చాలా దగ్గర. స్వంత యింటిలో సాయంకాలం పూట ఉన్నప్పుడు ఈ విధంగా రౌడీలు వచ్చారు. అంటే ఏదో యిన్‌స్టిగేషన్‌తో

వచ్చారు కాబట్టి దానికి ఏదో చరిత్ర వున్నది. కాబట్టి దానిని పరిశీలన చేసి సి. బి. ఐ. ఎంక్వయిరి వేస్తే తప్ప సరైన న్యాయం జరగదు. టౌన్‌లో అరాచకంగా పట్టపగలు ఈ విధంగా జరిగింది. ఇదివరకు ఒకసారి మద్రాసు బస్ స్టాండ్‌లో జరిగింది. ఆయన హైకోర్టు ఉత్తరువు ద్వారా అక్కడికిపోయే వీలులేదనే అంశంతో నెల్లూరులోనే ఉంటున్నారు. బస్ స్టాండ్‌కి చాల దగ్గర. 20 అడుగులు కూడ లేదు, దీనికి సి.బి.ఐ. ఎంక్వయిరి వేయాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—డే లైట్‌లో యిలాంటిది జరగడం అంటే రక్షణలేదు It is a serious matter.

Sri E. Ayyapu Reddy :—Yes Sir, we will look into it.

శ్రీ డి. సురేందర్ రావు :—నేను రూల్ 188, 189 ప్రివిలేజ్ మోషన్ యివ్వడం జరిగింది. రెండు నిముషాలు అవకాశం యిస్తే దాని విషయం మీ ముందు ఉంచడానికి వీలు ఉంటుంది. కరీంనగర్ జిల్లాపరిషత్ సమావేశం ఈ రోజు ఏర్పాటు చేయబడింది. మూడు నాలుగు రోజుల క్రితం టెలిగ్రామ్ యివ్వడం జరిగింది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—పోస్ట్‌పోన్ చేయమని యిదివరకే యిన్‌స్ట్రక్షన్స్ పంపించాము.

శ్రీ డి. సురేందర్ రావు :— ఇంతవరకు నోటీసు లేదు. జవాబులేదు. పోస్టుపోన్ అయిందని చెప్పగలుగుతారా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మీటింగ్ జరిగి ఉంటే నోటీసు యివ్వండి. మేము కన్‌సిడర్ చేస్తాము

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— జవాబు అవసరం లేదు. దీని విషయం నిదానంగా పరిశీలన చేస్తాము. డిపార్టుమెంట్‌కు కూడా చెపుతాము.

శ్రీ డి సురేందర్ రావు — పోస్టుపోన్ అయినది లేనిది యింతవరకు తెలియనే తెలియదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి — స్పీకర్‌గారు దీని విషయం చాలా సీరియస్‌గా తీసుకొన్నారు. సభాముఖంగా కూడ చెప్పినారు. వారు అనుమానించినట్లు సభ జరిగితే ఆ మినిట్స్ రద్దు చేయించే బాధ్యత సభానాయకులు తీసుకుంటారా ?

Mr. Deputy Speaker:— You give notice; we will consider

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—అయ్యపురెడ్డిగారు చెపితే సరిపోతుంది. ఆ మీటింగ్ మినిట్స్ రద్దు చేయిస్తారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అది స్టాట్యుటరి బాడి. జరపవద్దు అని యిన్‌స్ట్రక్షన్స్ పంపించాము. జరుగుతుందని ఊహించుకుంటున్నారు జరిగితే పెరిఫై చేసుకుంటాము.

శ్రీ డి. సురేందర్ రావు:— జరుగుతుందని ఊహించడం కాదు. ప్రభుత్వానికి ఉన్న మెమినరి ద్వారా మూడు రోజుల నుంచి ప్రయత్నం చేస్తే యింతవరకు యిన్‌ఫర్మేషన్ తెప్పించుకోలేదు. జరుగుతుందని మేము ఊహించుకున్నాము అని అనుకుంటున్నారు. కరీంనగర్‌లో జరిగిందా జరగలేదా అనేది చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు.

Mr. Deputy Speaker :— He will take action on it.

శ్రీ పి. జనార్దన రెడ్డి :— సభా నాయకులు ఫాలో అయినారా ?

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— ఎజెండాలో లేనిది టకటక లేచి మధ్యలో అడిగితే అష్టావధానమా, శతావధానమా ఎక్కడెక్కడో తెలుసుకొని చెప్పడానికి ఒక ప్రొసీజర్ వున్నది. ప్రొసీజర్ కూడ ఫాలో కాకుండా ఎప్పుడంటే అప్పుడు లేచి అడిగితే ఎట్లా సాధ్యం అవుతుంది? ప్రివిలేజ్ మోషన్ యివ్వండి. దానికి అన్సర్ ఇవ్వగలిగాము. తెలపరి యాక్షన్ తీసుకుంటాము. That is not a topic on the agenda.

శ్రీ డి. సురేందర్ రావు :— రూరల్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రాము క్రింద యిచ్చి 50 లక్షల రూపాయలు రూరల్‌కు ఖర్చు పెట్టకుండా కాలేజికి యిస్తున్నారు. ఇంకో 50 లక్షల రూపాయలు సింగరేణి కాలరి నుంచి వచ్చే సెస్ దానికి డైవర్టు చేయబోతున్నారు. ఇవ్వాళ మీటింగ్‌లో ఆ డెసిషన్ తీసుకోబోతున్నారు.

Mr. Deputy Speaker :—That will be looked into.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : — సురేందర్ రావు గారి పాయింట్ నేను క్లారిఫై చేస్తాను. జిల్లా పరిషత్ మీటింగ్ ఈ రోజు ఎందుకు పెట్టుకున్నారు అంటే ఈరోజు శాసనసభ సమావేశం ఉండదు అని. మూడేళ్ల నుంచి శనివారం జరగడం లేదు. నిన్నటితోనే అంతం అయిపోతుందని చెప్పారు. నిన్న నేను కౌన్సిల్‌లో ఉన్నప్పుడు లా మినిష్టరు, లీడర్ ఆఫ్ ది హౌస్ ఆ సభ జరగనీయము అని ఒక ఎస్యూరెన్సు యిచ్చారు. న్యాయంగా అయితే ఒకసారి ప్రాపర్‌గా కన్‌వీన్ చేసినటువంటి మీటింగ్ కాన్సిల్ చేసే హక్కు చైర్మన్‌కు కూడ లేదు. ఇతర పద్ధతుల ద్వారా, మెంబర్స్‌ను లోపలికి పోనీయకుండా, కోరం కానీయకుండా చేసి దానిని ఎడ్జర్న్ చేయాలి. ఏదో ఒక రూపంలో ఈ రోజు జరగనీయకుండా చేయడం. ఆ సభ జరగదు. దానితో తృప్తి పడితే చాలు. (యింటరప్షన్) సభలో ఎస్యూరెన్స్ యిచ్చారు. అది యింప్లిమెంట్ చేస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇదివరలో శాసనసభలో వావిలాల గోపాల కృష్ణయ్య గారు, తదితర సభ్యులు దీని విషయం ప్రస్తావించినారు, అప్పుడు స్పీకర్, బి.వి. మల్లారెడ్డిగారు చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—లెజిస్లేచర్ సెషన్‌లో ఉండేటప్పుడు పెట్టవద్దు అని చెప్పి ఉన్నాము. శాసనసభ శనివారం జరగడం లేదు. 20వ తేదీతో పూర్తి అవుతుంది అనుకొన్నాము. కాని 21వ తేదీ శనివారం కరకు

ఎక్స్టెండ్ చేశాము. వారు ఈ శాసన సభను డిజానర్ చేయాలని, యిక్కడ యిచ్చిన యిన్‌స్ట్రక్షన్‌ను డిజ్ ఓబే చెయాలనే దురుద్దేశ్యం ఆ చైర్మన్‌కు లేదని మనవి చేస్తున్నాను. లీడర్ ఆఫ్ ది హౌస్ యిచ్చిన ఎస్యూరెన్స్ ఏ విధంగా సైనా యింప్లిమెంట్ చేస్తాను. నిన్న టెలిఫోన్ మీద హామీ యిచ్చారు. అందు వల్ల దానిని మరచి పోదాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి సురేంద్రరావు:—అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఇప్పుడే గౌ. మంత్రిగారు తెలియజేశారు. ఒకసారి పిలిచిన తరువాత మీటింగు కాన్సిల్ చెయ్యడానికి వీల్లేదని అన్నారు. గత 7వ తేదీన పిలిచి కాన్సిల్ చెయ్యడం జరిగింది. ఇదే మీటింగు ఇంతకుముందు ఒకసారి పోస్టుపోన్ చెయ్యడం జరిగింది. 12-50 p.m.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— శాసనసభలో యిచ్చిన ఎస్యూరెన్స్ ప్రకారం యీ రోజున అక్కడ మీటింగు జరగడం లేదని నేను సభ్యులకు మనవి జేస్తున్నాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Proposal to close down Drainage Division at Ponnur, Guntur Dist

శ్రీ సి. దాస్ :—అధ్యక్షా, 29-10-1981 తేదీగల నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం, 513 లో, ఈ డివిజనుకు, దానికి సంబంధించిన మూడును సబ్ డివిజన్లు కొనసాగించడానికి ప్రస్తుతం వున్న మంజూరు 30-11-1981 కి ముగుస్తుంది.

ఈ డివిజను, ఈ క్రింది డ్రైన్లకు అభివృద్ధి పనుల నిర్వహణ బాధ్యత వహిస్తుంది :—

1. తుంగభద్ర డ్రైన్ 10.00 కిలోమీటర్ల నుండి 32.00 కిలోమీటర్ల వరకు, దాని ఫీడర్లు.
2. తూర్పు తుంగభద్ర డ్రైన్, దాని కుడివైపు ఫీడర్లు
3. గణపవరం స్వాంలి డ్రైన్.
4. కొల్లిమెర్ల డ్రైన్, దాని ఫీడర్లు,
5. నల్లమాడ డైవర్షన్ 0.0 కిలో మీటర్ల నుండి 8.4 కిలో మీటర్ల వరకు, దాని ఫీడర్లు.
6. కొమ్మమూర్ కెనాల్ తరువాత నల్లమాడ డ్రైన్ 0.0 కిలో మీటర నుండి 14.4 కిలో మీటర వరకు.

చిన్న డ్రైన్స్‌లు, వంతెనల నిర్మాణం తప్ప పై డ్రైన్లన్నిటి అభివృద్ధి పనులు చాలమటుకు పూర్తి అయ్యాయి. ఈ డివిజనును, దీనికి సంబంధించిన రెండు సబ్ డివిజన్లను అనగా పొన్నూరు, బాపట్లలలో వున్న వాటిని మూసి వేయడానికై 8-11-1981 తేదీ గల తన పి. ఇ. నెం. 1877 లేఖలో గుంటూరు లోని ఇరిగేషను సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు డ్రైనేజి లింక్ ఇంజనీరు-ఇన్-చీఫ్‌కు ఒక ప్రతిపాదనను సమర్పించారు. పొన్నూరు ప్రధాన కార్యస్థానంగా వున్న మూడో సబ్ డివిజనను రేపల్లెలోని డ్రైనేజి డివిజనులో కలపాలని ప్రతిపాదించడమైంది. ఇది 1, 2, 3 అంశాలకు సంబంధించిన మిగిలిపోయిన పనులకు బాధ్యత వహిస్తుంది. మిగిలిన 4, 5, 6 అంశాలకు, చీరాల డ్రైనేజి డివిజను నియంత్రణ క్రింద వున్న బాపట్లలోని రెండు డ్రైనేజి సబ్ డివిజనులలో ఒకటి బాధ్యత వహిస్తుంది. ఈ విధంగా పొన్నూరు డివిజను పనులను పొన్నూరు బాపట్లలలోని సబ్ డివిజను నిర్వహిస్తాయి అనగా పొన్నూరు డివిజనులోని సబ్ డివిజన్లు ఇదివరకు పనిచేస్తున్న ప్రాంతాలనుండి నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ ప్రాంతాలలోని రైతులకు ఎట్టి నష్టంగాని అసౌకర్యం గాని జరగదు.

గుంటూరులోని ఇరిగేషను సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు నుండి అందిన ప్రతిపాదనను డ్రైనేజి ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయం వారు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంపై ఇంకా ఒక నిర్ణయానికి రావలసి వుంది.

శ్రీ యస్. చంద్రమౌళి :—అధ్యక్షా, ఈ విషయం మూడు తాలూకాలకు సంబంధించినది. బాపట్ల తాలూకా, పొన్నూరు తాలూకా, రేపల్లె తాలూకాలో కొంత భాగం ఇది వరకు కూడా యిట్లానే డ్రెయినేజ్ డివిజన్ మూసివేస్తామని 72లో మూసివేశారు. అక్కడ వున్న వ్యవసాయదారులందరూ ఒక ఉద్యమంగా లేచి పట్టుబట్టడంతో పునరుద్ధరించారు. ముఖ్యంగా, యీ బాపట్లలో నల్లమడ డ్రెయిన్ ఇంప్రూవ్‌మెంటుకు కేంద్రం నుంచి 4.4 కోట్లు సహాయం వుంటుంది. అక్కడ ప్రతి సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉన్నందు వల్ల గండ్లు పడడం, పల్లపు భూములను ముంచివేయడం జరుగుతున్నది. ఈ విధంగా, దాదాపుగా 8 వేల ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి. అలాగే నాగార్జునసాగర్ ఎక్సెస్ నీరు నల్లమడలో పడడం వలన అక్కడ డ్రెయిన్ సరిగా లేక అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం జులైలో ఒక రెగ్యులేటర్ కట్టిస్తే అది పది రోజుల్లో పగిలిపోయింది. పట్టర్సు కొట్టుకుపోవడం జరిగింది. దానికి ఎవరో కాదు, ఇంతకుముందు స్పీకర్ శ్రీ ప్రభాకరరావుగారు ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నీరు నల్లమడలో పడడం వలన కప్పలవాగు క్రింద భూములు ముంపుకు గురి అయినవి. ఆ విధంగా ఇక్కడ చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పుడు దీనిని తీసివేస్తే అక్కడ వ్యవసాయదారులు చాలా యిబ్బందులకు గురికావడం జరుగుతుంది. కాబట్టి ఆ డ్రెయినేజ్ డివిజన్‌ను అక్కడ వుంచాలని నేను

కోరుతున్నాను. దీని వెనుక వున్న కథ ఏమంటే-అక్కడ 4.4 కోట్లతో తయారు జేసిన పథకానికి అనుగుణంగా నల్లమడ డ్రెయిన్ ఇంప్రూవ్ కాక పోవడం వల్ల - పెనందిపాడు పైన వున్న డ్రెయిను సరిగా లేదు-పైన నీరు ఎక్కువైనప్పుడు, నాగార్జునసాగర్ నీరు, వర్షంనీరు, ఎక్కువైనప్పుడు పక్కన వున్న ప్రాంతాలకు ఎన్నిరిపేర్లు చేసినా కొట్టుకపోవడం ఉరుగు న్నది. అందువల్ల, అక్కడ కొన్నాళ్లు యీ డ్రెయినేజి డివిజన్ వుంచాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. దాస్ :—అధ్యక్షా, ఈ పొన్నూరు డివిజన్- బ్ — డివిజన్-3- ఇంప్రూవ్ మెంటు కొరకు పెట్టినటువంటిది. నేను అదివరకు మనవిజేసినట్లుగా అక్కడ పని చాలావరకు పూర్తి అయింది. ఇంకా బ్రిడ్జెస్, చానెల్ వున్నాయి. ఇప్పుడు పొన్నూరులో సబ్-డివిజను ఉంటుంది. అది నిర్వర్తిస్తుంది. ఆ సబ్-డివిజన్‌ను రేపల్లె డివిజన్‌కు ఎటాచ్ చేశాము. అక్కడ సబ్-డివిజన్ ఉంటుంది. ఈ పనులన్నీ నిర్వర్తించడానికి సబ్-డివిజన్ చాలు. దీనిని ఇప్పుడే క్లోజు చెయ్యడం లేదు. మన చీఫ్ ఇంజనీరు ఎగ్జామిన్ చేస్తున్నారు. వారి రిపోర్టు రాంగానే, ఇంటిలోడ్ వర్క్ వుంటే పెట్టాలని నార్మ్స్ వున్నాయి. ఆ రిపోర్టు రాంగానే ఆలోచిస్తాము. అవసరమైతే పెడతాము. లేకపోతే తీసివేస్తాము. అనవసరంగా సబ్-డివిజను పెట్టి డబ్బు ఖర్చు చెయ్యలేము, ప్రభుత్వంవద్ద నిధులు తక్కువగా వున్నందువల్ల దీనివిధంగా ఆలోచిస్తున్నాం. ఆ రిపోర్టు రాంగానే యోచిస్తామని మనవిజేస్తున్నాను.

(2) Piecemeal Sanction of Irrigation Division at Cuddapah

శ్రీ సి. దాసు :— కడప డివిజను మొదటి 4-12-1956 తేదీగల పబ్లిక్ వర్క్స్ శాఖ ఎం.ఎస్. నెం. 135 జి.ఓ. లో మంజూరు అయింది అప్పటి నుండి సిబ్బంది అందులో కొనసాగుతున్నారు. ఈ డివిజను 30-11-1981 దాకా కొనసాగడానికి క్రితం సారి మంజూరు అయింది.

2. ఏ డివిజనులో అయినా సరే తాత్కాలిక సిబ్బందిని కొనసాగించాలా వద్దా అనే విషయం పని భారాన్ని బట్టి ఉంటుంది. నీటిపారుదల శాఖకు చేసిన బడ్జెటు కేటాయింపును పోల్చి చూసినట్లయితే, మామూలుగా అవసరాని కంటే ఇక్కడ సిబ్బంది ఎక్కువగా ఉన్నట్లు తెలియ వచ్చింది. అందువల్ల సిబ్బందిని మంజూరు చేసే విషయంలో పని భారాన్ని దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రమాణాలను, కొలబద్దలను నిర్ణయించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ డివిజనుల కొనసాగింపునకు సంబంధించిన ప్రమాణాలు త్వరలో ఖరారు కానున్నవి. ఆ మేరకు తదుపరి మంజూరులు ఇవ్వడం జరుగుతుంది.

3. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పదేళ్లు కంటే ఎక్కువ కాలం వుండి, శాశ్వత ప్రాతిపదిక మీద కొనసాగించ వలసిన అవసరమున్న తాత్కాలిక ఉద్యోగాలన్నింటిని (75 శాతం లేదా 90 శాతానికి బదులు) కొన్ని షరతులను

పాటించిన మీదట శాయం చేసే విషయాన్ని వివిధ శాఖల అమలు సంఘం పరిశీలించాలని 8-4-1980 తేదీ గల ఆర్థిక ప్రణాళిక (ఆర్థిక విభాగం ఇఎక్స్‌పి. హెచ్ జి) శాఖ ఎం.ఎస్. నెం. 117 జి.ఓ.లో ఉత్తర్వులు జారీ అయ్యాయి.

4. ఇందుకు సంబంధించి అవసరమయిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపవలసినదిగా ఇంజనీర్-ఇన్-ఛీఫ్‌ను కోరటం జరిగింది. వీరి నుంచి సవివరమయిన ప్రతిపాదనలు అందాక, కడప నీటిపారుదల డివిజను విషయంలో తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

1-00 p.m. శ్రీ వి. శివరామ కృష్ణారావు :— దురదృష్టకరమైన పరిస్థితి—శాసన సభ దృష్టికి తీసుకురావలసి వచ్చింది. కడపలో ఇరిగేషను డిపార్టుమెంటు 1957 నుంచి పని చేస్తున్నది. ప్రతి సంవత్సరం మూడు నెలలు చొప్పున పీస్‌మీల్‌గా శాంక్షను ఇస్తున్నారు. జీతాలు లేకుండా పనిచేయవలసి వస్తున్నది. అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారు చెల్లింపులు లేక బాధపడుతున్నారు. అనేకసార్లు రిప్రెజెంటేషన్లు చేయడం జరిగింది. రిప్రెజెంటేషన్లకు రిప్లయి లేకపోతే శాసన సభలో పెట్టవలసి వచ్చింది. తమరు దయతో రూలు 74 క్రింద అంగీకరించారు, సంతోషం. కడప డివిజనును ఎప్పుడు పర్మనెంటు చేస్తారు? ఇంత కాలంలో చేస్తామని హామీ ఇస్తారా? మార్చి 1982 ఆఖరు వరకైనా పొడిగిస్తూ టెలిగ్రాఫిక్ ఉత్తర్వులు పంపుతారా?

శ్రీ పి. చాసు :—ఈ నెలాఖరువరకు వారికి జీతాల ఇబ్బంది లేదు. వర్క్‌లోడ్ బట్టి చేయవలసి ఉంటుంది. అందుకు కొన్ని వారమ్స్ ఉన్నాయి. 25 సంవత్సరాలుగా ఈ డివిజను ఉంటున్నది. వర్క్ లోడ్ ఉండడం వల్లనే కంటిన్యూ అవుతున్నది. దీనిపై రిపోర్టు అడిగాము. రాగానే పర్మనెంటు చేసే ప్రయత్నం చేస్తాం.

శ్రీ వి. శివరామకృష్ణారావు :— నెలలోపల చేస్తారా? లేకపోతే-డిసెంబరు శాంక్షన్ 1982 మార్చి ఆఖరు వరకు అడిగాము. దాని విషయం చెప్పలేదు.

శ్రీ పి. చాసు :—త్వరలోనే చేస్తాము. డిసెంబరు శాంక్షన్ విషయం దట్ ఐ విల్ సీ.

re: (3) Detention of Congress (I) workers at Alwala and Nidamannar Police Stations, Nalagonda

శ్రీ ఎన్. రాములు:—నల్గొండ జిల్లాలోని ఆల్వాల, నిడమానూరు పోలీసు స్టేషన్లలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. ఆ జూరిసిడిక్షన్‌లోని గ్రామాలలోని ప్రజలను సబ్ ఇన్‌స్పెక్టరు తప్పుడు కేసులు పెట్టి పోలీసు

స్టేషనులో పెట్టడం, రోజుల తరబడి అక్కడ ఉంచి దెబ్బలు కొట్టడం, లంచాలు విపరీతంగా తీసుకోవడం చాలా కాలంగా జరుగుతోంది. అది ఒక అలవాటై పోయింది. జిల్లాలోని ఉన్నతాధికారులైన డి. ఎస్. పి, ఎస్. పి, లకు ఎన్నో సార్లు కంప్లయిన్ చేయడం జరిగింది. ఎవరైనా ఏ దరఖాస్తు పెట్టాలన్నా దాని వెంబడి లంచం ఉండాలి. అప్పుడే అవతలి వైపు నేరస్థుణ్ణి విలవడం, రోజుల తరబడి స్టేషన్లో ఉంచడం, రెండు వైపుల నుంచి లంచాలు తీసుకుని కోర్టులో మాదిరి అక్కడే ఎదో పరిష్కారం చేయడం జరుగుతోంది. ఇటువంటివి అక్కడ ఎన్నో కేసులు జరిగాయి. కొన్ని కేసులను వ్రాతపూర్వకంగా డి. ఎస్. పి., ఎస్. పి., డి.జి; పి, హోం మినిస్టర్ దృష్టికి తేవడం జరిగింది. ఐనప్పటికి నేటివరకు ఒక ప్రిస్టేజి సవాలుగా తీసుకుని విచారణ చేయడానికి వెనుకముందాడుతున్నారు. 19-9-81 న హోం శాఖామాత్యులకు దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. చికలూరు చిలకూరి హరిజనులు వంగర వెంకటయ్యను 25 రోజులు పోలీసు స్టేషనులో పెట్టి విపరీతంగా కొట్టి మల మూత్రాలు విసర్జించుకున్నా వదలిపెట్టక చివరకు రు. 500 లు తీసుకుని విడిచి పెట్టారు మారపల్లి గ్రామానికి చెందిన సత్తెయ్యను లేకుండా పిలిపించి రోకలిబండతో త్రొక్కి మూడు రోజుల తరువాత విడిచి పెట్టారు. చిలకాపురం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి అనే కాంగ్రెసు కార్యకర్తను మూడు రోజుల పాటు స్టేషనులో పెట్టి విపరీతంగా కొట్టారు. 17-9-81 న నిడమానూరు పోలీసు స్టేషనులో స్థానిక సర్పంచ్ ఇన్ఫ్లూయెన్స్ మీద నలుగురిని తెచ్చి పోలీసు స్టేషనులో ఉంచితే నేను వెళ్లి చెప్పిన మీదట విడిచి పెట్టారు. నేను ఎస్. పి. గారితో ఆ పోలీసు స్టేషనులో అది ఒక అలవాటుగా ఉందని చెప్పి నందుకు తిరిగి 18వ తారీఖున ఐదుగురిపై తప్పుడు కేసులు నమోదు చేసి పోలీసు కస్టడీలోనికి తీసుకుని దెబ్బలు కొట్టడం జరిగింది. బైరెడ్డి వీరారెడ్డి వద్ద రు. 50 లు తీసుకున్నారు. కుంటువల్లి పాపయ్య అనే కాంగ్రెసు కార్యకర్త జమేదారు పిలిచినప్పుడు పొలాల్లో పని చేస్తున్న కారణంగా రాలేదని అతని జుట్టు పట్టుకుని వంగబెట్టి కొట్టారు. ఎవరివల్లనైనా శాంతి భద్రతలకు భంగం కలిగితే కోర్టు ముందు పెట్టి శిక్షించాలి పోలీసులు చేస్తున్న ఈ పనులను లంచ గొండితనాన్ని ఉన్నతాధికారులకు తెలిపాము. ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువచ్చి 20 రోజులైనది. ఇంతవరకు ఏమి చర్య తీసుకోకుండా విచారణ చేయడానికి వెనుకముందాడుతున్నారు. మాకు అక్కడ ఉండే ఎస్.పి, డి.ఎస్.పి, లపై కూడా విశ్వాసం లేదు. కనుక ఎ.సి.బి. చేత విచారణ జరిపించి ఆ పోలీసు స్టేషన్లలోని ఎస్. ఐ. లకు జమేదారులకు శిక్ష ఇప్పించడానికి కేసులు పెట్టే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

1-10 p.m.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— అల్వాల్ మరియు నిడమానూరు పోలీసు స్టేషన్లలో కాంగ్రెస్ (ఐ) వర్కర్సుని అక్రమముగా డిటైన్ చేశారా అని

రాములుగారు అడిగారు. అలాంటి దేమీ జరగలేదని జవాబు వచ్చింది. రాములు గారు కొన్ని కేసులు చెప్పారు. అల్యూమినియం ఫ్యాక్టరీ దగ్గర గలవరం చేశారని కొంతమంది ప్రైవేటు వాళ్ళు కంప్లెయింట్ చేసినందుకు పోలీసువాళ్ళు అరెస్టు చేయడం జరిగింది. వారు చెప్పిన అంశాలను నోట్ చేసుకుని పరిశీలించి నిజా నిజాలను తెలుసుకొనడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎన్. రాములు :—హోం మంత్రిగారికి, డి. జి. పి. గారికి వ్రాత పూర్వకముగా యిచ్చాను. విచారణ సమయం అక్కడికి వచ్చింది. విచారణ జరపడం లేదు. కంప్లెయింట్ ను రద్దు చేసుకోవాలని బెదిరిస్తూ లాడుతున్నారు. స్థానిక పోలీసు అధికారి చేత కాకుండా వేరొక అధికారిని పంపించి విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మీరు గారు ఇప్పుడు చెప్పిన అంశాలను పరిశీలించి దర్యాప్తు చేయాలని చెబుతాను.

శ్రీ ఎన్. రాములు :—ఎన్ని రోజులలో చేస్తారు ? 3 మాసాలవుతున్నది. అక్కడి అధికారులతో విచారణ జరగదు. వివరంగా వ్రాసి యిచ్చాను. కనుక వారం రోజుల లోపల విచారణ జరిపిస్తామని మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—వారు చెప్పిన అంశాలను పరిశీలించచేస్తాను. ఎన్ని రోజులలో అనేది చెప్పలేను. వారు చేసిన సూచనను హోం డిపార్టు మెంటుకు పంపిస్తాను.

శ్రీ ఎన్. రాములు :—సి.బి.సి.ఐ.డి. చేత విచారణ చేయించాలి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో.

శ్రీ ఎన్. రాములు :—వారం రోజులలోపల విచారణ చేయించాలి. వ్రాత పూర్వకముగా యిచ్చిరప్పటికి నిర్లక్ష్యము చేస్తున్నారు. అందువల్లనే ఈ కాల్ అటెన్షన్ ని యిచ్చాను. వెంటనే సర్దు తీసుకొంటానని చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ;—సి.బి.సి.ఐ.డి. చేత వారం రోజులలో విచారణ చేయించండి.

PAPERS LAID ON THE TABLE

1. Sri E. Ayyapu Reddy:—Sir, on behalf of the Cheif Minister I beg to lay on the Table copies of the following notifications containing amendments to rules are required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Sl. No.	G.O.No. and Date	Date of publication in the Andhra Pradesh Gazette
1.	G O.Ms.No. 743, Rev. (T), Dept., dt. 5–5-1981.	10–5–1981
2.	G.O.Ms.No. 813, Rev. (T), Dept., dt. 18–5–1981.	20–5–1981
3.	G.O.Ms.No. 1197, Rev. (E), Dept., dt. 29–7–1981.	5–8–1981
4.	G.O.Ms.No. 1245, Rev. (E), Dept., dt. 4–8–1981.	27-8–1981
5.	G O.Ms.No. 1246, Rev. (E), Dept., dt. 4–8–1981.	10-8–1981
6.	G O.Ms.No. 1295, Rev. (T), Dept., dt. 17–8–1981.	17–8–1981
7.	G.O.Ms.No. 1303, Rev. (T), Dept., dt. 18–8–1981.	18-8–1981

2. On behalf of the Cheif Minister I further beg to lay on the Table a copy of the amendment issued to the Andhra Pranesh Public Service Commission Regulations, 1963 issued in G. O. Ms. No. 573 General Administration (Services. A) Department dt. 29-8–1980 on compliance with the requirements of clause (5) of Article 320 of the Constitution of India.

3. On behalf of the Cheif Minister I beg to lay on the Table a copy of the G.O.Ms.No. 25, Irrigation and Power (Drainage) Department dt. 17–1–1981 published in the Andhra Pradesh Gazette issue No. 5 dt. 19–2–1981, as required under sub-section (2) of section 15 of the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess Act, 1968.

4. On behalf of the Minister for Major Industries I beg to lay on the Table a copy of the Annual Report of the Hyderabad Allwyn Metal Works Limited for the year 1978–79 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with section 619 A (3) of the Companies Act, 1956.

5. On behalf of the Minister for Home I beg to lay on the Table a copy of the Annual Report and Accounts for the year ended 30–6-1980 on the working of the Andhra Pradesh State Police Housing

Corporation Limited, Hyderabad, as required under section 619–A of the Companies Act 1956.

6. On behalf of the Minister for Revenue I beg to lay on the Table a copy of the amendment notification issued under section 3 of the Andhra Pradesh District Collectors' Power (Delegation) Act, 1961 in G.O.Ms.No. 1114, Revenue, dt. 10–7–1981 and published at page 851 in Part–I of the Andhra Pradesh Gazette dt. 1–10–1981, as required under section 5 of the said Act.

7. On behalf of the Minister for Commercial Taxes and Khadi and Village Industries I beg to lay on the Table a copy of the notification issued with G.O Ms.No.1522, Rev., dt. 1–10–1981 amending the Andhra Pradesh General Sales Tax Rules, 1957 and published at page 189 in rules supplement to pa t–I of the Andhra Pradesh Gazette dt. 5–11–1981, as required under section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

8 On behalf of the Minister for Commercial Taxes and Khadi and Village Industries I again beg to lay on the Table a copy of the notification issued with G.O.Ms.No.1079, Rev., dt. 6–7–1981 amending the Andhra Pradesh Entertainments Tax Rules, 1939 and published at pages 71–72 of the Rules Supplement to Part–I of the Andhra Pradesh Gazette dt. 6-8–1981 as required under section 16 (6) of the Andhra Pradesh Entertainments Tax Act, 1939.

9. On behalf of the Minister for Municipal Administration I beg to lay on the Table a copy of the Amendment to the Municipal Corporation of Hyderabad Tender Rules, 1970 issued in G.O.Ms.No. 710, M.A., dt. 20-6–1981 and published in the Andhra Pradesh Gazette dt. 20-6–1981, as required under sub–section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955.

10 On the behalf of the Minister for Municipal Administration I again beg to lay on the Table a copy of the notification issued in G. O. Ms. No. 829, HMA&UD (M.A.) dt. 21–7–1981 repealing the Andhra Pradesh Municipalities (Direct Election of the Chairman under section 23) Rules, 1978 and published in the Andhra Pradesh Gazette dt. 24–7–1981 as required under sub–section (2) of section 327 of the Andhra Pradesh Municipalities Act, 1965.

11. On behalf of the Minister for Panchayathi Raj I beg to lay on the Table copies of the following notifications in which certain amendments to rule have been made as required under sub-section (5) of section 217 of the Andhra Pradesh Grampanchayats Act, 1964 and sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samiths Zilla Parishads Act, 1959.

Sl.No.	G.O.No. and date	Date of publication in the Andhra Pradesh Gazette.
1.	G.O.Ms.No. 196, P.R. (Sam.I) Dept., dt. 28-3-1981.	30-7-1981
2.	G.O Ms.No. 319, P.R. (Sam.I) Dept., dt. 16-5-1981.	19-5-1981
3.	G.O.Ms.No. 364, P.R. (Sam.I) Dept. dt. 28-5-1981.	9-7-1981.
4.	G.O.Ms.No. 493, P.R. (Sam.I) Dept. dt. 3-8-1981.	3-9-1981.
5.	G.O.Ms.No. 601, P.R. (Sam.I) Dept., dt. 21-9-1981.	29-10-1981
6.	G.O.Ms.No. 679, P.R. (Sam.I) Dept., dt. 23-10-1981.	23-10-1981

12. On behalf of the Minister for Major Irrigation I beg to lay on the Table copies of the following Special Orders made by the State Government under the proviso to clause (5) of article 371–D of the Constitution of India as required by clause (6) of the said article.

(1) G.O.Ms.No. 471, I. & P. Dept., dt. 5-10-1981.

(2) G.O.Ms.No. 481, I. & P. Dept., dt. 19-10-1981.

(3) G.O.Ms.No. 714, I. & P. Dept., dt. 25-5-1981.

13. On behalf of the Minister for Agriculture I beg to lay on the Table a copy of 10th Annual Report and accounts of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limitted for the year 1977–78 (period ended. 13th June,1978) containing also the Audit Report for that year, as required under section 619–A of the Companies Act, 1956.

14. On behalf of the Minister for Education I beg to lay on the Table copies of G.O.Ms.No. 1140, Education dt. 28-9-1981 and G.O. Ms.No. 1173, Education dt. 5-10-1981 as required under clause (6) of article 371–D of the Constitution of India.

15. On behalf of the Minister for Education I beg to lay on the Toble a copy of the Rule made under the Andhra Pradesh Official Language Act, 1966 issued in G.O.Ms.No. 38, G.A. (O.L.II) Dept., dt. 27-1-1981 as required under sub-section (2) of section 8 of the id Act.

16. On behalf of the Minister for Labour and Civil Supplies I beg to lay on the Table a copy of the notification issued in G.O.Ms.No 460, L.E N.&T.E., dt. 30-6-1981, as required under sub-section (3) of section 40 of the Industrial Dispute Act, 1947.

17. On behalf of the Minister of state for Municipal Administration and Urban Development I beg to lay on the Table copies of the following notifications as required by sub-section (4) of section 326 of the Andhra Pradesh Municipalities Act, 1965.

Sl.No.	G.O. No and date	Date of publication in the Andhra Pradesh Gazette.
1.	G.O.Ms.No 687, M.A., dt. 12-6-1681,	2-7-1981
2.	G.O.Ms.No.1124, M.A., dt. 14-10-1981	15-10-1981

18. On behalf of the Minister of State for Municipal Administration and Urban Development I beg to lay on the Table a copy of the notifications issued in G.O.Ms.No. 521, HMA&UD, (M.A) dt. 15-5-1981 and published in rules supplement to part-I of the Andhra Pradesh Gazette dt. 4-6-1981, as required under section 7(2) of the Andhra Pradesh Urban areas (Surcharge on property Tax) Act, 1958.

19. On behalf of the Minister of Archaeology Cinematography, Film Development and Public Libraries I beg to lay on the Table copies of amendments to rural issued in GO Ms.No. 475, Education adt-13-5-1981 G.O.Ms.No. 579, Education dt. 26-6-1981, as rquired under sub-section (3) ofSection 25 of the Andhra Pradesh Public Libr-ries Act, 1960.

20. On behalf of the Minister for Housing I beg to lay on the Table a copy of the Andhra Pradesh Housing Board Employees Family Benefit-cum-life-Assurance Scheme Rules issued in G.O.Ms.No. 35 Housing dt. 25-7-1981 as required under sub-section (3) of sectior 70 of the Andhra Pradesh Housing Board Act. 1956.

Mr. Deputy Speaker:—Papers laid on the Table.

PAPERS PLACED ON THE TABLE

Sri E. Ayyapu Reddy :—Sir, on behalf of the Minister for Major Irrigation I beg to place on the Table a copy of preliminary enquiry Report of Sri L.R. Kapoor, Deputy Engineer-in Chief on works enstrusted to the contractors without calling for open tenders in Irrigation Circle,Nellore, in pursuance of reply given by him while answaring notice under rule 329 on 3-4-1981.

Mr. Deputy Speaker :—Paper placed on the Table.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—పాయింట్ ఆఫ్ సబ్మిషన్. అయ్యపురెడ్డి గారు పేపర్స్ అన్నిటిని టేబుల్ పైన పెట్టారు. వారు పవ్యసాచులు. సుధాకరరావుగారు వచ్చారు. నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్ మీద ఎంత ఆందోళన వుందో అందరకు తెలుసు. నోటీసు ఇడి యిచ్చాము. విచారణ జరిపించి రిపోర్టును పెట్టారు. కొంత అలసత్వము అయినా మాట నిలబెట్టుకొన్నారు. అక్కడ పి.డబ్ల్యు.డి సర్కిల్ పైన తీవ్రమైన ఆరోపణలు వస్తే విచారణ చేసి నిజానిజాలు నిర్ధారణ అయ్యేవరకు చెంపరరిగా ట్రాన్స్ఫర్ చేయాలని చెప్పారు. తరువాత ఏమి చర్య తీసుకొన్నారో తెలియచేయవలసిన అవసరం వుంది. కొన్ని లక్షల దుర్వినియోగం చేయడం జరిగింది ఎం,ఆర్. రిపోర్టు ఎ.సి.బి. కి రిఫర్ చేశామన్నారు. సి.డి.ఆర్ ని కవర్ చేయలేదు. దీనిని కూడ ఇన్క్లూడ్ చేస్తామని హామీ యిస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—ఎ.సి.బి కి రిఫర్ చేయడం జరిగింది. నెల్లూరులో వున్న 4 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గురించి ఎంక్వయిరీకి యివ్వడం జరిగింది. అక్కడ అసిస్టెంట్ ఇంజనీరు, సబార్డినేట్ స్టాఫ్ దాదాపు 90 శాతం ఆ జిల్లాకు చెందినవారే. వారిని మార్చడం జరిగింది. ఇప్పుడు కొన్ని పనులను ఆపడం జరిగింది. ఆ పనులు నా దగ్గర వున్నాయి. కావలసివస్తే చదువుతాను. కొంతమందికి బిల్స్ని ఆపడం జరిగింది. కొత్త పనులను మొదలు పెట్టడం జరిగింది. ఎస్.ఇ.ని మార్చడం జరిగింది. ఎస్.ఇ. బాగానే పని చేస్తున్నారు. గౌరవ సభ్యులు తృప్తి పడుతున్నారు. ఆ ఎస్.ఇ. ప్రతి పని తాను స్వయంగా చూస్తున్నారు. నెల్లూరు ఇరిగేషన్ డిపార్టుమెంటు పనులు బాగు పడినట్లు ప్రతి ఒక్కరూ చెప్పడం జరుగుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—పరిస్థితి చక్కబడింది. జరిగేవి జరుగుతాయి. మంత్రిగారు చర్య తీసుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. జరిగిన ఘోరాలకు సంబంధించి ప్రిలిమినరీ రిపోర్టు ఆధారంగా ఎ.సి.బి.కి అప్పగించారు. ట్రాన్స్ఫర్ చేశామంటే సరిపోతుందా ? సి.డి.ఆర్. పేరుతో ఎంతో మిస్ అప్రాప్రియేట్ అయింది అది ఇన్క్లూడ్ కాలేదు. దాని విషయం ఏమిటి ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—ఎ.సి.బి. కి రిఫర్ చేశామని చెప్పారు. రిఫర్ చేయడమే కాకుండా అక్కడున్న 4 ఇ.ఇ. ల కేసులు ఎ.సి.బి. కి పంపించడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—సి.డి.ఆర్. వర్క్స్ కవర్ చేయిస్తారా ? సి.ఇ. చేత అయినా చేయిస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—ఎ.సి.బి. కి రిఫర్ చేయడం జరిగింది 4గురు ఇ.ఇ.ల గురించి. జరిగిన పనులను ఎస్.ఇ. స్వయముగా వెళ్ళి మెజర్ మెంట్స్ తీసుకొంటున్నారు. చీఫ్ ఇంజనీరును ఇన్వెస్టిగేషన్కు డిపార్టుమెంటల్

ఆఫీసర్‌గా వేయడం జరిగింది ఆయన 2,3 పర్యాయాలు అక్కడికు వెళ్ళారు. ఎంక్వయిరీ జరుగుతున్నది. సి.డి.ఆర్ వర్క్స్ గురించి కూడ ఆ చీఫ్ ఇంజనీరు తన పరిధిలో వున్నంతవరకు బహుశా విచారణ చేయడం జరుగుతుంది,

1-20 p m (శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—బహుశా అన్నారు. మాకు తెలిసినంత వరకు చీఫ్ ఇంజనీరు రిఫరెన్సుతో సి.డి.ఆర్, ఎఫ్ జీ,ఆర్, లేదు. సి.డి.ఆర్ రిఫర్ చేయాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—సి.డి.ఆర్ వర్క్సులో చాలా అవకతవకలు జరిగినవి కాబట్టి ఎంక్వయిరీలో దానికి సంబంధించి చేర్చకపోతే తోటుపాట్లు బయటకు రావు. ఎంతో డబ్బు దుర్వినియోగం జరిగింది, దానికి బాధ్యులైన అధికారులు బయటకు రారు, కాబట్టి మంత్రిగారు దయచేసి ఆ ఎంక్వయిరీలో దీనిని ఒక భాగంగా యింక్లూడ్ చేస్తారా అని అడుగుతున్నాను.

(శ్రీ) జి.వి. సుధాకరరావు :—అధ్యక్షా, యీ చర్చ జరిగే సమయములో ఎక్కువ ప్రాధాన్యత, ఫారెస్టు గ్రోత్ రిమూవల్‌కు సంబంధించి 30 లక్షలు ఖర్చు అయిందని, రెండవది సీక్రెటు పెండర్సుకు సంబంధించి. రికార్డు మాస్తే తెలుస్తుంది వాటికి ఎక్కువ ప్రాధాన్యత యిచ్చారు. ఇప్పుడు సి.డి.ఆర్ వర్క్సు గురించి. చెప్పుతున్నా. సి.డి.ఆర్ వర్క్సు రెండు విధాల ఉంది ఒక ఎ.ఎస్.ఇ. స్వయంగా కొన్ని పనుల గురించి పరిశీలించుతున్నారు. రెండు, కొన్ని పనులు అయిపోయి మానిపోయినవి, అంటే డాక్టరు రాకముందే పేషంటు మరణించినట్లు, జరిగిపోయినవి. పనులు అయిపోయినవి, కాలయాపన జరిగిపోయింది. దానిని పునరాలోచించే అవకాశం లేని కొన్ని పనులు వున్నవి. అయినా గౌరవసభ్యులు సి.డి.ఆర్. వర్క్సు గురించి శ్రద్ధ తీసుకుంటున్నారు. కాబట్టి ఆ విషయాన్ని కూడ ఆలోచించుమని చెప్పడం జరుగుతుంది.

Motion Under Rule 187 of:

The Rules of Procedure and Conduct of Business in The Andhra Pradesh Legislative Assembly,

Leader of The House (Sri E. Ayyapu Reddy) -Sir, I beg to move:

"That under rule 187 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly leave of absence be granted to Sri G. Venkatanarayana Reddy, M.L.A. for this session, as he is ill,'

Mr. Deputy Speaker :—Motion moved.

The question is:

"That under rule 187 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly leave of absence be granted to Sri G. Venkatanarayana Reddy, M.L.A. for this session, as he is ill.

The motion was adopted.

Presentation of The Reports of the Committee on Petitions:

Sri Baquer Agha :—Sir, on behalf of Sri D. Venkata Reddy, I beg to present the following five reports of the Committee on Petitions:

"(1) Third Report on the petition presented by Sri Sultan Salahuddin Owaisi, MLA, on behalf of 44 purdanashin ladies.

(2) Fourth Report on the petition presented by Sri N.S.N. Reddy, MLA., on behalf of 150 persons of N.S.D. Durgapuram of Visakhapatnam.

(3) Fifth Report on the petition presented by Sri N.S.N.Reddy MLA., on behalf on 1000 families living on rock cutting at Malakonda Hill, Visakhapatnam.

(4) Sixth Report on the petition presented by Sri V. Sanyasi Naidu, MLA" on behalf of Jalari Ganga Salt Pan Workers Cooperative Cottage Industrial Society Limited, Jalaripalem, Visakhapatnam District.

(5) Seventh Report on the petition presented by Sri V. Sanyasi Naidu, MLA., on behalf of ten persons of Etikoppaka village, Visakhapatnam District"

Presentation of the Reports of The Committee of Privileges:

Sri K. Bapiraju :—Sir, I beg to present the following Reports of the Committee of Privileges :

1. Eighth Report on the case relating to the Regional Manager Andhra Bank, Warangal.

2. Ninth Report on the case against certain persons of Vara Ramachandrapuram.

3. Tenth Report on the case relating to the Collector. Warangal District.

4. Eleventh Report on the case relating to the Director of Social Welfare.

5. Twelfth Report on the case relating to the then Commissioner of Police, Hyderabad.

Adoption of The Reports of The Committee of Privileges :

1. Adoption of the Sixth Report of the Committee of Privileges :

Sri K. Bapiraju. Member, Committee of Privileges:—Sir, I beg to move :

"That the Sixth Report of the Committee of Privileges presented to the House on 20th November, 1981 be taken into consideration

Mr. Deputy Speaker :—Motion moved.

The question is

"That the Sixth Report of the Committee of Privileges presented to the House on 20th November, 1981 be taken into consideration."

The motion was adopted and the Report was considered.

Sri K. Bapiraju : —Sir. I beg to move

"That the House agrees with the recommendations contained in the Report."

Mr. Deputy Speaker:— Motion moved.

The question is:

"That the House agrees with the recommendations contained in the Report."

The motion was adopted and the House agreed with the recommendations contained in the Report.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—అధ్యక్షా, సిక్స్త్ రిపోర్టులో డి. పురోహిత్, ప్రిన్సిపాల్ ఎగేన్స్ట్ ఎం.ఎల్.ఎ., వారు ఏమంటారంటే "I did not do so to the best of my recollection."

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రిగ్రెట్ ఎక్స్ప్రెస్ చేశారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—మొదట సురేందర్ రెడ్డిగారి మీద పెట్టిన ఎలిగేషను, నేను చేయలేదు అన్నారు, యిది సీరియస్‌గా వుంది, యీయన రిగ్రెట్ ఏమి జేశారు. మొదట పాయింటుబ్లాంకుగా రెఫ్యూజ్ చేశారు, ఆఫీసు భయానికి అనకున్నా.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—హానరబుల్ స్పీకర్ గారు క్షుణ్ణంగా పరిశీలించి చూశారు. ఇప్పుడు పెద్దగా చెప్పవలసిన ప్రమేయం లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మొదట అన లేదు, క్రింద అన్నట్లుగా వుంది.

Mr. Deputy Speaker :—He has given unqualified apologies also.

Adoption of the Seventh Report of the Committee of Privileges :

Sri K. Bapiraju, (Member, Committee of Privileges):—Sir, I beg to move:

"That the Seventh Report of the Committee of Privileges presented to the House on 20th November, 1981 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is:

"That the Seventh Report of the Committee of Privileges presented to the House on 20th November, 1981 be taken into consideration."

The motion was adopted and the Seventh Report of the Committee was considered

Sri K. Bapiraju :—Sir, I beg to move:

"That the House agrees with the recommendations contained in the Report."

Mr. Deputy Speaker:—Motion moved.

The question is:

"That the House agrees with the recommendations contained in the Report."

The motion was adopted and the House agreed with the recommendations contained in the Report

GOVERNMENT BILL

The Andhra Pradesh Godavari Barrage Cess Bill, 1980
(L.A. Bill No. 28 of 1980)

The Minister for Major Irrigation (Sri G.V. Sudhakar Rao) :—Sir, I beg to move:

"For the continuance of the Andhra Pradesh Godavari Barrage Cess, Bill. 1980".

Mr. Deputy Speaker :—Motion moved.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:—అధ్యక్షా, చిన్న క్లారిఫికేషను మంత్రిగారు చెప్పాలి. ఇంకా ఫైనలుగా చేయడం జరగ లేదు. కమిటీ వేసుకొని నిర్ణయం తీసుకుందామనుకున్నాము. మీరు విధించబోతున్నారా? ప్రస్తుతానికి ఏమి లేదుగదా?

Mr. Deputy Speaker :—The House may make a Special order for the continuance of the Bill. This is for continuance.

The question is :

"That the Andhra Pradesh Godavari Barrage Cess Bill, 1980 be continued."

The motion was adopted.

MESSAGE

Mr. Deputy Speaker :—I have received the following message from the hon. Chairman Legislative Council.

"In accordance with rule 147 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1981 (L.A. Bill No. 31 of 1981) as passed and agreed to by the Legislative Council on the 20th November, 1981 with out any amendment and signed by me".

Chairman,
Legislative Council."

STATISTICS FOR THE MEETING OF THE ASSEMBLY

Mr. Deputy Speaker:—Here are the Statistics for the Meeting of the Assembly from the 4th November to 21st November, 1981.

1.	No. of days for which the Assembly sat	14
2.	No. of hours for which the Assembly worked	86 hrs. 48 mnts.
3.	No. of Starred Questions Answered Orally	122
4.	No. of Short Notice Questions Answered	22
5.	No. of Supplementaries	838
6.	No. of answers to Unstarred Questions placed on the Table of the House (printed lists)	100
7.	No. of answers to Starred Questions placed on the Table of the House on 20-11-1981	89
8.	No. of answers to Unstarred Questions placed on the Table of the House on 20-11-1981	32
9.	No. of Speeches made by the Ministers	94
10.	No. of Speeches made by the Members	302
11.	No. of Notices admitted under Rule, 329	33

12. No. of Call Attention notices admitted and Statements made by the Ministers. 27

13. No. of bills passed 17

14. COMPOSITION OF THE HOUSE AS ON 21-11-1981:

Indian National Congress (I)	255
Communist Party of India (Marxists)	8
Lok Dal (Janata–S)	7
Communist party of India	6
Janata	5
Bharateeya Janata Party	3
Majlis-Ittehad-ul-Muslimeen	3
Independents (including one nominated)	5
Vacant	3
Total	295

I thank you for the co-operation given by the Members from various groups. With the permission of the House, I adjourn the House SINE DIE. 1-30 p. m.

(The House then adiourned Sine DIE)

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fourteenth Day of the Ninth Session of the

Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday The 21st November 1981.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Deputy Speaker in The Chair)

MATTERS UNDER RULE 329

Mr. Deputy Speaker:—We will take up matters under Rule 329.

Sri G. Sundararamaiah:—Before taking up the business, with your permission I would like to bring an important subject, viz., Krishna waters-for which notice was given under Rule 329 but it was not admitted.

Mr. Deputy Speaker:—I am not allowing that.

Sri G. Sundararamaiah:—I am not going to say that the decision is wrong. But some more correct decisions should have been mentioned.

Mr. Deputy Speaker:—No, I am not allowing that.

Re: (1) Location of Supreme Court Bench at Hyderabad.

Sri E. Ayyapu Reddy:—I may be permitted to read the statement in English. The proposal relating to the location of the Bench of Supreme Court has been engaging the attention of the Government for sometime past. It has been discussed in the Andhra Pradesh Legislative Assembly on 22-9-1978 when it came up as a non-official resolution and the Legislative Assembly has adopted the following resolution:— "This House recommends to the State Government to move the Central Government for the location of a Bench of the Supreme Court in the South, preferably at Hyderabad for serving the needs of the litigant public of the Southern States."

The above resolution has been communicated to the Government of India for necessary action. The resolution has been sent to the Central Government as Article 130 of the Constitution of India empowers the Chief Justice of India to appoint any place other than Delhi for sitting of the Supreme Court with the approval of the President of India. Subsequently our Chief Minister himself took up the matter with the Minister for Law, Justice and Company affairs, Government of India requesting for the location of a Bench of the Supreme Court at Hyderabad to serve the interests of the public. Organisations like the Bar Council of the State of Andhra Pradesh and the All India Association of Democratic Lawyers, Andhra Pradesh had adopted resolutions demanding the location of a Bench of the Supreme Court at Hyderabad. The resolutions were also forwarded to the Government of India. Later, having understood that an opportunity arose and that the question of location of a Bench of the Supreme Court of India in the southern region of our country was under consideration, the Chief Minister and I brought to the notice of the Chief Justice of the Supreme Court as well as the Union Law Minister the suitability of Hyderabad for the location of a Bench of the Supreme Court. We have emphasised the geographical importance and the infrastructure available here and stressed how eminently Hyderabad is suited for this purpose. We offered to make available suitable buildings also for the location of the Bench and also to extend all required facilities. Our views will certainly be taken into account. It will thus be seen that the Goverment of Andhra Pradesh are quite prompt and have taken all possible action in this matter and will continue to pursue this

8-40 a. m. శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—మంత్రిగారు వివరంగా చెప్పడం జరిగింది. దాని వాస్తవ పరిస్థితి కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టు బెంచి దక్షిణాదిన అల్ మోస్ట్ మద్రాసులో పెట్టటానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ అన్నీ తమిళనాడు సిద్ధం చేసి పెట్టిందని, ఇక ఏర్పాటు చేయటమే ఆలస్యమని తెలుస్తున్నది. మన దగ్గర నుండి దానికి సంబంధించిన భవనాలు మొదలైనవి ఏవీ ఇవ్వలేదనే వాదం కేంద్రంనుండి వస్తున్నది. గౌరవనీయ మంత్రులు ఈ విషయంలో తక్షణ చర్య తీసుకుని దానికి కావలసిన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేసి వీలైనంత తొందరగా ఇక్కడ ఏర్పాటు చేయటానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ లేవనే వాదం మన ప్రభుత్వం తరపున ఖండించాము. ఒక సుప్రీంకోర్టు జడ్జికి ఇక్కడ వున్న భవనాలను చూపించాము. వారు సంతృప్తి చెందారు. మద్రాసు వారు ఆఫర్ చేసిన మాట వాస్తవమే కాని హైదరాబాదు కేంద్రంగా వుంటుందనే విషయం ఢిల్లీలో వున్న చాలా మంది పెద్దలు గ్రహించారు. ఒరిస్సా స్టేటు

re : (2) Unlawful custody and inhuman treatment meted out to C P. I. Workers in Ramannapet by the S. I. Police, Madhira.

వారు కూడా సదరన్ రీచ్‌లో స్థానం కల్పిస్తే హైదరాబాదు కేంద్రంగా వుంటుందనే అభిప్రాయంలో వున్నారు. సుప్రీంకోర్టు బెంచి ఏర్పాటు అయితే హైదరాబాదుకు మంచి ఛాన్స్ వుందని నేను చెప్పగలను.

(2) Placing of large scale orders for the supply of drill bits to M/s. Sajanam Enterprises by the Singareni Collieries.

Sri E. Ayyapu Reddy:—Sri Baga Reddy is just on his way to come here. This may be passed over for a little while.

Sri M. Venkaiah Naidu:—Why has the Minister not come in time.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—ఒక్కొక్కసారి విజిటర్సు వస్తూ ఉంటారు. వారికి డిస్‌పోజ్ ఆఫ్ చేసి రావడానికి 5, 10 నిముషాలు ఎక్కువ కావచ్చు. వారు రాకపోతే వారాసు బిజినెస్ ఆగిపోదు కదా మేము చెబుతాము.

Sri M. Venkaiah Naidu:—The Speaker should take notice of the Minister's absence.

re: (2) Unlawful custody and inhuman treatment meted out to C. P. I. workers in Ramannapet, by the S. I. Police, Madhira.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—రూలు 74 క్రింద కూడా ఇదే సబ్జక్టు ఉంది. ఇప్పుడు రెండూ కలిపి కంబైన్డుగా తీసుకుందాము.

శ్రీ పూల సుబ్బయ్య:—అలాగే రెండూ కలిపి ఇప్పుడు తీసుకుందాము. అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో ఇటీవల పోలీసుల దౌర్జన్యాలు పెచ్చు పెరుగుతున్నాయి. వాటికి హద్దు పద్దు లేకుండా ఉన్నాయి. ఈ పోలీసులు అచ్చట జూద గృహాలు నడిపేవారితో, వ్యభిచార గృహాలు నడిపేవారితో, బ్లాక్‌మార్కెటీర్సుతో వత్తాసు అయి ప్రజా జీవితాన్ని కలుషితం చేస్తున్నారు. వారి దౌర్జన్యాలు ఏ విధంగా ఉన్నాయో తెలియజేసే 2, 3 ఘటనలు చెబుతాను. ఖమ్మం జిల్లా మధిర తాలూక రామన్నపేట సర్పంచిని చితకబాదడం జరిగింది. ఆ గ్రామంలో తగాదాలు ఉండవచ్చు. లేవని నేను చెప్పడం లేదు. ఆ తగాదాను పురస్కరించుకొని ప్రకాశరావు, జనార్ధనరావు, ఇంకా 16 మంది సిపిఐ కార్యకర్తలను అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరచకుండా ఆ గ్రామంలోను చుట్టుప్రక్కల గ్రామాలలోను ఊరేగించి తరువాత బోనకల్లు పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళి చితకబాదారు. ఇంతకన్నా దౌర్జన్యం మరెక్కడైనా ఉంటుందా? వారికి సంకెళ్ళు వేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో త్రిప్పారు. వారిని కోర్టుకు అరెస్టు

చేసిన 24 గంటలలో హాజరు పెట్టకుండా దురాగతం చేసారని మనవి చేస్తున్నాను. అట్లాగే ఖమ్మంపాడు స్టేషనులో దౌర్జన్యం. అక్కడి ఎస్. ఐ ఒక స్త్రీని చెరిచాడు. ఖమ్మం జిల్లా మధిర తాలూకాలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. మంత్రిగారు అధికారులు ఇచ్చిన స్టేట్ మెంటును చదవడం కాదు, వెంటనే ఆ అధికారులపైన చర్య తీసుకోవాలి. వారిని ఇక్కడనుంచి ట్రాన్స్ఫర్ చేసి నేను చెప్పిన సంఘటనలు సరైనవా, కాదా అని ఒక సీనియర్ ఆఫీసరు చేత ఎంక్వయిరీ చేయించండి. వారిచేత ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకోకపోతే ఖమ్మం జిల్లాలో రాజకీయ జీవితం తారుమారు అయ్యే ప్రమాదం కూడా ఉందని మనవి చేస్తున్నాను. అక్కడున్నటువంటి పోలీసు అధికారులకు ప్రజలకు తప్పకుండా అంతర్యుద్ధం జరిగేపరిస్థితి కలుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఒక విద్యార్థి, విద్యార్థిని ప్రేమించుకొని పెళ్ళిచేసుకుంటే బోనకల్లు పోలీసు స్టేషను సబ్ ఇన్‌స్పెక్టరు ఆ తాళిబొట్టును తెంపివేశారు. వారు అరాచక పరిస్థితులను సృష్టిస్తున్నారు దానికి కారకులు పోలీసువారు. వారిపైన చర్యలు తీసుకోకపోతే ప్రజలు పెద్దఎత్తున అందోళనకు దిగుతారు లా అండ్ ఆర్డరు ప్రాబ్లం వస్తుందని మనవి చేస్తున్నాను. వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆ తీసుకునే చర్యలను మంత్రిగారు ప్రకటించాలని కూడా కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—నేనుస్టేట్ మెంటు చదివినా వారు అది నిజం కాదని అంటారు. అందుచేత ఆ స్టేట్ మెంటు చదవకుండా చెబుతాను, ఈ గ్రామంలో చాలా కాలంనుంచి పార్టీలు ఉన్నాయి. రాయలసీమలో పార్టీలు ఉంటే పార్టీ గ్రూపు తగాదాలతో పోతారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలలో రాజకీయ పార్టీల తగాదాలుగా దానిని మార్చుకుంటారు. అవి గ్రామంలోని పార్టీ తగాదాలు. వారు కోఆపరేటివ్ ఎలక్షన్సులో కొట్టుకొనడం జరిగింది. రెండు పార్టీలపైన సెక్యూరిటీ కేసులు పెట్టారు. అది ఇంకా ఇన్వెస్టిగేషనులో ఉంది. గౌరవ సభ్యులు సుబ్బయ్యగారు చెప్పినట్లు పోలీసువారు ఎక్స్‌సెస్‌గా బిహేవ్ చేస్తే వాటిని నివారించడానికి చర్యలు తీసుకుంటాము. పోలీసు ఎక్స్‌సెస్ లేదని, ఎటువంటి అక్రమం జరగలేదని స్టేట్ మెంటులో చెప్పారు.

శ్రీ పూల సుబ్బయ్య:—మంత్రిగారికి వచ్చే రిపోర్టులో ఎప్పుడూ అలాగే ఉంటుంది. ఈ న్యూస్ ఆంధ్ర ప్రభలో కూడా వచ్చింది

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—రెండు పార్టీలపైన సెక్యూరిటీ కేసులు పెట్టారు. ఈ పార్టీపైన కేసు పెట్టారు, ఆ పార్టీపైన కేసు పెట్టారు. కోర్టులలో కేసులు పడవాలి. ఇన్వెస్టిగేషను ఇంపార్షియల్‌గా ఉందని గౌరవసభ్యులు అంటే స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ ఇస్తే వాటిని ఇన్వెస్టిగేషను కోసం పంపిస్తాము.

శ్రీ పూల సుబ్బయ్య:— ఆ సర్పంచిని, అక్కడున్నటువంటి తాలూకా న్యాయకుడిని, సిపిఐ కార్యకర్తలను చితకబాదారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—అటువంటిది ఏమీ చేయలేదని చెబుతున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య – అధ్యక్షా, మంత్రిగారు క్రిమినల్ లాయరు కూడా. పోలీసు అధికారులు వ్రాసి పంపించినది కరెక్టు అంటే ఎలాగ?

మిస్టరు డెప్యూటీ స్పీకరు:—స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ చెబితే వారు ఎంక్వయిరీ చేయిస్తామని అంటున్నారు కదా?

శ్రీ పూల సుబ్బయ్య:—ఇప్పుడు ఫలానాచోట, ఫలానా వారిని ఈ విధంగా చేసారని చెబుతూ ఉంటే ఇంకా స్పెసిఫిక్‌గా చెప్పడం ఏమిటి? మంత్రిగారు కావాలంటే ఇస్తాము. సిపిఐ కార్యకర్తలను, ప్రజా సేవకులను సంకెళ్లు వేసి చుట్టుప్రక్కల గ్రామాలలో త్రిప్పి వారికి బెయిల్ ఇవ్వకుండా చితకబాదారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:—వారిని 16వ తేదీన కోర్టులో హాజరుపరిచారు. బెయిలు ఇచ్చారు.

శ్రీ పూల సుబ్బయ్య:—16వ తేదీన ఇది జరిగితే 8 రోజుల తరువాత ప్రవేశపెట్టారు. వారిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేసి ఒక సీనియర్ ఆఫీసరుచేత ఎంక్వయిరీ చేయించండి. ట్రాన్స్‌ఫర్ అనేది పెద్ద పనిష్‌మెంటు కాదు. వారి పైన ఆ విధంగా జరిగిందా లేదా అనే విషయంలో విచారణ చేయించండి. మంత్రిగారు అది అంగీకరించాలి.

Sri E. Ayyapu Reddy:—We will take note of Mr. Subbayya's remark.

Mr. Deputy Speaker:—Regarding matter on No, 4 on the list the members are rot pressing, It is with drawn.

(3) Alleged rape of Smt. Kanakamma, School Teacher, Gilakalagudur, Kurnool Dist.

Sri E. Ayyapu Reddy:—Sir, the main cause for the offence is that the complainant Smt.K. Kanakamma, a Harijan Christain has, not agreed to the compromise mooted by Sri Narayana Reddy with her brother. Sri K. Samuel was beaten and injured on head by Madiga Hanumanthu and Madiga Samuel on 8-9-1981 and this assault was registered in Cr. No. 16/81 under Section 324 IPC of Gudivendla Police Station. In relation Madiga Hanumanthu, Madiga Samuel and eight others looted the House of Smt. Kanakamma on 10-9-1981 at 11-00 P. M. and beat her and her kith and kin. Gold jewels utencils, cash and grain worth about Rs. 10,000/- is alleged to have been stolen by the accused. In this connection, a case in Cr. No. 15/81 under Sections 395, 376 and 342 IPC was registered at Gudivendla Police Station on 20-9-1981 against 10 accused of whom Madiga Samuel and Madiga Hanumanthu and Harijans. Accused Madiga Samuel was

arrested on 11-11-1981 and sent for remand and he is still in judicial custody. Property worth Rs. 100/- was recovered from him. Accused Narayan Reddy, Nageshwar Reddy and Kurva Yellaiah were granted anticipatory bail by the Second Additional Dist. Magistrate, Kurnool on 4-11-1981. In spite of making all out efforts to trace the absconding accused, the remaining six accused are still at large and efforts are being made to apprehend the accused and recover the stolen property. Smt. Kanakamma was got examined by the Medical officer. The clothes of Smt. Kanakamma worn by her at the time of offence were sent for Chemical Examination through the court and the report is awaited. The investigation disclosed that the offence was committed not with any intention to harass the weaker sections, viz., Harijans but only due to personal feud. The chargesheet in this case will be filed after receipt of the Chemical Examiner's report and apprehension of the six more accused. The complainant is staying at Kurnool along with her husband and adequate police bandobast has been made at her residence.

8-50 a. m. శ్రీ బి. సమ్మయ్య:—అధ్యక్షా, ఇప్పుడు ఈ కేసు జరిగిన తరువాత అక్కడ చాల తీవ్రమైన పరిస్థితి ఉంది. అక్కడ వారిని బెదిరించడం అదీ జరుగుతూ ఉంది. మంత్రిగారు బందోబస్తు ఏర్పాట్లు చేశాము అన్నారు. అది పరసనల్‌గా ఉన్నటువంటి గ్రడ్జస్ మూలంగా జరిగింది అని మంత్రిగారు అంటున్నారు. ఏమైనప్పటికీ కేవలం ఆమెకు దిక్కు ఎవరూ ఉండరు ఆమె హరిజన స్త్రీ కదా అని అది జరిగింది. ఇటువంటి సంఘటనలు పోలీసువారు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ కేసు పూర్తి అయ్యేవరకు అక్కడ ఏర్పాటు చేసిన బందోబస్తు ఉంచవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. జ్ఞానప్రకాశం:—అధ్యక్షా, కర్నూలులో రెండు మూడు సంఘటనలు ఇటువంటివి జరిగాయి. ఇద్దరు కాలేజి అమ్మాయిలపైన అత్యాచారం జరిగింది. తరువాత ఒక ఆమెకు చేతులు నరికి మానభంగం చేశారు. ఈ కనకమ్మ నే ఆమె రేప్ చేయబడింది. ఈ రోజులలో ఈ వీకర్ సెక్షన్ టీచర్సుకి ఎవరికి నివాసస్థలం లేదు. ఇళ్ళు అద్దెకు ఇచ్చేవారు కూడా ఎవరూ లేరు. ఆమె విలేజికి కిలోమీటరు దూరములో పొలములో నివశిస్తున్నది. ఒక చిన్న గుడిశ వేసుకున్నది. ఆమె తమ్ముని 7వ తేదీన రాళ్ళతో కొట్టినందుకు రిపోర్టు చేసినందుకు పోలీసులు తమ్ముడిని అరెస్టు చేశారు. తరువాత 8వ తేదీన 20 మంది దుండగులు వచ్చి ఆమెను ఆమె భర్త ఎదుట మానభంగము చేయడానికి ప్రయత్నం చేశారు. ఆమె ప్రక్కన ఉన్నటువంటి వల్లెకు వెళ్ళి రిపోర్టు చేసింది. తరువాత కర్నూలుకి పిలుపు చేయించారు. అక్కడ డాక్టరు రెండురోజులవరకు పరీక్షచేయలేదు. వెంటనే అక్కడకు వెళ్ళిన అమృతరావు కమిటీ కలెక్టరుకి చెబితే 28వ తారీకున మరల ఆమెను హాస్పటల్‌లో చేర్చారు. నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి అనే వారు ఈ దౌర్జన్యంలో ఉన్నారు. మా పార్టీలో ఉండి ఏమీ చెప్పకూడదని ఏమీ లేదు.

అన్యాయం జరిగినప్పుడు మేము తప్పక చెబుతాము. ఈ నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డిలను వెంటనే అరెస్టు చేయకపోతే మేము కూడా ఆత్మసమర్పణ చేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:-వారు చెప్పిన భావాలు రికార్డు చేసుకుంటున్నాము గుర్తుపెట్టుకుంటాము. యాక్షను తీసుకుంటాము. కలెక్టరు, జాయింటు కలెక్టరు, ఎస్ పి.,డి.ఎస్.పి. అంతా వెళ్ళారు. దానిలో డి.ఎస్.పి. వీకర్ సెక్షనువారు.

శ్రీమతి జి. ధనసూర్యావతి:-ఇంతవరకు ఎవరిని అరెస్టు చేశారు?

శ్రీ ఎన్. గజపతిరావు:-ఇంత గొడవ జరిగితే అక్కడకు స్థానికంగా ఉన్న మినిస్టరుగారు వెళ్ళారా?

Mr. Deputy Speaker:—You are making an issue out of it. He also comes from that district.

Sri N. Ganapathi Rao:—But, he is depending upon the reports of the Police people Mr B.G. Prakasam is the Chairman of Civil Liberties Committee. He himself is reporting the matter before you. He is giving the report on police version only. I request the hon. Minister to go there and investigate the matter.

(ఇంటరప్షన్)

ఇంత దారుణంగా జరిగినపుడు, స్థానిక మంత్రిగారు అక్కడకు వెళ్ళి విచారణ జరిపారా?

(ఇంటరప్షన్)

శ్రీ పి. ప్రకాశరావు :—వాళ్లు ఛాలెంజి చేశారు మమ్మెవరూ ఏమి చేయ లేరని. ఒక చెంచువాణ్ణి మీరు అరెస్ట్ చేశారు గాని, అసలైన వారిని అరెస్ట్ చేయలేదు. 9-00 a. m.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ముగ్గురిని అరెస్ట్ చేశాము. రిపోర్టుచేసిన మరు సటిరోజే అరెస్ట్ చేశారు డి. ఎస్. పి. వెళ్ళి కేసు పరిశీలన చేశారు. అది జరిగిన 8 రోజులకు రిపోర్టు చేశారు. కెమికల్ ఎగ్జామినర్ నుండి రిపోర్టు రావాలి. ఇవన్నీ సిరియస్‌గానే చూస్తున్నాము. మీరెంత ఆదుర్దా వెలిబుచ్చారో ప్రభుత్వానికి కూడా తగినంత ఆదుర్దా వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ప్రకాశరావు :—శివ తేదీ రేప్ జరిగింది. 10 వ తేదీ ఆంధ్ర పత్రికలో అడ్మిట్ చేశారు. అదే రోజున కర్నూలుకు షిఫ్ట్ చేశారు. ఇప్పుడు 2 నెలలయింది. తమరు ఏమి చర్య తీసుకొన్నారు ? ఒక ఉపాధ్యాయురాలికి ఘోరం కళంకం అన్యాయం జరిగితే మీరేమి చేస్తున్నారు ? పి. బి. ఐ. కి ఎంక్వయిరీకి గాని కర్నూలు జిల్లాలో ఎంక్వయిరీకి గాని ఈ కేసును అందజేస్తారా ? లేక అదే పోలీసు వారి చేతనే ఎంక్వయిరీ చేయిస్తారా ?

(జవాబు లేదు)

(4) Sale of 400 acres of land by the Gurukul Institution.

Sri E. Ayyapu Reddy :—Sir, the Gurukul Institution....

Sri M. Venkaiah Naidu : —Sir, what happened to the Revenue Minister ?

Mr. Deputy Speaker : —He has taken the permission.

Sri M. Venkaiah Naidu :—Permission to go out during the Assembly session ? What is this ? The other day we have accepted because you said one day, Every day..

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మీ పర్మిషన్ తీసుకొని వెళ్లాలంటారా ?

Sri M. Venkaiah Naidu :— He must take the permission of the House.

Sri E. Ayyapu Reddy :—Permission of the Speaker is there.

Sri M. Venkaiah Naidu :—Even if the permission of the Speaker is there, I take the liberty to say that this is not a good practice to go out of the House every day. Yesterday Seven Ministers were absent. What is this ?

Mr. Deputy Speaker :-The discretionary power of the Speaker...

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—ఒక సబ్‌మిషన్. నేను నిన్న మాట్లాడుతూ కాలింగ్ అటెన్షన్స్‌కు, క్వశ్చన్స్‌కు ఆన్సర్ చేసిన తరువాత వెంకయ్యనాయుడు గారు నన్ను బయటికి తీసుకొని పోయారు. ఆయన పని మీద నేను ఆయన పని చేశాను. అంతలో నేనవరితోనో మాట్లాడుతున్నాను. అంతలో వారు లోపలకు వచ్చి, పేపర్స్ టు బిలెయిడు ప్రక్కన వున్న ఫ్రిండ్సు పెట్టపోతూవుంటే దాన్ని ఆపి అబ్జెక్షన్ పెట్టారు ఏమి న్యాయమిది ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఏదో తప్పు పట్టాలనే ఉద్దేశంతో తప్పు పట్టడం తప్పా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ప్రతి పక్షములో వున్నాను కాబట్టి ప్రభుత్వము చేసే తప్పులను చెప్పడం మా పని.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—వాస్తవానికి ఎలాటి తప్పు లేదూ, ఇదీ లేదు.

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—ఆయనకు పని వుండి నేను నిన్న ఆయన పని మీద బయటకు వెళ్లాను. మరల లోపలకు వస్తే ఎవరో అపితే.....

Sri M. Venkaiah Naidu :—When I am inside, how can the Minister say that I have taken him outside ? He is not such a light weight to be taken away.

శ్రీ పూల సుబ్బయ్య :—అసెంబ్లీ జరుగుచున్న సమయంలో మంత్రులు లేకుండా వుండడం, ఇతరులచే సమాధానాలు చెప్పించడం మంచిది కాదు, ఇది

వరకు ఎన్నోసారులు స్పీకరు గారు ఈ విషయం మీద రూలింగ్ ఇచ్చారు. పదే పదే నేను అసెంబ్లీలో చెబుతున్నాను. ఇది అసెంబ్లీని న్యూనత పరచడం. ప్రజా సమస్యల ఎడల మంత్రులకు ఎంత చులకన, నిర్లక్ష్య వైఖరి వుందో కనబడు తున్నది. అసెంబ్లీ జరుగుచున్న రోజులలో మంత్రులు ఎక్కడకు పోకూడదని వుంది. దీన్ని ఎవరూ ఖాతరు చేయడం లేదు. దాన్ని ధిక్కరిస్తూ వున్నారు. సంబంధించిన మంత్రి జవాబు ఇవ్వడానికి, మరొక మంత్రిచే సమాధానము చెప్పించడానికి భేదముంది ప్రజా సమస్యలను బాగా అర్థము.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—శాసనసభ జరిగేటప్పుడు మంత్రులు ఇక్కడకు రాకుండా ఏదో ఫంక్షన్‌కు వెళ్లడం, బాధపాటైన విషయం. శాసనసభకు తప్పకుండా దాని హూందాతనానికి గౌరవమివ్వాలి.

గౌరవ సభ్యులు:—వారు పెండ్లికి వెళ్లారు.

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు:—పెండ్లి అయిపోయి చాలా రోజులయింది ప్రోగ్రాములో ఏముందంటే "To attend the programmes as arraaged by the Dist. Collector, Nellore. అని అన్నారు. అసెంబ్లీ జరుగుతూ వుంటే జిల్లా కలెక్టరు నెల్లూరులో ఏర్పాటు చేసిన ప్రోగ్రాములు అర్జెంటు అనుందా? Why should they embarass the Speaker?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:—ఈ విధంగా పంక్షన్ వుంది, నేను అటెండ్ కావలసివుందని వారు పర్మిషన్‌కు పెట్టుకున్నారు. 17న పర్మిషన్ తీసుకొన్నారు.

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు:—ఈరోజు 21వ తేది. ఎన్ని రోజులు తీసుకొంటారు.

Sri E. Ayyapu Redy;—You have already given permission.

Sri M. Venkaiah Naidu—Permission for how many days?

Mr. Deputy Speaker—I have given upto 21st.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి:—ఈ మిమాంసతో కాలం ఛేయకం ఎందుకు.

Sri Poola Subbaiah—This practice should not recur.

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు:—45 మంత్రులున్నారు. అందులో ఏడుగురు హాజరు కాలేదు.

श्री शिवलाल : अध्यक्ष महोदय यह ३२६ मोशन जो यहां लाया गया उसका कारण यह है कि ४०० एकर जमीन हकूमत ने इस लिए हासिल की कि गरीबों में तक्सीमा की जा सके लेकिन वहां लोग इस जमीन को बेच रहे हैं। यहां बडा सीरीयस मसला है पब्लिक काज के लिए यह जमीन दी गई थी लेकिन लोगों को वह जमीन बेची जारही है। इसके पीछे एक बडा स्कैंडल है। वह जिम्मेदार लोग इसका मिसयूज कररहे हैं और पैसा कमा रहे हैं।

re : (5) Delay in execution of second phase of Sreeramsagar project.

Sri E. Ayyapu Reddy:- Sir, we congratulate the Member for bringing this to our notice. Anyhow, there appears to be some mistake. The Gurukul institute was not allotted any land by the Government either at Madarpur or Guttala Begumpet village of Rajendranagar taluq. There is also no such proposal under consideration. However, an enquiry made by the Tahsildar revealed that the Gurukul institution Ghatkesar is holding patta lands in Ijjatnagar and Khammammet villages of Rajendranagar taluq and that the President of the Institution has sold away these lands. If these assigned lands have been sold away unauthorisedly against the Conditions of the assignment, the Government will certainly take serious and severe action and prosecute them for violating the conditions of the assignment. We are thankful to Mr. Shivlal for bringing this to the notice of the Government.

(Matter under Rule 329, on No 7 of the list was not pressed)

9-30 a. m re:-(5) Delay in the execution of II Phase of Sreeramasagar Project.

శ్రీ జి. వి. సుధాకర్ రావు :— శ్రీరామసాగర్ ప్రాజెక్టు విషయం రూలు 329 క్రింద ప్రశ్నలు తొందరగా సమాధానం అడగడంవల్ల దీనికి తెలుగు అనువాదము కాలేదు. అందువల్ల మీదు నా సమాధానం ఇంగ్లీషులో చదవడానికి అనుమతి కోరుతున్నాను.

"A scheme report for Sriramsagar Project Stage II at an estimated cost of Rs.202.97 crores was sent to the Central Water Commission, Government of India in February, 1980 by the Government of Andhra Pradesh. The Sriramasagar Project Stage II envisages extension of the Kakatiya canal from Km. 235 to 349 giving an additional irrigation potential of 7.90 lakh acres in the districts of Warangal, Khammam and Nalgonda, The Project report is presently under examination of the Central Water Commission. The Central Water Commission has communicated comments on hyrdrological aspects and also on other aspects such as financial, irrigation, canals, cropping pattern etc. during July-September, 1980. The Central Water Commission has commented that the yield of 200 Tmc. worked out by the State is on the high side and consequently the utilisation plan of the project is also on the high side.

Replies to the comments on hyrdrology, reestablishing the net yield at Sriram sagar project at 200 Tmc. were sent to the Central Water Commission in February, 1981. Replies to the comments on other aspects are being attended to. Replies to other aspects other than hydrology can be finalised and submitted to the Central Water Commission on receipt of clearance of the

hydrological aspect. The Central Water Commission has sent further comments while seeking clarifications with their letter dated 9-11-1981 which are being attended to. The question of providing funds for the Sriramasagar Project Stage II can be considered after the schem is cleared by the Government of India. The State Government are keen for taking up the works of the Sriramasagar Project Stage II as quickly as possible and they will make every effort to obtain the clearance of the Government of India expenditiously.

శ్రీ బి. ప్రసాదరావు :—ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు మంత్రిగారు శ్రీరామపాదసాగర్ నీరు వస్తుంది అన్నారు. ఆ నీరు ఆ జిల్లాలలో ఎన్ని వేల ఎకరాలకు వస్తుంది? ఆ నీరు ఎన్ని మైళ్లు ఆ జిల్లాలలో ప్రవహిస్తుంది ?

శ్రీ జి.వి. సుధాకరరావు :—పర్టిక్యులర్స్ నాదగ్గర యిప్పుడు లేవు. తరువాత గౌరవ సభ్యులకు అందజేస్తాను.

శ్రీ వి. జనార్ధనరెడ్డి :—మంత్రిగారు పోచంపాడు ప్రాజెక్టుకు క్లియరన్స్ సెంట్రల్ గవర్నమెంటునుంచి రావాలన్నారు. అసలు ఆ ప్రాజెక్టుకు క్లియరన్స్ ఎన్నడు వస్తుంది? మీరు క్లియరన్స్ రానిదే మొదటి దశ ప్రాజెక్టుకు పని ఎట్లాగ మొదలు పెట్టారు. అందువల్ల రెండవదశ క్లియరెన్సు కూడా సెంట్రల్ గవర్నమెంటునుంచి వచ్చి ఉంటుంది.

శ్రీ జి.వి. సుధాకరరావు :—సెకెండు స్టేజికి శాంక్షన్ అయితే వాకూ సంతోషమే. కాని అది శాంక్షన్ కాలేదు. ఈ శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు చాలా చరిత్ర ఉంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఆ చరిత్ర అంతా ఇప్పుడు మంత్రిగారు చెబితే ఈ రోజు టైము పోతుంది.

శ్రీ వి. సుబ్బయ్య :—శ్రీరామసాగర్ సెకండు స్టేజ్ ఏ స్టేజ్‌లో ఉంది? అది శాంక్షన్ కావడానికి ఏమి చర్యలు మంత్రిగారు తీసుకుంటున్నారు?

(సమాధానం లేదు)

శ్రీమతి ఎం. స్వరాజ్యం :—మంత్రిగారు సంతోషిస్తామని చెబుతున్నారు. మొదటి దశ ఎప్పుడు పూర్తి అవుతుంది? రెండవ దశ ఎప్పుడు ప్రారంభం చేస్తారు? సెంట్రలు గవర్నమెంటునుంచి ఎప్పుడు క్లియరెన్సు వస్తుంది అనేది మంత్రిగారు చెప్పడంలేదు.

శ్రీ జి. వి. సుధాకరరావు:—నేను ఇంగ్లీషులో చదివాను కాబట్టి. ఆమెకు అర్థం కాలేదు. సెకెండు స్టేజ్ కొరకు సెంట్రల్ గవర్నమెంటులోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ క్లియరెన్సు కావాలి. పోచంపాడులో 200 టి. ఎం. సి. నీరు లభ్యం అవుతుందో కాదో చూసుకొని వారు క్లియరెన్సు యిస్తారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు మొదలు ఆ

విషయంలో శ్రద్ధ పెట్టవలసి. ఇపుడు పోచంపాడు ప్రాజెక్టు కట్టడానికి రెండవ దశ శాంక్షన్ కావడానికి గోదావరి నదిలో నీరు లభ్యం అవుతుందో కాదో అనేది వారు ముందు చూసుకోవాలి. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు యీ విషయంలో కొన్ని సందేహాలు వ్యక్తము చేస్తే వారికి సమాధానం యివ్వడానికి లెటర్స్ వ్రాయడం జరిగింది. ఇంకా ఇతర సమస్యలు కూడా చాలా ఉంటాయి కాబట్టి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు మనలను అడిగి సందేహాలు తెలుసుకుంటున్నారు. తరువాత యీ రెండవ దశ శాంక్షన్ అయితే 8 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. రెండవదశ పూర్తి కావడానికి 200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఆ పనిని ఎప్పుడు మొదలు పెడతారు. సెకెండు స్టేజి పని మొదలు పెట్టడానికి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ నుంచి ఎప్పుడు క్లియరెన్స్ వస్తుంది? ఫస్టు స్టేజి ఎప్పుడు పూర్తి అవుతుంది?

శ్రీ జి. వి. సుధాకరరావు:—రెండవ దశకు ఎపుడు క్లియరెన్స్ వస్తుందో చెప్పలేను కాని మొదటి దశ పని మాత్రం వచ్చే సంవత్సరం ఉగాది నాటికి పూర్తి అవుతుందని చెబుతున్నాను. రెండవ దశ విషయంలో కూడా సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారిని తొందర చేస్తున్నాము. దాని విషయంలో తొందరగానే పని ప్రారంభం చేస్తామని అనుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—మీకు 200 టి.ఎం.సి. వాటర్ గోదావరిలో ఉందో లేదో అనుమానం అంటున్నారు. మీరు అటువంటి పరిస్థితులలో గోదావరి వాటర్ ను కృష్ణానదిలో కలుపుతామని ఎట్లాగు అంటున్నారు. ఇది అంతాకూడా విచిత్రంగా ఉంది.

శ్రీ జి. వి. సుధాకరరావు:—ఇందులో విచిత్రము ఏమీలేదు. ఇక్కడ శాసనసభ్యులు తగిన శ్రద్ధ తీసుకొని దీనిమీద ఆలోచన చేయలేదు. గోదావరి నది ఎక్కడ పుట్టింది? ఏ ప్రాంతంలో ప్రవహిస్తున్నదీ, అది ఎక్కడకు చేరుతున్నదీ యివన్నీ తెలుసుకుంటే నీరు ఏ ప్రాంతంలో ఎక్కువ ఉంటుంది అనేది తెలుస్తుంది. ఇవన్నీ మీకు యిక్కడ తెలియజెస్తే చరిత్ర చెబుతున్నానని అంటారు.

శ్రీమతి ఎం. స్వరాజ్యం:—మంత్రిగారు మనకు యీ గోదావరి, కృష్ణా నదులలో ఎన్ని టి. ఎం. సి. వాటర్ ఉంది ఎంత మనకు వాడుకునేందుకు యిస్తున్నారు అనేది చెప్పడం లేదు

శ్రీ జి. వి. సుధాకరరావు:—ఈ సభలో అమ్మగారు ప్రశ్న వేసినది ఏమిటంటే యీ గోదావరి నీరును మా మూసీనది రిజర్వాయరులోకి ఎప్పుడు తీసుకువస్తారనేది యీ వరకు ఆమె అడిగారు. దీనికి సంబంధించిన వాటర్ ట్రిబ్యునల్ ఎలాటు చేసిన ప్రకారం గోదావరి బేసిన్ నుండి కృష్ణా లోనికి నీరు తరలించాలంటే యితర స్టేట్స్ కర్నాటక మొదలైన వాటితో సంబంధం ఉంది. ఇపుడు ఆమె అడిగినది మూసీ రివర్ లోకి నీరు రావడం విషయంలో యీ పోచంపాడు ప్రాజెక్టు పూర్తి అయితే ఆ రిజర్వాయరులోనికి నీరు వస్తుంది.

re : (6) Extension of Lease for the Ritz Hotel Buildings

శ్రీ డి. కొండయ్య చౌదరి :—నిన్న షార్ట్ నోటీస్ క్వశ్చన్‌కు జవాబు 9-20 a.m.
చెప్పడం జరిగింది. దానిలో ఏదైనా అసంపూర్తి ఉంటే, అసక్రమంగా ఉంటే, యాంబిగ్యుయటి ఉంటే-this should have been raised under rule 70 for half an hour-discussion. That is the procedure. Instead of doing that, in your inherent power, you were pleased to permit this under rule 329 which is not warranted. అటువంటప్పుడు షార్టు నోటీస్ క్వశ్చన్‌కు అర్జంట్ పబ్లిక్ యింపార్టెన్స్ ఉంటేనే మీరు ఎడ్మిట్ చేసి ఉంటారు.

(యింటరప్షన్)

329 మరల అడ్మిట్ చేశారు. నాకు నిన్న సాయంకాలం 5 గంటలకు నోటీసు అందినది. ఎడిషనల్‌గా యిన్‌ఫర్మేషన్ తేవడానికి కూడ అవకాశం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. రెండవది, ఈ మాటర్ సబ్‌జుడిస్‌లో వున్నది. కాబట్టి నేను బేర్ ఫాక్ట్స్ యివ్వడానికి వీలు ఉంటుంది. కాని యితర విధంగా యివ్వడానికి వీలు లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. నేను స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేశాను. ఏమైనప్పటికి ఈ సాంప్రదాయం సరిగాదేమోనని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—పాయింట్ ఆఫ్ ఆర్డర్. 329 క్రింద మిమ్ముల్ని క్వశ్చన్ చేసి మీ చాంబర్‌లో సబ్‌మిట్ చేయవచ్చు. మన బిజినెస్ అడ్వయిజరి కమిటి తీసుకొన్న నిర్ణయం బట్టి మీరు కరెక్టుగా అడ్మిట్ చేశారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—అర్ధ గంట డిస్‌కషన్ పెట్టుకొనే దానికి అనుమతించి ఉండవచ్చు నన్నారు. మన సెషన్ ఎడ్జర్న్ అవుతోంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అర్ధగంట డిస్‌కషన్ అంటే మూడు రోజులు పడుతుంది. రూల్ 70 క్రింద మూడు రోజుల ముందు నోటీసు యివ్వాలి. That is why in his wisdom, the Speaker agreed to admit it under rule 329.

Mr. Deputy Speaker :— Using my discretionary power and as the Hon. Members also specified that the answer was not complete yesterday, I thought I could bring it under rule 329 and I have allowed it.

శ్రీ పి. సుందరయ్య :— మీరు చేసినది తప్పు ఏమి కాదు. నిన్న అనుకొన్నాము. షార్టు నోటీసు క్వశ్చన్ వచ్చిన దానిమీద డిస్‌కషన్స్ వచ్చినాయి. ఈ రోజు క్వశ్చన్స్ లేకుండా మిగిలిన బిజినెస్ తీసుకుందాము అనుకొన్నాము. క్వశ్చన్ అవర్ సస్‌పెండ్ చేశాము. ఆ పరిస్థితులలో రూల్ 329 క్రింద రావలసి వస్తున్నది. మిమ్ముల్ని అడిగాము. ఇప్పుడు అది కాకుండా సబ్‌జుడిస్, యింకా ఏవేవో ఎక్స్‌ప్లనేషన్ యిచ్చారు. ఆయన దృష్టిలో సబ్‌జుడిస్ అయితే మా దృష్టిలో కాకపోవచ్చు. మీ దృష్టిలో కాకపోవచ్చు. ప్రొసీజర్‌లో ఏమైనా అబ్జక్షన్స్ ఉంటే చాంబర్‌లో మీ దగ్గరకు వచ్చి చెప్పాలి తప్ప మీ రూలింగ్‌ను క్వశ్చన్ చేస్తూ నిన్న సభలో అంగీకరించిన దానిని క్వశ్చన్ చేస్తూ యిది చేయండి అని ఆయనకు ఎవరు ఎడ్వయిజ్ చేశారో, వారి డిపార్టుమెంటు ఎడ్వయిజ్ చేసినదో,

యింకెవరు చేశారో అది మాత్రం సత్యంగా లేదు. వారు ఏదో స్టేట్‌మెంటు చదువుతాము అన్నారు. 329 ప్రొసీజర్ ఏమంటే-ముందు మేము చెప్పడం, తరువాత ఆయన చెప్పడం దానిమీద కొన్ని క్వశ్చన్స్ క్లారిఫై చేయడం. మేము దానిని కూడ యిన్‌సిస్టు చేయడం లేదు ఆయన స్టేటుమెంటు చదివేసి యింత కన్న ఏమి చెప్పలేను అంటే మాకు మీ ప్రొటెక్షన్ కావలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. వారిని స్టేట్‌మెంటు చేయనివ్వండి. క్రొత్త సంగతులు ఏమి చెపుతారో చూద్దాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— వారి స్టేట్‌మెంటులో నిన్న చాలా వరకు చెప్పారు. ఏ కారణాల మీద సిటి సివిల్‌కోర్టు యింజక్షన్ ఉత్తరువు జారీ చేసినది? కేసు మెరిట్సులోకి పోవడం లేదు. ఫాక్ట్స్ ఏమిటి? ఏమి ప్రెజెంట్ చేశారు ఆయన దేనిమీద వారు మంజూరు చేశారు? కేవియట్ ఎందుకు ఫైల్ చేయలేదు? విషయం ముందు తెలిసినది కాబట్టి అది సబ్‌జుడిస్ ఎందుకు అవుతుంది?

శ్రీ డి కొండయ్య చౌదరి :—సబ్ జుడిస్ అని చెప్పలేదు. సబ్ జుడిస్ కాబట్టి ఫాక్ట్సు జాగ్రత్తగా యివ్వవలసి వస్తుందని చెపుతున్నాను. I am not taking shelter under the principle of sub-judice

శ్రీ ఎమ్. శ్రీనివాసరావు :—ప్రభుత్వం వైపు నుంచి లీజ్ యివ్వవద్దని నిర్ణయించడం చాల సంతోషకరమైన విషయం. రిట్జు హోటల్ లీజ్ హోల్డర్ 10 వేల రూపాయలు లీజ్ ఎమౌంట్ కొరకు అతను సాధించకోడానికి ఎంతో కృషి చేస్తారని తెలుసు. కోర్టుకు కూడ వెడతారని తెలుసు. ఈ విధంగా తీవ్రమైనటువంటిది జరుగుతున్నప్పుడు ప్రభుత్వంవైపు నుంచి మన గవర్నమెంట్ ప్లీడర్స్‌ను ఎలర్టు చేసి కేవియట్ వేయించాల్సింది. ఇంజక్షన్ ఆర్డర్ వచ్చి రెండు మాసాలు అయింది. రెండు మాసాలు అయినప్పటికి యింజక్షన్ ఆర్డర్ వెకేట్ చేయించడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు అంటే సమాధానం చెప్పలేక పోయారు అందుకే క్వశ్చన్ అవర్ లేదు కాబట్టి రూల్ 329 క్రింద తీసుకు వచ్చారు. దానికి కరెక్టు సమాధానం యివ్వాలి. గవర్నమెంట్ ప్లీడర్ తక్షణమే మీ దృష్టికి తెచ్చినాడా లేదా? ఆయన విద్యుక్త ధర్మాన్ని సరిగా నెరవేర్చినాడా లేదా? ఆ గవర్నమెంట్ ప్లీడర్ సరిగా చేయలేకపోతే యింకొకరిని వేసి అతని పెటిషన్ తీసుకొని కౌంటర్ వేసి ఇంజక్షన్ ఆర్డర్ వెకేషన్ కొరకు పెటిషన్ వేసి, అది కాలేని పరిస్థితిలో అప్పీలుకు పోయేటటువంటి అవకాశం ఉంది, ఇవన్నీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఎంతో నష్టం జరుగుతోందనే అందరి బాధ గమనించండి. కేవియట్ ఎందుకు వేయలేదు. వేయమని ఎందుకు యిన్‌స్ట్రక్షన్స్ పంపలేదు? ఎవరు దీనికి బాధ్యులు? వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? ఇవన్నీ ఆలోచించడం లేదు. రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి నష్టం జరుగుతూ ఉంటే సరైన సమాధానం చెప్పకపోతే ఎలా? వీటన్నిటికి మాకు సమాధానం రావాలి. ఎందుకు ఇలా జరుగుతున్నది,

కోర్టులో పెటిషన్ వేశారా లేదా? స్పష్టంగా అడుగుతున్నాము. స్టే వెకేషన్‌కు ఎందుకు వేయలేదు? వేయకపోతే కారకులు ఎవరు? వారిమీద ఏమి చర్యలు తీసుకుంటారు అనేది స్పష్టంగా చెప్పాలి. ఈ రకంగా చేయడం బాగా ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ జయరాములు :—చిన్న సమస్యకాదు. రెండు కోట్ల రూపాయల విలువచేసే సమస్య రిట్జు హోటల్ లీజ్ మీద యిచ్చారు. 20 సంవత్సరాలు అయిపోయింది. లీజ్ మీద యివ్వకూడదని గవర్నమెంట్ నిర్ణయం తీసుకొన్న మీదట యింత గందరగోళం ఎందుకు జరగాలి? ప్రభుత్వం యొక్క అస్థిని అన్యాయంగా అన్యాక్రాంతంగా చేస్తున్నామనే భావన ప్రభుత్వానికి కలగడం లేదా? దీని విషయంలో సత్వరం చర్యలు తీసుకోవాలి. న్యూ ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్స్ దగ్గర వున్నది. లీజ్‌కు ఎట్లా అయినా పాత వారికి యివ్వాలనే భావన వున్నది. దాని కొరకు ఇంత డిలే చేస్తున్నారు అనే భావమున్నది. సత్వరంగా చర్య తీసుకొని లీజ్ యివ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

శ్రీ డి కొండయ్య చౌదరి —అధ్యక్షా, వారికి మనస్సులో ఏమి వున్నదో నాకు తెలియదు గాని నిన్ననే కాటగారికల్‌గా చెప్పాను. వారికి లీజ్‌కు యిచ్చే ప్రశ్న లేదు. రూ. 10 వేలు కాదు, 14 వేల రూపాయలు నెలకు చెల్లిస్తున్నారు ప్రతి నెల. 30 వ తేదీ దానిని స్వాధీనం చేసుకోవడానికి మనం స్టెప్స్ తీసుకొన్నాము. కాబట్టి నష్టం వచ్చే ప్రశ్న లేదు. సుందరయ్యగారు, వెంకయ్య నాయుడుగారు రెయిజ్ చేశారు. నేను స్టేట్ మెంట్ చదువుతాను. తరువాత వారు ఏదైనా క్లారిఫికేషన్ అడగవచ్చు: ఇదివరకటి హైదరాబాద్ ప్రభుత్వం—హైదరాబాద్‌లోని హిల్‌ఫోర్టు పాలెస్‌ను రిట్జ్ హోటల్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి..

శ్రీ పి. సుందరయ్య :—లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో రిట్జు హోటల్ 12 వేల రూపాయలకు అద్దెకు యిచ్చినట్లు వ్రాశారు.

శ్రీ డి. కొండయ్య చౌదరి .—మొదట రూ. 12 వేలు ఉండినది. అయితే మరల సవరించి 14 వేలకు యిచ్చారు యింక్రీజ్ చేసినారు. అప్పటి నుంచి యిప్పటివరకు ప్రభుత్వం లీజ్ గడువు కాలాన్ని ఎప్పటికప్పుడు పొడిగిస్తూ వచ్చినది. ప్రస్తుతం లీజ్ గడువును 30—9—1981 నాటికి ముగిసిపోతుంది. ఈ గడువు ముగిసే ముందు పై హోటల్ యజమాని మరో 15 ఏండ్ల పాటు లీజ్ కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరు కోరినట్లుగా లీజు కాలాన్ని పొడిగించాలా, లేక ఆ భవనాన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగి వుపయోగించుకోవాలా? అనే విషయం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించింది. ఆ భవనాన్ని ప్రభుత్వం తిరిగి తీసుకోవాలని, విశ్రాంతి భవనాల శాఖ దానిని నిర్వహించాలనే నిర్ణయం తీసుకుని, ఆ నిర్ణయానుసారం రోడ్లు భవనాల శాఖ ఎం. ఎస్. 224 జి. ఒ. లో వుత్తర్వులు జారి అయ్యాయి. ఈ వుత్తర్వుల మీద హోటల్ యాజమాన్యం మరల అపీలు పెట్టుకున్నది. ప్రభుత్వం దానిని తిరస్కరించి భవనాన్ని

9-30 a.m.

స్వాధీనపరచుకోవాలని భవనాల శాఖ చీఫ్ ఇంజనీరుకు ఉత్తర్వులు జారీ చేసినది. ఆయన 30-9-81 సాయంత్రం-అంటే ఆ రోజున ఎండ్ అవుతున్నది కాబట్టి-ఆ సాయంత్రం భవనాన్ని స్వాధీనం చేసుకునే నిమిత్తం కేంద్ర భవనాల డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిని పంపించారు. ఈ ఉత్తర్వుల వలన ఇబ్బంది పడిన హోటల్ యాజమాన్య హైదరాబాద్ సిటీ సివిల్ జడ్జి కోర్టులో, అదనపు న్యాయమూర్తి సమక్షములో సివిల్ దావా దాఖలు చేశారు. 30-9-81 నాటికి లీజు గడువు పూర్తి అవుతూ వుండగా ఒక రోజు ముందుగా-అనగా, 29-9-81వ తేదీన ఇంటిరమ్ ఇంజెక్షన్ ఎక్స్‌పార్టీగా తీసుకొచ్చారు. 30-9-81 వతేదీన రిట్జు హోటల్ యాజమాన్యం వారు ఎడ్వకేట్ ద్వారా యీ ఉత్తర్వులు ప్రభుత్వానికి, భవనాన్ని స్వాధీనం చేసుకునే నిమిత్తం అక్కడ వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారికి అందజేయడం జరిగింది. అందువలన, భవనాన్ని స్వాధీనపరచుకోవడానికి వీలు పడలేదు. అఫిడవిట్, డిక్లరేషన్ పత్రాలు, ఇంటిరమ్ ఇంజక్షన్ గవర్నమెంటు వారికి 17-10-81వ తేదీన అందాయి. 20వ తేదీన వాటిని చీఫ్ ఇంజనీరుకు పంపించారు. ఆయన 2-11-81 నాటికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు పంపించారు. ఈ విషయం జరుగుతున్న దృష్ట్యా, స్వల్పకాలిక వాయిదా కొరకు ప్రభుత్వ న్యాయవాది కోరారు. 3-11-81న కేసు విచారణ చేయవలసినదిగా కోర్టు నిర్ణయించినందువల్ల ఆ తేదీలోగా కౌంటర్ దాఖలు చెయ్యడానికి సమయం అతితక్కువ అయినందువల్ల-కోర్టు 3-11-81 నాటికి, విచారణ వాయిదా వేసింది-భవనాన్ని స్వాధీనపరచుకోవడానికి వీలుగా తదుపరి చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. కేసును త్వరగా విచారణకు తెప్పించి, స్టే ఉత్తర్వులను ఖాళీ చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. హోటల్ యాజమాన్యం నుంచి భవనాన్ని తిరిగి తీసుకుని ప్రభుత్వ కార్యకలాపాకు దానిని వుపయోగించుకోవాలని ప్రభుత్వం యిదివరకే నిర్ణయించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసినందువల్ల యిందులో ప్రభుత్వానికి నష్టం వచ్చే ప్రసక్తి లేదు. భవనాన్ని స్వాధీనం చేసుకునే విషయంలో కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎట్టి జాప్యం జరగలేదు. పై ఉత్తర్వులను ఖాళీ చేయించనందువల్ల ఇంటిరమ్ ఉత్తర్వుపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అపీలు చేయలేకపోయింది. మన ఇంజనీరు 30న అక్కడకు వెళ్ళారు, స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఈ ఎక్స్‌పార్టీ ఇంటిరమ్ ఇంజక్షన్ మనకు నోటీసు లేకుండా ఇచ్చారు. 2 నుండి 4 వరకు సెలవులు వున్నాయి. మళ్ళీ 6 నుండి 11 వరకు సెలవులు వున్నాయి. 17న మనకు అందాయి. అందిన వెంటనే, 20వ తేదీన చర్యలు తీసుకోమని ఇంజనీర్లకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. వారు పోయి ప్లీడరుకు చెప్పడం జరిగింది. వారు పోయి-మాకు ఇంత వ్యవధి అవసరం లేదు; తక్కువ వ్యవధిలోనే వాయిదా వెయ్యండి, 3.12 వరకు వెయ్యవలసిన పని లేదు-అని చెప్పారు. ఐనప్పటికి, కోర్టువారు 3-12వ తేదీకి వాయిదా ఆర్గ్యుమెంట్సుకు కూడా, వేశారు. అందువల్ల ఎట్టి జాప్యం ప్రభుత్వం వైపు నుంచి జరగలేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతోనే జి. ఓ. పాస్ చెయ్యడం జరిగింది. స్వాధీన పరుచు

కోవడానికి ఇంజినీర్లను పంపించడం జరిగింది కాబట్టి, ఎటువంటి జాప్యం మా వద్ద జరగలేదని మనవిజేస్తున్నాను. 8-12వ తేదీకి ఫైనల్ ఎఫిడవిట్ యాండ్ వెల్ యాబ్ అర్గ్యుమెంట్సు అని చెప్పారు. అందువల్ల, శీఘ్రమైన చర్యలు తీసుకుని ఇంజక్షన్ వెకేట్ చేయించడానికి ప్రయత్నిస్తున్నాము. రెండవది-సుందరయ్యగారు హైకోర్టుకు పోగూడదా? అన్నారు లీగల్ ఒపినియన్ ఏమంటే-జడ్జి కోర్టులో వున్న ఎక్స్‌పార్టీ ఇంజక్షన్ సెట్ ఎసైడ్ చేయడం, లేక ఫర్మనెంటుగా చేసిన తరువాతనే దానిపై హైకోర్టుకు పోవడానికి అవకాశం వున్నదని, లేకపోతే లేదని లా వారి అభిప్రాయం. అందుచేత, ఒకవేళ అట్లా జరిగితే, వెంటనే మేము హైకోర్టుకు పోయి దానిని వెకేట్ చేయించడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తామని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఏ కారణాలు చూపించి సిటీ సివిల్ కోర్టు వారికి శాశ్వతిక ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది? అని అడిగాము. దానికి మంత్రి గారు సమాధానం చెప్పలేదు.

శ్రీ దివి కొండయ్యచౌదరి :— వారు చాలా కారణాలు చెప్పారు-అవి చాలా స్వల్పమైనవి; అసలు కారణమేమంటే-వారు ఎంటర్ అయిన ఎగ్రిమెంటులో ఒక క్లాజు వుంది - 10 (b)That on 1-10-1981 it shall be put open both to the Government and the lessee to enter into fresh agreement to have extension of lease to enable them so desire. ఈ క్లాజు క్రింద వారు ఇంటెరిమ్ ఇంజక్షన్ కోరారు.

Sri M. Venkaiah Naidu :—If both of them agree the party may approach the Government and it may turn down the request.

శ్రీ దివి కొండయ్య చౌదరి :— వారు ఈ క్లాజు క్రింద ఫైల్ చేశారు. వారిచ్చే ఇంటర్‌ప్రెటేషన్ ఏమంటే - 'షుడ్ ఇదర్ ఆఫ్ దెమ్ డిజైర్' - కాబట్టి మాకు ఎగ్రిమెంటు చేసుకోవడానికి అవకాశం వున్నదని వారు చెబుతున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇది చాలా విచిత్రమైన ఎగ్రిమెంటులాగా వుంది. అవతల యిష్టపడితే రెండు వేలసంవత్సరాల వరకూ పొడిగిస్తారా? కోర్టు ఇంజంక్షన్ యిస్తూ-ఫలానా కారణం చేత యిస్తున్నాము-అని ఏమి కారణం చెప్పారో అది చెప్పండి.

శ్రీ దివి కొండయ్యచౌదరి :— వారు కారణాలు చెప్పలేదు. ఇంజక్షన్ ఆర్డరు చదువుతాను — Sri K. G Kanna Biran, Advocate for petitioner/plaintiff and upon reading the petition of the said petitioner/plaintiff in his matter filed this the 29th day of September 1981. and upon hearing the argument perusal of material papers, affidavit in support thereof the court doth order interim injunction is awarded, against you the respondent/defendant preventing you from dispossessing the suit premises etc. ఈవిధంగా ఇచ్చారు. ఇందులో వారు కారణాలేమి చెప్పలేదు.

శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా, ఈ ఇంటెరిమ్ ఇంజంక్షన్-మూట్ పైల్ చేసేటప్పుడు వెంటనే గవర్నమెంటుకు నోటీసు యిచ్చారా, లేదా? ఇంటెరిమ్ ఇంజంక్షన్‌కు దాఖలు చేసినప్పుడు కోర్టు వారు గవర్నమెంటుకు ఏమైనా నోటీసు యిచ్చారా? ఇస్తే, దానిపై గవర్నమెంటు ఏమి చేసింది? ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ అంటున్నారు కాబట్టి నోటీసు యివ్వలేదనే అర్థమవుతున్నది. నేను లాయరును కాను, మంత్రిగారు బాగా అనుభవం వున్న క్రిమినల్ లాయరు ఒకటవ తేదీన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి ఆ ఆర్డరుసర్వ్ చేసి, బిల్డింగు స్వాధీనం చేసుకోవడానికి వీలులేకుండా చేశారు అన్నారు. వెంటనే దానిపై ప్రభుత్వం హైకోర్టుకు అపీలు చేసుకోవడానికి అవకాశం లేదా? ప్రభుత్వానికి ఒక చర్య తీసుకోవడానికి అడ్డంకి వచ్చింది, ఆ అడ్డంకిపై - ఇంటెరిమ్ ఆర్డరును వెకేట్ చెయ్యాలని గవర్నమెంటు ఎందుకని అపీలు చెయ్యలేదు?

శ్రీ డి. కొండయ్య చౌదరి :—మనకు కోర్టు ఆర్డరు 17-10-81న సర్వ్ చేసారు. మధ్యలో 11 వ తేదీ వరకు సెలవులు వచ్చాయి. మనకు తరువాత మూడు నాలుగు రోజులు సెలవు వచ్చింది. అందువల్ల వెంటనే చేయడానికి వీలులేకపోయింది. ఎక్స్ పార్టీ ఆర్డరు సెట్ ఎ సైడ్ చేయడమో లేదంటే ఇంజంక్షన్ ఇవ్వడమో జరిగితే తప్ప హైకోర్టుకు వెళ్ళడానికి లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :— లీగల్ పొజిషను అడుగుతున్నాను. నాకు తెలియదు. ప్రభుత్వ ఉద్యోగికి బిల్డింగు స్వాధీనం చేసుకోవాలని ఆర్డరు ఇచ్చారు. మంత్రిగారు చదివిన ఎగ్రిమెంటులోని క్లాజు ఎఫెక్టు ఉండదని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వం కూడా ఇష్టపడినప్పుడే అది వర్తిస్తుంది. రెండు సార్లు పొడిగించడానికి వీలులేదని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. దానికి ఎఫెక్టు ఉండదని అనుకుంటున్నాను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హాండోవర్ చేసుకోడానికి వెళ్లినప్పుడు కోర్టు ఇచ్చిన ఇంటెరిం ఇంజంక్షను ఆర్డరు చూపించి ఉంటారు. దానిపై అప్పీలుకు వెళ్లడానికి అవకాశం ఉందా లేదా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :—కోర్టు ఆర్డరు చూపించి మనకు పొజిషను ఇవ్వలేదు. ఇంటెరిం ఆర్డరును సెట్ ఎసైడ్ చేయవైవా చేయాలి లేదా దానిని అట్లాగే ఉంచనైనా ఉంచాలి. అప్పుడు కాని హైకోర్టుకు అప్పీలుకు వెళ్ళడానికి వీలు లేదు. 17 వ తేదీ వరకు మనకు రాలేదు. 20 వ ఇంజనీరుకు తెలిపారు. మన వైపున జాప్యం లేదు.

శ్రీ పి. సుందరయ్య :—కోర్టు ఆర్డరు కాపీ 17 న కాని రాలేదు, అంతవరకు ఏమీ చేయడానికి లేకపోయింది అన్నారు. ఈ లోపల ఎవరి స్వాధీనంలో ఉన్నట్లు? లీజ్ తీసుకున్న పెద్ద మనిషి క్రింద ఉన్నట్లేకదా. కోర్టు ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ ఇచ్చింది. ఫంక్షనింగ్ ఆఫ్ ది కోర్టు గురించి కూడా మనం కామెంట్ చేయవలసి ఉంటుంది గవర్నమెంటు ప్రాపర్టీని లీజ్‌కు ఇచ్చినప్పుడు లీజ్‌ను ఎక్స్‌టెండ్ చేయము అని పదేపదే చెబుతున్నప్పటికి గవర్నమెంటుకు నోటీసుకూడా లేకుండానే ఇంటెరిం ఇంజంక్షన్ ఇచ్చారంటే

న్యాయ పరిపాలన కాదు, దుర్వినియోగం చేయడం అని చెప్పక తప్పదు. వారికి అధికారం ఉంది, ఇచ్చారు అనుకోండి. మీకు ఆర్డరు చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగికి చూపించి పొజిషను ఇవ్వనప్పుడు కాపీని మీకు కావాలని అడగవచ్చు, తెరాక్స్ కాపీనైనా తీసుకుని ఇవ్వమని అడగ వచ్చు. నేను ప్రభుత్వ ఉద్యోగిని, నాకువచ్చిన ఉత్తరువు ప్రకారం నేను స్వాధీనం చేసుకోవలసి ఉంది, మీరు చూపించే ఆర్డరు జెన్యూన్ అవునో కాదో, మాకు ఇంకా రాలేదు, తెరాక్స్ కాపీ అయినా ఇవ్వండి అని అడిగి ఎందుకు తీసుకోలేదు? తరువాత ఎందుకు తక్షణం స్టే వెకేట్ చేయాలని కోర్టులో దాఖలు చేయలేదు? నేనే ప్రవేటు సిటిజన్‌ను అయితే నా ఆస్థిని మరొకరు ఆక్రమించుకుంటే కోర్టు నేను పొజిషన్ తీసుకోడానికి లేదని ఆర్డరు వేస్తే దానిని క్వాష్ చేయమని పై కోర్టుకు అప్పీలుకు వెళ్ళకుండా ఎట్లా ఉంటాను? ఆ విధంగా ప్రభుత్వం ఎందుకు వ్యవహరించ లేదు? వెన్వెంటనే అర్గ్యూ చేయకుండా మరొక నెల రోజులు ఎందుకు వాయిదా అడగవలసి వచ్చింది? ఆ రకంగా వాయిదా వేయడం కూడా మాలాఫైడీగా చేసారని అనవలసి వస్తుంది సూమోటోగా హైకోర్టు తీసుకోవాలని ప్రభుత్వం తరపున ఎందుకు ఫైలు చేయలేదు? వాకు తెలిసిన సమాచారం ఏమిటంటే ఈ పెద్ద మనిషి నేను వెకేట్ చేస్తాను, నేను హోటలు వ్యాపారంలో ఉన్న వాణ్ణి, ప్రభుత్వం నాకు కన్సెషనల్ రేటుతో వేరే స్థలం చూపిస్తే నేను వెకేట్ చేసి పెడతాను అన్నాడట. ప్రభుత్వం ఆ విధంగా ఇవ్వడానికి అంగీకరించిందట. మంత్రిగారు కాదని తల ఆడించవచ్చు. వారి కంటె పెద్ద అథార్టీయే నాకు చెప్పారు. ఆ విధంగా వెకేట్ చేస్తానని చెప్పి కూడా కోర్టుకు పోయి ఇంజంక్షన్ ఆర్డరు తెచ్చుకున్నాడు. దీనికి అద్దె రు. 12,000 అని చెప్పి మరల రు. 14,000 అని చెప్పారు. వారి నుంచి నష్ట పరిహారం కూడా క్లెయిం చేయవచ్చు. ఈ హిల్ ఫోర్టు పాలెసు భవనం కాక 28914 చదరపు గజాలు స్థలం పట్టణంలో మంచి సెంటర్‌లో ఉంది. దీనికి 14 వేల రూపాయిల అద్దె అంటే ఏమనుకోవాలి? హార్టు ఆఫ్ ది సిటీలో ఉన్న ఇంత భవనం, స్థలం ఈ అద్దెకు దొరుకుందా? ఈ రకంగా ప్రభుత్వం నిద్ర పోతుంటే ఎట్లా? ఆ మనిషిపై తీసుకున్న చర్య ఏమైనా ఉందా? ప్రభుత్వం వెన్వెంటనే చర్య తీసుకుని అతనిని వెకేట్ చేయించి నష్ట పరిహారం కూడా క్లెయిం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. కొండయ్యచౌదరి :—ఇది 1967 లో ఎంటరైన ఎగ్రిమెంటు. అప్పట్లో ఫిక్స్ చేసిన రెంటు. ఆ ఎగ్రిమెంటు ప్రకారం మనం వ్యవహరించవలసిందే కాని మధ్యలో వయలేట్ చేయడానికి అవకాశం లేదు, 80 వ శాతానికి స్వాధీన పరచుకోడానికి ప్రయత్నం చేసాం. తరువాత ఇల్లీగల్ పొజిషన్‌లో ఉంటే పొజిషన్ వచ్చిన తరువాత వారి నుంచి నష్ట పరిహారం రాబట్టుకోవచ్చు. ఒక వేళ మన ఎడ్వకేటు దూరంగా వాయిదా వేయవద్దు, కొద్ది రోజుల వాయిదా చాలును అంటే డిసెంబరు 8 వరకు వాయిదా వేసి ఉండవచ్చు. కోర్టులో ఒక ఆర్డరు పాస్ చేసినప్పుడు మాలాఫైడ్స్ ఎట్రిబ్యూట్ చేయడం ధర్మం కాదు.

మనకు 17 న అందచేసారు. మనం ఎక్కడా ఆలస్యం చేయలేదు. 8వ తేదీన ఆర్గ్యుమెంట్స్ పూరి చేస్తారు తరువాత కోర్టు వారు నిర్ణయం చేస్తారు. దానిని అనుసరించి మనం చేయవలసింది చేస్తాం. కోర్టుకు మాలాఫైడ్స్ ఎట్రిబ్యూట్ చేయడం సబబు కాదు.

శ్రీ ఎం. శ్రీనివాసరావు :—ప్రతి సివిల్ కోర్టులో గవర్నమెంటు ప్లీడర్ వుంటారని మనకు తెలుసు. ఇంజంక్షన్ ఆర్డరు రాగానే దానిని సర్వ్ చేసే లోగా ఇట్లా ఇంజంక్షన్ ఆర్డరు వచ్చింది అని ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవాలి. వారు అయినా యివ్వాలి లేకపోతే తెప్పించుకోవాలి కౌంటర్ వారం రోజుల్లో వేస్తాను అంటే ఏ జడ్జి వద్దు అనరు. గవర్నమెంటు ప్లీడరు చెప్పినా అంత దూరము వేశారనేది నిజము కాదు. వారం రోజులలో కౌంటర్ వేస్తాను అంటే ఏ జడ్జి వద్దు అంటారు ? గవర్నమెంటు ప్లీడర్, ప్రభుత్వ ప్రతినిధులు వెంటనే కదిలి కౌంటర్ వేయడానికి తగిన చర్యలు తీసుకోకపోవడమే ఆలస్యానికి కారణము 2 నెలలు జరిగినా ఇంకా కౌంటర్ వేయలేని దుస్థితిలో వున్నాము అనేది గమనించక సమర్థించడానికి ప్రయత్నం చేస్తే సరియైన విధానం కాదనేది గమనించాలి.

శ్రీ డి. కొండయ్య చౌదరి :— గవర్నమెంటు ప్లీడర్ అక్కడున్న సమాచారం చెప్పారు. అడ్వకేట్ స్టేట్ మెంటుకు నేను డాట్ చేయలేను. ఆలస్యము ఏమీ చేయలేదు. 11 వ తేదీ వరకు శలవులు 17 వ తేదీన అందినది. ఈ ఆర్డరు 5 లోపల తీసుకురావాలని అంతకు ముందు డి.ఎస్. ప్రయత్నం చేశారు. శలవులవల్ల రాలేదు. 17 న అందినది. తరువాత చర్య తీసుకున్నాము. ఎలాంటి ఆలస్యము లేదు. ఎలాంటి దురుద్దేశ్యముతో చూడవలసిన అవసరం లేదు

శ్రీ ఎం. ఓంకార్ :— రిట్జ్ హోటల్ వారు గవర్నమెంటుకు నోటీసు ఇచ్చారు. మనకు తెలియకుండా ఇంజంక్షన్ ఆర్డరు యివ్వకూడదని ఎందుకు చేయలేదు ?

శ్రీ డి. కొండయ్య చౌదరి — ప్రభుత్వం జి. ఓ. పాస్ చేసిన తరువాత మరల వారు అప్పీలుకు పెట్టుకొనడం జరిగింది. ఆ అప్పీలు రిజెక్టు చేసిన తరువాతనే...

Sri M. Omkar :— Why did not intervene at that stage ? That was the point we put forth yesterday.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు —సివిల్ వ్యవహారములో ప్రైవేటు వ్యక్తి అయితే నెగోషియేషన్స్ జరుగుతున్నప్పటికి అడ్వకేట్ ని ఎలర్ట్ చేసుకొని పిటిషను వేసేవారు ఇక్కడ మన అడ్వకేట్ నిద్రపోతున్నారా ? గవర్నమెంట్ నిష్క్రియ రిటీ పైన క్వశ్చన్ కాదు. There is some collusion at some stage Otherwise, this would not have happened. 10,000 రెంట్ వచ్చేది విడిచిపెడతారా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— ఇందులో కొల్యూజన్ ఏమీ లేదని కేట గారికల్ గా చెప్పగలను. We have taken a firm stand that we shall take over the premises and we have sent our Executive Engineer there to take possession also.

శ్రీ గోతు లచ్చన్న :— 11 వ తేదీవరకు శలవులని మంత్రిగారు చెప్పారు. వదే వదే ప్రెస్ చేస్తున్నారు. 29 వ తేదీన ఇంజెంక్షన్ సూట్ ఫైల్ చేశారు. 30 వ తేదీన మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కాపీ యిచ్చి ప్రివెంట్ చేశారు. 1 వ తేదీన శలవు కాదని నా నమ్మకము. అసలు 29 న కోర్టులో దాఖలు అయినప్పుడే దానిని గురించి చర్య తీసుకొనే బాధ్యత ప్రభుత్వం పైన వుంది అని నా నమ్మకము. జాగ్రత్త పడ్డామని వారు చెబుతున్నారు. పడలేదని మేము చెప్పకతప్పదు. ప్రభుత్వ చర్యను మంత్రిగా వున్నవారు సమర్థించకపోతే మంత్రిగా వుండడానికి అనర్హులు. ఈ రోజున అసెంబ్లీ వాయిదా పడుతున్నది. ఆ అగ్రిమెంటు కాపీని మాకు యివ్వాలి. ఏ పరిస్థితులలో ఈ బిల్డింగ్‌ను ప్రభుత్వం తీసుకొంటుందనే విషయంలో ఈ సభలో మంత్రిగారు హామీ యివ్వగలరా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— ఈ రోజుకు మేము పాస్ చేసిన జి. ఓ. ప్రకారము....

శ్రీ గోతు లచ్చన్న :— ఈ ప్రభుత్వం వున్నంత కాలము లో అది తీసుకొంటుందనే హామీ యివ్వగలరా ?

శ్రీ డి. కొండయ్య చౌదరి :— జి. ఓ. పాస్ చేశాము స్వాధీనము చేసుకోవాలని చెప్పాము. ఇంజనీరును పంపించాము. ఇంటెరిమ్ ఇంజంక్షన్ లేకపోతే ఈపాటికే స్వాధీనం చేసుకొనేవారము. అగ్రిమెంటు కాపీని సప్లయి చేస్తాను.

re: (7) Lease of Mahboob Mansion

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— మలకపేటలోని మహబూబ్ మేన్షన్‌ని మరుంట్స్‌కి ఎందుకు లీజ్‌కి యిచ్చారు ?

శ్రీ సి హెచ్. హనుమయ్య:— హైదరాబాదులోని మలకపేటవద్దగల 42 ఎకరాల 25 గుంటల విస్తీర్ణముగల మహబూబ్ మేన్షన్ స్థలాన్ని 1980 లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ నివాస, వాణిజ్య భవన సముదాయానికోసము పేకరించినది. రద్దీగా వున్నందువల్ల మార్కెట్‌ను ఉస్మాన్ గంజి నుంచి బదిలీ చేయడానికి వాణిజ్య సముదాయాన్ని నిర్మించడానికి వీలుగా ఈ స్థలాన్ని తమకు యిప్పించాలని 1978 నుంచి హైదరాబాదు మార్కెటింగ్ కమిటీ, మార్కెటింగ్ శాఖ ప్రభుత్వాన్ని అడుగుతున్నది. గృహ నిర్మాణ సంస్థను సంప్రదించి ప్రభుత్వం ఈ అభ్యర్థనను పరిశీలించింది. నివాస సముదాయనిర్మాణానికి 2 ఎకరాలకంటె ఎక్కువ తమకు అవసరం లేదని మిగతా విస్తీర్ణాన్ని వాణిజ్య సముదాయము నిర్మించవచ్చునని గృహ నిర్మాణ సంస్థ తెలియచేసినది. 1980 మార్చి 29న అప్పటి ముఖ్యమంత్రి ఏర్పాటుచేసినసమావేశములో ఈవిషయం చర్చించారు

ఈ సమావేశములో అప్పటి మార్కెటింగ్ శాఖ మంత్రి, మునిసిపల్ వ్యవహారాల మంత్రి, గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రధాన కార్యదర్శి, ఆయాశాఖల కార్యదర్శులు, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. గృహ నిర్మాణ సంస్థ యివ్వచూపిన స్థలాన్ని కార్పొరేషన్ స్వాధీనం చేసుకొని వాణిజ్య సముదాయాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఈ సమావేశములో నిర్ణయించారు. ఆ నిర్ణయం మేరకు మార్కెటింగ్ కమిటీకి దీనిని బదిలీ చేయడానికి ప్రభుత్వం మార్చి 1980లో అనుమతి ఇచ్చింది. 99 సంవత్సరాల దీర్ఘకాల లీజు ప్రాతిపదిక మీద ఈ బదిలీ జరగాలని నిర్ణయించారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా మార్కెటింగ్ కమిటీ 41 ఎకరాల 22 కుంటల స్థలాన్ని 99 సంవత్సరాల దీర్ఘకాల ప్రాతిపదిక మీద స్వాధీనము చేసుకొన్నది గృహ నిర్మాణ సంస్థ ఈ స్థలాన్ని చ.గ. 1 కి 21 రూపాయలు చెల్లించి సేకరించినది. హైదరాబాదు మార్కెటింగ్ కమిటీ గృహ నిర్మాణ సంస్థకు 41.22 కుంటలకుగాను 42, 80,250 రూపాయలు లీజు మొత్తముగా చెల్లించింది. మార్కెటింగ్ కమిటీ ఈ స్థలములో 442 షాప్స్ కమ్ గోడౌన్స్‌కి, వాటర్, లైట్ డ్రెయినేజి, తదితర సౌకర్యాలతో మార్కెట్ సముదాయాన్ని నిర్మించడానికి ఒక పథకాన్ని రూపొందించారు. మార్కెట్ సముదాయ నిర్మాణానికి తయారు చేసిన లే ఔట్ మున్సిపల్ కార్పొరేషన్ 1980 మే నెలలో ఆమోదించినది. షాప్స్ కమ్ గోడౌన్స్‌కి ఉద్దేశించిన 442 ప్లాట్స్ మార్కెటింగ్ కమిటీ వర్తకులకు 99 సంవత్సరాల సబ్ లీజ్ ప్రాతిపదికమీద కేటాయించినది ఈ వర్తకులనుంచి మార్కెటింగ్ కమిటీ చ.గ. 1 కి రూ.42.50 ఫైసల చొప్పున లీజు మొత్తాన్ని చ.గ. 1 కి రూ. 12 లు అభివృద్ధి ఛార్జి క్రింద వసూలు చేసినది. షాప్స్ కమ్ గోడౌన్స్ మూడు అంతస్థుల భవనాలుగా నిర్మించి, క్రింది అంతస్థులను షాప్స్ కమ్ గోడౌన్స్, మధ్య అంతస్థు కార్యాలయాలకు, పై అంతస్థు నివాసయోగ్యానికి ఉపయోగిస్తారు. మొదటి దశలో క్రింది అంతస్థు మాత్రమే నిర్మిస్తారు. ఆమోదించబడిన లే అవుట్ ప్రకారం 41 ఎకరాల 22 కుంటల విస్తీర్ణంలో భవనాలు, ఇతర కట్టడాలు పోనూ రోడ్లు, ఆరుబయలు స్థలం కూడా వుంటాయి. వ్యాపారులకు అప్పట్లో నామమాత్రం ధరకు కేటాయించాము, ఈ సముదాయ నిర్మాణం పూర్తి అయితే వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన మార్కెటు మాత్రమే గాక నివాస ప్రాంతంగా కూడా రూపొందగలదని విదితం అవుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇది ఒక స్కాండల్ ఆఫ్ ప్రీవియస్ ఇయర్. అదే ప్రభుత్వం అయినా పాత్రలు మారాయి. అందుచేత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా దాని చిత్తశుద్ధిని శంకించవలసివస్తున్నది. గృహ నిర్మాణానికి ఎక్వైర్ చేసిన రేటు చదరపు గజం 21 రూపాయలు లీజ్‌కు 42లక్షల 80 వేల 250 రూపాయలు ఇచ్చారు. మార్కెట్ కమిటి వారు 41 రూపాయలకు సబ్‌లీజ్‌కు ఇచ్చారు. హైదరాబాదు నగరంలో ఈ ప్రముఖమైన ప్రాంతంలో ఈస్థలాన్ని మార్కెటింగ్ కమిటికి దురుద్దేశ్యంతో తక్కువకు ఇవ్వటానికి చేసిన

కుట్రి ఇది. బయట మార్కెటు రేటుకి అమ్మినా, పబ్లిక్ అక్షన్‌లో అమ్మినా కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వచ్చి వుండేది. ఆనాడు అధికారంలో వున్నత స్థాయిలో వున్న వ్యక్తులు డబ్బుకు ఆశ పడి ఈ విధంగా చేశారని నేను ఆరోపిస్తున్నాను ఈ విషయము మొత్తం బయటకు రావాలంటే సభా కమిటీని వేయాలి. అందుకు మంత్రిగారు ఒప్పుకుంటారా లేక తమ తప్పును సమర్థించే దానిలో భాగస్వాములు అవుతారా?

శ్రీ సి హెచ్. హనుమయ్య:—ఎప్పటి ప్రభుత్వమో చేసిన దానిని మేము సపోర్ట్ చేయడం లేదు. నేను వచ్చిన తరువాత స్టే ఇచ్చాను. స్టే ఇచ్చిన తరువాత అప్పోజిషన్ వారు, కౌన్సిల్‌లో ప్రశ్నలు వేశారు. ఇదిచాలా అన్యాయం, ఎందుకు అలస్యం చేస్తున్నారు, ఇచ్చినవారికి త్వరగా అప్పగించండి అని ప్రశ్నలు వేయడం, వత్తిడి తీసుకురావడం జరిగింది. ఈ స్థలాన్ని 78 నుండి మార్కెటింగ్ కమిటి వారు అడగడం, ఈమధ్యహౌసింగ్ బోర్డువారు తీసుకోవడం జరిగింది. అదేరేటుకు వారికి లీజ్‌కుఇస్తూ దానిని మార్కెటింగ్ డిపార్టుమెంటుకు అప్పగించడం జరిగింది. రోడ్లు—పార్కులు మొదలైన వాటికి స్థలం వదలటం వల్ల 21 రూపాయలది 42 రూపాయలు అయింది. నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీదనే వారికి ఇవ్వడం జరిగింది. పబ్లిక్ పర్పస్ కోసం, వ్యాపారస్థులకు, ప్రజలకు సౌకర్యంగా వుంటుందనే ఉద్దేశ్యంతో చేసింది.

శ్రీ ఎ. వెంకయ్యనాయుడు:—బీద వ్యాపారస్థులకు సహాయం చేయటానికి నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీద ఇచ్చారా?

శ్రీ సిహెచ్ హనుమయ్య:—లీజ్‌కు మాత్రమే ఇవ్వడం జరిగింది. హోల్ సేల్ బిజినెస్ చేస్తున్నవారు వున్నారు, అక్షల మంది రైతులు వస్తూ వుంటారు, 20 వేల మంది కూలీలు పని చేయడం, 10 వేల మంది గుమాస్తాలు వుండే విధంగా ఈ పట్టణంలో వుండే అయిదు గంజ్‌లలో ఎ. క్లాస్ లైసెన్స్ వున్నవారికి ఆ స్థలం ఇవ్వడం జరిగింది. అలా లైసెన్స్ వున్న 442 మంది అడుగగా వారికి ఇవ్వడం జరిగింది. వ్యాపారస్తులు ఒక సొసైటిగా ఫారమ్ అయి రిజిష్టరు చేసుకున్నారు. ఆ సొసైటి 442 మందికి డీడ్ ప్రాసుకొని రిజిష్టరు చేసింది. ఇందులో ఇప్పుడు మేము చేయి పెడితే స్పాయిల్ కావడం తప్ప వేరే ఏమీ లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— వడ్డించే వాడు మన వాడైతే కడను కూర్చున్నా ఫరవాలేదన్న సామెత మాదిరి వుంది. నైజాం కాలంలో వున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్నా 90 సంవత్సరాలు కాని, 99 సంవత్సరాలు కాని లీజ్ అంటే ఇక గవర్నమెంటు తిరిగి స్వాధీనం చేసుకున్న ఉదాహరణ ఒక్కటి కూడా లేదు. ఇక్కడ వ్యాపారస్థులు ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయన్స్ చేయగలిగారు. ఏమైనా ఇందులో అంచం తీసుకున్నారనే ఆరోపణలు వున్న దృష్ట్యా ఒక హౌస్ కమిటిని వేసి విచారణ జరపడం ఖాయం కనుక దానికి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ఈ సమస్యపై చాలాకాలం నుండి ఈ పట్టణంలో చర్చ జరుగుతున్నది. బహుశా ఇక్కడి మంత్రులందరూ బొంబాయి ముఖ్యమంత్రి దగ్గర ట్రయినింగ్ అయి వచ్చినట్లున్నారు. ఈ భూమికి గజానికి అయిదు వందల రూపాయలు ఇచ్చేవారున్నారు. మేర్ పావుకార్లకు తక్కువకు అమ్ముతారు. రైతులకు బోనస్ ఇవ్వటానికి డబ్బు లేదంటారు. దీనిలో పది కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరిగిందని ఆరోపణ చేస్తున్నాను. దీనిని రుజువు చేయాలంటే హౌస్ కమిటి వేయండి. గజము 500 రూపాయలకు మేము అమ్మిస్తాము, 10 కోట్లు తెప్పించకపోతే రాజీనామా చేస్తాము. అధ్యక్షా, మీ అధ్యక్షత క్రింద హౌస్ కమిటి వేయండి, మేము రుజువు చేస్తాము.

శ్రీ సి హెచ్. హనుమయ్య:—వారు బొంబాయిలో ట్రేనింగు అయి రావాలని అంటున్నారు. ఐ యామ్ సారి, వారు చాలా తక్కువ ఎస్టిమేటు చేశారు. హైదరాబాదులో అంతకంటే ఎక్కువ ట్రేనింగు అయినవారు వున్నారు.

శ్రీ సి. జంగారెడ్డి:—గుంటూరులో వోట్లు ముద్రిస్తున్నారు

శ్రీ సి హెచ్. హనుమయ్య:—అధ్యక్షా, వారికి విమర్శతప్ప రెండవది చేతనైనట్లుగా లేదు. విమర్శ ఒక్కటే మంచిది అనుకున్నప్పుడు రీజనబుల్‌గా వుంటే బాగుండేది. అయినా సంతోషం ఇప్పటికే అన్ని అయిపోయాయి. రిజిస్టరు అయి సొసైటీలు అయిపోయాయి కొంత మంది దానికి వ్యతిరేకంగా తక్కువ రేటుకు యిచ్చారని హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టులో దానిని డిస్మిస్ చేశారు. పెద్ద కోటీశ్వరుళ్ళకా చిన్నవారికా యిచ్చారంటే, లక్షల మంది పోయి పర్చేజ్ చేసినటువంటి స్థలం. ఎక్కువ యిబ్బంది లేకుండా వుండాలనే వుద్దేశముతో, ఉస్మాన్‌గంజ్ ముక్త్యాయర్ గంజ్, కిషన్‌గంజ్, మహబూబ్‌గంజ్ యివి అన్ని చాలా యిరుకుగా వుండి ప్రతి రోజు యాక్సిడెంట్లు జరిగే పరిస్థితులు వున్నాయని వాటి అన్నింటిని తీసుకువెళ్ళి ఒక చోట పెట్టాలనే వుద్దేశముతో పెట్టారు. బొంబాయి పోయి ట్రేనింగు పొందవలసిన అవసరం లేదు. అది మంచి ప్రదేశం. మంచి కాంప్లెక్స్. దక్షిణదేశములోనే అంతకంటే మంచి కాంప్లెక్స్ లేదు. వ్యాపారం చేసేవారందరికి—హోల్ సేల్ బిజినెస్ వారికి—యివ్వడం తప్ప యింకొక వుద్దేశం లేదు.

శ్రీ యం వెంకయ్యనాయుడు:— వారు కొనుక్కొని కట్టుకోలేరా? He is not convincing about the findings of the case of which he says "Everything was over prior to my becoming the Minister why should he want to defend the corrupt fellows? Why should they dupe the Government like this? Why they want to support the previous Government like this for all bad actions? సౌత్ యిండియాలో అంతకంటే మంచి కాంప్లెక్స్ లేదట 400 రూపాయలకు చదరపు గజం చొప్పున మేము అమ్మిస్తామని సభా ముఖంగా హామి యిస్తున్నాను. 500ల కంటే ఎక్కువ మార్కెటు రేటు వుంది. మంత్రిగారు ఆలోచించాలి.

We bring to your notice that some of the Hon'ble Ministers of the previous Government represented to Smt. Indira Gandhi about this plot and about this scandle.

(శ్రీ) సి.హెచ్. హనుమయ్య:—ప్రీవియస్ ప్రభుత్వాన్ని గాని యింకొకరిని గాని సమర్థించడం లేదు.

Sri M. Venkaiah Naidu:—Sir, now they are Cabinet Ministers. Let them explain Sir, హనుమయ్యగారికి ఏమి తెలుస్తుంది?

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి:—చెన్నారెడ్డిగారి మీద పెట్టినటువంటి చార్జెస్‌లో యిదొకటి అని మనవి చేస్తున్నాను.

Sri. M. Venkaiah Naidu:— Sir, our anxiety is that they are now the Ministers.

(Interruptions)

(శ్రీ) పి. జనార్దన్ రెడ్డి:—పోయిన చీఫ్ మినిస్టరుగారి మీద పెట్టిన చార్జెస్‌లో యిదొకటి, దానిని డిఫెండు చేసే అధికారం మీకు వుందా? How can they defend this?

Sri P. Subbaiah:— As a matter of fact, the land was acquired by the Government for housing purposes మొట్టమొదట పేదలకు యిండ్లు కట్టాలని తీసుకొని అందునిమిత్తం నోటిఫికేషన్ జారి చేయబడినది. అది వారికి హౌసింగు కాంప్లెక్స్ కట్టడానికి. అలాంటి దానిని డివోటిఫై చేయడం జరిగిందా? రెండవది, హౌసింగు బోర్డుకు సబ్‌లీజ్ చేసే అధికారం ఏమి ఉంది? ప్రభుత్వానికి వుంది. మార్కెటింగు కమిటీకి అధికారం లేదు. మార్కెటు కమిటీవారు యివ్వడం లీగల్ చేయడం అనేది యిల్లీగల్. కాబట్టి యీ టాస్క్‌జ్ఞాతనుమ అంశా రద్దు చేయాలి. ఇది పెద్ద ఫ్రాడ్‌తో కూడుకున్నది. అందుకని దీని కొరకు హౌస్ కమిటీని వేయాలి. ముఖ్యమంత్రిగారు కూడ ఒప్పుకుంటారు, చెన్నారెడ్డిగారిని దించడానికి దీనిని ఉపయోగించారని, అందుకని హౌస్ కమిటీని వేయడం అనేది ధర్మం, లేకపోతే యిలాంటి స్కాండల్స్ బయటకు రావు.

شری سلطان صلاح الدین اویسی -- اسپیکر صاحب یہ ایک بڑا اسکینڈل ہے جسکی مثال نہیں ہے - اپوزیشن ہی نہیں بلکہ رولنگ پارٹی کے ممبر بھی کہہ رہے ہیں - یہ زمین نظام صاحب کے پوتے معظم جاہ کو ملی تھی - اسکو سیلنگ سے نکالنے کے لئے (۱۰) لاکھ کا آفر کیا گیا اور اسکو سیلنگ سے مستثنیٰ کردیا گیا - بے ایمان کی قبر کی طرح اس پر بھی آپ کا پیٹ نہیں بھرا - یہ زمین غریبوں کو دینے کے لیے لی گئی مگر بڑے بڑے سیٹھوں کو بیچ دی گئی - سابق چیف منسٹر کانگریس کے ہی لوگوں نے جو الزاما

کی فہرست بنائی نہیں اس میں یہ بھی مسلہ تھا - اب خود آپ کہہ رہے ہیں کہ یہ غلط الزامات ہیں اور آپ اسکا دفاع کررہے ہیں - حالانکہ جب ہم پہلی مرتبہ اسمبلی میں منتخب ہوکر آئے ہیں تو حلف لیتے ہیں کہ ہم ہمیشہ حق بات کہینگے - میں مطالبہ کرتا ہوں کہ اس کی حقیقات کے لئے ایک ہاوز کمیٹی بنائی جائے - اس مطالبہ کو آپ قبول کرلیجئے -

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, హౌస్ కమిటీని వేస్తే యీ సమస్య శాంతియుతంగా పరిష్కారం అవుతుంది.

శ్రీ పి హెచ్. హనుమయ్య :—సుబ్బయ్యగారు, ఒవాసీగారు దీనిని పేద వారి కొరకు హౌసింగు బోర్డు తీసుకున్నదన్నారు. హౌసింగుబోర్డు తీసుకొని దానిని మార్కెటు కమిటీకి యివ్వడం—దానికి రెజుల్యూషన్సు వున్నవి—ఇప్పుడు దానిలో హౌసింగ్ బోర్డు వుంటుంది....

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—నేట్లకు హౌసింగా? హౌసింగు అంశా వీకరు నెతున్నుకు వుంటాలి, యిదేదో మోసంలాగా వుంది.

శ్రీ పి హెచ్. హనుమయ్య —ఇది మార్కెటు సముదాయం క్రింద వుంటుంది. దానిలో థర్డ్ ఫ్లోర్ నివాస స్థలం వస్తుంది ఇవి అన్ని వుండగా ఎవరినో సపోర్టు చేయడం కాదు. నేను స్టే యిచ్చి మూడు నెలలు పెట్టి యింతకు ముందు యిచ్చిన రిపోర్ట్సు తీసుకొని—ఎవరు రిప్రజంటు చేయలేదు—చేస్తుంటే కౌన్సిల్‌లో అపోజిషను నుండి స్నేహితులు క్వశ్చన్ వేసి అన్యాయంగా ఆలస్యం చేస్తున్నారు, వెంటనే స్థలం హ్యాండోవరు చేయాలని అడిగారు. అవి అన్నీ అయిపోయినవి పర్సనల్‌గా వెళ్ళి చూశాను, ఫ్రంటు, బ్యాక్‌రోడ్సు....

శ్రీ యం. వెంకయ్యనాయుడు : — మళ్ళీ పేరం మొదలవుతుందని. అసలు గవర్నమెంట్ ల్యాండు యిచ్చే పవరు ఎక్కడ వుంది—మార్కెటు కమిటీకి— It is not fair for him Why should he come to the rescue of the people who have misused the power? People are worried. హనుమయ్యగారు యిలాంటి దరిద్రపు పనులను సపోర్టు చేయకూడదని మనవి చేస్తున్నాను. What about the House Committee? హౌస్ కమిటీని వేయుమనండి. వారి పార్టీవారే ఎక్కువమంది వుంటారు.

శ్రీ పి హెచ్. హనుమయ్య :— దానికి సంబంధించిన విషయాలు అన్నీ అయిపోయిన తరువాత స్టే పెర్మిట్ చేసిన తరువాత కనస్ట్రక్షను స్టార్టు అయి రెండు న్నర కోట్లదాకా ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా నాలుగు కోట్లు కనస్ట్రక్షను కొరకు పెడుతున్నారు. ఇప్పుడు ఏమైనా చేస్తే కనస్ట్రక్షను ఆగిపోతుంది. ఈ స్టేజిలో మేము చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మేము బిల్డింగు పగలగొట్టాలని చెడ గొట్టాలని చెప్పడం లేదు. జరిగిన స్కాండల్ మీద చర్య తీసుకోవాలని చెబు తున్నాము.

శ్రీ పి. జనార్దన రెడ్డి :-అధ్యక్షా, నిన్న భాగ్యనగరు సొసైటి స్కాండల్, యివాళ యీ స్కాండల్.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ప్రభుత్వం నైతికంగా ఈ విషయంలో 9-20 a.m. న్యాయ విచారణకు అంగీకరించాలని మనవిచేస్తున్నాను ఈ గవర్నమెంటులో ఉన్నటువంటి వ్యక్తులే ఇది ఒక పెద్ద స్కాండల్ అని ఇదివరకు చెప్పారు.

శ్రీ పి. జనార్దన రెడ్డి :—శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మంత్రులైన వారే అంతకు ముందు ఇది ఒక పెద్ద స్కాండల్ అని చెప్పారు.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి : —పాయింటు ఆఫ్ ఆర్డరు. 329 క్రింద మంత్రి గారు స్టేట్ మెంటు చేయడం తరువాత సభ్యులు క్లారిఫికేషన్సు అడగడం తప్ప దీనిమీద డిస్కషనుకు అంగీకరించకూడదు.

(ఇంటర్వెన్సు)

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—రూల్సును అడ్డం పెట్టుకొని ఇటువంటి స్కాండల్సును ప్రక్కకు నెట్టాలని గౌరవ సభ్యుని అభిప్రాయమా ? ఆ ఫ్రాడ్ పేరుతో అధికారంలోకి వచ్చిన తరువాత అధికారం వచ్చిందని వారు మరచి పోవడం శోచనీయం. ఇప్పుడు కొంతమంది సభ్యులు లేచి దానిని సమర్థిస్తున్నారు.

(ఇంటర్వెన్సు)

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు హౌసు కమిటీ వేయాలి. దానిని వారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

Sri M. Venkaiah Naidu :—Sir, the Chair can also take a decision and give a direction-

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—మీరు అడిగారు. వారు ఒప్పుకోకపోతే నేను ఏమి చేయగలను ?

శ్రీ పి. జనార్దన రెడ్డి :—ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారికి ఒక విజ్ఞప్తిని ఇందిరా కాంగ్రెస్ సభ్యులు ఇచ్చారు. దానిలో ఇప్పుడు మంత్రులుగా ఉన్నవారు కూడా సంతకాలు పెట్టారు. అందులో శ్రీ హనుమయ్య గారు లేరనుకోండి. అటువంటప్పుడు మీరు దానిపైన ఏమి చర్యలు తీసుకున్నారు ? అందుచేత ఒక హౌసు కమిటీని వేసి విచారణ చేయించండి.

శ్రీ సి హెచ్. హనుమయ్య:—గౌరవసభ్యులు సెంట్రల్ గవర్నమెంటుకు రిపోర్టు ఇచ్చారని అంటున్నారు. అందులో నేను సంతకం పెట్టలేదు. అది నాకు ఏమీ సంబంధం లేదు. అసలు అది ఉందో లేదో నాకు తెలియదు. ఇప్పుడు అక్కడ కనస్ట్రక్షను జరుగుతూ ఉన్నది. దానిని స్పాయిల్ చేయడం మంచిది కాదు.

(ఇంటర్వెన్సు)

Mr. Deputy Speaker:—You have given us enough information and sought clarifications also. Thank you very much.

Sri M. Venkaiah Naidu:— Sir, what about the House Committee. We want a House Committee.

శ్రీ పి. జవార్ధనరెడ్డి:—అధ్యక్షా, మీ ఛాంబరుకు మీరు రికార్డ్సు తెప్పించుకొని చూడండి. మీరు సాటిస్ఫై అయి దీనిలో స్కాండల్ లేదనే నిర్ణయానికి వస్తే హౌసు కమిటీ అవసరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు: — మీరు వ్రాసి ఇవ్వండి. I will try to get the information.

శ్రీ గౌతులచ్చన్న:—మంత్రిగారు అంగీకరించకపోతే కమిటీ వేసే అధికారం నాకు లేదని అధ్యక్షులవారు అన్నారు. అది రూలు పొజిషను కాదని నేను అనుకొంటున్నాను. స్పీకరుగారికి ఇష్టమైతే కమిటీ వేయవచ్చునని అభిప్రాయపడుతున్నాను.

Mr. Deputy Speaker:—The direction from the Chair will not solve the position.

శ్రీ గౌతులచ్చన్న:— మొత్తం హౌసు అంతా ఒప్పుకోవాలా? అంతర్జాతీయ సమితిలాగ ఏ ఒక్క సభ్యుడు వీటో చేసినా అగిపోతుందా? ప్రతి ఒక్కరికీ వీటో పవరు ఉందా?

Sri M. Venkaiah Naidu:—Sir, there are some precedences where all the records of particular cases were brought before the Committee. Here, crores of rupees are involved.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:—మనం మెజారిటీ ఒపీనియన్‌నుబట్టి పోవాలి. The direction from the Chair will not solve this. Unless ths concerned Minister agreed I can not solve this. You give me in writing for the same దానిమీద చర్య తీసుకుంటానని చెబుతున్నాను.

శ్రీ ఏ. సుందరయ్య :—ఆ రికార్డును స్పీకరుగారికి మంత్రిగారు ఇస్తారో లేదో తెలుసుకున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— మంత్రిగారూ, మీరు ఆ రికార్డ్సు చైరుకు ఇస్తారో. లేదోననే అనుమానాన్ని శ్రీ సుందరయ్యగారు వెలిబుచ్చుతున్నారు.

శ్రీ పి. జవార్ధనరెడ్డి :—శ్రీ నల్లపరెడ్డి శ్రీవిఠోబుల్ రెడ్డిగారు, బి. టి. ఎల్. ఎన్. రావుగారు; తదితరులు శ్రీమతి ఇందిరాగాంధీగారికి పిటిషను ఇచ్చారు. ఆ భోగట్టాను తెప్పించి చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :—ఆ పిటిషనులోని భోగట్టా తెప్పించి చైర్ చూడాలని సభ్యులు చెబుతున్నారు. చైర్ అడిగితే మంత్రిగారు ఆ రికార్డ్సు ఇవ్వరేమోననే అనుమానం వారు వెలిబుచ్చుతున్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ప్రధానమంత్రిగారికి ఇచ్చిన పిటిషనుకు ఈ హౌసుకు సంబంధం ఏమిటి ?

(Interruptions)

Sri M. Venkaiah Naidu :—Sir, the letter was sent to the previous C. M., for his comments. The Chair can pursue this and can pursue certain records. The files relating to the Acquisition proceedings, Govt decision taken at the High level meeting etc., can be sent for, for scrutiny.

శ్రీ సి హెచ్. హనుమయ్య :—ప్రధానమంత్రికి పిటిషను ఇచ్చారని చెప్పారు కాని మా మార్కెటింగు డిపార్టుమెంటుకు ఆదేమీ పంపించలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—హౌసింగు కార్పొరేషను యొక్క ఎక్విజిషను ప్రపోజల్సు, మీరు మార్కెటింగు యార్డుకు ఇచ్చినటువంటి జి. ఒ. ఫైల్సు చూస్తే వాటిలో జెన్యుయిన్ ఉందో, లేదో తెలుస్తుంది.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—చైర్ ఏమి రిఫర్డు తీసుకోవాలో వ్రాసి పంపించండి. అప్పుడు వారు, ఇస్తారో లేదో చూద్దాము.

(8) Placing orders for supply of Drill Bits to M/s. Sajanam Enterprises, by the Singareni Colleries.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇంతవరకు మనం మాట్లాడింది 10-30 a.m.
ప్రీవియస్ ఇయర్ యొక్క ఫ్రాడు అయితే ఈ సంవత్సరంలో జరిగిన ఒక పెద్ద ఫ్రాడుసింగరేణి కోలరీస్ కి సంబంధించింది. ఇది సింగరేణి కొలరీస్ వారికి డ్రిల్ బిట్స్ అనేటటువంటివి చాల అవసరం ఉంది. వాటికి మామూలుగా అవలంభించవలసిన పద్ధతి అవలంభించకుండా అక్కడ ఉన్నటువంటి ఉన్నతాధికారులు మరి రాజకీయ ఒత్తిడులు కారణంగా కానివ్వండి వారి వ్యక్తిగత ఇష్టాఇష్టాలు కారణంగా కానివ్వండి డ్రిల్ బిట్సు సప్లయి కోసము టెండర్లు పిలవకుండా మామూలుగా ఒక రెండు పర్యాయాలు ఈ డ్రిల్లు బిట్సు కాంట్రాక్టుని మెసర్సు సజనా ఎంటర్ ప్రైయిజెస్ అనే సంస్థకి ఇచ్చారు. దీంట్లో మొదట 26 లక్షలకు ఆ తరువాత మరల కోటి 20 లక్షలకు రెండు సార్లు ఆర్డర్సు వారి దగ్గర ప్లేసు చేయడం జరిగింది. మొత్తము 1 కోటి 46 లక్షల వర్తు అయిన డ్రిల్ బిట్సు వారికి సప్లయి చేయడం కోసం వారికి ఎస్సిల్లరీ యూనిట్ యొక్క ప్లేటస్ ఇచ్చి వారికిఆర్డర్సు దాఖలు చేయడం జరిగింది. అది డ్రిల్ బిట్సుని మాన్యుఫేక్చరు చేసే సంస్థ కాదు. నా దగ్గర అధారపూర్వకమైన ఉత్తరువులు ఉన్నాయి. దీంట్లో గౌరవనీయులు గౌతు లచ్చన్నగారు లెటరు వ్రాసి మాకు కొన్ని పేపరాలు కావాలి అంటే రీజనల్ డెవలప్ మెంటు ఆఫీసరు, హైదరాబాదు అర్బన్ శ్రీ దేసిరెడ్డిగారు వ్రాసిన ఉత్తరములో కూడా అది ప్రొవిజనల్

రిజిస్ట్రేషన్ మాత్రము చేసుకుని ఉంది, ప్రొడక్షనుకి ఇంకా వెళ్ళలేదు, ప్రొడక్షనుకి వెళ్ళడానికి మూడు సంవత్సరాలు పడుతుంది అని చెప్పి వారు వ్రాసిన లెటరు డి. ఓ. నం. 1128 పి. 81 డేటెడ్ 8-11-1981 వ్రాశారు. గత మేనేజింగు డైరెక్టరు శ్రీ సి.ఎన్. శాస్త్రిగారు ఈ విధంగా చేశారు. 25 లక్షల రూపాయలకు ఆర్డర్సు టెండర్సు లేకుండా స్మాల్ స్కేలు సెక్టారులో రిజిష్టరు అయి ప్రొడక్షను చేసేవారి దగ్గర నుంచి తీసుకోకుండా ప్రొడక్షను చేయకుండా కమిషను ఏజంట్లుగా వ్యవహరిస్తున్నటువంటి సజనా ఎంటర్ ప్రయిజెస్ దగ్గర తీసుకున్నారని ఫిర్యాదు వచ్చినప్పుడు కూడా దాని మీద ఎంక్వయిరీ జరపకుండా మరల ఇపుడు కొత్తగా వచ్చినటువంటి మేనేజింగు డైరెక్టరు తమకు ఉన్న అధికారాన్ని ఉపయోగించి మొన్న ఇటీవల కోటి రూపాయలకు పైబడి మరల సజనా ఎంటర్ ప్రైజస్‌కు ఆర్డరు ఇవ్వడం జరిగింది. వారికి ఆ వాటికి షెడ్‌గాని వారి ఫ్యాక్టరీ మాన్యుఫేక్చరింగుకి కావలసిన సామానులుగాని లేవు. సెంట్రల్ ఎక్సయిజు యొక్క లైసెన్సు ప్రకారం ప్రొడ్యూసు చేసే వాళ్లే దీనిని అమ్మవలసిన అవసరం ఉంది. వారు ప్రొడ్యూస్ చేయకుండా బయటవారి దగ్గరనుంచి తీసుకుని వాళ్లు సింగరేణి కోలరీస్‌కి సప్లయి చేసే పద్ధతి మంచి పద్ధతి కాదు. ఇది అంతా చూస్తే ఈ కోటి 40 లక్షల వ్యవహారంలో కొంత లోపాయికారీగా డబ్బు మార్పిడి జరిగిన విషయం కూడా మా దృష్టికి వచ్చింది. ఈ విషయం మొత్తం అంతా ఎంక్వయిరీ జరిపించడానికి ప్రభుత్వము సిద్ధముగా ఉందా? ఈ ఆర్డర్సుని తక్షణమే నిలుపుదల చేస్తారా? 81 అక్టోబరు నుంచి మే 83 వరకు మొత్తం 50 వేల వరకు ఆ రేటు ప్రకారం ఇవ్వాలని ఎగ్రిమెంటు ఉంది. మిగతావారితో కాంపిటీషన్‌కి వెళ్లి ఉంటే రేటు తగ్గి ఉండేది. సింగరేణి కోలరీసు ఇప్పటికే నష్టములో జరుగుతూ ఉంది. ఇవి సక్రమంగా కొని ఉంటే సింగరేణి కోలరీసుకి డబ్బు చాల మిగిలి ఉండేది. అన్ని రూల్సు ప్రక్కకు పెట్టి ప్రొసీజరుని ప్రక్కన పెట్టి వారమ్స్‌కి ప్రక్కన పెట్టి ఈ విధంగా ఎందుకు ఆ మేనేజిమెంటు చేసిందో మంత్రిగారు చెప్పాలి. జాగారెడ్డిగారు ఈ శాఖకు వచ్చిన తరువాత కూడా మరి రెండవసారి ఈ ఆర్డరు ఇవ్వడం జరిగింది. వారి దృష్టికి ఈ విషయం వచ్చిందో రాలేదో వాకు తెలియదు. కాని మొత్తం మీద దీని వెనుక కొన్ని శక్తులయొక్క హస్తం ఉన్నట్లుగా ఇన్‌ఫర్మేషను వచ్చింది. దీని వ్యవహారం అంతా హౌసుకమిటీ ద్వారా గాని సి. బి. ఐ. ద్వారా గాని ఎంక్వయిరీ వేసి విచారణ జరపడానికి మంత్రిగారు సిద్ధముగా ఉన్నారా?

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, నేను ప్రధానంగా మీ ద్వారా మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. మంత్రిగారు విశాల దృష్టితో చాల బేలెన్సుడుగా ఆలోచించి చేసేటటువంటి వ్యక్తి. మొదటి సంగతి ఏమిటంటే అసలు 1977 లో ఈ కోల్కస్‌వారే డ్రిల్లు బిట్సును ఉత్పత్తి చేసేటటువంటి ఒక వర్క్‌షాపుని పెట్టుకున్నారు. కాని దానిని వారు మూసి వేసుకున్నారు.

మూసివేసుకోడానికి వారు చెబుతున్న కారణం ఏమిటంటే గిట్టుబాటు కాదు అని. కాని నాకు ఉన్న సమాచారం, వా ఆరోపణ ఏమిటంటే ఇది కావాలని ఉద్దేశ పూర్వకంగా మూసి వేయించారు, వాస్తవానికి ఇది కనుక ఈ కోలరీసు క్రింద ఉన్నట్లయితే చాల లాభదాయకంగా ఉండేది. అది ఒక పెద్ద సంస్థ. రెండవది, ఎప్పుడైనా ఈ విషయాన్ని ఇతరులకు ఇచ్చేటప్పుడు అతను మాన్యు ఫేక్చరరా లేక కమిషన్ ఏజంటా అనేది కూడా పరిశీలించకుండా గ్రుడ్డి తనంగా పోవడం ఎక్కడా జరగలేదు. వాస్తవానికి ఈ సజనా ఎంటర్ ప్రయిజెస్ వారు మాన్యూఫ్యాక్చరర్సు కారు. వారు కేవలం కమిషన్ ఏజంట్సు మాత్రమే. ఈ సింగరేణి కోలరీస్ వారు తమ స్వంత ఫ్యాక్టరీ పెట్టుకుని అందులో డ్రిల్ బిట్సు చేస్తే మనకు గిట్టుబాటు కాదటగాని కమీషన్ ఏజంట్లు మాత్రం మనకు చౌకగా అందిస్తున్నాడు అనే ఆలోచన ఎట్లా వస్తుంది? దీని వెనకాల ఒక గూడుపుఠాణి లేకుండా అది జరిగేది కాదు. పైగా ఇప్పుడు 1988 మే దాకా అందులో కూడా ఒక తీరుగా లేవు. రేట్లలో కూడా చాలా తేడాలు ఉన్నాయి. అందులో 50 వేల సంఖ్య కలిగినటువంటి డ్రిల్ బిట్సు రేట్లు వేరుగా ఉంటున్నాయి. అది కూడా గమనించాలి. ఇందులో చాల పెద్ద కుంభకోణము ఉంది. దీనిని మంత్రిగారు ఏంటి కరప్షన్ బ్యూరోకి లేక సి. ఏ. బి. ద్వారా గాని, ఎ. సి. బి. ద్వారా గాని మీరు ఏది ఉచితం అనుకుంటే దాని ద్వారా హౌసు కమిటీ ద్వారా గాని మీరు చాల బేలెన్సుడుగా ఆలోచించే వారు కనుక ఏది ఉచితం అనుకుంటే దాని ద్వారా ఈ కుంభ కోణం అంతా బయటకు తీసి నర్దటం మంచిది. ఇది పెద్ద కోలరీస్. ఇంకా ఎక్స్ పేండు అవుతూ ఉన్నది. దానిలో వస్తున్న నష్టాలకు అందులో ఉన్న మిస్ మేనేజిమెంటు మిస్ ఎప్రోపిరియేషను కారణం దీనికి. కావలసినటువంటి ఏన్సిలరీ ఇన్ స్ట్రుమెంట్సు తయారు చేసుకోవడం తమ దగ్గర ఉన్నటువంటి సాదన సంపత్తిని ఉపయోగించుకుని చేసుకోవడం మంచిది. 1977లో పెట్టిన మాన్యూ ఫాక్చరింగు కంపెనీని తిరిగి రివైవు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే అక్కడ మైనింగు టెక్నాలజీ ఇన్ స్టిట్యూట్ ఉంది. అనేక రకాల టెక్నికల్ స్టాఫ్ ఎక్స్ పర్టు ఉన్నారు. ఇతరుల దగ్గరికి పోవలసిన పని లేకుండా వారికి అవసరమైన మిగిలిన భాగాలు అన్ని కూడా వారు ఉత్పత్తి చేసుకునేటట్లుగా అవసరమైతే ఇతరులకు కూడా సప్లయి చేయగలిగే టట్లుగా ఇది అంత హాయ్యర్ లెవెలులో డెవలప్ కావాలి అనేది నేను తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వములో పబ్లిక్ సెక్టారులో సింగరేణి కోలరీస్ అనేది చిరకాలం నుంచి వస్తున్నటువంటి ఒక సంస్థ. ఆ సంస్థ మానేజిమెంటు అటువంటి ఫ్రాడు చేశారు అంటే ఇక ఏ సంస్థలో ఫ్రాడు జరగదు అని ప్రశ్నించడాని అవకాశం ఉంటుంది అనే సంగతి మనవి చేస్తున్నాను. ఇప్పుడు దీనికి వచ్చినటువంటి జవాబు చూస్తే కంపెనీ

లేదు ఏమీలేదు అని మాకు వచ్చినట్టు వంటి జవాబు చూస్తే ఇది 8-11-81లో ఇవ్వ దలచుకున్నారు. ఇంకా మెషినరీ ఎరెక్టు చేయవలసి ఉన్నది అని ప్రభుత్వం పక్షంగా వచ్చిన జవాబు. మెషినరీ ఇంకా ఎరెక్టు కాలేదు. అట్లాంటి పరిస్థితిలో 10-12-80 వ సంవత్సరంలో అంటే సుమారు ఎడాది క్రిందట క్రిందటి 80వ సంవత్సరం డిసెంబరు 10వ తేదీ నాడు 25 లక్షల రూపాయలకు ఆర్డరు వారిదగ్గర ప్లేసు చేయడానికిఉన్న ఎగ్రిమెంటు కాపీ దయచేసిమంత్రిగారు మాకు అందజేస్తారా? 10-40 a.m. ఏ బేసిస్ మీద వాళ్లకు ఆర్డర్సు పాస్ చేశారు? రెండవది మొన్న 28-8-81న అంటే మూడు మాసాల క్రిందట కోటి 20 లక్షల ఆర్డరు మరొకటి ప్లేస్ చేశారు, నాకు వచ్చిన జవాబును బట్టి చూస్తే ఇది 8-11-81లో వచ్చింది. మెషినరీ ఇంకమూ ఫిక్స్ చేయలేదు. అంటే ప్రభుత్వము మధ్యలో బ్రోకర్లను పెట్టుకొని తమకు కావలసిన సామాగ్రి ఎక్విప్‌మెంట్ సంపాదించుకొనే పాలసీని ఏ బేసిస్ మీద నడుపుతున్నారో తెలియదు. ఈ డ్రిల్ బిట్స్ తయారుచేసే కంపెనీల వాళ్ల దగ్గర వాళ్లుకొని మీకు యివ్వాలి. మీరే వారితో కొనే ప్రయత్నము ఎందుకు చేయలేదు? మధ్యవర్తులే ప్రొడ్యూసర్స్ కంటే చౌకగా ఇస్తారనేది సింగరేణి మేనేజిమెంట్ వారు అనుకొన్నారనేది ఇది చాలా సీరియస్ మ్యాటర్. దాన్ని గురించి పరిశీలన చేయడానికి ప్రభుత్వము హామీ ఇస్తుందా? ఈ విధంగా మనము పబ్లిక్ సెక్టారులను ప్రజల ద్రవ్యాన్ని వూరికనే ఫలహారంలాగా పంచుకొని తినే పద్ధతిని మనం అరికట్టకపోతే ప్రజలకు పబ్లిక్ సెక్టార్ల మీద గౌరవము వుండదు.

శ్రీ ఎస్. చంద్రమౌళి:—అధ్యక్షా, ప్రభుత్వ పాలసీ ఒక వైపున స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని డెవలప్ చేస్తామని, సహాయం చేస్తామని అంటున్నారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అండ్ టెక్నోక్రాట్ అసోసియేషన్, బాలానగరు వారు సింగరేణి కాలరీస్ వారికి ఇలాంటి అన్యాయము జరుగుచున్నదని, టెండర్సు లేకుండా ఆర్డర్సు లేకుండా వారు పేపర్సు మీద వున్న కంపెనీకి ఆర్డర్సు యివ్వడం జరుగుచున్నదని వారు అప్పీలు చేసుకొన్నా, వారికి తగిన సమాధానము రాలేదు. అదేవిధంగా ప్రొవిన్సియల్ రిజిస్ట్రేషన్ 5 మాసాల రిజిస్ట్రేషన్ కూడా లేకుండా డ్రిల్ బిట్స్ సప్లయి చేస్తామని పూనుకొన్నారు. దానిమీద తీవ్రమైన చర్యలు తీసుకోవలెను. ప్రభుత్వ విధానము సరియైనది కాదు. దీనిలో లాలోచి వుందని స్పష్టంగా తెలుస్తున్నది. సింగరేణి కాలరీస్ మీద ఇదివరకు బొగ్గు విషయంలో డీలర్స్‌ను పెట్టినారు ఈ విషయంలో మోసాలు జరుగుచున్నాయి కాబట్టి ఒక హౌస్ కమిటీని వేసి ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి:— అధ్యక్షా, ఈ పబ్లిక్ సెక్టార్లన్నీ లాస్‌లో నడుస్తున్నాయి. కోటాను కోట్ల రూపాయలు అధికంగా దుర్వినియోగం అయి పోతున్నది. ఎట్లా నష్టము ఏర్పడుతున్నదో ఇపుడు దీన్ని బట్టి అర్థము అవుతున్నది

ఈ సజనా ఎంటర్ ప్రయిజెస్‌కు ఎందుకు ఇవ్వాలి? ఈ దేశములో ఎందరో ఇంజనీర్స్ చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద వాళ్లందరిని పెట్టుకొంటె, వాళ్ళకు యివ్వకుండా చేయడం ఇది రెండవసారి మొదటిసారి 25 లక్షలకు వస్తే అపుడు కూడా ఇదేవిధంగా చేసారు. కోటి 50 లక్షల విలువచేసే వర్కును ఒక్కరికే ఎందుకు ఇచ్చారు ?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ — వారు సబ్జెక్టులని ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:—సంతోషమే. ఆయనకు ఏదయినా ఫ్యాక్టరీ వుంటే అది కంప్లీటు కాలేదు. ఆయన కమీషన్ ఏజెంట్. ఈ కమీషన్ ఏజెంటుకు ఏమి తెలుసు? ఇది మంచి పద్ధతి కాదు. కంపెనీ రిజిస్టర్ కాలేదు. వారిదగ్గర మెటీరియల్ లేదు. సబ్‌లీజు తెచ్చుకొని చేస్తున్నారని తెలిసింది. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్సు పెట్టి, వాటిని ఎంకరేజి చేస్తామని ప్రభుత్వము ఒకవైపు అంటున్నది. ఈ విధంగా కోట్ల రూపాయలు విలువచేసే పనిని ఒక్కరికే ఎందుకు ఇస్తున్నారు? దీనికి సమాధానము కావాలని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య —అధ్యక్షా, అనలు ప్రభుత్వము స్మాల్ స్కేల్ యూనిట్స్‌ని ప్రోత్సహించేదానికి బదులుగా ఒకే వ్యక్తికి కోటి 45 లక్షల రూపాయలు విలువచేసే పనిని యిచ్చినారు. కాని ఆ వ్యక్తి కూడా ఇంతవరకు ఆ పరిశ్రమను పెట్టలేదు. పరిశ్రమను పెట్టనటువంటి వ్యక్తికి కోటి 45 లక్షల రూపాయల పనిని యివ్వడం చాలా విచిత్రంగా వుంది. ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వము ఆ వ్యక్తిని బాగు పరచాలనే వుద్దేశముందా? ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ కూడా కంప్లీటుగా లేదు. ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ వాటికే కోటి 45 లక్షల పని యివ్వడం చాలా అన్యాయం. దాదాపు స్మాల్ స్కేల్ యూనిట్స్ యిట్స్ తయారుచేసేవి 5కు పైగా వున్నాయి రాష్ట్రములో చాలా వున్నాయి. వారిని వదలి, ఇటువంటి వ్యక్తులకు యివ్వడం కాపిటలిస్టు ఆటిట్యూడ్ ఆఫ్ ది గవర్నమెంట్ అనే దానికి ప్రబల నిదర్శనము. కాబట్టి తప్పనిసరిగా ఇట్లాంటి పద్ధతిని విడనాడి, స్మాల్ స్కేల్ యూనిట్స్‌ని ప్రోత్సహించాలని కోరుతున్నాను.

Sri M. Baga Reddy :— Messrs. Sajanam Enterprises is promoted by a technocrat who was the pioneer in the development of Drill Bits in the State This company was accorded ancillary status keeping in view the technical background and the promotional work done by the proprietor of the company. Orders were placed with M/s. Sajanam Enterprises in 1980–81 and 1981–82 for 60,000 and 2,00,000 drill bits (valued at Rs.25.8 and Rs.99 lakhs) respectively based on the requirements of the company. The supplies are to be at he phased delivery of 10,000 Nos. per month to last upto 1982-83. Since Sajanam Enterprises was also accorded ancillary status the price was fixed based on actual cost plus 10 per cent as is customary in

the case of ancillary units, M/s. Sajanam Enterprises an industrial shed in Jeedimetla M/s. Sajanam Enterprises is registered as Small Scale Industrial unit and has obtained commercial tax licence. It has also got the central excise licence The company is also paying Sales Tax and Central Excise Duty. There is no shady deal or any misappropriation in the transaction. The company has been honouring its commitments to Singareni Collieries and the management is satisfied with its product and deliveries.

ఇపుడు నేను చదివినది కాకుండా కొన్ని విషయాలు ఇపుడే గౌరవ సభ్యులు నాదృష్టికి తెచ్చినవి వాటికి సమాధానమిస్తాను రాష్ట్రములో వున్నటువంటి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని ఎంకరేజి చేయాలని, డెవలప్ చేయాలనే వుద్దేశముతో, యాన్సిలరీగా యాక్సెప్టు అయి తరువాత ఈ అగ్రిమెంట్ చేసి, దీనికి ఎంకరేజి చేసి యివ్వడం జరిగింది. సేల్స్‌టాక్స్ గాని, కమర్షియల్ టాక్స్ గాని వాళ్లు కడుతున్నారు. మేము శాండ్విచ్ నుండి, దానినుండి రు. 48 లకు కొటేషన్ వచ్చింది. అయితే కంపెనీకి యిచ్చింది రు. 49-50 కు యిచ్చాము. యాన్సిలరీ యూనిట్ వుండేదానికి కొంత ఎంకరేజి యిస్తున్నాము. 2 లక్షల బిట్స్ ఎందుకు యిచ్చారంటే ఇవి చాలా ముఖ్యమైన బిట్స్. కోల్ మైన్స్‌కు ఇవి సకాలంలో దొరకకపోతే కావలసినని, సత్యము కాకపోతే పని నిలబడి పోతుంది. అందుచే ఫేజుడు మానర్‌లో నెలకు ఇన్ని కావాలని ఆర్డర్సు క్లాస్ చేయడం జరిగింది. ఏమైనా సరే, రిప్లయి ఏమి పంపినా సరే ఒకటి మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు లచ్చన్నగారు, వెంకయ్య నాయుడుగారు, ఇతర సభ్యులు అసలు వాటిని తయారు చేయటానికి మనకు ఇండస్ట్రీ లేదా అని అన్నారు. ఓంకార్ గారు ఒకటి అన్నారు. ఇంత పెద్ద ఇండస్ట్రీ వున్నపుడు సెల్ఫ్‌గా తయారు చేస్తే బాగుంటుందని అన్నారు అది కనుగొన్నాను. ఏదో డిఫెక్ట్స్ వచ్చాయని వారన్నారు. నేను దీన్ని మరల పరిశీలన చేయిస్తాను. గౌరవ సభ్యులు ఓంకార్ గారు చెప్పినట్లుగా ఇంత పెద్ద పరిశ్రమ వున్నపుడు, ఇంజినీర్స్ వున్నపుడు, ఎంతమటుకు అవకాశముందో దాన్ని రివైవ్ చేసి, మాన్యుఫాక్చర్ చేయకుండా, కమీషన్ మీద అప్లయి చేస్తున్నారని అన్నారు. సీనియరు ఆఫీసరుద్వారా ఈ విషయాలు ఎంక్వయిరీ చేయిస్తానని హామీ యిస్తున్నాను

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, సీనియర్ ఆఫీసర్లు వున్నప్పుడే ఇది జరిగింది. సి.ఎస్. శాస్త్రి మీద ఆరోపణ చేస్తే, సంతానము గారిని వేశారు సంతానం గారు నిజాయితీపరుడని పేరు. మరి వారి హయాంలోనే ఈ విధంగా జరిగింది. దీనిమీద మేము ఆరోపణ చేస్తే ఆ లెటర్ బాగారెడ్డి గారికి చదివి వినిపించాము. మీ రీజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, ఇండస్ట్రీస్ లచ్చన్న గారికి వ్రాసిన దాని మీద ఏమి చెప్పారంటే డి.ఒ. లెటర్ నెం. 821/8లో ఈ విధంగా వుంది—

"On enquiry it is learnt that the unit is still making arrangements to commission their production activities and they have obtained provisional registration and it is understood that they are supplying drill bits." అని అంటూ "Since the unit in question comes under the Jurisdiction of the General Manager, KR district I may request you to call for more details" అని వారి అడ్రస్ జనరల్ మేనేజర్, డిస్ట్రిక్ట్‌కు వ్రాస్తే వారు అదే మాటచెప్పారు. ఏమి ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ ఇచ్చామని. మేము "On inspection of the unit D 165 Jeedimetla, the following machinery was found.," they have mentioned the later machinery etc, and said "the said machienary is yet to be erected and the unit is yet to complete three phase connection and machinery and go into production." అని వ్రాస్తూ వారు స్పష్టంగా డి.ఓ. లెటర్ నెం. 8218 తేదీ 20-11-81 వారికి రిప్లయి వ్రాయడం జరిగింది. ఆ లెటరు కాపీ సభ్యులకు చదివి వినిపిస్తే దానిమీద సీనియర్ ఆఫీసు చేత ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పడం జరిగింది. ఇంత పెద్ద మొత్తము 1.45 లక్షలు రూపాయలు డబ్బు యిమిడి ఉన్నప్పుడు మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీకి ఎందుకు ఒప్పుకోరు? అందులో ప్రమాదం ఏమిటి? 10-50 a.m

(ఇంటరప్షన్స్)

శ్రీ గొతు లచ్చన్న :—అధ్యక్షా నేను యీముఖ్య విషయాన్ని సభముందు తీసుకురావడానికి గాను పార్టు నోటీసు క్వశ్చన్ పంపాను. వీరు యిప్పుడు 329 క్రింద తీసుకువచ్చేరు. ఆ కంపెనీ ఎప్పుడు రిజిష్టరు అయినది? దానికి ఆర్డరు ఎప్పుడు యిచ్చారు? యీ కంపెనీకి ఉన్న మెషనరీ ఏమిటి ? అందులో పనిచేస్తున్న ఎంప్లాయీస్ ఎంతమంది? ఇవన్నీ కూడా నా పార్టు నోటీసు క్వశ్చన్‌లో అడిగాను. దానిమీద తమరు ఎడ్‌మిట్ చేసారని వ్రాసారు. ఎడ్‌మిట్ అయిన తరువాత దానిని 329 క్రింద మార్చడంతో నాకు 429 ఫలితం దక్కింది. మంత్రిగారు చెప్పిన స్టేటుమెంటు ప్రకారం సభను వారు మిస్‌లీడింగ్, మరియు మిస్‌గైడ్ చేసినట్లు తెలుస్తున్నది. చాలా చక్కగా మంత్రిగారు తేదీలు లేకుండా స్టేటుమెంటు యిచ్చారు. ఆ కంపెనీవారు ఎప్పటినుంచి సేల్సు టాక్సు కట్టాలి? ఆ కంపెనీ ప్రొడక్షన్ ఎప్పటినుంచి ప్రారంభం అయినది అనే ప్రశ్నకు నాకు సమాధానం రాలేదు. మంత్రిగారు యీ రోజున అన్ని విచారణ చేయిస్తానని అంటున్నారు. ఇది 329 క్రింద రావడం వల్ల ప్రధాన భోగట్టా లేకుండా మంత్రిగారు యిచ్చిన జవాబు ఇన్‌కంప్లీట్‌గా ఉంది. ఇంక అంతకంటే నాదగ్గర భోగట్టా లేదని మంత్రిగారు చెప్పే జవాబు జవాబుగా భావించవలసిన అవసరం లేదు. అందువల్ల సభకు పూర్తి సమాధానం అందజేయవలసిన బాధ్యత మంత్రి

గారి మీద ఉందని మనవిచేస్తున్నాను. మంత్రిగారు తేదీలు లేకుండా యిచ్చిన జవాబుకు అది నిజం అనుకోవడానికి ప్రభుత్వం ఒక ఎంక్వయిరీ కమిటీని వేయడానికి అంగీకరిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—గౌరవనీయులైన మంత్రిగారు అధికారులు వ్రాసిన స్టేటుమెంటు చదివారు. వారు స్టేటుమెంటు చదవడం కాదు ప్రధానం. మేము చెప్పిన, అడిగిన అన్ని పాయింటులకు సమాధానం వారు యివ్వలేకపోయినట్లు వారు చెప్పిన సమాధానంలోనే వారు అంగీకరించారు. కాబట్టి యీ కంపెనీ వ్యవహారం పరిశీలన చేయడానికి అంగీకరించాలని నేను కోరుతున్నాను విచారణ ఏ పద్ధతిలో చేయాలి అనే సమస్య వచ్చినపుడు దీనిని రెండు దృక్కోణాలలో పరిశీలన చేయాలి. మొదటివి ఏమిటంటే దురుద్దేశముతో యీ కోలరీస్ వైపు నుంచి నడబవడుతున్న మాన్యుఫాక్చరింగ్ యూనిట్ మూసివేసారా అనేది ఒకటి. రెండవది యీ కంపెనీ వారితో ఎవరికైనా అండర్ హాండ్ డీలింగు ఉందా అనేది కూడా పరిశీలన చేయాలి. అందువల్ల అది మామూలు ఆఫీసర్లతో ఎంక్వయిరీ చేయించడం కుదరదు. యాంటీ కరప్షన్ బ్యూరోవారిచేతనే ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుంది. రెండవది స్మాల్ స్కేల్ ఇండస్ట్రీని మనము ప్రోత్సహించవలసినదే. కాని పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్‌కు మొదట ప్రాముఖ్యత యిచ్చిన తరువాతనే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీకి సమస్య వస్తుంది. కనుక యీ అగ్జిలరీ యూనిట్స్‌ని రివైవ్ చేసే అవకాశము ఉందొలేదో చూసి వాటికి ప్రాయారిటీస్ యివ్వాలి. మూడవది ఏమిటంటే యీ కోలరీస్ వైపునుంచి యూనిట్స్ రివైవ్ అయ్యే అవకాశము లేకుండా యీ కంపెనీ మాన్యుఫాక్చర్ చేయకుండా యీ సజనా కంపెనీ కేవలం కమిషన్ ఏజెంటుగా ఉంటే అది తీవ్రమైన విషయం. దానిని వెంటనే పరిశీలన చేయాలి.

శ్రీ పి. జనార్దన రెడ్డి :—మంత్రిగారు యిచ్చిన సమాధానంలో యిది అగ్జిలరీ ఇండస్ట్రీ అంటున్నారు. అయితే యాగ్జిలరీ ఇండస్ట్రీ అంటే మైన్ ఇండస్ట్రీకి ప్రక్కగానే దానికి సంబంధించినది పెట్టుకోవాలి గాని ఎక్కడో దూరంగా విశాఖపట్నంలోనో మరొక చోటనో ఆ అగ్జిలరీ ఇండస్ట్రీ పెట్టుకోవడం సబబు కాదు. ఇక్కడ బేసిక్ క్వచ్చన్ ఏమిటంటే యింత పెద్ద ఆర్డర్ యీ సజనా కంపెనీ వారికే ఎందుకు యివ్వాలి. ఇపుడు ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ ఉన్నదంటే దాని ప్రక్కగా గ్లాస్ ఫ్యాక్టరీ పెట్టుకోవడం మంచిది కాదు కదా ? అందువల్ల దీనిమీద మంత్రిగారు ఒక కమిటీ వేసి యికముందు యిటువంటి పొరపాట్లు జరగకుండా ఈ ఉదంతాన్ని అంతా కూడా ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను

శ్రీ ఎం. బాగా రెడ్డి:—గౌరవనీయులైన ఓంకార్ గారు పబ్లిక్ సెక్టారుకు, స్మాల్ స్కేలు సెక్టారుకంటె ఇంపార్టెన్సు యివ్వాలన్నారు. అది కరెక్టు. దానిని ఎగామిన్ చేయిస్తానని చెప్పాను. అక్కడ ఉన్న పరిస్థితుల బట్టి ఎంత

తొందరగా దానిని రివైవ్ చేయగలిగితే అంత తొందరగా దానిని చేయిస్తానని నేను హామీ యిస్తున్నాను. తరువాత ఆ కంపెనీ రిజిష్టరు కాలేదని దానికి షెడ్సు కాని, బిల్డింగులు కాని లేకుండా చేసారని చెప్పారు. దాని మీద ఎంక్వయిరీ చేయించి ఆ కంపెనీని బ్లాక్ లిస్టులో వేయించడం విషయంలోనూ, యీ కేసులో మిస్ గైడ్ ఎవరైనా ఆఫీసర్సు చేసి ఉంటే ఎవరైతే యిందులో ఇన్‌వాల్వు అయి ఉన్నారో వారి మీద ఎంక్వయిరీ చేయించి, యిందులో ప్రయిమా ఫేసీ కేసు ఉంటే అక్కడ ఆఫీసర్సును సస్పెండు చేయడంగాని, సేఫ్‌గార్డు చేయడం అనే ప్రశ్న లేదని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత దీనిమీద ఎంక్వయిరీ ప్రయిమా ఫేసీ కేసు ఉంటే ఏ ఆఫీసరుతోనైనా చేయించడానికి రెడీగా ఉన్నాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎంక్వయిరీ ఎవరితో చేయిస్తారు ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఒక సీనియర్ ఆఫీసరుతో చేయిస్తాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—అక్కడ ఉన్నది సీనియర్ ఆఫీసరు.

శ్రీ ఎం. బాగారెడ్డి :—కమిషనర్ ఫర్ ఇండస్ట్రీస్ సీనియరు ఆఫీసరు. వారితో ఎంక్వయిరీ చేయిస్తాను.

re: (9) Irregularities in alloting Houses at Kukatpally, Hyderabad by the A. P. Housing Board.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇపుడు కూకట్‌పల్లి హౌసెస్ ఎలాటుమెంటు విషయంలో ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని గౌరవ సభ్యులు అంటున్నారు. దాని గురించి నేను చెబుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—దీనికి సంబంధించిన హౌసింగ్ మినిస్టరు రాలేదు. వారు ఊరిలో లేరా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారు ఊరిలో లేరు. వారు పర్మిషన్ తీసుకొని వెళ్ళినారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు నర్సాపూర్ ఎలక్షన్ కాంపైన్ కోసము వెళ్ళినారా ? ఈ హౌస్ కంటే కూడా వారికి నరసాపూర్ కాంపైన్స్ ముఖ్యమా ? ఇక్కడ ఎందుకు మంత్రులు ఉన్నారో నాకు అర్థం కావడంలేదు.

Mr. Deputy Speaker :—I do not know that. In the requisition, he wanted some business to be answered by other members. He wanted my permission and I have given my permission. I do not know whether he has gone for election work or whether he has gone to see his brother who is ailing.

Sri M. Venkaiah Naidu:—You are not concerned with election or collection. కాని ప్రశ్న ఏమంటే అసెంబ్లీ జరుగుతూ ఉంటే మంత్రులు ఎవరూ బయటకు వెళ్ళకూడదని యింతకుముందు మీరు చెప్పారు. మేము ఊరికి పోతున్నామని ఒక మంత్రి తరువాత ఒక మంత్రి అడుగుతూ పోతున్నారు. అందువల్ల ఎసంబ్లీలో మంత్రులు ఎవరూ ఉండకుండా ఉండడం జరుగుతోంది. అందువల్ల ఎసంబ్లీకి అటెండు అయ్యే మంత్రులూ బయట ప్రచారానికి గాను కొంత మంది మంత్రులూ యీలా విడివిడిగా పనులకు మంత్రులను వేసుకుంటే మంచిదని అనుకుంటున్నాను.

Mr. Deputy Speaker:—When once he has taken my permission and when I said it to the House—

11-00 a.m. Sri M. Venkaiah Naidu.—You are kind enough to give permission to seven Ministers.

Sri Poola Subbaiah:—In the notice "Irregular procedure in the allotment of houses to the applicants by the Andhra Pradesh Housing Board at Kukatpally, Hyderabad." అని వున్నది. ఆ కన్‌సరన్డ్ మినిస్టర్ ఉన్నట్లయితే అన్నివిషయాలు స్పష్టంగా చెప్పేదానికి వీలు ఉంటుంది.

Mr. Deputy Speaker: —Shall I postpone it?

Sri P. Subbaiah:—No Sir, కన్‌సరన్డ్ మినిష్టర్ లేకుండా యిచ్చే జవాబులకు తలో, తోక లేకుండా పోయే పరిస్థితి వున్నది. అట్లా కాకుండా ఫిలప్ చేయాలి. It is the duty of the Speaker to safeguard the rights of the House by pulling up the Ministers when they go wrong.

Mr. Deputy Speaker:—In my opinion Mr. Ayyapu Reddy will satisfy you all. Whatever clarification you want, you can put it and I hope he will definitely satisfy you.

శ్రీ గొతు లచ్చన్న :—అధ్యక్షా, ధర్మారెడ్డిగారు యిదివరకు హౌసింగ్ బోర్డ్ చైర్మన్‌గా ఉండేవారు. కూకట్‌పల్లిలో ఈ యిళ్లకు ఎవరెవరు ధరఖాస్తులు పెట్టుకున్నారో వారికి 86 వేల రూపాయలు ఒక యింటికి అని ధర నిర్ణయించారు, దానిలో పదవ వంతు డబ్బు డిపాజిట్ చేయమని నోటీసులు యివ్వడం వారు ఆ డబ్బు కట్టడం, ధర పెంచడం వేరే విషయం. మా అందరికి యిళ్ళు యిస్తామని అగ్రిమెంట్ ఒకటి సర్‌క్యులేట్ చేశారు. ఎవరెవరైతే డబ్బుకట్టారో వారందరికి యిళ్ళు కట్టి యిస్తామని అగ్రిమెంట్ జరిగింది. ఇంకా యిళ్ళుకట్టడం పూర్తి కాకముందే ఫస్టు యిన్‌స్టాల్‌మెంట్ పే చేసిన తరువాతనే ఈ అగ్రిమెంట్ లన్నీ సర్‌క్యులేట్ చేశారు. సంతకాలు పెట్టించుకోవడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, పవిత్రన్‌గారు వాదోపవాదాలు చేసుకొని, పరస్పర విమర్శలు చేసుకొని వీటి కమిషనర్‌గా పనికిరారని, హౌసింగ్ బోర్డు మేనేజిమెంట్‌కు పనికి వస్తారని వారిని ఎమ్.డి.గా నియామకం అయిన తరువాత దీనిని ఆక్షన్‌లోకి

దింపారు. ఎవరికి ఏ యిల్లు వస్తుందో ఆక్షన్ వేయడానికి బదులు దరఖాస్తుదారులు ఎక్కువ అయినారు కాబట్టి ఎవరికి యిల్లు యివ్వవచ్చునో అనే దానికి ఆక్షన్ వేయాలని ప్రభుత్వము, మేనేజిమెంట్ ఒక నిర్ణయం చేసినది. మొట్టమొదట దరఖాస్తు దారులు అందరికి యిల్లు యిస్తామని ఎవరికి ఏ నంబరు కలిగిన యిల్లు యివ్వడం అనే దానికి ఆక్షన్ వేయడమనేది ఒరిజినల్ ఒప్పందం. ఆ ఒప్పందం తారుమారు చేసి డ్రాయింగ్ ఆఫ్ లాట్స్ అని దానియొక్క ఆబ్జక్టునే మార్చారు. ఏ యిల్లు ఎవరికి యివ్వాలనే లాట్ బదులు ఉన్న యిల్లు ఎవరికి కేటాయింపు అవుతుంది అని-దరఖాస్తుదారులు ఎక్కువ అయినారు అని డబ్బు కట్టిన వాళ్లలో ఆందోళన వచ్చింది. ఇంత డబ్బు కట్టాము, మాకు అగ్రిమెంట్ అయింది, యిప్పుడు మాకు ఈ విధంగా అన్యాయం జరుగుతున్నది. న్యాయంగా ఎవరికి ఏ యిల్లు కేటాయింపు అనే దానికోసరకే లాట్ వేయాలి. ఆ మెంబర్స్ ఎవరికి యిల్లు యివ్వడం జరగలేదు. దరఖాస్తుదారులు ఆక్షన్ రోజున బాయ్‌కాట్ చేస్తాము అన్నారు. ఆ ఫోటోలనీ సెట్ ఉన్నాయి, అవి తమకు పంపిస్తున్నాను. దయచేసి తమరు విచారణ చేయండి. (ఆ ఫొటోలన్నీ డిప్యూటి స్పీకర్ గారికి యిచ్చారు) వారితో లీగల్‌గా అగ్రిమెంట్ చేసుకొన్న తరువాత వారికి యిల్లు యివ్వకుండా ఏమిటి ఈ అన్యాయం అని అడిగిన వారికి పోలీసువారి చేత బైటికి నెట్టించే పరిస్థితి రావడం ప్రభుత్వ హౌసింగ్ బోర్డు యొక్క సాంప్రదాయం ఏమిటో అర్థం కావడంలేదు. అగ్రిమెంట్ ప్రకారం ఎవరికి ఏ యిల్లు కేటాయింపు అనే పద్ధతిని తిరిగి ప్రభుత్వం అమలు పరచి దరఖాస్తుదారులు ఎవరెవరైతే అగ్రిమెంట్స్ చేసుకొన్నారో, ఆ అగ్రిమెంట్ పరతులు అమలు పరచడానికి ప్రభుత్వం హామి యిస్తుందా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—లచ్చన్నగారు చాల వివరాలు చెప్పారు. న్యాయశాఖా మాత్యులు గారు విషయాలన్నీ సమగ్రంగా చూచేవారు కనుక వారు కేవలం స్టేట్‌మెంట్ వరకే ఉండకుండా ఉంటారనే దృష్టితో యిది తీసుకువస్తున్నాను. 1979 లో ఆనాడు దరఖాస్తులన్నీ తీసుకొని అదే లాస్టు డేట్ అని చెప్పారు. అప్లికేషన్స్ తీసుకొనేటందుకు 18-9-1979 లాస్టు తేదీ అని చెప్పారు. కాని లాటరి వేసిన 14-11-1981 After the expiry of the last date till the draw has taken place, fresh applications were called for and they were taken. లాటరి వేసేటప్పుడు అన్నిటికన్న పెద్ద ఫ్రాడ్. లాస్టు డేట్ అయిన తరువాత అప్లికేషన్స్ తీసుకోవడం అనేది యిక్కడ ఉన్నటువంటి కుంభకోణం. మొట్టమొదట యింటికి కావలసిన డబ్బు-యిన్‌స్టాల్‌మెంట్ చెల్లించేటటువంటిది కాకుండా క్రొత్త అప్లికేషన్స్ ఎందుకు తీసుకొన్నది అంటే ఒక్కొక్కరు చాటుగా రు. 3 వేలు, 4 వేలు యిస్తున్నారని, నా దగ్గర ఆధారాలు లేవు గాని రకరకాలుగా చెప్పారు. కాని డబ్బు తీసుకొని క్రొత్త అప్లికేషన్స్ రూల్స్‌కు విరుద్ధంగా ఆఫర్ చేశారు. 1979లో లాస్టు డేట్ వరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య తక్కువ ఉన్నాయి, యిళ్ల సంఖ్య ఎక్కువ వున్నాయి. అప్పుడే యిచ్చినట్లయితే సరిపోయేది. అప్పుడు పంచలేదు. పంచకపోగా

ఫ్రెష్ అప్లికేషన్స్ తీసుకొన్నారు. అందులో కూడ పెద్ద కుంభకోణం జరిగింది. లాటరి డ్రా చేయకముందే డబ్బు తీసుకొని నంబర్‌లతో ఎలాట్ చేసి ఫైనల్‌గా ఎగ్రిమెంట్ అయిన వ్యక్తులను కూడ ఈ లాటరి చిట్‌లో పడవేశారు. చాల ఆశ్చర్యకరమైనటువంటిది. ఫోటోలు నా దగ్గర కూడ ఉన్నాయి. పంపిస్తున్నాను. కుర్చీలు కాలి పోలీసులు నిండా ఉన్నారు ఒక్కొక్కరు నిలువెత్తు కట్టలతో అంజయ్య అనే వ్యక్తి పేరుతో వచ్చిన దరఖాస్తు వున్నది దాని వెంబడి జత చేసిన ఫోటోలు యివన్నీ పంపుతున్నాను. (ఫోటోలు డిప్యూటి స్పీకర్ గారికి పంపించారు) ఒక్కరిమాలు జరగకూడదు. ఇది రెగ్యులర్ బిజినెస్ క్రింద పోకూడదు. కఠినమైన చర్యలు తీసుకోవాలి, న్యాయంగా వ్యవహరించాలని కోరుతున్నాను.

11-10 a. m శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, వెంకటేశ్వర్లు అనే ఎం.ఐ.జి. హౌస్ ఎలాటి వున్నాడు. అతనికి రిజిస్టరు అయింది. సొసైటీలో రిజిస్ట్రేషను నెంబరు ఇచ్చారు. వారు చెప్పినట్లుగా, ఆ తరువాత, 79 లో ఆ ప్రాసీజరు అంతా కూడా జరిగింది. ఆ తరువాత ఒక ఉత్తరువు కూడా ఇచ్చారు. నీకు హౌస్ వచ్చింది. ఫస్టు ఇన్‌స్టాల్‌మెంట్ రు. 5,500 కట్టమన్నారు. ఆ మొత్తం అతను కట్టాడు. ఎగ్రిమెంటులో ఎంటర్ అయినాడు. అప్పుడు హౌసెస్ ఎక్కువ వున్నాయి, అప్లికేషన్లు తక్కువ వున్నాయి. అందువలన. అప్పుడు వారు చెప్పినదేమిటి? డ్రా చేసి మీకు నంబరు యిస్తాము, ఏ నంబరు వచ్చింది తెలియజేస్తాము, అది ఎలాట్ చేస్తాము అన్నారు. ఆ విధంగా నంబర్ ఇల్ బి ఎలాటెడ్ ఆఫ్టర్ డ్రాయల్ అని వారికి యిచ్చారు. ఆ తరువాత రెండవ ఇన్‌స్టాల్‌మెంటు రు. 6,500 కట్టమన్నారు. తొమ్మిది నెలల తరువాత యింత కట్టమన్నారు, ఆ తరువాత యింత కట్టమని అందులో ఆ విధంగా పొందుపరిచారు. అందువలన, దానివ్యాకారం ట్రాన్సాక్షన్ కంప్లీట్ అయింది. ప్రాసీజరు—వారికి సంబంధించినంతవరకూ కంప్లీట్ అయింది పోతే, మిగిలిన హౌసెస్‌కు సంబంధించి అప్లికేషన్స్ పిలిచి, ఫ్రెష్ అప్లికేషన్స్ తెప్పించి ఆ విధంగా వారికి మిగిలినవి యివ్వడం ధర్మం, అంతేగాని, వారినీ వీరినీ జతపరచి మళ్ళీ డ్రా చేసి యిస్తామనడం న్యాయం కాదు. మెదట ఎవరికి నంబరు లేకుండా ఎలాట్‌మెంట్ యిచ్చారో, ఎవరైతే ఇన్‌స్టాల్‌మెంటు కూడా కట్టి ఎగ్రిమెంటులోకి ఎంటర్ అయివున్నారో వారికి యిప్పుడు దీనివలన ఇళ్ళు లేకుండా పోయే ప్రమాదమున్నది. ఇది కేవలం అన్యాయం, ఇర్రెగ్యులర్ ప్రాసీజర్. కాబట్టి, మొదటి డ్రాను అసర్ చెయ్యండి. తరువాత వచ్చిన అప్లికేషన్లకు ఫ్రెష్‌గా డ్రా చేసి వారికి ఇవ్వడం న్యాయం. అలా కాకపోతే చాలా అన్యాయం చేసినట్లవుతుంది ఆ తరువాత అంతా ఎగబ్రాకారు, వారిని పోలీసులతో కొట్టించడం అమానుషం ఇది అనుసరించవలసిన పద్ధతి కాదు. హౌసింగ్ బోర్డు యీ విషయంలో చాలా తప్పిదం చేసింది. ప్రభుత్వం యిటువంటి కార్యక్రమాలు జరుగకుండా దీనిపై తగు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి. సురేందర్ రావు :—అధ్యక్షా, చాలామంది సభ్యులు యీ విషయంలో చాలా వివరంగా చెప్పారు. 1979వ సంవత్సరంలో హౌసింగ్ బోర్డు వారు కొన్ని కేటగిరీస్ క్రింద అప్లికేషన్సు కాల్ ఫర్ చేశారు. అందులో హైయర్ ఇన్‌కం గ్రూప్, మిడిల్ ఇన్‌కం గ్రూప్-1, మిడిల్ ఇన్‌కం గ్రూప్-2—ఎకనామికల్లీ వీకర్ సెక్షన్—అని తెలియజేశారు వాటికి అనుకూలంగా అప్పట్లో దరఖాస్తులు యివ్వడం జరిగింది. రెండేళ్లు తరువాత, హయ్యర్ ఇన్‌కం గ్రూప్‌కు హౌడ్కో ఫైనాన్స్ చెయ్యడం లేదు. మేము ప్లాట్స్ ఎలాట్ చేస్తాం, ఇళ్లు కట్టించి యిచ్చే పరిస్థితి లేదు—అని తెలియజేశారు. ఇందులో వింతయిన విషయమేమంటే - హౌడ్కోవారు ఎన్ని చ. గజాలవరకు వుంటే ఫైనాన్స్ చేస్తారో ఆ విషయం తెలియకుండానే హౌసింగ్ బోర్డువారు అప్లికేషన్స్‌ను కాల్ ఫర్ చేశారా? ఆదేమీ తెలియకుండానే డిపాజిట్స్ తీసుకుని తమవద్ద ఆ డబ్బంతా పెట్టుకున్నారా? అని మీ ద్వారా నేను అడుగుతున్నాను. ఇప్పటివరకూ కూడా యీ హయ్యర్ ఇన్‌కం గ్రూప్ వారికి ప్లాట్స్ ఎక్కడ యిస్తారో నిర్ణయం చెయ్యలేదు. అంతేగాక, హయ్యర్ ఇన్‌కం గ్రూప్ వారికి అనుకున్న ప్లాట్స్ ఇంకొకరి క్రింద యుటిలైజ్ అయ్యట్లుగా తెలిసింది. పోతే ఎం.ఐ.జి రెండు కేటగిరీస్ విషయంలో ఆ రెండు డిజైన్ 1—2 లలో ఏ డిజైనో అడిగారుతప్ప అప్పట్లో ఆ అప్లికేషన్సులో ఇంకేమీ అడుగలేదు, దానికి అనుగుణంగానే ఒకటవ నెంబరు డిజైనులో ఇంటరెస్టు వున్నవారు అది కావాలని రెండవ నంబరు డిజైన్ లోయింటరెస్టు వున్నవారు రెండవ నంబరు కావాలని అడిగారు. ఇప్పుడు ఎం. ఐ. జి—1కి ఐతే ఇంత ఇన్‌కం వుండాలని, 2కి ఐతే, ఇంత ఇన్‌కం వుంటేనే ఎలిజిబుల్ అని యీ విధంగా కొత్తగా హౌసింగ్ బోర్డు వారు చెబుతున్నారు. హౌడ్కోకు దీనిలో ఏ విధమైన రెస్ట్రిక్షన్ లేదు. ఎం. ఐ. జి—1? ఎం. ఐ. జి-2? అనేది లేదు. ఎం. ఐ. జి వారు రు. 700 నుంచి 1500 మధ్య ఏదో ఒక ఫిగర్ వుంటుంది తప్ప యీదులో యీ ఇన్‌కం, ఆ ఇన్‌కం అని రెండు కేటగిరీస్ లేవు. అదిప్పుడు కొత్తగా క్రియేట్ చేస్తున్నారు. '79 లో వేలరు డిపాజిట్ తీసుకుని ఇప్పుడు యీ విధంగా చెబుతున్నారు. అప్పుడు అప్లికేషన్సు కంటే హౌసెస్ ఎక్కువ వున్నాయి. అప్పుడు అందరికీ ఇవ్వగలిగే పరిస్థితివున్నది. ఇప్పుడు యీ విధంగా చెయ్యడంవలన ప్రభుత్వంపైన యిటువంటి ఇన్‌స్టిట్యూషన్స్‌పైన ప్రజలకు ఏమి నమ్మకం వుంటుంది? అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఈ లాటరీ వేసినప్పుడు 99-79 అనే నంబర్లు రెండుసార్లు వచ్చాయి, అంటే, డబుల్ నం. వచ్చింది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? లాటరీ వేస్తే ఒక నంబరే వుండాలి. ఒక నంబరు రెండుసార్లు వచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అందుచేత, లాటరీ నిర్వహణలో కొంత పొరబాటు జరిగినట్లుగా అర్థమవుతున్నది. ఇప్పుడు నార్మ్స్ మార్చడం, ఎం. ఐ. జి, హెచ్. ఐజి గ్రూప్స్‌కు ఇప్పుడు ఇన్‌కం ఫిక్స్ చెయ్యడం న్యాయమైన పద్ధతి కాదు మిత్రులు చెప్పినట్లుగా, హౌడ్కో బ్రాసీజరులో కూడా అది లేదు. అందుచేత.

ఆ నాడు డబ్బు కట్టినవారికి ఎటువంటి షరతులూ లేకుండా ప్రయారిటితో యిళ్లు యిచ్చే పద్ధతి ప్రవేశపెట్టకపోతే వారికి అన్యాయం చేసినవారవుతారు. మళ్లీ వారు కోర్టుకు వెళ్లడం, ఇక్కడకు తీసుకురావడం ఇదంతా మంచిది కాదు. అసలు యీ పద్ధతి ఎందుకు ప్రవేశపెట్టారో ఆ వివరాలన్నీ చెబితే దానిని బట్టి అడగడానికి వీలుగా ఉంటుంది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:-అధ్యక్షా, దీనికంతటికి ప్రభుత్వం ఒకటే సమాధానం చెబుతున్నది. మేము మొన్ననే సర్వే చేశాము, కూకట్ పల్లిలో అంటున్నారు. ఈ హౌసింగ్ బోర్డు ఒక్క కూకట్ పల్లి ఏరియాలో సర్వే చేస్తే సరిపోతుందా? లేక ఎంప్లైర్ హైదరాబాదులో అవసరం లేదా? ఇప్పుడు ఎవ్వయ్ చేసినది-కూకట్ పల్లిలో సర్వే చేసిన దానికి సంబంధించేనా, లేక దేశమంతటినుండి అప్లికేషన్సు వచ్చాయా? ఆ విషయం వారు క్లారిఫై చేయాలి.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—అధ్యక్షా, దీనికి సంబంధించి కొన్ని ఫాక్ట్సు చెబుతాను దీనిలో ఎల్. ఐ. జి హౌసెస్ 951 తయారవుతూ వున్నాయి. ఇంకా కంప్లిట్ కాలేదు. ఐతే, అప్లికేషన్సు 5,407 వచ్చాయి. ఎం ఐ. జి-1 తయారవుతున్న ఇళ్ళు 472. అప్లికేషన్సు 1771 వచ్చాయి. ఎం ఐ. జి-కి సంబంధించి తయారైన ఇళ్ళు 342; అప్లికేషన్సు-602 ఐతే. వారు మాక్సిమమ్ లాండు యూజ్ చెయ్యాలనుకున్నారు. అంచకని, సెపరేట్ గా ఇండివిడ్యువల్ హౌసెస్ కట్టకుండా ప్లాట్స్ యిస్తాము-అంటున్నారు. ఇప్పుడు ప్రతి ఒక్క ఎప్లికెంట్ కూ కూడా, లాట్స్ డ్రా చేసిన వారికి, ఎలాట్ చెయ్యగా, మిగతా వారందరికి కూడా, హౌసింగ్ బోర్డు ఫ్లాట్స్ కట్టించి తప్పక యిస్తుంది. యిస్తామని కూడా చెబుతున్నారు. ఐతే, ప్లాట్స్‌కు బదులు ఇండివిడ్యువల్ హౌసెస్ ఐతే బెటర్ అనే దృక్పథం సాధారణంగా వుండవచ్చు ఐతే, యీ హౌసెస్ ఇంకా కంప్లిట్ కాలేదు. ఎవరికి హౌసెస్ ఎలాట్ కాలేదు. ఇండివిడ్యువల్ గా వచ్చిన ఎలాటీస్ మిగతా ఎమౌంట్ యిస్తే అవి కంప్లిట్ చేసి, మళ్లీ ఇంకొకసారి డ్రా చేసి, వారికి యిచ్చే పద్ధతి వుంది. సభ్యులు - యీ లాట్స్ డ్రా చెయ్యడంలో యిరెగ్యులారిటీస్ జరిగాయని చెప్పారు. నేమ్ నం. వచ్చిరని వెంకట్రస్వనాయుడుగారు చెప్పారు. ప్రతి వంద ఇళ్లకు పది ఇళ్ళు గవర్నమెంటుకు రిజర్వుచెయ్యాలని, యీ లాట్స్ డ్రా చెయ్యడంలో కొన్ని అప్లికేషన్స్ డేట్ తరువాత వచ్చినవాటిని ఎక్స్‌క్లూడ్ చేశారని యిలాంటి ఇరెగ్యులారిటీస్ జరిగినవని ఆరోపణలతో వలుగురైదుగురు వాన్ ఎలాటీస్ హైకోర్టులో రిట్స్ వేశారు. వారు మెయిన్ గా ఎటాక్ చేస్తున్నది ఇరెగ్యులారిటీస్ ఇన్ ఎలాట్ మెంట్ - అంతేగాని, మాలాఫైడిస్ గాని కుంభకోణం జరిగినట్లుగాని ఎవరూ ఎలిజ్ చెయ్యడం లేదు. ఇంతకుముందు నేను చెప్పినట్లుగా కనీసం 1600 మంది ఎలాటీస్ వున్నారు. ఐతే, వెంటనే వారికి ఇళ్ళు స్వాధీనం చెయ్యడం వుండదు. ఈ లాట్స్ డ్రా చెయ్యడంలో, ఇప్పుడు లచ్చన్నగారు చెప్పినట్లుగా, ఎగ్రిమెంటు, కండిషన్సు ఉల్లంఘించడం జరిగిందని

వారు ఎలిజ్ చేశారు రిట్స్‌లో. హౌసింగ్ బోర్డు వారు మేమెలాంటి ఇరెగ్యులారిటీస్ కమిట్ చేయ్యలేదు అంటున్నారు. అది నేనిప్పుడు సమర్థించడంలేదు. ఈ మొత్తం విషయమంతా హైకోర్టు ముందువుంది

శ్రీ పూల సుబ్బయ్య:—మొదట కాల్ ఫర్ చేశారు. ఆ టైములో వీరు దరఖాస్తులు పెట్టుకున్నారు పెట్టుకున్నా వారికి ఇంకా రాలేదు. ఫైనలైజ్ చేసి ఎలాట్ మెంటు ఒకటి పంపించారు. అందులో ఎం. ఐ జి అయితే యింత మొదటి ఇన్‌స్టాల్ మెంటు కట్టాలి అన్నారు. కట్టారు. ఎగ్రిమెంటులో ఎంటర్ అయినారు. డ్రా చేసి నంబరు ఇస్తామన్నారు. అంటే, ట్రాన్సాక్షన్ అంతా కంప్లీట్ అయింది. అది మీరు ఆనర్ చెయ్యాలి గదా.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—తప్పక ఆనర్ చెయ్యాలి. ఆనర్ చెయ్యక పోవడం అనేది లేదు. ఎందుకంటే — the Housing Board will be liable to pay damages also if they are not honouring the rights of the applicants. The Housing Board has to fulfil the conditions and terms of the agreement entered into with the applicants. దీనిని డిస్‌ప్యూట్ చేయడం లేదు. ఎలాట్ మెంట్‌లో ఇరెగ్యులారిటీస్ జరిగా 11-20 a.m. యని ఆరోపించారు. ఆ విషయంలో హైకోర్టులో ఛాలెంజి చేసారు. ఎలాట్ చేసిన వారు ఇరెగ్యులారిటీస్ జరుగలేదని సక్రమంగానే జరిగాయని నాచురల్‌గా చెబుతారు. ఈ విషయం హైకోర్టులో పెండింగుగా ఉంది Housing Board is a party and naturally the allottees will also be a party. The Matter will be decided by the High Court. ఇరెగ్యులారిటీస్ ఉంటే వెట్ ఎసైడ్ చేస్తారు. ఈ కాలంలో ఎవరికి ఇండ్లు ఇవ్వడానికి లేదు. The houses have not been allotted and they have not been completed. హైకోర్టు డిసైడ్ చేసిన తరువాత మిగతా ఎలాటీస్, ఎలాటైన వారి డిస్‌ప్యూట్ సెటిల్ అయిన తరువాత నాన్ — ఎలాటీస్‌కు సంబంధించి ఎష్యూరెన్స్ ఇస్తాను— according to the terms and conditions, they will allot flats.

(9) Settlement of demands of the State Rajakas.

శ్రీ ఎం. భగవన్నాథం :— గత మార్చిలో రజక సంఘ అధ్యక్షులు అంజయ్య గారు అమరణ దీక్ష వహించిన సందర్భంలో ముఖ్యమంత్రి మొదలైన వారు వెళ్ళి వారి ప్రధానమైన కోరికలు తీరుస్తామని చెప్పి అందుకు ఒక సలహా సంఘాన్ని వేసారు. ఆ కోరికలు ఏ మేరకు తీర్చారో మంత్రి గారు తమ సమాధానంలో చెప్పవచ్చు. వారి ప్రధానమైన కోరిక ఏమిటంటే— మొత్తం ఉత్తర భారత దేశంలో రజకులను షెడ్యూల్డు కులాల్లో చేర్చారు కనుక ఈ రాష్ట్రంలో కూడా ఆ విధంగా సిఫార్సు చేయాలని అడిగారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆ రకంగా సిఫార్సు చేసారని తెలుస్తున్నది. మన విదేశాంగ శాఖామాత్యులు పి.వి. నరసింహా రావు గారు మరొక మంత్రి యోగేంద్ర మక్వానా గారికి ఉత్తరం వ్రాస్తూ మన లెక్కల ప్రకారం 82

లక్షల మంది రజకులున్నారని గత 30 సంవత్సరాలుగా నిమ్న జాతులలో చేర్చ వలసిందిగా వారు డిమాండు చేస్తున్నారని కనుక వారి న్యాయ సమ్మతమైన కోరికను పరిశీలించాలని చెప్పారు. ప్రక్క రాష్ట్రాలలో కూడా ఆ విధంగా కోరుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధ గా అంగీకరించాలని కోరుతున్నాను. వారి కోరికలను పరిశీలించడానికి ఒక సలహా సంఘాన్ని వేసారు. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు వారు వారి పేర వున్న చెరువులను రిజర్వ్ చేయాలని 1978 లో జి.ఓ ఇచ్చారు. అయినప్పటికి సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నట్లు కనిపిస్తుంది. వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి వేరే డైరెక్టరేటు పెట్టారు. ఇంతవరకు వారి కోరికల విషయమై ఏమీ చర్యలు తీసుకున్నట్లు కనపడడం లేదు. కనుక వారి తొమ్మిది కోరికలలో ఏ మేరకు పరిష్కారం జరిగింది, ఏమి చేయనున్నది మంత్రి వర్యులు తెలియ చేసినట్లయితే కొంత తృప్తిగా ఉంటుంది. వారి న్యాయమైన కోరికలను తెలిపే అనేక పత్రాలను రజక సంఘ నాయకులు ఇచ్చారు. వాటిని తమకు అంద చేస్తున్నాను వాటిపై సానుకూలమైన చర్య తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు —రజక సంఘ అధ్యక్షులు డా అంజయ్య గారు 10 డిమాండ్లతో కూడిన మెమొరాండమును ముఖ్య మంత్రి గారికి ఇచ్చి అది పరిష్కారం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చెప్పిన మాట వాస్తవం. తరువాత మంత్రిగారు డా అంజయ్య గారు ఇతర అధికారులు కూర్చుని ఈ డిమాండ్ల విషయంలో చర్చలు చేస్తాం, అందుకు అనుగుణంగా డిమాండ్లు పరిశీలన చేయడానికి సలహా సంఘం వేయడం జరిగింది. దాదాపు 10 డిమాండ్లు ఉన్నాయి. మొదటి డిమాండు జగన్నాథం గారు చెప్పినట్లు రజకులను నిమ్న జాతులలో చేర్చాలనేది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిమ్న జాతులలో చేర్చే కొన్ని కులాల గురించి ఆలోచించాలని వారి అభిప్రాయాన్ని అడగడం జరిగింది. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తమ అభిప్రాయం పంప లేదు. దానిని చర్చించే సందర్భంలో ఈ విషయం కూడా దృష్టిలో పెట్టుకుంటామని మనవిచేస్తున్నాను. రజకులకు ప్రత్యేకంగా దోబీఘాటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలకు పంచాయత్ రాజ్ డిపార్టుమెంటుకు వ్రాయడం జరిగింది. తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వారికి కొన్ని చెరువులు కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. రజకులకు ప్రత్యేకంగా ఫైనాన్సు కార్పొరేషను ఏర్పాటు చేయాలని అడిగారు. విసి ఫైనాన్సు కార్పొరేషను ఒకటి పని చేస్తున్నది. ప్రస్తుతం రజకులు వెనుకబడిన తరగతులలో చేర్చబడి ఉన్నారు. అందువల్ల వారికి ప్రత్యేకం ఫైనాన్సు కార్పొరేషను అవసరంలేదని వెనుక బడిన తరగతులకు చెందిన వారు కావడంవల్ల బిసి ఫైనాన్సు కార్పొరేషన్ నుంచి వారికి సహాయం మిగతా వెనుకబడిన తరగతుల వారితో బాటు అందుతుందని అందువల్ల వారికి ప్రత్యేకంగా అవసరం లేదని నిర్ణ

యానికి వచ్చారు వారి మరొక కోరిక లోకల్ బాడీస్‌లోను ఇతర సంస్థలలోను రజకులకు ప్రత్యేకం రిజర్వేషను కావాలని. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు లోను ఇతర లోకల్ బాడీస్‌లోను వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఏర్పాటు చేసారు. రజకులు కూడా ప్రస్తుతం బిసిలుగా ఉన్నారు కనుక వారి వారి చరిత్రను బట్టి ప్రాధాన్యతను బట్టి రాజకీయ పార్టీలు కాని ఇతరులు కాని రజకులకు కూడా స్థానం దొరికే అవకాశం ఉంటుంది కనుక ప్రత్యేకంగా రజకులకు ఫలానా కులంగా రిజర్వేషను ఇవ్వాలని అనుకోలేదు. ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు ఉన్న రిజర్వేషన్లు రజకులకు కూడా సరిపోతాయని భావించడం జరిగింది. ఈ విధంగా కొన్ని డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం పరిశీలన చేయడం జరిగింది. తగిన చర్యలు తీసుకున్నారు. ఇంకా అవసరమైన చర్యలు తీసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది.

(10) Purchase of books by the B.D.O. Madhira from the Private Publishers at abnormal rates.

(శ్రీ) ఎం. ఓంకార్ :— 1979 అంతర్జాతీయ బాలల సంవత్సరం. పిల్లలు 11-30 a.m.
విద్య విజ్ఞాన అభివృద్ధికై వెచ్చించవలసిన ధనాన్ని కొంతమంది స్వార్థపరులైన అధికారులు వర్తకులు తమ జేబులు నింపుకోడానికి వినియోగించడం జరిగింది. ఇదివరలో 1980లో శాసన సభలో చెప్పాను. టైటిలు ఒక విధంగా ఉంటుంది. కంటెంటు మరొక విధంగా ఉంటుంది. పైన కారల్ మార్క్స్ అని ఉంటుంది. లోపల డుడుంబు అని ఉంటుంది. ధర ఎక్కువ, పేజీలు తక్కువ. పుస్తకాలు. పిల్లలు చదవడానికి ఉపయోగపడేవి కావు.

ఈ ఇర్రెగ్యులారిటీస్ ఒక్క గుంటూరు జిల్లాలోనే కాదు, ఇతర జిల్లాల్లో కూడ జరిగింది. సమగ్రముగా విచారణ చేయాలని చెప్పాను. నా దగ్గర 12 పుస్తకాలు వున్నాయి. ఇవి 1979లో కొన్నవి. 24 పేజీల పుస్తకం రు. 8/లు. ఇది 1979 నాటి ధర. ఇప్పటి ధర కాదు. 40 పేజీల పుస్తకం రు. 4/ లు. 64 పేజీల పుస్తకము రు. 5/ లు. మహతి, ప్రేమమూర్తి, పెద్ద కావు, అమారాధ, మంజూష. ఇవి పిల్లలకు పనికివచ్చే పుస్తకాలా? ఈ పుస్తకాలు పట్టిక వెంబడి మంత్రిగారికి పంపుతున్నాను గవర్నమెంటు ముద్రణాలయములో ఏ రేటుకు సప్లయి చేస్తున్నారో తెలుసు. నేను 1980లో యిచ్చిన ప్రశ్నకు సమాధానముగా దీనిని చూడాలని మనవిచేస్తున్నాను. అప్పుడు పంచాయతీరాజ్ మంత్రిగా వున్న బాగారెడ్డిగారు పరిశీలించి 1980లో మాకు ఒక నోట్ యిచ్చారు. వారం రోజులలో ఎంక్వయిరీ చేసి యిచ్చారు. ఇది ప్రిలిమినరీ ఎంక్వయిరీ, సమగ్రముగా ఎంక్వయిరీ చేసి తెలుపుతామని ఆయన అన్నారు. ఆ ఎంక్వయిరీలో నేను చేసిన ఆరోపణలన్నీ ఋజువైనాయి. అంతకంటె అదనముగా ఋజువైనాయి. కాని దురదృష్టకరమేమంటే పూర్తి ఎంక్వయిరీ రిపోర్టు యివ్వలేదు. ఏమి చర్య తీసుకొన్నదీ తెలియలేదు. ఇప్పుడిచ్చిన పుస్తకాలు ప్రభు అండ్ కో పబ్లికేషన్వి.

వారు నేను ఆరోపణ చేసిన సంస్థలలో వున్నారు. పూర్తి రిపోర్టు యివ్వకపోగా ప్రధాన నేరస్తులు డబ్బు యిచ్చి కేసు నుంచి బయట పడ్డారు. ఇంతవరకు వారిని ముట్టుకోలేదు. అన్ని రకాల ప్రొటెక్షన్ యిస్తున్నది. నన్ను హత్య చేస్తామని బెదిరింపు ఉత్తరం రావడమే కాకుండా అప్పటి స్పీకర్ కొండయ్యచౌదరి గారికి కూడ బెదిరింపు లెటరు వచ్చింది. ఈ లెటర్స్ స్పీకర్ గారి ఛాంబర్స్‌లో అప్పటి స్పీకర్ కొండయ్యచౌదరిగారు కైర్లాం బ్రాంచి డి.ఇ.ఓ కి యిచ్చాము. ఇది 1980లో జరిగింది. ఈ రోజువరకు దానిపైన చర్య లేదు పోగా ఒరిజినల్ లెటర్స్ వారికి యివ్వలేదని మాకు లెటర్ వ్రాశారు స్పీకర్ గారి ఛాంబర్స్‌లో ఒరిజినల్ లెటర్స్ యివ్వడం జరిగింది. ఈ బుక్ సెల్లర్స్ పలుకుబడి గలవారు, డబ్బు వున్నవారు, క్రిమినల్ కేసు నుంచి తప్పించుకొన్నారు. విద్యాశాఖను మోసము చేశారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం పేరుతో మొత్తము డబ్బు పంచాయతీ రాజ్ శాఖాధికారులు పంచారు. ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకోవాలి. దీనికి అనుగుణమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— ఇది మా శాఖకు చెందిన విషయం కాదు. ఎట్లా పొరపాటు పడినారో, నాకు వచ్చిన నోటీలో నోట్ పుస్తకాలకు సంబంధించిన వివరణ యివ్వడం జరిగింది. ఏమైనా కాని ఈ విషయం గురించి ఎంక్వయిరీ చేయాలని పంచాయతీ రాజ్ శాఖవారిని కోరుతాము. నోట్ బుక్స్ అనుకొని కలెక్టరుకు టెలిగ్రామ్ యిచ్చాము. మరల కలెక్టరుకు టెలిగ్రాము యిస్తాము. పుస్తకాలను చూస్తున్నాము. బుక్ కంటెంట్స్ బాగానే వున్నాయి. ధర ఎట్లా ఫిక్స్ చేశారో నాకు తెలియదు. దీన్ని గురించి సమగ్రమైన ఎంక్వయిరీ జరపవలసినదని పంచాయతీ రాజ్ వారికి తెలియచేస్తాము. దీనిని తప్పుగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు పోస్టు చేశారు పంచాయతీ రాజ్ డిపార్టుమెంటుకు కమ్యూనికేట్ చేస్తాము.

(11) Shifting of the Primary School from Yellareddiguda to Ameerpeta High School Building.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇటీవల ఎల్లారెడ్డిగూడెంలో వున్న ప్రైమరీ స్కూలును ఆ బిల్డింగ్ నుంచి తీసివేశారు. ఆ బిల్డింగు యజమాని పెద్ద భూస్వామి, ధనవంతుడు స్థానికంగా వున్న విద్యాశాఖాధికారులతో లాలూచీ పడినారు. ఆ యజమాని కోర్టు ఆర్డరు తీసుకొని ఆ బిల్డింగునుంచి స్కూలును తీసివేశారు. తాళాలు వేశారు. రికార్డు అంతా ఆ బిల్డింగులో వుంది ఆ స్కూలును తీసుకు వచ్చి అమీర్‌పేటలో ఇంతవరకు నడుస్తున్న స్కూలులో పెట్టారు. అమీర్‌పేటలో వున్న స్కూలు ఇప్పటికే ఓవర్ క్రౌడెడ్. రెండు షిఫ్టులలో నడుపుతున్నారు. వీరు కూడ వస్తే ఇంకా ఎంత ఓవర్ క్రౌడెడ్‌గా వుంటుందో వేరే చెప్పవలసిన పని లేదు. పిల్లల చదువు దెబ్బతింటున్నది. ఈ ప్రైమరీ స్కూలును మూసివేయాలని కాదు వా ఉద్దేశ్యము. ఈ స్కూలు పిల్లలకు మంచి

వసతి కలుగచేయాలని చెబుతున్నాను అదే బిల్డింగును స్వాధీనం చేసుకొనడమో వేరే వసతి చూపించడమో చేయాలి.

శ్రీ బి. వెంకట్రామారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ ప్రైమరీ స్కూలు బిల్డింగు కండిషన్ బాగా లేదు. అంతకుముందు మంత్రి జనార్దనరెడ్డి గారు, నేను వెళ్ళి చూడడం జరిగింది. ఆ ఇంటి ఓనరుకి నోటీసు పంపించడం జరిగింది. ఈ బిల్డింగు రిపేరు చేయించి యివ్వాలని, యిస్తే తగిన అద్దె యివ్వడానికి కూడ ప్రభుత్వం సిద్ధముగా వుంటుందని చెప్పాము. రిపేరు చేస్తామని, ఎండాకాలంలో శలవులలో ఖాళీ చేయాలంటే చేశారు. శలవులు అయ్యేటప్పటికి రిపేర్ చేయించక పోవుటవల్ల 1979లో ఆ బిల్డింగును మరల ఆక్రమించుకోవలసి వచ్చింది. వెంటనే స్కూలు ఏర్పాటు చేసుకొనవలసివుంది కాబట్టి ఆక్రమించుకొంటే ఆ బిల్డింగు ఓనర్ రెంట్ కంట్రోలర్ దగ్గర సూట్ ఫైల్ చేసి స్కూలును ఖాళీ చేయించడానికి ఆదేశము తీసుకొన్నారు. వీలైతే ఆ ఓనర్ రిపేరు చేస్తే ఎక్కువ అద్దె యివ్వాలనుకొన్నాము. లాండ్ అక్విజిషన్ ప్రొసీడింగ్స్‌తో దానిని అక్వైర్ చేసి ప్రభుత్వమే రిపేరు చేయాలనే ఉద్దేశ్యముతో అక్విజిషన్ ప్రోసీడింగ్స్‌ని ఇనీషియేట్ చేయడం జరిగింది. కలెక్టరు గూడ ప్రొపోజల్స్ పంపించడం జరిగింది. దీనిని ప్రభుత్వం ఎక్వైర్ చేయబోతున్నదని మనవిచేస్తున్నాను. మధ్యలో 18-10-81న కోర్టు ఈ బిల్డింగును హేండ్ ఓవర్ చేయవలసినదని, ఎవిక్షన్ ఆర్డరు పాస్ చేయడంవల్ల హెడ్‌మాస్టరు లేని సమయంలో ఖాళీ చేయించడం జరిగింది. ఆ రికార్డులు కోర్టులో తీసుకొనడం జరిగింది. ఇప్పుడు సాయంత్రం సెషన్, ఉదయం సెషన్ శాశ్వతాలికంగా ఊనివేయకుండా, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వుండటం కోసం ప్రక్కనే వున్న హైస్కూలులో పెట్టడం జరిగింది. ఈ లోగా ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ దృష్టిలో పెట్టుకొని భవనాన్ని ఎక్వైర్ చేసి రిపేర్ చేసి స్కూల్ పెట్టటం జరుగుతుందని మనవిచేస్తున్నాను. 11-40 a.m.

(12) Lathi Charge and refusal of admission to Legislators, at Ravindra Bharati on 18-11-1981.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ అవతరణ ఉత్సవాల సందర్భంగా మన తెలుగు ప్రజలకు, దానిలో శాసనసభ్యులకు ఇవ్వబడిన బహుమానము, తులాభారం అని పిలిచి రవీంద్రభారతిలో తలలు బ్రద్దలు కొట్టడం. దీని నుండి ముఖ్యమంత్రిగారు కొద్దిలో తప్పుకున్నారు. అవమానంతో, తలవంచుకునే స్థితిలో వారు బయటపడ్డారు. నిజంగా ఈ రజతోత్సవాలు ఎందుకు పెట్టుకొన్నారనుకున్నప్పుడు ఇందిరాగాంధి ఇరవై సూత్రాలు, సంజయ్‌గాంధి అయిదు సూత్రాలూ అని రాజకీయాలు పెట్టుకొని ఇది నడుపుతున్నప్పుడు తెలుగు వాళ్లమనే అభిమానంతో మేము దీనిలో తలదూర్చకపోయినా నోరు మూసుకుని కూర్చున్నాము. ఈ ఉత్సవాలను కాంగ్రెసు వారిలో ఒక

గ్రూపువారు ఊరేగటానికి ఉపయోగించుకున్నారు. రవీంద్రభారతిలో సినిమా స్టార్స్‌తో ఒక ప్రదర్శన ఏర్పాటుచేసినప్పుడు దానికి కెపాసిటికి తగ్గ ప్రజలను ఎలా చేయాలి. లేదా వచ్చే వారందరూ పట్టగల్గిన పెద్ద స్థలంలో అయినా ఏర్పాటు చేయాలి. లేక వచ్చే జనాన్ని అదుపులో పెట్టటానికి సక్రమమైన ఏర్పాట్లు అయినా చేయాలి. అవేమీ చేయకుండా లారిచార్జి చేసే పరిస్థితి రావడం సిగ్గుచేటైన విషయం. రజతోత్సవాల సందర్భంలో జరిగిన దుర్నీతి, అసమర్థతలలో ఈ లారిచార్జి పరాకాష్ఠకు చేరుకున్నది. డబ్బు దుబారా, అధికార దుబారా, పని దుబారా, చివరకు పరువు కూడా దుబారా అయినదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరశింహారెడ్డి (ముషీరాబాద్):—అధ్యక్షా, ప్రభుత్వం ప్రజలపై కక్ష తీర్చుకోవాలంటే రోజూ తీర్చుకుంటున్నారు తులాభారం పేరుతో రవీంద్ర భారతికి పిలిచి లారిచార్జి చేయించడం అన్యాయం రజతోత్సవాల పేర అధికారమును దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వం ఉత్సవాలను జరుపుతుంటే ఎందుకు కలుగజేసుకోవాలని మేము ఊరుకున్నాం. శాసనసభ్యులను పిలిచి వారికి స్థానం లేకుండా, చివరకు ముఖ్యమంత్రిగారికి కూడా స్థానం లేదంటే ఈ ప్రభుత్వం ఏస్థితిలో వున్నదో అర్థం అవుతున్నది. ఇంత చిన్న ఫంక్షన్‌ను కంట్రోలు చేసులేకపోవడం సిగ్గుచేటైన విషయం అక్కడ మాకు జరిగిన అవమానానికి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, మా మిత్రులు శ్రీ కాట్టం శ్రీరామమూర్తిగారు ప్రజ్ఞావంతులు. ప్రతిభావంతులు, చక్కగా, మంచిగా ఉపన్యసించగల పరిపాలనా సమర్థులు, వారు మాకు మిత్రులు, చాలాకాలం మాతో కలిసి వున్నారు ఒక విషయం నాకు బాధ కల్గించే విషయం ఏమిటంటే వారు ఇటువైపు వున్నంత కాలం బాగానే వున్నారు. అటువైపు వెళ్లినప్పటినుండి వారి కష్టాలు ప్రారంభమైనాయి. కౌలాలంపూర్‌లో ప్రపంచ తెలుగు మహాసభల నుండి మొదలైనాయి ఈ రజతోత్సవదినాలు జరుపుకోవటానికి మేము పూర్తిగా వ్యతిరేకులం. ఇది శ్రీరామమూర్తిగారికి వచ్చిన స్వంత అభిప్రాయమని మేము అనుకోవడం లేదు. వారికి సలహా ఇవ్వటానికి ఇప్పుడు నిలయ విద్వాంసులు, ఆస్థాన విద్వాంసులు, ఫిడేలు వాయించేవారు, తబలా వాయించేవారు, చాలా మంది వున్నారు. కరువు అంటే నిధులు లేవని చెబుతూ ప్రభుత్వ ధనాన్ని ఈ విధంగా వేస్ట్ చేయడం మంచిది కాదు. కోఆపరేషన్ రోజు అని ఉత్సవం జరిపితే ఆ రోజు కోఆపరేటివ్ మినిష్టరుగారు రాలేదు. దేవాదాయశాఖా మంత్రిగారు వచ్చారు. నిన్న స్వాతంత్ర్య సమర వీరుల రోజు అంటే చాలామంది మంత్రులు దానికి రాలేదు. రవీంద్రభారతిలో తులాభారానికి పిలిచి తలభారం కలిగించి అవమానపరిచారు. నాకు తెలిసినంతవరకూ రవీంద్రభారతి కెపాసిటి 1500 అనుకుంటాను. నాలుగైదు వేల మందికి ఎలా ఆహ్వానాలు పంపారు

లాఠిచార్జి జరిపే పరిస్థితి ఎందుకు కలగజేశారు? అధ్యక్షుగారు జాక్‌పాట్‌లో తప్పుకున్నారు. శాసనసభ్యులను పిలిచారు. నేను వెళ్ళలేదనుకోండి. అక్కడ లాఠిచార్జి జరుగుతోందన్న వార్తరాగానే వెంటనే వెళ్ళాను. అక్కడ లాఠిచార్జి జరిగింది. కొందరు ఎమ్.ఎల్.ఎలకు కూడా దెబ్బలు తగిలాయి. దీనికి సమాధానం లేని తుమార్పణ చెప్పకోవాలి. శ్రీరామమూర్తిగారికి ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. చెన్నారెడ్డిగారిని సలహా తీసుకుని జాతకం చూపించుకుని గ్రహ శాంతి చేయించుకుంటే బాగుంటుంది.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :—అధ్యక్షా, రజతోత్సవాలని గత సంవత్సరం కూడా జరిపారు. అప్పుడు మా సమితిలో 700 మంది హరిజనులకు కలెక్టరుగారి సంతకంతో అప్పులు మంజూరు చేసినట్లు కాగితాలు పంపిపెట్టారు. ఆ అప్పులు ఇప్పటివరకూ ఇవ్వబడలేదు. ఈ ప్రభుత్వం తను తలపెట్టిన పనులను చేయగలుగుతున్నదా లేదా అనేది పరిశీలించుకోవలసిందిగా కోరుతున్నాను. హరిజనులు ఆ కాగితాలను జేబులో పెట్టుకుని ఇప్పటికి సమితి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. రజతోత్సవాల పేరుతో సమితి అధ్యక్షులకు, బి.డి.ఓ.లకు 25 రూపాయలు కాంటన్ చేశారు. 25 రూపాయలతో ఏమి చేయాలో తెలియక పిల్లలకు పిప్పరమెంట్లు పంచుతున్నారు. జనము ముందుకు దింపితే పైకు కూరగాని మీ రజతోత్సవాల మీద ఇన్ని వందలు ఖర్చు పెట్టి యిక్కడ పటాటోపంగా చేయుమని ఎవరు చెప్పారు? ఆ సినిమా యాక్టర్లను పిలిపించడానికి ఎన్ని వేల రూపాయలు అయింది, అన్ని వేలు ఎందుకు దుబారా చేశారు? అది వదలిపెట్టి తగుదునమ్మా అని ఎం.ఎల్.ఎ లకు కూడా పంపిస్తారా ఆహ్వానాలు. పోనీ ఏ జనమో చూడడానికి అందుబాటులో వుండే విధంగా ఎక్కడో బహిరంగ స్థలములో పెట్టి నాటకం ఆడుమని సినిమా యాక్టర్లకు చెబితే కన్నులపండుగగా వుండిపోయేది. ఒక హాల్‌లో పెట్టుకొని ఎం.ఎల్.ఎ. లకు ఆహ్వానం పంపించారు. నేనుకూడా ఆ రోజు సెషనుకు ఎటెండు గాకుండా కొంత మంది లేడీస్ వచ్చి చూద్దామంటే వారిని వెంటబెట్టుకొని ఆ దరిదాపుల్లోకి వెళ్ళాను, పోలీసుల లారీలు తాండవం ఆడుతున్నాయి. నేను అనుకున్నాను అక్కడికి పోయి యీ ప్రభుత్వం యొక్క పామార్థాన్ని చూపించడానికి రెండు దెబ్బలు తిని యిక్కడ అసెంబ్లీలోకి వస్తామని, యిక్కడ సెషను జరుగుతున్నది. కాని వారు చేసినట్లుగా మూర్ఖంగా నేను కూడ చేస్తే జనం నవ్వుతారని వూరుకున్నాను. అసలు ఎందుకు పిలిచారు? ఇంకొక విషయం తమరు ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. ఈ మంత్రులందరు వెనక్కు తిరిగి ఆలోచించుకోండి. మీరు పెట్టిన పోలీసు మిమ్ములనే కొట్టేస్థితికి వచ్చింది. ఆ పోలీసులు ఎక్కడ, మీరెక్కడ? వారు ప్రభుత్వ పోలీసులా? లేకపోతే మిమ్ములను కంట్రోలు చేయడానికి వున్నారా? అటువంటి చోట పోలీసులు చేయవలసిన డ్యూటీ ఏమిటంటే, ప్రజలను సర్దుబాటు చేసి ప్రభుత్వ తరపున బాధ్యత వహించి వాలంటీర్లుగా పని చేయాలి. ఆ పోలీసులు కండ్లు మూసుకొని

11 50 a m

లాఠీలు చేత పట్టుకొని-బహుశ: ఎప్పుడు వోం. మినిస్టరుగారు ఆర్డరు యిచ్చి వుంటారు ఎక్కడ జనం గూడితే అక్కడ లాఠీ చార్జి చేయండి అని, అది ఇక్కడ అమలు చేశారు. అందుచేత అటువంటి పోలీసులను పెట్టుకొని యిటువంటి రజతోత్సవాలు చేస్తూ అధ్వానపాలై బదనాం అయ్యే పరిస్థితికి దిగజారవద్దు. మీరు చేసినటువంటి పని తప్పు. తప్పకుండా క్షమాపణ చెప్పుకోవలసి వుంటుంది, మాకు కాదు సుమా, ప్రజలకు. అంతేగాదు, పోలీసులు కూడా సరిగా యాక్షను తీసుకోవాలి. మీరు యిచ్చిన ఆహ్వానాలు ఏమిటీ, చేసిన సభ ఏమిటీ అనే జ్ఞానం లేకుండా యింత దుర్మార్గంగా లాఠీ గార్జి చేయకూడదని పోలీసులకు హెచ్చరిక చేయమని, యిటువంటి సందర్భాలలో జాగ్రత్తగా వుండుమని పోలీసులు ఇంగితజ్ఞానాన్ని వుపయోగించాలని హెచ్చరిక చేయాలని చెబుతున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి:—అధ్యక్షా, ప్రత్యేకంగా యింతవరకు ఎందుకు కాచుకొని కూర్చున్నానంటే నేను కూడా ఆ దెబ్బలు తిన్నవారిలో ఒక్కడిని.

(మేం మేం)

పోలీసులు లాఠీ చార్జి చేయవచ్చు. కాని సందర్భం కూడా అవసరం. కనీస విచక్షణ జ్ఞానం వుండాలి పోలీసులకు. ఇంతమంది యిక్కడ చేరడానికి గల కారణాలు ఏమిటీ, యీ జనాలు లోపల ప్రవేశించడానికి ప్రయత్నించడానికి గల కారణాలు ఏమిటీ అని. అసలు తప్పు యీ ఏర్పాటు చేసినటువంటి విధినిర్వాహకులదా లేకపోతే వచ్చినటువంటి ప్రేక్షకులదా అనే విచక్షణాజ్ఞానం లేకుండా పోలీసులు లాఠీ చార్జి చేయడం అనే విషయం అందులోను శాసనసభ్యులు మీద లాఠీ చార్జి చేయడమనే విషయం—మంత్రిగారు వచ్చి వెళ్ళిన అయిదు నిమిషాలకు మాత్రం లాఠీ చార్జి జరిగింది. మంత్రిగారు చెప్పిన తరువాత చేసిన లాఠీ చార్జా లేకపోతే పోలీసులు వారంతట వారే పరిస్థితిని అదుపులో పెట్టడానికి చేసిన లాఠీ చార్జా అని అనుకోడానికి అక్కడ అదుపులో పెట్టవలసిన పరిస్థితి ఏమీ నాకు కన్పించ లేదు. ఏముంది, హౌస్ ఫుల్ అయిపోయింది యింకా లోపలకు వెళ్ళడానికి అవకాశం లేదనే పరిస్థితిలో వచ్చినటువంటి లాఠీ చార్జి. ముఖ్యంగా చెబుతున్నాను. అసలు యివి పోటీ రజతోత్సవాలు అని చెప్పాలి. 24 సంవత్సరాలు నిండిందని చెన్నారెడ్డి ప్రభుత్వం ఒకసారి రజతోత్సవాలు జరిపి లక్షలకొలది ఖర్చు పెట్టింది, 25 సంవత్సరాలు నిండాయని మళ్ళీ రజతోత్సవాలు పేరిట లక్షలకొలది ఖర్చు పెట్టి డబ్బును దుర్వినియోగం చేశారు. ముఖ్యంగా యిప్పుడు జరిగినటువంటి లాఠీ చార్జీ గురించి మంత్రిగారు యిదేమీ జరుగలేదని ఖండిస్తారు, అది వారికి బాగా అలవాటు అయిపోయింది. ఆనాడు సత్యయుగములో ఒక్క హరిశ్చంద్రుడు వుండేవాడు. ఈనాడు యీ యుగములో ఆంధ్ర దేశానికి 45 మంది హరిశ్చంద్రులు వున్నారు. అడిగిన ప్రతి ఒక్కటి కూడ, శాసనసభలో చేసిన ప్రతి ఒక్క ఆరోపణకూడ ఖండించాలనే వారి ధ్యేయంగా వుంది అక్కడ లాఠీ చార్జి జరిగింది. శాసనసభ్యుల మీద ప్రయోగాలు జరిగాయి. శాసనసభ్యులు కొద్ది మంది—పేర్లు చెప్పడం అనవసరం

చెప్పులు కూడా విడిచిపెట్టి ప్రాణాలు రక్షించుకోడానికి పరుగెత్తవలసిన అవసరం వచ్చింది. మంత్రిగారేమో ప్రత్యేకించి మీరు దెబ్బలు తగిలాయా ఎక్కడ తగిలాయి అని స్పీకరుగారి రూములో అడిగినటువంటి పరిస్థితులు మాకు వచ్చాయి అంటే పండ్లు వూడలేదని వారి తాలూకు వుద్దేశం. ఇటువంటి వ్యవహారములో మరతులు లేనటువంటి క్షమాపణ చెప్పుకోవలసిన అవసరముంది. ఇంతకంటే ఎక్కువ జరిగినటువంటి అన్యాయం యింకొకటి వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—అధ్యక్షా, మన అంజయ్యగారి ప్రభుత్వానికి రెండుసార్లు రజతోత్సవాలు జరుపుకునే ఘనత దక్కింది. ప్రపంచములో ఎవరూ కూడా ఏ సంస్థ తరఫునగాని ఏ ప్రాంతం తరఫునగాని రెండుసార్లు జరుపుకోలేదు. గత సంవత్సరం జరిపినప్పుడు మేము బహిష్కరించాము. ఈ సంవత్సరం లాంఛనంగా బహిష్కరించకపోయినా మేము దేనిలో పాల్గొనలేదు ఎందుకంటే యీ కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు యీ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు మమ్ములనుఎవరినీసంప్రదించలేదు, సంప్రదించే సాంప్రదాయం వారికి లేదు. ఈ రజతోత్సవాల పేరిట మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా స్థంభించిపోయింది. ఎందుకంటే 25 రోజుల నుండి యీ ఉత్సవాలు తప్పమరో కార్యక్రమం లేకుండాపోయింది ఎన్ని కోట్లు ఖర్చు అయిందో ప్రభుత్వానికే తెలిసి వుండదు, తెలుసుకోవలసిన అవసరముంది. ఏదో కాలాలంపూర్ ప్రపంచ తెలుగు మహాసభలు ఏర్పాటు చేస్తే అంజయ్య ప్రభుత్వానికి అక్కడ ఎటువంటి కంట్రోలు లేదు గాబట్టి అక్కడ ఉత్సవాలు వైఫల్యం పొందాయంటే అర్థం వుంది గాని ఆంధ్ర దేశ రాజధాని హైదరాబాదులో ఉత్సవాలు వైఫల్యం చెందాయంటే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. రవీంద్రభారతిలో యీ వుత్సవాలను ఏర్పాటు చేశారు. నేనైతే వెళ్ల లేదు. ఎందుకంటే వారు లారీ చార్జి చేస్తే నేను పరుగెత్తలేనని మొదటే జాగ్రత్త పడి పోనే పోలేదు.

Mr. Deputy Speaker :—So, you anticipated the trouble earlier.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—రెండవ కారణం, అక్కడ జమున గారి నాటక మన్నారు. మరి జయప్రద, జయసుధ, జయమాలిని వచ్చిన తరువాత జమునను చూడవలసిన అవసరం వుండదు. ఏమైనా యిప్పుడు మిత్రులు వెంకయ్య నాయుడు గారు చెప్పినట్లు అక్కడ 1500 సీట్లు వుంటే ఎన్నో వేల మందికి ఆహ్వాన పత్రికలు పంచారు. ఎందుకు పంచారు ? రవీంద్రభారతి కొందరు సరదారాయుళ్లకు ఒక క్యాంప్‌గా తయారు అయిపోయింది, మరి భాట్టం శ్రీరామమూర్తిగారు ఒక రాజకీయ కార్యకర్త. అందుచేత ఆయనకు యీ సాంస్కృతిక కార్యకలాపాలపట్ల యింత సరదా ఎందుకు వుంచుకుంటున్నారో వాకు అర్థము కావడం లేదు. దీని వెనుకాల వున్న రహస్యాలు నాకు అర్థం కావడం లేదు. వారు సమాధానం చెప్పాలి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, గౌరవసభ్యులు, పలువురు పెద్దలు చాలా మంది ప్రముఖులు యీ చర్చలో పాల్గొని ముఖ్యమైనటువంటి సూచనలు చేశారు. అందులో మిత్రులు జయపాల్ రెడ్డి గారు యిక్కడ కూర్చుని దూరదర్శని, దూరశ్రవణం యివి అన్నీ అభ్యసించిన పెద్దలు గాబట్టి వారు అన్నీ చూచినట్లుగా చక్కగా చిత్రీకరించి చెప్పడం జరిగింది. వెంకయ్యనాయుడుగారు చాలా సమర్థవంతంగా ప్రతిభావంతంగా వున్న విషయాలను, బహుశ లేనివి కూడ చాలా వరకు చెప్పడములో దిట్ట గాబట్టి చాలా గడుసుతనంగా కొంచం యిరుకున పెట్టే పరిస్థితిలో చక్కగా చెప్పారు.

శ్రీమతి యం, స్వరాజ్యం :—చక్కగా తప్పించుకుంటున్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—కాదమ్మా. జయపాల్ రెడ్డి గారు ఎందుకు చేశారన్నారు? దానివల్ల ప్రయోజనం ఏమిటి? అన్నారు.

శ్రీ ఎస్ జయపాల్ రెడ్డి :—రెండు సార్లు ఎందుకు చేశారు ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—రెండుసార్లు చేస్తాము. 25 వ సంవత్సరం వచ్చిందని, 25 వ సంవత్సరం పూర్తి అయిందని. మొత్తానికి యీ వుత్సవాల సందర్భములో కొన్ని వేలు కాదు రాష్ట్రం మొత్తం మీద కొన్ని కోట్ల రూపాయలు వీకరు సెక్షన్సుకు అనేక రకాల సహాయం చేయడం జరిగింది. ఆ కార్యక్రమాలు అన్నీ వివరించడానికి ప్రయత్నం చేయను. నా లిమిటు కల్చరల్ కార్యకలాపాల వరకే, మొత్తం అంశా చెప్పడం లేదు. ఆ వివరాల్లోకి పోవడం లేదు. అన్ని అవకతవకలు జరిగాయని వెంకయ్య నాయుడు గారు అన్నారు. నిజమే మరి. కతనం మంచిదో కాదో ఏ గ్రహ శాంతి కావాలో వారు ఏదైనా సూచన చేస్తే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఇందిరా గాంధీ మంత్రివర్గ ఉద్వాసనే దానికి గ్రహ శాంతి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మీరు గృహ శాంతి తెచ్చుకోండి, తరువాత చూద్దాము.

(నవ్వులు)

12-00 : oon కతనాల గురించి చెప్పారు. నేను ఆ విషయంలో లోతుకు పోవడంలేదు. ఒక్క మాట మాత్రం మనవిచేస్తాను, ప్రపంచ తెలుగు మహాసభల గురించి అక్కడ ఏదో జరిగిందని చెప్పారు. వారు, మేము — అంశా కలిసి వెళ్లాము. ఎవరికి ఏమి జరిగిందో కాని వారికి మాత్రం వైభవోపేతంగా జరిగింది. వారికి సత్కార్యాలు, మర్యాదలలో ఏమీ లోటు లేకుండా జరిగింది. ఈ ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించిన సినీమా 25వ తేదీన ఉందనుకుంటాను. దానికి వారు రావాలని మనవిచేస్తున్నాను. ఎంత వైభవోపేతంగా జరిగిందో

అందులో చూడవచ్చు. వారు ఒక మాట చెప్పారు. మా పని రంధ్రాన్వేషణ అని చెప్పారు. అందులో తప్పేమి ఉంది అది కాదని నేను మాత్రం ఎందుకు అనాలి. ఉన్న రంధ్రాన్ని అన్వేషించడంలో తప్పు లేదు. కాని లేని రంధ్రాన్ని సృష్టించవద్దని మనవి చేస్తున్నాను. ఇందులో రహస్యం ఏమీలేదు వాకు తెలిసింది ఒకటి—ఏదైనా బాధ్యత మీద వేసుకుంటే శ్రద్ధాళక్తులతో పని చేయడం, ఎంతవరకు చేయగలిగితే అంతవరకు చేయడం. ఎక్కడ చేయలేకపోతే అక్కడ వదలివేసి తప్పుకుంటాము. శ్రీ జైపాల్ రెడ్డిగారు కొంచెము జైం కోసం మాట్లాడారు. జయమాలిని, జమున, జయలలిత-అన్నీ 'జ'లు పెట్టుకొని చెప్పారు. ఆయన జైపాల్ రెడ్డి కనుక అంతా జై గురించి మాట్లాడారు. అంతకన్నా ఏమీ కాదు. ఇంతవరకు జరిగిన కార్యక్రమాలు బాగా జరిగాయి. చాలా ఘనంగా జరిగాయి, చాలా ఆకర్షణీయంగా జరిగాయి. ఆంధ్రుల శాలూకు గతచరిత్రను, సాంస్కృతిని అందరికీ కంటికి కట్టినట్లు కనిపించేందుకు పకడ్బందిగా జరుగుతున్నాయి. ఇది అంతా గౌరవసభ్యులు ఒకసారి వచ్చి చూస్తే సంతోషిస్తాను. ఈ విషయం వారికి హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకటవ తేదీనుంచి 19వ తేదీవరకు జరిగిన కార్యక్రమాలలో ఎక్కడా వ్రేలెత్తి చూపించడానికి వీలులేదు, సక్రమంగా జరిగాయి, అందరూ బాగున్నాయని అన్నారు. 19వ తేదీన ఎక్కువమంది జనం వచ్చారు. శాసన సభ్యులకు ఆహ్వానాలు పంపించారు కదా అని గౌరవసభ్యులు అన్నారు. కొంతమంది ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారని కూడా అన్నారు. వారందరికీ పంపించిన మాట నిజం. అందరూ రావచ్చునని చెప్పాము. ఇది ఎవరికీ ఆక్షేపణ కాదని చెప్పాము. దీనిలో రెండు రకాలుగా చేయవచ్చు. కొంత మందికి మాత్రమే పరిమితం చేయవచ్చు. అలాగ చేయమని గౌరవసభ్యులు చెబుతున్నారా? రెండవది అందరికీ ఓపెన్ చేయడం. అందరికి ఓపెన్ చేయడం మంచిదని నేను అనుకున్నాను. శాసన సభ్యులకు మాత్రమే ఉండాలని అంటే నాకు ఆక్షేపణ లేదు. మీరు ఏమి చెబితే అది చేసుకుందాము. అందరికీ కావాలని అనుకున్నాము, నలుగురూ వస్తారు, అందులో ఎవరు ముందు వస్తే వారు కూర్చుంటారు. అందులో ఎవరిని పొమ్మనడానికి ఎవరికి హక్కు ఉంది? అందరికీ ప్రవేశార్హత కల్పించిడం ధర్మం అని అలాగ చేయడం జరిగింది. ఎన్నో వేల మందికి అచ్చు వేసారంటే వేలే కాదు లక్షలు కావచ్చు. ఎవరైనా రావచ్చని అన్నాము. వారు వచ్చి కూర్చున్నారు. పోలీసు వచ్చి ఏదో చేసారనే మాట కాదు. నేను 8 గంటలకు అక్కడికి వచ్చాను. అక్కడ జనం విపరీతంగా వున్నారు. అక్కడ 15 నిముషాలు బైట ఉండిపోయారు కొంతమంది మిత్రులు. ముఖ్యమంత్రిగారు వచ్చే వరకు అక్కడే వున్నాము. ఇంతమంది జనం బైట ఉండిపోతే మనం లోపలకు వెళ్లడం మంచిది కాదు, మనం వెళ్ళిపోయి కొంతసేపు అయిన తరువాత వీలైతే లోపలకు వెళదాము లేకపోతే లేదు. ఇప్పుడు మాత్రం వద్దు అని ముఖ్యమంత్రిగారు అన్నారు. వచ్చిన జనం ఎదురుగా ఉండగా, వారు

బైట ఉండగా మనం లోపలకు ఎందుకని మేము లోపలకు వెళ్లలేదు. చివరకు అంతా అయిపోయిన తరువాత అక్కడున్నటువంటి కళాకారులకు సన్మానం చేయుటకు 8-15 నిముషములకు నేను అక్కడికి వెళ్లడం జరిగింది. నేను పోర్టిగ్రాం చూడలేదు. ఇంత వ్రజాదరణ ఆ నాటకానికి ఉంది. అది చూడడానికి ప్రజలు బాగా వస్తారని ఊహించి పెద్ద వేదిక మీద పెట్టకూడదని ఒక ఆలోచన వచ్చింది. అందరికి అలాగే అనిపించింది. అది చూసిన తరువాత నేను చేసినది పొరపాటేమో నని అనిపించింది. ఈ కార్యక్రమాలు వరుసగా 25 రోజులు జరుగుతాయి. 19వ తేదీన తప్ప మిగిలిన రోజులు అన్నీ సరిపోయింది. ఇది ప్రత్యేకమైన ఆకర్షణ కలిగినటువంటిది కనుక ఆ విధంగా జనం వచ్చారు. ఇటువంటి ఆకర్షణ కలిగి నటువంటివి వచ్చినప్పుడు ఇండోర్ స్టేడియంలో పెడితే బాగుంటుందని నేను తెలుసుకున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తిగారు కాలాలం పూరులో ఒక గుణపాఠం, హైదరాబాద్‌లో ఒక గుణపాఠం-ఈ విధంగా జీవిత మంతా నేర్చుకుంటూ ఉంటే ఎలాగ ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మీరు రోజూ పాఠాలు బాగా దొర్లిస్తున్నారు కదా

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:—జీవితమంతా విద్యార్థిగా ఉండడంలో తప్పు లేదు. ఆ రకంగా నేను జీవితం ప్రారంభించాను. చివరివరకు ఆ రకంగానే వెళ్లాలని అనుకొంటున్నాను. జీవితంలో సరైన లెసను నేర్చుకోవాలి. గతం మిధ్య ఫలం మిధ్య అన్నట్లు కొట్టేది లేదు. తిట్టేది లేదు. చాలా మంది 4 గంటలకే వచ్చారని శ్రీ నరసింహారెడ్డిగారు చెప్పారు, నిజమే.

Sri S. Jaipal Reddy:—Point of Order. Some Members have gone to the place and confessed to the fact that they have been lathi charged. The Hon'ble Minister who never went to that place at that time denies of the whole thing. That means, he is attributing untruthfulness to the Members.

Mr. Deputy Speaker:—It is not a point of order but you may reply.

శ్రీ ఎమ్. ఓంకార్ :—పావుకోడికి అర్ధమేరు గరం మసాల అన్నట్లు లాఠీ ఛార్జి గురించి చెప్పమంటే ఇది అంతా ఎందుకు? జరిగిన దానికి క్షమాపణ చెప్పు కోండి చాలు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:—ఓంకారుగారు చెప్పిన దానిలో ఓం ఎంత వరకు ఉందో కాని కారం మాత్రం ఎక్కువగా ఉంది. దానిలో ఓం కూడా కలుపుతున్నాను. ఎవరికైతే జాగా లేదో వారు వెళ్ళిపోతూ వచ్చారు. కొంత మంది అవకాశం ఉంటుందని చూసారు. ముఖ్యులు వస్తున్నారు, వారు లోపలికి

వెళితే మనం కూడా వెళ్ళవచ్చు అని చూసారు. కాని ఎవరూ వెళ్ళలేదు. ఎవరికోసమైనా తలుపు తీస్తే వారు కూడా వెళదామని అనుకున్నారు. శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు వచ్చారు. బైట ఉండిపోయిన జనాన్ని చూసి నేను లోపలికి ఎందుకు అని వారు కూడా బైట ఉండిపోవడం జరిగింది.

Sri B. Sriramamurthy :—With a view to control and regulate the crowd who are present at that time at Ravindra Bharathi, the police people have to take necessary precaution. Lathi-charge was never used. 12-10 p m

(Interruptions)

Sri S. Jaipal Reddy ;—Lathi-charge is a precaution which they exercised.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అయితే ఎవరికి దెబ్బ తగిలిందో ఏ శాసన సభ్యునికి దెబ్బ తగిలిందో ఎక్కడ దెబ్బ తగిలిందో చెప్పమనండి. ఎన్ని గంటలకు లాఠీ చార్జి జరిగిందో చెప్పమనండి నేను ఒప్పుకుంటాను. లాఠీ చార్జి లేనేలేదు. నేను 8 1/2 కు అక్కడ ఉన్నాను. పోలీసులు 8 గంటలవరకు రాలేదు. ఆరు తరువాత వచ్చారు. అసలు లాఠీ చార్జి జరిగితే రవీంద్ర భారతిలో తలుపులు ద్వారాలు ఏమీ మిగిలి ఉండేవి కాదు. గాజు ముక్కలు ఉంటి ఉండేవి. అటువంటిది ఏమీ జరగలేదు. అందరూ రావాలని మా కోరిక, ప్రజలంతా ఎంతో అభిమానించి విచ్చలవిడిగా వచ్చారు. ఆ ఒక్క రోజు మాత్రం ఈ రకంగా జరిగింది. ఇక నుంచి ఇటువంటి సందర్భాలలో ఇంకా పెద్ద ప్రదేశాలలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేనే అనుకుంటున్నాను, ఇక పైన ఆ రకంగా చేయడానికి ప్రయత్నం చేస్తాను

శ్రీ పి. రామచంద్రయ్య :—లాఠీ చార్జి జరగలేదు. పోలీసులు దాదాపు రెండు ట్రక్కులలో వచ్చారు వచ్చిన తరువాత జనాన్ని లోపలికి దూరి పోయిన వారిని దాదాపు 50 మందిని బయటికి నెట్టి పారేశారు. అది జరిగిన తరువాత మంత్రిగారు వచ్చారు. మంత్రిగారు లోపలికి వెళ్ళారో లేదో నేను చూడలేదు. ముఖ్యమంత్రిగారు తరువాత వచ్చారు. జనాన్ని చూచి వెనక్కి వెళ్ళిపోయారు--

శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు:—నేను ఆ ప్రాంతానికి వెళ్ళాను. మంత్రిగారు మేము అక్కడ ఉండగానే వచ్చారు. జనం రద్దిగా ఉంది. లోపల, లెజిస్లేటర్సుకి సీట్లు ఉన్నాయి. మధ్యలో జనం అంతా దూరిపేశారు. లోపలికి మమ్మల్ని రమ్మన్నారు. కాని వెళ్ళలేక మేము వెనక్కు వచ్చాము. ముఖ్యమంత్రిగారు శ్రీరామమూర్తి గారు బ్రహ్మానందరెడ్డిగారు వచ్చినప్పుడు మాత్రము కొంతమంది లెజిస్లేటర్సుని ఎలా చేశారు. తరువాత విజయలక్ష్మిగారు, దివి కొండయ్య చౌదరి గారు వచ్చారు లోపల ఏమీ గొడవ లేదు. బయట గూడా ఏమీ లేదు. ఆ మాత్రం రద్దీ లేకుండా ఉండదు. లాఠీ చార్జీ ఏమీ లేదు, ముఖ్యమంత్రి గారు

అంత మంది బయట ఉండగా వెళ్లడం బాగుండదని వెనక్కి వచ్చారు, మేమంతా లోపలికి వెళ్ళాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—6 గంటల 30 ని.ల ప్రాంతంలో నేను ఎసంబ్లీ గేటు నుంచి బయటకు వెళ్ళాను. అక్కడ నుంచి జనం అంతా పరిగెత్తుకుంటూ బయటికి వస్తూ ఉంటే చూశాను. మరి వారు ఎందుకు పరిగెత్తుకు వస్తున్నారు ? ముఖ్యమంత్రిని చూచి పరిగెత్తుకు వస్తున్నారా ? లోపల స్థలం ఉంది అని అంటున్నారు, ముఖ్యమంత్రి ఖాళీ లేక వెనక్కు వెళ్ళిపోయారు. వీరందరు బయట నిలబడితే నేను లోపలికిపోయి కూర్చుంటే బాగుండదని వెనక్కు వచ్చారు. కాని అసలు విషయం ఏమిటంటే అక్కడకు వెళ్ళిన జనాన్ని పోలీసు వారు కర్రలతో కొట్టి నెట్టివేశారు. ఆ విషయం మంత్రిగారు ఎందుకు దాచి పెడుతున్నారో తెలియదు, వారు చూడలేదు. పై పెచ్చు ఒక గౌరవనీయ సభ్యుడు నాకు దెబ్బలు తగిలాయి అని చెబుతున్నాడు. మరి అతడు చొక్కా విప్పి ఎసంబ్లీలో చూపించాలా? వారు లారీలతో కొడితే భాట్టం శ్రీరామమూర్తి గారు పాటలతో కొడుతున్నారు. లారి చార్జి జరిగింది. దానికి మంత్రిగారు బాధ్యుణ్ని నేను అనడం లేదు. తప్పు జరిగింది అని వారిని చెప్పమని అంటున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :—మా పిల్లలు వారందరు పోవడం కోసం వచ్చారు. వస్తే ముందు అక్కడ వాతావరణం ఎట్లా ఉందో చూసి రమ్మన్నాను. అప్పటికి లాటీ చార్జి జరగడం జనం పారిపోవడం జరిగింది.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—అప్పుడు మనమంతా హాపులోనే ఉన్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను పోయానని చెప్పడం లేదు. మా పిల్లలు పోవడానికి వచ్చారు. నేను హాపులోనే ఉన్నాను. ఇక్కడనే ఉండి మనం అష్టావధానం చేస్తూ ఉంటాము. మన ఎర్రయ రెడ్డిగారు కూడా పోతానని చెబితే నీ వీపు జాగ్రత్త అని చెప్పాను. అక్కడ దెబ్బలు పడుతుంటే ఉరికి వచ్చాడు. అక్కడ అది జరిగింది. అది పూర్తిగా ప్రభుత్వ అసమర్థత వల్ల జరిగింది ప్రభుత్వ ఎరేంజిమెంట్లులో పొరబాటు వల్ల అది జరిగింది. నేను మిగతా విషయాలు ఏమీ ఎట్రిబ్యూట్ చేయడం లేదు. ఇక ముందు ఇట్లా జరగనివ్వమని మినిష్టరుగారు జరిగినదానికి క్షమాపణ చెప్పుకుంటే మంచిది. ఇది వరకు ఏరోడ్రోమ్ దగ్గర జరిగిన దానికి మంత్రిగారు క్షమాపణ చెప్పుకున్నారు. వీరు కూడా అట్లా చెప్పుకుంటే అయిపోతుంది. రంగి చెడె, మంగి చెడె, మీ అమ్మ చెడిపోయె నా నోరు చెడిపోయె అన్నట్లు ఉంది.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :—ఆ రోజు ఉదయం బిజినెస్ కాకపోవడం వల్ల సాయంకాలం సమావేశం జరుగుతూ ఉంది. శాసన సభ జరుగుతున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు సభకు రావడం మానేసి నాటకాలకు వెళ్ళడం ఎందుకు?

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:- ఓంకార్ గారు అసభ్యమైనటువంటి ఒక సామెత చెప్పారు. చాలా చెడ్డ సామెత చెప్పారు, ఫలానా ఆమె చెడె, ఫలానా ఆమె చెడె, నానోరు చెడె వగైరా చెప్పారు. మీరు చిన్నప్పుడు ఆ కథలు ఎక్కడనో బయట విని ఉంటారు గాని శాసనసభలో చెప్పుకునే విషయాలు కాదు. అది వెంటనే ఎక్స్‌పంజి చేయగలిగితే బాగుంటుందని లేకపోతే ఈ కథలు అన్నీ పత్రికలలో చూస్తే మన శాసన సభలో ఎటువంటి విషయాలు మనం చర్చించుకుంటున్నాము అని ప్రజలకు అలిస్తే చాలా అగౌరవమైన విషయం. చారుణంగా ఉంటుంది. దీనిని తొలగించమని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— మీరు పరిశీలించండి అది అసభ్యంగా ఉంటే అది తొలగించండి.

శ్రీ వి. జగన్నాథరెడ్డి:— అది ఉపమానంగా చెప్పారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది అసభ్యంగా ఉంటే పరిశీలించి నేను తొలగిస్తాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి.— ఓంకారుగారు రోజుకి రెండు మూడు సామెత లైనా చెబుతూ ఉన్నారు. ఓంకార్ పీరియడ్ అయ్యేప్పటికి తెలంగాణా జానపద సామెతలు అన్నీ కలెక్టుచేసి పుస్తకం తగూరు చేయవచ్చు. దానికి వారిని అభినందిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— వారికి ఉన్న సంస్కృతి అంతా బయట పెట్టారు, అదే బాగుంది అనుకుంటే అది వారి దగ్గరనే ఉంచుకోమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— హౌసు హుందా తనంగా నడిపేందుకు మీరందరు సహకరిస్తే బాగుంటుంది. డిగ్నిటీ ఆఫ్ ది హౌసుని మెంటెయిన్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నరసింహారెడ్డి (ముషీరాబాద్):— మంత్రులకు కూడా మీరు అదే సలహా ఇవ్వండి. శాసన సభ్యులు దెబ్బలు తగిలాయి అంటే చూపించమంటున్నారు. ఏ ప్లేసులో తగిలాయో చూపమంటే చూపరాని ప్లేసులో తగిలితే ఎట్లా చూపుతారు?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అక్కడ స్టేంపీడు జరగకుండా కంట్రోలు చేయటానికి రెగ్యులేట్ చేయడానికి ప్రయత్నం చేశారు. లాటీ చార్జి జరగలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— రవీంద్రభారతి కెపాసిటీ ఎంత? మీరు పంపించిన ఇన్విటేషనులు ఎన్ని ?

శ్రీ వి. శ్రీరామమూర్తి:— నేను చెప్పాను. ప్రతి ఒకరు ఆహ్వానితులే అని వ్రాశాము. ఏమి జరుగుతుందో అందరికీ తెలియాలని పత్రికలలో వ్రాయించాము. ఏ ఒక్కరికీ ఇది లిమిట్ కాలేదని మాత్రం చెప్పాలి. అది కాదు కేవలము లెజిస్లేటర్సుకి మాత్రమే కావాలి అనుకుంటే మీరు సూచన చేస్తే, ఏమైనా గైడులైన్సు ఉంటే నాకు అభ్యంతరము లేదు.

12-20 p. m. శ్రీ ఎస్ జయపాల్ రెడ్డి:— మేము ఎవరము కూడా ఇటువంటి కార్యక్రమాల్లో శాసనసభ్యులకే పర్మిషన్ కావాలని కోరేవాళ్ళము కాము. ప్రధానంగా 1500 సీట్లుంటే అందరికీ ఆహ్వానముందని చెప్పడం తప్పుకాదా ? దీనివల్ల జరిగిన ఇబ్బందికి క్షమాపణ చెప్పవలసిన అవసరముందా లేదా ? క్షమాపణ చెప్పకోవడంలో పరిశుద్ధాన్నికి అవకాశమేమీ కలుగక క్షమాపణ మరొకసారి చెప్పుకోండని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— నాకు సామెతలు చేతకావు. గౌరవ సభ్యులు నారాయణ స్వామిగారు నేను స్వయంగా వెళ్ళాము నాకు కూడా గెబ్బలు తగిలాయి. చెప్పడానికి సిగ్గుచేటుగా వుంది హౌస్‌లో అని అన్నారు. మిత్రులు రామచంద్రయ్యగారు కూడా చెబుతారు. జరిగింది చెబుతూవుంటే ఏమీ జరగలేదని మంత్రి గారు అంటే ఎట్లా ? అక్కడ జరగని విషయం జరిగిందని అంటే అప్పుడు చేయగలిగింది ఏమీ లేదు. జరిగిన విషయం చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — వారు కూడా విచారాన్ని వ్యక్తము చేశారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— వారు వ్యక్తము చేయలేదు. మా పాలసీ ఇది, అందరిని పిలిచాము, ఇష్టము వచ్చిన వారుండండి, విసరలచుకున్న వారు వుండండి, పోదలచిన వారు పోండి అని వారంటున్నారు. పొరపాటు జరిగిందని He never mentioned that "he has committed a mistake".

(బెల్)

